Saeed's


# షైన్ ఇండియా

తెలుగు మాసపత్రిక

సంపుటి -8 | సంచిక-2 | జులై-2021 | పేజీలు : 92 | వెల : 35/-



FREE BOOKLET






## ఆంధ్రప్రదేశ్ బడ్జెట్ : 2021-22




## ఊరించి ఉసూరుమనిపించిన 'జాబ్ క్యాలెండర్'





## సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సూచీ

అన్ని పోటీ పరీక్షల కొరకు ప్రత్యేకంగా రూపొందించబడిన మ్యాగజైన్


Scanned with CamScanner


# పూర్తి అప్‌డేటెడ్


# సయీద్ సిరీస్ పుస్తకాలు




విడుదల




విడుదల

**SAEED PUBLICATIONS**
Himayath Nagar, Hyderabad



**8142502155**

Scanned with CamScanner

https://t.me/upsc_iassquad Website ➔ https://ourstudycircle.in https://t.me/upsc_iassquad

Saeed's
# షైన్ ఇండియా

తెలుగు మాసపత్రిక

సంపుటి - 8 సంచిక - 2 జులై - 2021 పేజీలు : 92 వెల : 35

చీఫ్ ఎడిటర్ :
సయ్యద్ రాజా (సయీద్)

మేనేజింగ్ డైరెక్టర్(ఫైనాన్స్) : షేక్ ఫారుక్ అహ్మద్
మేనేజింగ్ డైరెక్టర్(అడ్మిన్) : మహమ్మద్ ఫయాజ్ అలీ
సయీద్ పబ్లికేషన్స్ (OPERATIONS HEAD): విజయ ప్రసాద్

అసోసియేట్ ఎడిటర్స్
షేక్ రియాజ్, అజయ్ బాబు, మునీర్ బాషా, పోలిశెట్టి రాజశేఖర్

సబ్ ఎడిటర్స్
జగన్ మిట్టపెల్లి, షేక్ మసూద్
ఆర్. రాజశేఖర్, పలావత్ రమేష్
పార్థసారధి రెడ్డి, షేక్ నదీమ్, ఎం.ఎ అక్బర్
షేక్ మౌలాలి, లాలం సురేష్ నాయుడు
జిలాని పఠాన్, ప్రదీప్, కవిత
భూక్యా లోకేశ్వరరావు, కొరుపోలు శివకుమార్

డిటిపి ఆపరేటర్స్
పి. అజయ్ కుమార్, సరిత, పి. రాజశ్రీ
ఉమా మహేశ్వరరావు, రామ్మూర్తి, అబ్దుల్ రహమాన్

టెక్నికల్ టీమ్
తాజుద్దీన్, ఫిరదౌస్, హనీఫ్, రమణ, చరణ్, కిశోర్, మాలతి, మహాలక్ష్మి, అమరేందర్, షిమన్

కవర్‌పేజ్ డిజైన్స్ : శివ దేవరశెట్టి
మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ : బి. సురేందర్‌రెడ్డి

సయీద్ పబ్లికేషన్స్
(షైన్ ఇండియా ట్రెండ్‌సెట్టర్స్ ప్రై. లిమిటెడ్)
ఫ్లాట్ నెం. 101, ఇం.నెం. 3-6-565,డి.యం.ఎస్టేట్స్, స్ట్రీట్ నెం.8,
హిమాయత్‌నగర్, హైదరాబాద్ - 500029
ఫోన్ : 8142502155, 040-27652786
E-mail :
shineindiamonthlymonthly@gmail.com

## విషయ సూచిక

1. కవర్ పేజి స్టోరీలు
- ఊరించి ఉసూరుమనిపించిన 'జాబ్ క్యాలెండర్' ---- 6
- ఆంధ్రప్రదేశ్ బడ్జెట్ 2021-22 ---- 8
- సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సూచీ : 2020-21 ---- 15
- కరోనా బాధిత చిన్నారులకు, కుటుంబాలకు కేంద్ర సాయం ---- 18
- నదుల అనుసంధానంతో బహుళ ప్రయోజనాలు ---- 20
- 40 ఏళ్ల కనిష్ఠానికి భారతదేశ వృద్ధిరేటు ---- 22
- కొవిడ్-19 బాధితులలో 'బ్లాక్ ఫంగస్' ఉపద్రవం ---- 23
- అణ్వస్త్ర సామర్థ్యంపై సిప్రి నివేదిక ---- 24
- 47వ జీ-7 శిఖరాగ్ర సదస్సు -2021 ---- 25
- 31వ నాటో శిఖరాగ్ర సదస్సు - 2021 ---- 27
- 44వ జీఎస్టీ మండలి సమావేశం ---- 28

2. అంతర్జాతీయ అంశాలు ---- 29
3. భారత్ మరియు ప్రపంచం ---- 33
4. జాతీయ అంశాలు ---- 35
5. పర్యావరణం & జీవవైవిధ్యం ---- 55
6. తెలంగాణ ---- 57
7. ఆంధ్రప్రదేశ్ ---- 59
8. ఇతర రాష్ట్రాల సమాచారం ---- 62
9. ఆర్థిక అంశాలు ---- 63
10. కమిటీలు - నివేదికలు ---- 65
11. సైన్స్ & టెక్నాలజీ ---- 68
12. వార్తల్లో వ్యక్తులు ---- 70
13. అవార్డులు ---- 75
14. క్రీడాంశాలు ---- 77
15. ప్రదేశాలు ---- 81
16. సదస్సులు - సమావేశాలు ---- 82
17. దినోత్సవాలు ---- 83
18. కరెంట్ అఫైర్స్ ప్రాక్టీస్ బిట్స్ ---- 84
19. ప్రత్యేక బుక్‌లెట్ ...... 39-54

Scanned with CamScanner
Website ➔ https://ourstudycircle.in

https://t.me/upsc_iassquad Website ➜ https://ourstudycircle.in https://t.me/upsc_iassquad

# ఎడిటోరియల్

ఆంధ్రప్రదేశ్‌లో నిరుద్యోగులు ఎంతో కాలంగా ఆశగా ఎదురు చూస్తున్న ఉద్యోగ క్యాలెండర్‌ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల 10,143 పోస్టులతో విడుదల చేసింది. పేరుకి భారీ నోటిఫికేషన్ అయినా అందులో గ్రూప్-1, గ్రూప్-2 పోస్టులు నామమాత్రంగా 36 ఉండగా పోలీస్ శాఖలో 450 పోస్టులు ఉన్నాయి. ఈ క్యాలెండర్‌ను చూసిన నిరుద్యోగులు హతాశులయ్యారు. సంవత్సరాల తరబడి ఉద్యోగ ప్రిపరేషన్‌లో ఉన్నవారు తీవ్ర నిరుత్సాహానికి లోనయ్యారు. ఉద్యోగ క్యాలెండర్ ఇయర్ విడుదల చేయడం మంచి చర్యనే అయినా అందులో కేటాయించి అనౌన్స్ చేసిన పోస్టుల సంఖ్య మాత్రం చాలా తక్కువ. ఉపాధ్యాయ శాఖలో 25వేలు, గ్రూప్స్ విభాగంలో 3 వేల వరకు, పోలీస్ శాఖలో 7 వేల వరకు మరియు వివిధ శాఖల్లో 8 వేల వరకు ఏర్పడిన ఖాళీల నియామకాలను కలిపి విడుదల చేయకుండా ఇంత తక్కువ పోస్టులతో క్యాలెండర్ ఇయర్‌ను విడుదల చేయడం నిజంగా అన్యాయమే. సీఎం గారే స్వయంగా చొరవ తీసుకొని ఖాళీగా ఉన్న పోస్టులను కూడా కలిపి కొత్త క్యాలెండర్ రిలీజ్ చేయాలని కోరుతున్నాం. పోస్టుల కేటాయింపులు ఏ విధంగా ఉన్నా నిరుద్యోగులు అసహనానికి గురవకుండా ప్రిపరేషన్‌ను మాత్రం కంటిన్యూగా కొనసాగించండి.

తెలంగాణ రాష్ట్రానికి చెందిన TSPSC కమిషన్ కూడా అవాంతరాలన్నీ తొలగడంతో ఉద్యోగ ప్రకటనలు రిలీజ్ చేయడానికి సిద్ధంగా ఉంది. నూతన జోనల్ విధానానికి రాష్ట్రపతి ఆమోదం, TSPSC ఛైర్మన్, సభ్యుల నియామకం, ఉద్యోగ ఖాళీల సేకరణ లాంటి పనులన్నీ పూర్తయి భారీ ఎత్తున ఉద్యోగ నోటిఫికేషన్స్ రిలీజ్ చేయబోతున్నది. దానితో పాటు పోలీస్ శాఖలో ఉన్న 18 వేలకు పైగా ఖాళీలకు రాబోవు నెలలోనే నోటిఫికేషన్ రానున్నది.కావున తెలంగాణ యువత ఆదమరిచి ఉండకుండా అప్రమత్తంగా ఉండి ప్రిపరేషన్‌ను మొదలు పెట్టగలరు.

కాంపిటేటీవ్ ప్రపంచంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో కూడా విద్యా రంగంలో అత్యున్నతమైన నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ , ఎంతో మంది నిరుద్యోగులకు క్వాలిటీ కాంటెంట్‌ను మరియు నమ్మకమైన, నాణ్యత గల కోచింగ్‌ను అందిస్తున్నందుకు గాను 'Shine India Academy' భారత మాజీ క్రికెటర్ అయిన సౌరవ్ గంగూలీ నుండి RAISING STAR AWARDను అందుకుంది.

షైన్ ఇండియా ఆన్‌లైన్ క్లాసులకు విశేష స్పందన వస్తోంది. ఈ క్లాసులు అన్ని వర్గాల వారికి ఉపయోగకరంగా ఉన్నాయని జాయిన్ అయినవారు FEED BACK ద్వారా తెలియజేయడం మాకు చాలా ఆనందాన్నిచ్చే విషయం. అయితే ఒక పక్క ఆన్‌లైన్ క్లాసెస్ నిర్వహిస్తూనే త్వరలోనే జూలై 5 నుండి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు సంబంధించిన గ్రూప్స్ కోచింగ్ ఆఫ్‌లైన్ తరగతులను కూడా ప్రారంభించబోతున్నాం. కావున విద్యార్థులు పరిమిత సంఖ్యలో గల సీట్ల కోసం ముందుగానే అడ్మిసన్ తీసుకోగలరు, త్వరపడండి.

మీ పిల్లల బంగారు భవిత కోసం షైన్ ఇండియా డిగ్రీ విత్ సివిల్స్ కాలేజీలో అడ్మిషన్ తీసుకొని వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయగలరు. ప్రభుత్వం జారీ చేసిన నిబంధనలను పాటిస్తూ డిగ్రీ కాలేజ్ క్లాసెస్ జూలై 1 నుండి ప్రారంభం కాబోతున్నాయి. కావున అడ్మిషన్స్ కొరకు షైన్ ఇండియా కాలేజ్ కార్యాలయంలో సంప్రదించండి.


మీ సయ్యద్ ...






Scanned with CamScanner
Website ➜ https://ourstudycircle.in

https://t.me/upsc_iassquad Website ➜ https://ourstudycircle.in https://t.me/upsc_iassquad




రెండు తెలుగు రాష్ట్రాలలో కరెంట్ అఫైర్స్ మ్యాగజైన్ అనగానే గుర్తోచ్చే పేరు షైన్ ఇండియా కరెంట్ అఫైర్స్ మ్యాగజైన్. ఇంత మంచి మాసపత్రికను అందిస్తున్నటువంటి సయీద్ సార్‌కి కృతజ్ఞతలు. పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యే అభ్యర్థులకు మీ మ్యాగజైన్ చాలా ఉపయోగపడుతుంది. అదే విధంగా మీరు ఇచ్చే ఫ్రీ బుక్‌లెట్ ద్వారా చాలా అర్థవంతమైన సమాచారం అందిస్తున్నారు. మరియు గత రెండు నెలల్లో మీరు ఇచ్చినటువంటి ఫ్రీ బుక్‌లెట్స్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ జిల్లాల సమాచారం Part-I, Part-II బుక్‌లెట్‌లలో సమాచారాన్ని చాలా విపులంగా వివరించారు. ఈ బుక్‌లెట్స్ చదవడం వలన రెండు తెలుగు రాష్ట్రాలలో ఎక్కడ ఏ జిల్లాలలో ఏయే ప్రదేశాలు ఉన్నాయో సులభంగా తెలుసుకోగలుగుతాము.

**– వేణు, మచిలీపట్నం (ఈ-మెయిల్)**

ముందుగా సయీద్ సార్‌కి ధన్యవాదములు. నేను గత సంవత్సరం నుంచే షైన్ ఇండియా మాసపత్రికను చదువుతున్నాను. మీరు అందించే సమాచారం చాలా అర్థవంతంగా ఉంటుంది. మీ సిరీస్ నుంచి విడుదల అయినటువంటి పుస్తకాలు కూడా చాలా విపులంగా ఉంటాయి. మరియు గత నెల సంచికలో ఇచ్చినటువంటి రిజర్వేషన్లపై సుప్రీం తీర్పు, తెలంగాణ కొత్త జోనల్ వ్యవస్థకు రాష్ట్రపతి ఆమోదం వంటి ఆర్టికల్స్ చాలా వివరంగా ఉన్నాయి. తెలంగాణలో రాబోయే రోజులలో ఎస్ఐ, కానిస్టేబుల్ నోటిఫికేషన్లు రానున్న నేపథ్యంలో మీరు ఇస్తున్నటువంటి బుక్‌లెట్స్‌లో ఎస్ఐ, కానిస్టేబుల్ మోడల్ పేపర్స్, ప్రీవియస్ పేపర్స్‌ను బుక్‌లెట్ రూపంలో అందించగలరని మనవి.

**– పాతకోటి వెన్నల, ఖమ్మం జిల్లా(ఈ-మెయిల్)**

షైన్ ఇండియా టీమ్‌కి ముందుగా శుభాకాంక్షలు. షైన్ ఇండియా కరెంట్ అఫైర్స్ మ్యాగజైన్ ఏడు వసంతాలు పూర్తిచేసుకొని ఎనిమిదవ వసంతంలోకి అడుగుపెట్టినందుకు మేము చాలా సంతోషిస్తున్నాము. మీ మాసపత్రిక ద్వారా ఎంతోమంది నిరుద్యోగులను ఉద్యోగులుగా మార్చిన సయీద్ సార్‌కి నా కృతజ్ఞతలు. నిరుద్యోగుల కరదీపిక అయిన షైన్ ఇండియా మ్యాగజైన్ 8వ వార్షికోత్సవం సందర్భంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ గ్రూప్-II కి ప్రిపేర్ అయ్యే అభ్యర్థుల కోసం కేవలం 9999/- మాత్రమే గ్రూప్-II కోచింగ్ కల్పించడం హర్షించదగిన విషయం. పోటీ పరీక్షలకు సంబంధించిన అభ్యర్థుల కోసం మీరు చేస్తున్న నిర్విరామ కృషికి కృతజ్ఞతలు. అదే విధంగా ఇలాంటి వసంతాలు మరెన్నో జరుపుకోవాలని మేము కోరుకుంటున్నాము.

**– ఆర్.వంశీ, ఆదిలాబాద్ జిల్లా (ఈ-మెయిల్)**

షైన్ ఇండియా టీమ్‌కు నమస్కారం. షైన్ ఇండియా మ్యాగజైన్ దిగ్విజయంగా 7 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సయీద్ సార్‌కి ప్రత్యేక అభినందనలు. నేను షైన్ ఇండియా మ్యాగజైన్‌ను క్రమం తప్పకుండా చదువుతాను. మీరు గత సంచికలో ప్రచురించిన ఐదు అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు, ఇజ్రాయెల్ – పాలస్తీనా వివాదం వంటి ఆర్టికల్స్‌ని వివరించిన విధానం చాలా బాగుంది. వర్తమానాలకు సంబంధించిన ప్రతి అంశం కూడా చాలా బాగుంటుంది. విపులంగా కూడా వివరిస్తున్నారు. రానున్న రోజుల్లో తెలంగాణ ఉద్యమ చరిత్ర, తెలంగాణ చరిత్రకు సంబంధించిన రివైజ్డ్ పుస్తకాలను విడుదల చేయగలరు.

**– మ్యాడ మనీషా, గ్రా॥ తుంగూర్, జగిత్యాల జిల్లా (ఈ-మెయిల్)ల**

మీ యొక్క అభిప్రాయాలు, సలహాలు, సూచనలను ఈ మెయిల్ / ఉత్తరాల ద్వారా తెలియజేయగలరు. షైన్ ఇండియా మ్యాగజైన్‌ను మరింత అద్భుతంగా తీర్చిదిద్దేందుకు మీ వంతు సహకారం అందించగలరు.

**– చీఫ్ ఎడిటర్**




'షైన్ ఇండియా' తెలుగు మాసపత్రిక సంవత్సర చందా కావలసినవారు రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా రూ. 950లను Saeed Publication పేరు మీద డి.డి. గానీ, ఎం.ఓ గానీ చెల్లించి మీ వివరాలను క్రింది అడ్రస్‌కు పంపగలరు.

SHINE INDIA MONTHLY MAGAZINE
C/o Saeed Publication
Flat No.101, H.No.3-6-565, D.M. Estates, Street No.8,
Himayathnagar, Hyderabad - 500029
Ph: 8142502155, 040-27652786
E-mail: shineindiamonthlymonthly@gmail.com

www.ourstudycircle.in/upscpdf



Scanned with CamScanner
Website ➜ https://ourstudycircle.in

https://t.me/upsc_iassquad Website ➜ https://ourstudycircle.in https://t.me/upsc_iassquad



# ఊరించి ఉసూరుమనిపించిన 'జాబ్ క్యాలెండర్'

'రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగాల విప్లవం' అంటూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి 2021 జూన్ 18న విడుదల చేసిన జాబ్ క్యాలెండర్‌ను చూసి నిరుద్యోగులు హతాశులయ్యారు. భారీ సంఖ్యలో గ్రూప్స్ పోస్టులు, పోలీసు ఉద్యోగాలకు నోటిఫికేషన్లు వెలువడుతాయని ఆశగా ఎదురుచూసిన నిరుద్యోగులు ఒక్కసారిగా తీవ్ర నిరాశా, నిస్పృహలకు గురయ్యారు. ఎన్నో ఏళ్లుగా తీవ్ర వ్యయప్రయాసలకు ఓర్చి పోటీపరీక్షలకు సిద్ధమవుతున్న తాము ఇలాంటి నోటిఫికేషన్ వస్తుందని కలలో కూడా ఊహించలేదని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గ్రూప్-1,2 పోస్టులకు ఐదారు లక్షల మంది సిద్ధమవుతున్నట్లు అంచనా. కానీ... జాబ్ క్యాలెండర్‌లో రెండు సర్వీసులకు కలిపి 36 పోస్టులు భర్తీ చేస్తామని గొప్పగా చెప్పారు. పోలీసు శాఖలో కేవలం 460 పోస్టులు భర్తీ చేస్తారట! రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 20 లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తూ వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్నట్లు అంచనా. వీరిలో సుమారు 15 లక్షల మంది వరకు సాధారణ డిగ్రీ, పీజీ చదువు పూర్తిచేసిన వారే ఉంటారు. ఎలాంటి టెక్నికల్ క్వాలిఫికేషన్లు లేని వీరంతా గ్రూప్-1,2, పోలీస్ రిక్రూట్‌మెంట్ల కోసం ఎదురుచూస్తున్నారు. వీరందరి ఆశలపై జగన్ సర్కారు నీళ్లు చల్లింది. జాబ్ క్యాలెండర్‌లో చూపిన 10,143 పోస్టుల్లో... ప్రత్యేకమైన అర్హతలు అవసరమైన పారా మెడికల్, ఫార్మసిస్టులు, ల్యాబ్ టెక్నీషియన్ల ఖాళీలే 5,251 ఉండటం గమనార్హం.

### భారీగా ఖాళీ పోస్టులు ఉన్నా నామమాత్రంగా భర్తీ

గ్రూప్-1 ఖాళీ పోస్టులు 93 ఉండగా.. క్యాలెండర్‌లో కేవలం 16 పోస్టులే చూపించారు. గ్రూప్-2లో 814 ఖాళీల భర్తీకి అవకాశముంది. కానీ... 20 పోస్టులను భర్తీచేయనున్నట్లు పేర్కొన్నారు. రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌లో 1,148 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వీటిని భర్తీచేయాలని ఆ శాఖ ప్రభుత్వాన్ని కోరింది. ఇందులో 17 డిప్యూటీ కలెక్టర్ (గ్రూప్-1) 67 డిప్యూటీ తహసిల్దార్ (గ్రూప్-2) పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వీటిని అత్యంత ప్రాధాన్యతగా భావించాలని రెవెన్యూ శాఖ కోరింది. కానీ ఈ 84 పోస్టులల్లో ఏడు మాత్రమే జాబ్ క్యాలెండర్‌లో చూపించారు. ఏపీపీఎస్సీ ద్వారా భర్తీచేసే 768 ఇంజనీరింగ్ సర్వీసెస్ పోస్టులు ఖాళీ ఉండగా... ఒక్కటీ క్యాలెండర్‌లో చూపించలేదు. 339 గ్రూప్-3 పోస్టులు, 639 గ్రూప్-4 పోస్టులనూ దాచేశారు.

ఇక పోలీస్ శాఖ విషయానికి వస్తే ఒక్క పోలీసుశాఖలోనే పదివేలకు పైగా ఉద్యోగాలు భర్తీ చేయాల్సి ఉంది. క్యాలెండర్‌లో గుర్తించింది కేవలం 460 పోస్టులు. అందులోనూ శాంతి భద్రతల విభాగంలో ఒక్క కానిస్టేబుల్ ఉద్యోగ భర్తీకీ అనుమతించలేదు. ఏడుగురు డీఎస్పీలు, 30 మంది ఎస్ఐలు మినహాయిస్తే....ఇద్దరు పీటీవో ఎస్ఐలు, ఒక ఆర్ఎస్.ఐ, మరో కంప్యూటర్ ప్రోగ్రామర్ ఉద్యోగాలకు పచ్చజెండా ఊపింది. అలాగే 216మంది కానిస్టేబుళ్లు, ఏపీఎస్పీలో...103మంది ఏఆర్ విభాగంలో భర్తీ చేసుకోవడానికి రాష్ట్ర డీజీపీకి ప్రభుత్వం అనుమతిచ్చింది. పోలీస్ లైన్స్‌లో 82మంది కానిస్టేబుళ్లతోపాటు జిల్లా అగ్నిమాపక అధికారి పోస్టు ఒక్కటి మాత్రమే భర్తీకి సమ్మతించింది. ఈ ఉద్యోగాలకు ఏపీ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు సెప్టెంబరులో నోటిఫికేషన్ ఇవ్వనుంది. ఏపీ పోలీసుశాఖలో వివిధ విభాగాల్లో శాంతి భద్రతల నిర్వహణకు 74వేల మంది వరకూ పోలీసులు అవసరం.

### నిరుద్యోగుల ఆవేదన..

సర్కారీ నౌకరీ అంటే తెలుగునాట ఒక క్రేజ్. మరీ ముఖ్యంగా గ్రూప్స్ ఉద్యోగాలంటే ఆ క్రేజ్ పతాకస్థాయికి చేరుకుంటుంది. తమ స్వప్నాన్ని సాకారం చేసుకునేందుకు నెలలు, సంవత్సరాల తరబడి అభ్యర్థులు పోటీపరీక్షలకు ప్రిపేర్ అవుతారు. మధ్యతరగతి, పేద వర్గాలకు చెందిన అభ్యర్థులయితే



Scanned with CamScanner
Website ➜ https://ourstudycircle.in

https://t.me/upsc_iassquad Website ➔ https://ourstudycircle.in https://t.me/upsc_iassquad

అప్పులు చేసి మరీ ఈ యజ్ఞంలోకి దిగుతారు. ఈ క్రమంలో తాజాగా జాబ్ క్యాలెండర్‌ను చూసిన నిరుద్యోగులు తీవ్ర నిరాశకు గురవుతున్నారు. వారి ఆవేదన వారి మాటల్లోనే...

- గ్రూప్స్ కోసం ఇంటి నుంచి దూరంగా సంవత్సరాల నుంచి చదువుతున్న వారి పరిస్థితి దారుణం. వెనక్కి వచ్చి వేరే ఉద్యోగం చేసుకోలేరు. ఏజ్ గ్యాప్ వస్తుంది. అలా అని ఏమీ చేయకుండా ఉండలేం. ఇంట్లో వాళ్లకు భారం అనే ఆలోచనతో ఇబ్బంది పడేవాళ్లు చాలామంది ఉంటారు.
- చాలా ఘోరం సార్. రెండు సంవత్సరాలుగా జాబ్ మానేసి గ్రూప్-2కు ప్రిపేర్ అవుతున్నా. ఇప్పుడేమో 36 పోస్టులు ఇస్తున్నారంట. అందులో... గ్రూప్-2 ఉద్యోగాలు ఇరవయ్యే. ఏం చేసుకోవాలి. నిన్నటి నుంచి ఏమి చేయాలో? ఎవరితో చెప్పుకోవాలో అర్థం కావడంలేదు.
- ప్రభుత్వం కనీసం 1200 గ్రూప్-2 పోస్టులు ఇస్తుందని ఎక్స్‌పెక్ట్ చేశాను. కానీ... ఇంత ఘోరమా! 1956 నుంచి ఆంధ్రప్రదేశ్‌లో ఒక్క ముఖ్యమంత్రి కూడా ఇంత దారుణమైన ప్రకటన చేయలేదు. ఈ క్యాలెండర్ చూసిన తర్వాత... ఇక ఎందుకు చదవాలనిపిస్తోంది!

అనేక మంది యువతకు ప్రభుత్వ ఉద్యోగం సంపాదించాలని, ఐఎఎస్, ఐపిఎస్ అధికారులు కావాలని, కనీసం రాష్ట్ర ప్రభుత్వంలో గెజిటెడ్ హోదా ఉన్న ఉద్యోగం సంపాదించాలని, అదీ వీలుకాకపోతే చిన్న ప్రభుత్వ ఉద్యోగమైనా సాధించాలని ఉంటుంది. చాలా మంది చిన్న వయసులోనే పోలీసు కావాలని ధ్యేయంగా పెట్టుకుంటారు. దాని కోసమే అహర్నిశలు కష్టపడతారు. లక్షలాది మంది యువకులు ప్రభుత్వ ఉద్యోగాల కోసం తమ విలువైన కాలాన్ని, వయసును, సరదాలను త్యాగం చేసి ప్రయత్నిస్తుంటారు. వయసు పెరిగి, సంపాదన లేక ఇంట్లో, బయట ఛీత్కారాలు ఎదురవుతున్నా, వాటన్నింటిని భరిస్తూ, తినీతినక, కోచింగ్ సెంటర్లు, స్టడీ మెటీరియల్, రూమ్ రెంట్ల కోసం లక్షలాది రూపాయలు ఖర్చు పెడుతూ ఎదురు చూస్తుంటారు. చాలా మంది వివాహం చేసుకోకుండా, ప్రభుత్వ ఉద్యోగమే తమ జీవిత ధ్యేయంగా బతుకుతుంటారు. రాష్ట్రంలోని నిరుద్యోగులు గతంలో ఏ ముఖ్యమంత్రిపై చూపని విశ్వాసాన్ని జగన్ మోహన్ రెడ్డి పట్ల ప్రదర్శించారు. ఆయన చేపట్టిన సంకల్ప యాత్ర, ఏదైనా సూటిగా మాట్లాడటం, వైయస్ రాజశేఖర్ రెడ్డి తనయుడు కావడం, మొదలగు కారణాలతో లక్షలాది మంది నిరుద్యోగులు ఆయనను తమ ఆశాజ్యోతిగా భావించారు. తమ సమస్య తీరిపోతుందని విశ్వసించారు. ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన అన్ని పథకాలను పొల్లుపోకుండా ఇస్తుండటంతో మరింత నమ్మకం పెంచుకున్నారు. భారీగా ఉద్యోగాలు ఇస్తారని కలలు గన్నారు. జూన్ 18 ఉదయం వరకు అదే విశ్వాసంతో ఉన్నారు. కానీ, కలలన్నింటిని కల్లలుగా మారుస్తూ తనను నమ్ముకున్న నిరుద్యోగులను ముఖ్యమంత్రి నట్టేట ముంచారు.






**ఇప్పటికైనా క్యాలెండర్‌ను మార్చి, నిరుద్యోగుల్లో ఆశను నింపాలి**

ప్రభుత్వం నిరుద్యోగుల పరిస్థితిని అర్థం చేసుకుని, క్యాలెండర్‌ను సవరించాలి. అన్ని ఖాళీలను భర్తీ చేయాలి. గతంలో హామీ ఇచ్చిన విధంగా 6000 పోలీసు ఉద్యోగాలు, 25వేల టీచర్ పోస్టులు, ఏపిపిఎస్‌సి ద్వారా గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3 పోస్టులన్నింటిని భర్తీ చేయాలి. నిరుద్యోగులు ఈ ప్రభుత్వంపై పెట్టుకున్న విశ్వాసాన్ని నిజం చేయాలి.

నిరుద్యోగులు రాష్ట్ర వ్యాప్తంగా తమ గోడును విన్నవించుకొనుటకు నిరసనలు, మానవ హారాలు, రాస్తారోకోలు చేస్తున్నారు. వారి బాధను, ఆక్రోశాన్ని తెలియపరుస్తున్నారు. మన హక్కులను మనం అడగటం తప్పులేదు కనుక విద్యార్థులంతా శాంతియుత మార్గాల్లో, మన రాజ్యాంగానికి లోబడి మన ఆవేదనను ప్రభుత్వానికి తెలియపరచాలి. అప్పటికీ ప్రభుత్వం దిగిరాకపోతే మన యువతరం సత్తా చాటాలి.


నిరుద్యోగ యువత పల్లెనుంచి గుడ్డ, గూడు స్వంత స్థలం, తల్లిదండ్రులను వదిలేసి పట్నాలకు పయనమై ఆ పట్నాలలో వారు ఇరుకు గదులలో, అర్థాకలితో, కంటి నిండా కునుకు లేకుండా సంవత్సరాల తరబడి కోచింగ్‌లు తీసుకుంటూ, ఉన్న ఊరిలో స్థలాలను, పొలాలు, అక్క బంగారు గాజులో, అమ్మ పుస్తేలను తాకట్టు పెట్టి చదువుకొని మంచి ప్రభుత్వ ఉద్యోగం కొట్టాలనే కసితో ఉంటే 3 ఏళ్ళకో లేక 4 ఏళ్ళకో లేక ఎలక్షన్ల ముందు తాయిలలో నోటిఫికేషన్లు వేస్తుంటే బతుకు జీవుడా అని ఎదురుచూస్తుంటే ఇప్పుడు ఉన్న ప్రభుత్వం ఇయర్ క్యాలెండర్ వేస్తానంటే! చచ్చిన ప్రాణం లేచి మరలా ప్రిపరేషన్ మొదలు పెడితే! క్యాలెండర్‌లో గ్రూప్-1, గ్రూప్-2లో 36 పోస్టులు చూపి మమల్ని మరలా ఎందుకు చంపుతున్నారు అని గట్టిగా అరవాలని ఉంది కానీ నేను ఏమిచేయగలను అని క్రుంగిపోతున్న ఒక నిరుద్యోగి ఆవేదన.

మన జగనన్న ప్రభుత్వం రాజన్న పాలన లెక్క! జగనన్న నిరుద్యోగుల పక్షాన ఎల్లప్పుడు ఉంటారు. కానీ ప్రభుత్వంలో కొందరు బ్యూరోక్రాట్స్ ప్రక్కదారి పట్టిస్తూ! సర్కారు కొలువులకు ఆర్థిక క్యాలెండర్‌కి అడ్డు తగులుతున్నారు. కావున సీఎం సార్ మీరు మా ఆవేదన బాగా అర్థం చేసుకుని, గ్రూప్-1, గ్రూప్-2, పోలీస్, డిఎస్‌సి పోస్టులు పెంచి నూతన క్యాలెండర్‌ను రివైజ్ చేసి ప్రకటిస్తారని, మా అందరినీ ఒక అన్నలా ఆదుకుంటారని, మా హృదయ ఘోష చల్లారుస్తారని ఆశిస్తున్నాం.



www.ourstudycircle.in
Scanned with CamScanner
Website ➔ https://ourstudycircle.in

https://t.me/upsc_iassquad Website ➜ https://ourstudycircle.in https://t.me/upsc_iassquad



# ఆంధ్రప్రదేశ్ వార్షిక బడ్జెట్ 2021-22

2021-22 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.2,29,779.27 కోట్ల అంచనా వ్యయంతో రూపొందించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వార్షిక బడ్జెట్‌ను రాష్ట్ర ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ 2021 మే 20న అసెంబ్లీలో ప్రవేశ పెట్టారు. ఇందులో రెవెన్యూ వ్యయం రూ.1,82,196.54 కోట్లు. రుణాల చెల్లింపులతో కలిపి మూలధన వ్యయం రూ.47,582.73 కోట్లుగా పేర్కొన్నారు. రెవెన్యూ ఆదాయం రూ.1,77,196.48 కోట్లు కాగా, కేంద్ర పన్నుల్లో వాటా రూ.26,935.32 కోట్లు, కేంద్ర గ్రాంట్ల రూపంలో రూ.57,930.62 కోట్లు వస్తాయని మంత్రి తెలిపారు. రెవెన్యూ లోటు రూ.5000.05 కోట్లు కాగా, ద్రవ్య లోటు రూ.37,029.79 కోట్లుగా ఉంటుందని అంచనా వేసినట్లు తెలిపారు. శాసనమండలిలో హోం మంత్రి మేకతోటి సుచరిత 2021-22 బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. కోవిడ్ ఉధృతంగా ఉన్న నేపథ్యంలో ప్రత్యేక పరిస్థితుల్లో మే 20న ఒక్క రోజే బడ్జెట్ ప్రవేశపెట్టడం, ఆమోదించడం జరిగిపోయింది.

- 2021-22 వార్షిక బడ్జెట్‌లో తొలిసారిగా పిల్లల బడ్జెట్, మహిళల బడ్జెట్(జెండర్ బడ్జెట్) పేరుతో విడిగా కేటాయింపులు చూపారు. రూ.47,283 కోట్లతో జెండర్ బడ్జెట్ తెచ్చింది. వివిధ సామాజిక వర్గాలకు కేటాయింపులను కూడా ప్రత్యేకంగా సభ ముందుంచారు. మొత్తం బడ్జెట్ ప్రతిపాదనల్లోనే అవి భాగమైనా ఏ వర్గం ఎంత ప్రయోజనం పొందుతోందో కూలంకషంగా వివరించే ప్రయత్నం చేశారు. నవరత్నాల్లో వివిధ పథకాల కింద లబ్ధిదారులకు నేరుగా నగదు బదిలీకి తగినన్ని నిధులు కేటాయించారు.
- మహిళలు, చిన్నారులకు బడ్జెట్‌లో ప్రభుత్వం ప్రాధాన్యత కల్పించింది. 2021-22 బడ్జెట్‌లో తొలిసారిగా జెండర్ బడ్జెట్ పేరుతో మహిళల అభివృద్ధి, సంక్షేమానికి ప్రత్యేకంగా రూ.47,283.21 కోట్లు కేటాయించారు. పిల్లలు, చిన్నారుల అభివృద్ధి, సంక్షేమానికి వ్యయం చేసేందుకు ప్రత్యేకంగా బడ్జెట్‌లో రూ.16,748.47 కోట్లు కేటాయించారు.

| బడ్జెట్ స్వరూపం(రూ.కోట్లలో) | |
|---|---|
| మొత్తం బడ్జెట్ | 2,29,779.27 |
| రెవెన్యూ ఆదాయం | 1,77,196.48 |
| రెవెన్యూ వ్యయం | 1,82,196.54 |
| మూలధనవ్యయం | 31,198.38 |
| కేంద్ర గ్రాంట్లు | 57,930.62 |
| రెవెన్యూ లోటు | 5000.05 |
| ద్రవ్య లోటు | 37,029.79 |
| కేంద్ర పన్నుల్లో వాటా | 26,935.32 |

ఈసారి బడ్జెట్‌లో కొత్తగా మైనారిటీలకు యాక్షన్ ప్లాన్ పేరుతో రూ.3,840.72 కోట్ల భారీ కేటాయింపులు చేశారు. బీసీ ఉప ప్రణాళికకు 2020-21తో పోలిస్తే 2021-22 బడ్జెట్‌లో 32 శాతం అధికంగా రూ.28,237.65 కోట్లు కేటాయించారు.

- ఎస్సీ ఉప ప్రణాళికకు గత బడ్జెట్‌తో పోల్చితే ఈ బడ్జెడ్‌లో 22 శాతం అధికంగా రూ.17,403.14 కోట్లు కేటాయించారు. ఎస్టీ ఉప ప్రణాళికలో గత బడ్జెట్ కన్నా ఈ బడ్జెట్‌లో 27 శాతం అధికంగా రూ.6,131.24 కోట్లు కేటాయించారు. కాపుల సంక్షేమం కోసం గత బడ్జెట్ కన్నా ఈ బడ్జెట్‌లో 7 శాతం అధికంగా రూ.3,306 కోట్లు కేటాయించారు.
- ఆటో డ్రైవర్లు, నాయీ బ్రాహ్మణులు, రజకులు, మత్స్యకారులు, దర్జీలు, చేనేత కార్మికులు, బ్రాహ్మణులు, లాయర్లు, అర్చకులు, ఇమామ్‌లు, మౌజమ్‌లు, పాస్టర్లకు బడ్జెట్‌లో కేటాయింపులు చేశారు. పేద వర్గాలకు వైఎస్సార్ బీమా వర్తింప చేసేందుకు నిధులు కేటయించారు. 2022 జనవరి నుంచి సామాజిక పెన్షన్లను రూ.2,250 నుంచి రూ.2,500కు పెంచనున్నారు. ఇందుకోసం బడ్జెట్‌లో ఏకంగా రూ.17,000 కోట్లు కేటాయించారు.



Scanned with CamScanner
Website ➜ https://ourstudycircle.in

https://t.me/upsc_iassquad Website ➔ https://ourstudycircle.in https://t.me/upsc_iassquad

# బడ్జెట్ సమగ్ర స్వరూపం

| వివరాలు | 2019-20 | బడ్జెట్ అంచనా 2020-21 | సవరించిన అంచనా 2020-21 | బడ్జెట్ అంచనా 2021-22 |
|---|---|---|---|---|
| I. ప్రారంభ నిల్వ | 25.65 | -43.52 | 485.35 | 153.86 |
| II. రెవెన్యూ వసూళ్లు | 1,11,034.02 | 1,61,958.50 | 1,18,083.09 | 1,77,196.48 |
| 1. కేంద్ర పన్నుల్లో వాటా | 28,224.50 | 32,237.68 | 24,441.40 | 26,935.32 |
| 2. పన్ను ఆదాయం | 57,618.82 | 70,679.34 | 57,377.97 | 85,280.53 |
| 3. పన్నేతర ఆదాయం | 3,314.74 | 5,866.07 | 3,309.61 | 7,050.01 |
| 4. గ్రాంట్స్ ఇన్ ఎయిడ్ | 21,875.96 | 53,175.42 | 32,934.12 | 57,930.62 |
| III. మూలధన వసూళ్లు | 63,126.59 | 62,830.68 | 67,073.01 | 52,582.79 |
| 5. ఓపెన్ మార్కెట్ రుణాలు | 48,826.69 | 54,257.68 | 50,896.80 | 44,525.42 |
| 6. ఫ్లోటింగ్ రుణాలు (స్థూల) | -369.73 | 1,500.00 | ------- | 1,500.00 |
| 7. కేంద్రం నుంచి రుణాలు | 2,030.42 | 2,500.00 | 4,931.80 | 2,000.00 |
| 8. ఇతర రుణాలు | 1,200.01 | 2,000.00 | 1,976.70 | 2,500.00 |
| 9. డిపాజిట్ లావాదేవీలు (నికర) | 7,083.81 | 1,973.01 | 8,206.02 | 2,007.21 |
| 10. రుణాలు అడ్వాన్సులు | 4,355.24 | 599.99 | 1,062.49 | 50.16 |
| 11. ఇతర వసూళ్లు | ------ | ------ | ------ | ------- |
| 12. కంటింజెన్సీ నిధి (నికర) | 0.15 | ------ | ------ | ------- |
| IV. మొత్తం వసూళ్లు (II+III) | 1,74,160.61 | 2,24,789.18 | 1,85,136.10 | 2,28,779.27 |
| V. రెవెన్యూ వ్యయం | 1,37,474.54 | 1,80,392.65 | 1,52,989.89 | 1,82,196.54 |
| 13. వీటిలో వడ్డీ చెల్లింపులు | 17,652.77 | 20,383.20 | 22,026.30 | 22,740.27 |
| VI. మూలధన వ్యయం | 12,242.08 | 29,907.62 | 18,797.39 | 31,198.38 |
| VII. రుణాలు అడ్వాన్సులు | 5,356.29 | 553.81 | 1,707.48 | 881.51 |
| VIII. మూలధన చెల్లింపులు (14-18) | 18,628.00 | 13,935.11 | 11,972.83 | 15,502.85 |
| 14. ఫ్లోటింగ్ రుణాలు | ------ | ------ | ------ | ------ |
| 15. ప్రభుత్వ రుణాల తిరిగి చెల్లింపు | 15,383.16 | 10,418.40 | 8,987.61 | 10.359.60 |
| 16. కేంద్రం నుంచి రుణాలు | 1,310.89 | 1,322.79 | 982.83 | 1,372.80 |
| 17. ఇతర రుణాలు | 1,931.29 | 2,193.92 | 2,002.40 | 3,770.45 |
| 18. వడ్డీ సెటిల్మెంటు | 2.66 | ------ | ------ | ------ |
| IX. మొత్తం వ్యయం | 1,73,700.91 | 2,24,789.18 | 1,85,467.59 | 2,29,779.27 |
| X. మొత్తం లావాదేవీలు (IV-IX) | 459.70 | ------ | -331.49 | ------ |
| XI. ముగింపు నిల్వ (I+X) | 485.35 | -43.52 | 153.86 | 153.86 |
| XII. రెవెన్యూ లోటు లేదా మిగులు(II-V) | -28,440.52 | -18,434.14 | -34,926.80 | -5,000.05 |
| XIII. ద్రవ్యలోటు (XII-VI-VII+10) | -39,683.65 | -49,295.58 | -54,369.18 | -37,029.79 |
| XIV. ప్రాథమిక లోటు (-) (XIII-13) | -22,030.89 | -27,912.38 | -32,342.88 | -14,289.51 |

www.ourstudycircle.in/upscpdf/

- ప్రధానంగా వ్యవసాయ రంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా బడ్జెట్‌లో కేటాయింపులు చేశారు. రాష్ట్రంలో వ్యవసాయ రంగానికి రూ.11,210.80 కోట్లు ఖర్చు చేస్తున్నారు. వైఎస్సార్ రైతు భరోసాకు రూ.3,845.30 కోట్లు, ధరల స్థిరీకరణకు రూ.500 కోట్లు కేటాయించారు.
- విద్యా రంగానికి బడ్జెట్‌లో అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ రూ.24,624.22 కోట్లు కేటాయించారు. ఇందులో మన బడి నాడు-నేడు కింద స్కూళ్ల రూపు రేఖలు మార్చేందుకు రూ.3,500 కోట్లు కేటాయించారు. వైద్య ఆరోగ్య రంగానికి అధిక ప్రాధాన్యతనిస్తూ రూ.13,830.44 కోట్లు కేటాయింపులు చేశారు. ఇందులో ఆస్పత్రుల రూపు రేఖలు మార్చేందుకు నాడు-నేడు కింద రూ.1,535.88 కోట్లు కేటాయించారు.
- పేదలందరికీ ఇళ్ల నిర్మాణాల్లో భాగంగా గృహ నిర్మాణ రంగానికి బడ్జెట్‌లో రూ.5,661.57 కోట్లు కేటాయింపులు చేశారు. జలయజ్ఞంలో భాగంగా సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయడానికి రూ.13,237 కోట్లు కేటాయించారు. ఇంధన రంగానికి రూ.6,438 కోట్లు, గ్రామీణ నీటి సరఫరా, పారిశుద్ధ్యంకు రూ.2,881 కోట్లు కేటాయించారు.



Scanned with CamScanner
Website ➔ https://ourstudycircle.in

https://t.me/upsc_iassquad Website → https://ourstudycircle.in https://t.me/upsc_iassquad

- పొదుపు సంఘాల మహిళలకు వైఎస్సార్ ఆసరా కోసం రూ.6,337 కోట్లు, అమ్మ ఒడి కోసం రూ.6,107 కోట్లు.. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ మహిళలకు వైఎస్సార్ చేయూత కోసం రూ.4,455 కోట్లు, ఈబీసీ మహిళలకు ఆర్థిక సాయం కింద రూ.500 కోట్లు కేటాయించారు.
- కొవిడ్‌పై పోరుకు రూ.500 కోట్లు, కరోనా టీకాల కోసం రూ.500 కోట్లు బడ్జెట్‌లో చూపారు. ప్రస్తుత సంవత్సరంలోనే ప్రజలందరికీ టీకాల ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉంటుంది.

### వ్యవసాయ రంగానికి రూ.11,210.80 కోట్లు



2021-22 బడ్జెట్‌లో ప్రధానంగా వ్యవసాయ రంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా బడ్జెట్‌లో కేటాయింపులు చేశారు. రాష్ట్రంలో వ్యవసాయ రంగానికి రూ.11,210.80 కోట్లు ఖర్చు చేస్తున్నారు.

| అంశం | కేటాయింపు (రూ.కోట్లలో) |
|---|---|
| వైఎస్సార్ రైతు భరోసా | 3,845.30 |
| వైఎస్సార్-పీఎం ఫసల్ బీమా యోజన | 1,802.82 |
| వ్యవసాయ యాంత్రీకరణ ఉప ప్రణాళిక | 739.46 |
| రాష్ట్రీయ కృషి వికాస్ యోజన | 583.44 |
| ధరల స్థిరీకరణ నిధి | 500.00 |
| రైతులకు వడ్డీలేని రుణాలు | 500.00 |
| ప్రధానమంత్రి కృషి సించయీ యోజన | 300.00 |
| రైతులకు విత్తనాల సరఫరా | 100.00 |
| వ్యవసాయ మార్కెట్ మౌలిక సదుపాయాల నిధి | 100.00 |
| వైఎస్సార్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్స్ | 88.57 |
| రైతులకు చెల్లించిన పరిహారం | 20.00 |
| ఇతర పథకాలు | 2,631.21 |
| **మొత్తం** | **11,210.80** |

### ఆరోగ్య రంగానికి రూ.13,830.44 కోట్లు



ఆరోగ్య రంగానికి రాష్ట్ర ప్రభుత్వం 2021-22 బడ్జెట్‌లో భారీగా నిధులు కేటాయించింది. 2020-21 బడ్జెట్లో రూ.11,419.48 కోట్లు ఇవ్వగా 2021-22 బడ్జెట్‌లో రూ.13,830.44 కోట్లు ఆరోగ్య రంగానికి ప్రతిపాదించారు. గతేడాది బడ్జెట్లో కంటే ఆరోగ్య రంగానికి ఈసారి అదనంగా 21.11% (రూ.2,410 కోట్లు) నిధుల కేటాయింపు జరిగింది. తొలిసారిగా బడ్జెట్‌లో కోవిడ్ టీకా కోసం రూ.500 కోట్లు, కోవిడ్ నియంత్రణకు రూ.500 కోట్లు ప్రభుత్వం కేటాయించింది. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న వైఎస్సార్ ఆరోగ్యశ్రీ, 104, 108 పథకాలకు నిధుల కొరత లేకుండా కేటాయింపులు చేసింది. ఆరోగ్యశ్రీ పథకానికి 2021-22 బడ్జెట్‌లో రూ.2,258.94 కోట్లు కేటాయించింది. రూ.5 లక్షల వార్షికాదాయంలోపు ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పథకాన్ని అందిస్తోంది. ఆరోగ్యశ్రీ ట్రస్టు అవసరాలు, ఔషధాల కొనుగోలుకు కలిపి రూ.2,258.94 కోట్లు కేటాయించారు. రాష్ట్రవ్యాప్తంగా నాడు నేడు కింద ఆస్పత్రుల అభివృద్ధి పనులకు రూ.1,535 కోట్లు కేటాయించింది. వైద్యవిధాన పరిషత్‌కు గతేడాది కంటే రూ.77.32 కోట్లు ఎక్కువగా ఇచ్చింది. శ్రీకాకుళం జిల్లాలోని పలాసలో కిడ్నీ రీసెర్చ్ సెంటర్ ఏర్పాటుకు గత బడ్జెట్లో రూ.4 కోట్లు కేటాయించగా ఈసారి మరో రూ.46 కోట్లు ప్రతిపాదించారు.

| అంశం | కేటాయింపు రూ.కోట్లలో |
|---|---|
| జాతీయ ఆరోగ్య మిషన్ | 3,202.33 |
| వైఎస్సార్ ఆరోగ్యశ్రీ, మందుల కొనుగోలు | 2,258.94 |
| నాడు-నేడు ఆసుపత్రులు | 1,535.88 |
| ఏపీవీవీపీకి చేయూత | 720.60 |
| కోవిడ్‌పై పోరుకు | 500.00 |
| కోవిడ్ వ్యాక్సినేషన్ | 500.00 |
| 104, 108 సేవలకు | 300.00 |
| ఏపీవీవీపీ ఆసుపత్రుల పరిశుభ్రత | 100.00 |
| కిడ్నీ పరిశోధనా కేంద్రం పలాసలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి | 50.00 |
| ఇతర పథకాలు | 4,662.69 |
| **మొత్తం** | **13,830.44** |

### విద్యా రంగానికి రూ.24,624.22 కోట్లు



2021-22 వార్షిక బడ్జెట్‌లో విద్యా రంగానికి రూ.24,624.22 కోట్లు కేటాయించారు. ఇందులో భాగంగా.. పాఠశాలల్లో నాడు-నేడుకు రూ.3,500 కోట్లు, జగనన్న గోరుముద్ద కోసం రూ.1200 కోట్లు, జగనన్న విద్యా కానుకకు కోసం రూ.750 కోట్లు, ఉన్నత విద్య కోసం రూ.1973 కోట్లు కేటాయించారు. కాగా గత బడ్జెట్‌లో ప్రాథమిక ఉన్నత విద్యకు రూ. 22,604.01 కోట్లు కేటాయించిన విషయం తెలిసిందే.

#### రంగాల వారీగా కేటాయింపులు

| అంశం | కేటాయింపు (రూ.కోట్లలో) |
|---|---|
| టీచింగ్ గ్రాంట్స్ | 14,333.47 |
| నాడు-నేడు పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు | 3,500.00 |
| సమగ్ర శిక్షా అభియాన్ | 2,030.94 |
| జగనన్న గోరుముద్ద | 1,200.00 |
| జగనన్న విద్యా కానుక | 750.00 |
| ప్రభుత్వ జూనియర్ కళాశాలలు | 462.88 |
| ప్రభుత్వ పాఠశాలలు | 1,699.86 |
| ప్రభుత్వ గురుకుల పాఠశాలలు | 120.34 |
| ఇతర పథకాలు | 526.73 |
| **మొత్తం** | **24,624.22** |


www.ourstudycircle.in/upscpdf/



Scanned with CamScanner
Website → https://ourstudycircle.in

https://t.me/upsc_iassquad Website ➔ https://ourstudycircle.in https://t.me/upsc_iassquad

### జలవనరుల శాఖకు రూ.13,237.78 కోట్లు



సాగునీటి ప్రాజెక్టులు, మధ్యతరహా, చిన్న నీటివనరుల ప్రాజెక్టులకు పెట్టుబడి వ్యయం, జీతాలు తదితర ఖర్చులు కలిపి రూ.13,237.78 కోట్లు కేటాయించారు. నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులు లక్ష్యం మేరకు పూర్తి చేయాలంటే ఈ కేటాయింపులు చాలవు. పైగా వీటికితోడు అనేక కొత్త ప్రాజెక్టులకు ప్రభుత్వం రూపకల్పన చేస్తోంది. కిందటి ఆర్థిక సంవత్సరం(2020-21)లో రూ.3,700 కోట్లే సాగునీటిశాఖలో పెట్టుబడి వ్యయంగా ఖర్చు చేసినట్లు బడ్జెట్ గణాంకాలు పేర్కొంటున్నాయి. పోలవరం ప్రాజెక్టుకు రూ.4,510.41 కోట్ల కేటాయింపులు చూపారు. ఇందులోనే పునరావాసం పనులు కూడా పూర్తిచేయాలి. వచ్చే వరదల నాటికి 41.15 మీటర్ల స్థాయికి పునరావాసం పూర్తి చేయాలంటేనే దాదాపు రూ.2500 కోట్లకు పైగా అవసరం.

**వివిధ ప్రాజెక్టులకు కేటాయింపులు(రూ.కోట్లలో)**

| ప్రాజెక్టు | కేటాయింపు | ప్రాజెక్టు | కేటాయింపు |
|---|---|---|---|
| పోలవరం | 4,510.41 | హంద్రీనీవా | 1,042.06 |
| వెలిగొండ | 1,595.38 | చింతలపూడి | 301.48 |
| తెలుగు గంగ | 208.92 | సోమశిల స్వర్ణముఖి లింకు | 57.05 |
| పులిచింతల | 31.06 | పులివెందుల బ్రాంచి కాలువ | 149.16 |
| గురు రాఘవేంద్ర | 14.00 | తోటపల్లి | 189.70 |
| తుంగభద్ర హెచ్ఎల్సీ | 260.00 | మహేంద్ర తనయ | 227.00 |
| జీసీ కాలువ | 61.70 | ఉత్తరాంధ్ర సుజల స్రవంతి | 79.95 |
| పురుషోత్తపట్నం | 14.33 | చాగల్నాడు | 26.22 |
| తాడిపూడి | 46.49 | తారకరామ తీర్థ సాగరం | 201.00 |
| ఆయకట్టు అభివృద్ధి సంస్థ | 367.38 | | |

### పిల్లల బడ్జెట్ రూ.16,748.47 కోట్లు



రాష్ట్ర బడ్జెట్లో పిల్లలకు తగిన ప్రాధాన్యమినిస్తూ తొలిసారి 'పిల్లల బడ్జెట్'ను ప్రభుత్వం రూపొందించింది. 2021-22 వార్షిక బడ్జెట్లో వివిధ శాఖల ద్వారా 18 ఏళ్లలోపు పిల్లల కోసం ఏకంగా రూ.16,748.47కోట్లు కేటాయించింది. బడ్జెట్లో పిల్లల కోసం కేటాయింపులను ప్రత్యేక నివేదిక రూపంలో ప్రభుత్వం వెలువరించింది. బాలల సర్వతోముఖాభివృద్ధికి మూడు కేటగిరీలుగా ఈ నిధులను కేటాయించారు. నేరుగా సంక్షేమ పథకాలు, ఉపాధి కల్పన/ఆర్థిక సహకారం, శాశ్వత ప్రాతిపదికన మౌలిక సదుపాయాల అభివృద్ధి కేటగిరీలుగా నిధులు కేటాయించినట్లు నివేదికలో పేర్కొన్నారు.

- పిల్లల సంక్షేమం, అభివృద్ధి కోసం రూపొందించిన వివిధ పథకాలు, వాటికి నిధుల కేటాయింపు వివరాలను ప్రభుత్వం రెండు విభాగాల కింద తన నివేదికలో పేర్కొంది. రెండు విభాగాల్లో కలిపి మొత్తం 39 పథకాలు ఉన్నాయి.
- మొదటి విభాగంలో 100 శాతం పిల్లల కోసం రూపొందించిన పథకాలకు కేటాయింపులను పొందుపరిచారు. 18 ఏళ్లలోపు పిల్లలకే 100 శాతం ప్రయోజనం కలిగించే 20 పథకాలకు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.12,218.64 కోట్లు ఖర్చు చేయనున్నట్లు చెప్పారు. వైఎస్సార్ సంపూర్ణ పోషణ, జగనన్న గోరుముద్ద, పాఠశాలల్లో నాడు-నేడు, వసతిగృహాల నిర్వహణ, కళాశాలలు, సాంఘిక సంక్షేమ పాఠశాలల కోసం చేసిన కేటాయింపులను కూడా ఇందులోనే చూపారు. పాఠశాలల్లో మరుగుదొడ్లు, పారిశుద్ధ్య నిర్వహణ ఖర్చును కూడా పిల్లల బడ్జెట్లో చూపించారు.
- రెండో విభాగంలో 100 శాతం కంటే తక్కువ నిధులను పిల్లల కోసం కేటాయిస్తూ రూపొందించిన పథకాలను పొందుపరిచింది. ఆ పథకాల కోసం ప్రభుత్వం రూ.4,529.83 కోట్లు కేటాయించింది. ఈ విభాగంలో 19 పథకాలను చేర్చారు.
- పిల్లల బడ్జెట్ కేటాయింపుల్లో శాఖల వారీగా చూస్తే పాఠశాల విద్యా శాఖ మొదటి స్థానంలో ఉంది. ఆ శాఖకు రూ.8,228.67 కోట్లు కేటాయించారు.
- రూ.3,314.90 కోట్ల కేటాయింపులతో మహిళా, శిశు సంక్షేమ శాఖ రెండో స్థానంలో నిలిచింది. పిల్లలకు రూ.1,169.62 కోట్ల కేటాయింపులతో వైద్య, ఆరోగ్య శాఖ మూడో స్థానంలో ఉంది.

### మహిళల అభివృద్ధి, సంక్షేమానికి ప్రత్యేకంగా రూ.47,283.21 కోట్లు



ప్రత్యేకంగా మహిళలకు రూ.47,283.21 కోట్ల కేటాయింపులు చూపుతూ జెండర్ బడ్జెట్ ప్రవేశపెట్టారు. మొత్తం 53 పథకాల కింద బాలికలు, మహిళలకు ప్రత్యేకంగా నిధులు కేటాయించారు. వాటిని రెండు విభాగాలుగా నివేదిక రూపంలో వెలువరించారు. 100 శాతం నిధులను బాలికలు, మహిళలకు కేటాయించే పథకాల వివరాలను మొదటి విభాగంలో పొందుపరిచారు. అందులో 24 పథకాలు ఉన్నాయి. వాటికి మొత్తం రూ.23,463.10 కోట్లు కేటాయించారు. బాలికలు, మహిళలకు 30 శాతం నుంచి 99 శాతం వరకు నిధులు కేటాయించిన పథకాలను రెండో విభాగంలో పొందుపరిచారు. అందులో 29 పథకాలు ఉన్నాయి. వాటికి మొత్తం రూ.23,820.11 కోట్లు కేటాయించారు. బాలికలు, మహిళలకు నిధుల కేటాయింపులో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మొదటి స్థానం సాధించింది. ఆ శాఖ రూ.13,072.27 కోట్లు కేటాయించడం విశేషం. రూ.6,337.44 కోట్ల కేటాయింపులతో వైఎస్సార్ ఆసరా రెండో స్థానంలో నిలిచింది. జగనన్న అమ్మ ఒడి పథకం రూ.6,107.36 కోట్ల కేటాయింపులతో మూడో స్థానంలో ఉంది.

### సంక్షేమానికి 2020-21 బడ్జెట్లో కన్నా రెట్టింపు కేటాయింపులు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2021-22 బడ్జెట్లో సంక్షేమానికి అధిక ప్రాధాన్యమిచ్చింది. గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది అత్యధిక కేటాయింపులు చేసింది. బీసీ ఉప ప్రణాళికకు రూ.28,237 కోట్లు, కాపు సంక్షేమానికి రూ.3,306 కోట్లు, ఈబీసీ సంక్షేమానికి రూ.5,478 కోట్లు, బ్రాహ్మణ

www.ourstudycircle.in/upscpdf



Scanned with CamScanner
Website ➔ https://ourstudycircle.in

https://t.me/upsc_iassquad Website ➜ https://ourstudycircle.in https://t.me/upsc_iassquad

సంక్షేమానికి రూ.359 కోట్లు, ఎస్సీ సబ్‌ప్లాన్‌కు రూ.17,403 కోట్లు, ఎస్టీ సబ్ ప్లాన్‌కు రూ.6,131 కోట్లు 2021-22 బడ్జెట్‌లో వెచ్చించారు

- **బీసీల సంక్షేమానికి రూ.28,237.65 కోట్లు :** వెనుకబడిన తరగతు(బీసీ)ల కోసం వివిధ శాఖల కింద రూ.28,237.65 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు ఆ లెక్కలు విడిగా రూపొందించి అందించారు. వైఎస్సార్ చేయూత, జగనన్న అమ్మఒడి, వైఎస్సార్ ఆసరా వంటి సంక్షేమ పథకాల ద్వారా బీసీలకు రూ.8,600.81 కోట్ల మేర లబ్ధి కల్పించనున్నట్లు వివరించారు. మొత్తంగా రూ.11,840 కోట్లు ప్రతిపాదించారు.
- **మైనారిటీలకు రూ.3,840.72 కోట్లు :** రాష్ట్ర జనాభాలో మైనారిటీలు 8.81 శాతం మంది ఉన్నారంటూ వారికి రూ.3,840.72 కోట్ల మేర ప్రతిపాదనలు చూపించారు. 2021-22 ఆర్థిక సంవత్సరం నుంచి మైనారిటీ కార్యాచరణ పథకాన్ని ప్రారంభిస్తున్నామని, అందులో భాగంగానే వారికి ఏ శాఖ, ఏ పథకం కింద ఎన్ని నిధులు ఖర్చు చేస్తున్నామో వివరిస్తున్నట్లు ప్రభుత్వం పేర్కొంది.
- **ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ :** బడ్జెట్‌లో షెడ్యూల్డ్ కులాలు, గిరిజనుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం భారీగా నిధులు కేటాయించింది. ఎస్సీ సబ్‌ప్లాన్‌కు గత ఆర్థిక సంవత్సరంలో రూ.14,218.76 కోట్లు కేటాయించగా.. ఈసారి 17,403.14 కోట్లకు పెంచింది. తద్వారా గతేడాది కంటే రూ.3,184.38 కోట్లను ఎస్సీల కోసం అదనంగా కేటాయించింది. ఎస్టీ సబ్‌ప్లాన్‌కు 2020-21లో రూ.4,814.50 కోట్లు కేటాయించగా ఈసారి 27 శాతం(రూ.1,316.74 కోట్లు) అదనంగా పెంచుతూ రూ.6,131.24 కోట్ల మేర కేటాయింపులు జరిపింది.
- **ఈబీసీ సంక్షేమం :** 2020-21 బడ్జెట్‌లో రూ.5,088.55 కోట్లు కేటాయించగా 2021-22 బడ్జెట్‌లో 8 శాతం అధికంగా రూ.5,478 కోట్లు కేటాయించింది.

**వైఎస్ఆర్ ఆసరా, సున్నా వడ్డీ, చేయూత పథకాలకు కేటాయింపులు**

మహిళా సాధికారతకు బడ్జెట్‌లో అధిక ప్రాధాన్యతనిచ్చారు. ఇందుకోసం రూపొందించిన వైఎస్ఆర్ ఆసరా, సున్నా వడ్డీ, చేయూత పథకాలకు కేటాయింపులు చేశారు.



**వైఎస్ఆర్ ఆసరా :** వైఎస్ఆర్ ఆసరా పథకం ద్వారా 2019, ఏప్రిల్ 11 నాటికి ఉన్న 27,168 కోట్ల రూపాయల బ్యాంకు బకాయిల్లో.. మొదటి విడతగా 2020 సెప్టెంబర్ 11న 6,337 కోట్ల రూపాయలు విడుదల చేసింది. రెండవ విడతలో భాగంగా 2021-22 ఏడాదికి గాను మరో 6,337 కోట్ల రూపాయలను ఖర్చు చేయబోతున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది.

**వైఎస్ఆర్ సున్నా వడ్డీ :** రాష్ట్ర ప్రభుత్వం 2020 ఏప్రిల్ 24 వైఎస్ఆర్ సున్నా వడ్డీ పథకాన్ని ప్రారంభించింది. దీనిలో భాగంగా 2019-20 సంవత్సరానికి చెందిన రుణాలపై వడ్డీకి సంబంధించి 1400 కోట్ల రూపాయలను బదిలీ చేయడం జరిగింది. మొదటి విడతలో భాగంగా ఏప్రిల్ 2021లో ఈ పథకానికి 1,112 కోట్ల రూపాయలు విడుదల చేయగా.. 2021-22కు గాను మరో 1,112 కోట్ల రూపాయలను కేటాయించింది.

**వైఎస్ఆర్ చేయూత :** మహిళా సాధికారిత కోసం ప్రభుత్వం 2020 ఆగస్టు 12న వైఎస్ఆర్ చేయూత కార్యక్రమాన్ని ప్రారంభించింది. దీని ద్వారా 45-60 ఏళ్ల లోపు షెడ్యూల్డ్ కులాల, తెగల, వెనకబడిన తరగతుల, అల్ప సంఖ్యాక వర్గాలకు చెందిన 23 లక్షల 76 వేల మహిళా లబ్ధిదారులకు 4,455 కోట్ల రూపాయల ఆర్థిక సహాయాన్ని ప్రకటించింది. రెండో విడతలో భాగంగా 2021-22కు గాను మరో 4,455 కోట్లు కేటాయించింది.

**పరిశ్రమలు, మౌలిక సదుపాయాల అభివృద్ధికి రూ.3,673.34 కోట్లు**



రాష్ట్రంలో పారిశ్రామిక వసతులను పెంచడం ద్వారా పెట్టుబడులను ఆకర్షించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ సారి బడ్జెట్‌లో భారీగా నిధులు కేటాయించింది. ముఖ్యంగా కొప్పర్తిలోని వైఎస్సార్ ఈఎంసీ, విశాఖపట్నంలోని నాయుడుపేట క్లస్టర్లను ఈ ఏడాది అందుబాటులోకి తీసుకురావడం ద్వారా కొత్త పెట్టుబడులను ఆకర్షించాలని లక్ష్యంగా పెట్టుకుంది. 2020-21లో పరిశ్రమలు, మౌలిక వసతుల కల్పనకు రూ.2,705 కోట్లు కేటాయించగా.. 2021-22 ఆర్థిక సంవత్సరంలో రూ.968.34 కోట్లను పెంచి రూ.3,673.34 కోట్ల నిధులను కేటాయించింది. గతేడాదితో పోలిస్తే 35.79 శాతం అదనపు నిధులను పరిశ్రమల శాఖకు కేటాయించారు. ముఖ్యంగా రాష్ట్రంలో విశాఖ-చెన్నై, చెన్నై-బెంగళూరు, హైదరాబాద్-బెంగళూరు పారిశ్రామిక కారిడార్లను అభివృద్ధి చేస్తున్న ఏపీఐఐసీకి రూ.200 కోట్లు, వైఎస్సార్ జిల్లాలో నిర్మిస్తున్న వైఎస్సార్ ఈఎంసీకి రూ.200 కోట్లు కేటాయింపులు చేసింది. ఇదే సమయంలో సూక్ష్మ, చిన్న, మధ్యస్థాయి (ఎంఎస్ఎంఈ) పరిశ్రమల్లో మౌలిక వసతులు కల్పించడానికి రూ.60.93 కోట్లను కేటాయించింది. రాష్ట్ర ప్రభుత్వం సొంతంగా నిర్మిస్తున్న వైఎస్సార్ కడప స్టీల్ ప్లాంట్‌కు రూ.250 కోట్లను కేటాయించింది. రాష్ట్రంలో ఏర్పాటు చేసే పరిశ్రమలకు ప్రోత్సాహకాలు అందించేందుకు రూ.1,000 కోట్లు కేటాయించింది. రొయ్యల ప్రాసెసింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాలకు రాయితీల నిమిత్తం రూ.50 కోట్లను బడ్జెట్‌లో కేటాయించారు.

**రోడ్లు, భవనాలు, రవాణా శాఖకు రూ.7,594.06 కోట్లు**

2021-22 వార్షిక బడ్జెట్‌లో రోడ్లు, భవనాలు, రవాణా శాఖకు రూ.7,594.06 కోట్లు కేటాయించింది. గత ఏడాదితో పోలిస్తే రూ.1,005.48 కోట్లను అధికంగా కేటాయింపులు చేసింది.

- రాష్ట్రంలో 100 కి.మీ. మేర కొత్త రైల్వే లైన్ల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం తన వాటాగా రూ.200 కోట్లు కేటాయించింది.
- రోడ్ల విస్తరణకు మొత్తం రూ.883.57 కోట్లు కేటాయించారు. వాటిలో కోర్ రోడ్ నెట్‌వర్క్ పరిధిలోని రోడ్లు 340 కి.మీ., జిల్లా ప్రధాన రహదారులు 400కి.మీ., రాష్ట్ర ప్రధాన రహదారులు 15 కి.మీ., ఎస్టీ సబ్‌ప్లాన్ రహదారులు 50 కి.మీ., ఎస్సీ సబ్ ప్లాన్ రహదారులు 20 కి.మీ. ఉన్నాయి.
- రాష్ట్రంలో 10వేల కి.మీ. జిల్లా ప్రధాన రహదారులు, 900 కి.మీ. ఇతర రోడ్ల మరమ్మతులకు మొత్తం రూ.481 కోట్లు కేటాయించారు.
- మండల కేంద్రాలను అనుసంధానించే 100 కి.మీ. మేర రోడ్లను డబుల్ లేన్ రహదారులుగా విస్తరించేందుకు రూ.175.46 కోట్లు, 100 కి.మీ. మేర రోడ్లు/బ్రిడ్జిలు రీకన్‌స్ట్రక్షన్ ప్రాజెక్ట్‌కు రూ.175.46 కోట్లు కేటాయించారు.



Scanned with CamScanner
Website ➜ https://ourstudycircle.in

- మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో రోడ్ల అభివృద్ధికి రూ.123 కోట్లు, గ్రామీణ రహదారుల అభివృద్ధికి రూ.100 కోట్లు కేటాయించారు.
- రాయలసీమను అమరావతితో అనుసంధానించే 335 కి.మీ. 'అమరావతి-అనంతపురం ఎక్స్‌ప్రెస్ హైవే'ను రూ.18,055 కోట్లతో నిర్మించాలని గతంలోనే నిర్ణయించారు. అందులో భాగంగా 250 కి.మీ. మేర భూసేకరణ కోసం రూ.100 కోట్లు కేటాయించారు.
- సీఆర్ఐఎఫ్ పథకం కింద 700 కి.మీ. రోడ్ల అభివృద్ధి పనులకు రూ.400 కోట్లు కేటాయించారు. 7 రైల్వే ఓవర్ బ్రిడ్జిలు, అండర్ బ్రిడ్జిల కోసం భూసేకరణకు రూ.100 కోట్లు కేటాయించారు.
- రోడ్డు భద్రత కార్యకలాపాలకు రూ.150 కోట్లు కేటాయించారు.

## వివిధ రంగాల వారీగా 2021-22 బడ్జెట్ కేటాయింపులు

| రంగం | కేటాయింపు |
|---|---|
| ఈబీసీ సంక్షేమానికి | రూ.5,478 కోట్లు |
| కాపుల సంక్షేమం కోసం | రూ.3,306 కోట్లు |
| బ్రాహ్మణ సంక్షేమానికి | రూ.359 కోట్లు |
| ఎస్సీ సబ్ ప్లాన్‌కు | రూ.17,403 కోట్లు |
| ఎస్టీ సబ్ ప్లాన్‌కు | రూ. 6,131 కోట్లు |
| మైనార్టీ యాక్షన్ ప్లాన్ కింద | రూ.3,840.72 కోట్లు |
| మైనార్టీ సబ్ ప్లాన్ | రూ. 1,756కోట్లు |
| మహిళల అభివృద్ధికి | రూ.47,283.21 కోట్లు |
| వ్యవసాయ పథకాలకు | రూ.11,210 కోట్లు |
| విద్యా పథకాలకు | రూ.24,624 కోట్లు |
| వైఎస్ఆర్ పెన్షన్ కానుకకు | రూ.17 వేల కోట్లు |
| జగనన్న వసతి దీవెన కోసం | రూ.2,223.15 కోట్లు |
| వైఎస్ఆర్-పీఎం ఫసల్ బీమా యోజన | రూ.1802 కోట్లు |
| డ్వాక్రా సంఘాల సున్నా వడ్డీ చెల్లింపులకు | రూ.865 కోట్లు |
| పట్టణ ప్రాంత డ్వాక్రా మహిళలకు | రూ.247 కోట్లు |
| రైతులకు సున్నా వడ్డీ చెల్లింపులకు | రూ.500 కోట్లు |
| వైఎస్సార్ రైతు భరోసాకు | రూ.3,845.30 కోట్లు |
| వైఎస్ఆర్ కాపు నేస్తం కోసం | రూ.500 కోట్లు |
| వైఎస్ఆర్ జగనన్న చేదోడు పథకం | రూ.300 కోట్లు |
| వైఎస్ఆర్ వాహన మిత్ర కోసం | రూ.285 కోట్లు |
| వైఎస్ఆర్ నేతన్న నేస్తం కోసం | రూ.190 కోట్లు |
| వైఎస్ఆర్ మత్స్యకార భరోసా కోసం | రూ.120 కోట్లు |
| మత్స్యకారులకు డీజిల్ సబ్సిడీ కోసం | రూ.50 కోట్లు |
| అగ్రిగోల్డ్ బాధితులకు చెల్లింపుల కోసం | రూ.200 కోట్లు |
| రైతులకు ఎక్స్‌గ్రేషియా కోసం | రూ.20 కోట్లు |
| లా నేస్తం కోసం | రూ.16.64 కోట్లు |
| ఈబీసీ నేస్తం కోసం | రూ.500 కోట్లు |
| వైఎస్ఆర్ ఆసరా కోసం | రూ.6,337 కోట్లు |
| అమ్మఒడి పథకం కోసం | రూ.6,107 కోట్లు |
| వైఎస్ఆర్ చేయూత కోసం | రూ.4,455 కోట్లు |
| రైతు పథకాల కోసం | రూ.11,210.80 కోట్లు |
| వైఎస్ఆర్ టెస్టింగ్ ల్యాబ్‌లకు | రూ.85.57 కోట్లు |
| వైఎస్ఆర్ ఉచిత పంటల బీమాకు | రూ.1802.82 కోట్లు |
| వ్యవసాయరంగంలో యాంత్రీకరణకు | రూ.739.46 కోట్లు |
| వైఎస్ఆర్ పశువుల నష్టపరిహారానికి | రూ.50 కోట్లు |

| రంగం | కేటాయింపు |
|---|---|
| విద్యా రంగానికి | రూ.24,624.22 కోట్లు |
| స్కూళ్లలో నాడు-నేడుకు | రూ.3,500 కోట్లు |
| జగనన్న గోరుముద్ద కోసం | రూ.1200 కోట్లు |
| జగనన్న విద్యాకానుక కోసం | రూ.750 కోట్లు |
| ఉన్నత విద్య కోసం | రూ.1973 కోట్లు |
| ఆరోగ్య రంగానికి | రూ.13,840.44 కోట్లు |
| ఆరోగ్యశ్రీ, మందుల కొనుగోలుకు | రూ.2,248.94 కోట్లు |
| వైఎస్సార్ ఆరోగ్యశ్రీకి | రూ.2,258 కోట్లు |
| ఆస్పత్రుల్లో నాడు-నేడు కార్యక్రమానికి | రూ.1535 కోట్లు |
| కోవిడ్‌పై పోరాటానికి | రూ.1000 కోట్లు |
| ఏపీవీవీపీ ఆస్పత్రుల్లో శానిటేషన్‌కు | రూ.100 కోట్లు |
| శ్రీకాకుళం జిల్లా పలాస ఆస్పత్రికి | రూ.50 కోట్లు |
| హౌసింగ్, మౌలిక వసతులకు | రూ.5,661 కోట్లు |
| పరిశ్రమలకు ఇన్సెంటివ్‌ల కోసం | రూ.1000 కోట్లు |
| ఎలక్ట్రానిక్ మ్యానుఫ్యాక్చరింగ్‌కు | రూ.200 కోట్లు |
| కడప స్టీల్ ప్లాంటుకు | రూ.250 కోట్లు |
| ఏపీఐఐసీకి | రూ.200 కోట్లు |
| పరిశ్రమల ఏర్పాటు ప్రోత్సాహక రాయితీలకు | రూ.1000 కోట్లు |
| వైఎస్సార్ ఎలక్ట్రానిక్ మాన్యుఫ్యాక్చరింగు క్లస్టర్‌కు | రూ.200 కోట్లు |
| ఎంఎస్ఎంఈలో మౌలిక వసతులకు | రూ.60.93 కోట్లు |
| పారిశ్రామిక మౌలిక సదుపాయాలకు | రూ.3,673.34 కోట్లు |
| భూముల రీ సర్వేకు | రూ.206.97 కోట్లు |
| పులివెందుల ప్రాంత అభివృద్ధికి | రూ.100 కోట్లు |
| రోడ్లు భవనాల శాఖకు | రూ.7,594.6 కోట్లు |
| ఎనర్జీ రంగానికి | రూ.6,637 కోట్లు |
| వైఎస్ఆర్ సంపూర్ణ పోషణకు | రూ.1,556.39 కోట్లు |
| వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ ప్లస్‌కు | రూ.243.61 కోట్లు |
| దిశ కోసం | రూ.33.75 కోట్లు |
| అంగన్‌వాడీల్లో నాడు-నేడు కార్యక్రమాలకు | రూ.278 కోట్లు |
| వైఎస్ఆర్ బీమాకు | రూ.372.12 కోట్లు |
| అర్చకులకు ప్రోత్సాహకాలు | రూ.120 కోట్లు |
| పాస్టర్లకు | రూ.40 కోట్లు |
| ఇమాంలు, మౌజంలకు | రూ.80 కోట్లు |
| పురపాలక, పట్టణ అభివృద్ధి శాఖకు | రూ.8,727 కోట్లు |
| నీటిపారుదల శాఖకు | రూ.13,237.78 కోట్లు |
| పోలవరం ప్రాజెక్టుకు | రూ.4,510 కోట్లు |

www.ourstudycircle.in/upscpdf/



Scanned with CamScanner

https://t.me/upsc_iassquad Website ➔ https://ourstudycircle.in https://t.me/upsc_iassquad

# రూ.31,256.36 కోట్లతో వ్యవసాయ బడ్జెట్ 2021-22

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ మంత్రి కురసాల కన్నబాబు మే 20న శాసనసభలో వ్యవసాయ బడ్జెట్ ప్రవేశపెట్టారు. వ్యవసాయ బడ్జెట్‌ను శాసనమండలిలో ఉపముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్ ప్రవేశపెట్టారు. 2019-20లో రూ.28,866 కోట్లతో తొలి వ్యవసాయ బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన రాష్ట్ర ప్రభుత్వం 2020-21లో కేటాయింపులను రూ.29,159.97 కోట్లకు పెంచింది. 2021-22 ఏడాదికి గానూ ఏకంగా రూ.31,256.36 కోట్లు కేటాయించింది. గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది రూ.2,096.38 కోట్లను అదనంగా బడ్జెట్‌లో కేటాయింపులు జరిపింది.

- వైఎస్సార్ రైతు భరోసా-పీఎం కిసాన్ పథకం కింద గతేదాది 51.95 లక్షల రైతు కుటుంబాలకు రూ.6,928 కోట్లు పంపిణీ చేయగా.. ఈ ఏడాది ఈ పథకానికి రూ.6,976.50 కోట్లు కేటాయించింది.
- వ్యవసాయ రంగాన్ని ఉపాధి హామీ పథకంతో అనుసంధానించాలన్న ప్రభుత్వ ఆలోచనకు అనుగుణంగా ఈ ఏడాది రూ.8,116.16 కోట్లు కేటాయించారు. వ్యవసాయ యాంత్రీకరణ కోసం గతేదాది 207.83 కోట్లు కేటాయిస్తే ఈ ఏడాది ఆర్బీకేలకు అనుసంధానంగా కస్టమ్ హైరింగ్ సెంటర్ల ద్వారా యంత్ర సేవా కేంద్రాలు ఏర్పాటు కోసం రూ.739.46 కోట్ల కేటాయింపులు పెంచారు. వైఎస్సార్ ఉచిత పంటల బీమా పథకం కింద గత బడ్జెట్‌లో రూ.500 కోట్లు కేటాయిస్తే.. ఈ ఏడాది మూడున్నర రెట్లు పెంచారు. ప్రస్తుత బడ్జెట్‌లో ఏకంగా రూ.1,802.82 కోట్లు కేటాయించారు.
- గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే లక్ష్యంతో పశు సంవర్ధక, మత్స్య శాఖలకు గతేదాదితో పోలిస్తే ఈ ఏడాది భారీగా కేటాయింపులు జరిపారు. గతేదాది పశు సంవర్ధక శాఖకు రూ.854.78 కోట్లు కేటాయిస్తే.. ఈ ఏడాది రూ.1,026.37 కోట్లు కేటాయించారు. గతేదాదితో పోలిస్తే 171.59 కోట్లను అదనంగా కేటాయించారు. మత్స్య శాఖకు గతేదాది రూ.299 కోట్లు కేటాయిస్తే.. ఈ ఏడాది రూ.329.48 కోట్లు కేటాయించారు. వ్యవసాయ రంగానికి అనుబంధంగా ఉన్న సహకార శాఖకు గత బడ్జెట్‌లో రూ.248.38 కోట్లు కేటాయిస్తే ఈ ఏడాది రూ.303.04కోట్లకు పెంచారు.
- గత రెండేళ్లలో వ్యవసాయ, అనుబంధ రంగాల కోసం రూ.68 వేల కోట్లను ప్రభుత్వం ఖర్చు చేసింది. రైతు భరోసా-పీఎం కిసాన్ కింద రూ.17,029.88 కోట్లు, సున్నా వడ్డీ పంట రుణాల కింద రూ.573 కోట్లు, ఉచిత పంటల బీమా కోసం రూ.1,252 కోట్లు, పంట నష్టపరిహారం కోసం రూ.1,038 కోట్లు, ధాన్యం కొనుగోలు కోసం రూ.18,343 కోట్లు, ఇతర పంటల ఉత్పత్తుల కొనుగోళ్ల కోసం రూ.4,761 కోట్లు, ఉచిత విద్యుత్ కోసం రూ.17,430 కోట్లు, విద్యుత్ ఫీడర్ ఛానళ్ల సామర్థ్యం పెంచేందుకు రూ.1,700 కోట్లు, సూక్ష్మ సేద్యం కోసం రూ.1,224 కోట్లు ఆక్వా రైతులకు విద్యుత్ రాయితీ కింద రూ.1,520 కోట్లు ఖర్చు చేశారు.

### వైఎస్సార్ ఉచిత పంటల బీమా

రైతులపై ఒక్క రూపాయి కూడా భారం లేకుండా ఉచిత పంటల బీమాను అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ఈసారి 1802 కోట్ల 82 లక్షల రూపాయలు కేటాయించింది. అదే విధంగా అర్హత గల రైతులందరికీ బీమా సదుపాయాలు అందించుటకొరకు ఆంధ్రప్రదేశ్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ(ఏపీజీఐసీ) అనే ప్రభుత్వ కంపెనీని స్థాపించనున్నట్లు తెలిపింది.

**వ్యవసాయ బడ్జెట్‌లో కేటాయింపులు (రూ.కోట్లలో)**

| విభాగం | కేటాయింపు |
|---|---|
| వ్యవసాయ శాఖ | 12,049.29 |
| ఉద్యాన శాఖ | 537.03 |
| పట్టు పరిశ్రమ | 97.36 |
| పశు సంవర్ధక శాఖ | 1,026.37 |
| మత్స్యశాఖ | 329.48 |
| సహకార శాఖ | 303.04 |
| వ్యవసాయ మార్కెటింగ్ | 610.80 |
| ఉపాధి హామీ పథకంలో అనుసంధానిస్తూ | 9,110.10 |
| వైఎస్సార్ రైతు భరోసా-పీఎం కిసాన్ | 6,876.50 |
| ఉచిత విద్యుత్ పథకం | 5,000 |
| ప్రకృతి వైపరీత్యాల సహాయ నిధి | 2,000 |
| ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం | 359.78 |
| డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం | 69.91 |
| శ్రీవెంకటేశ్వర పశు వైద్య విశ్వవిద్యాలయం | 147.30 |
| వ్యవసాయ యాంత్రీకరణ | 739.46 |
| వైఎస్సార్ ఉచిత పంటల బీమా | 1,802.82 |
| మల్టీపర్పస్ ఫెసిలిటీ సెంటర్లు | 610.80 |
| (శీతలీకరణ గిడ్డంగులు, గోదాముల నిర్మాణం) | |
| వైఎస్సార్ పశు నష్టపరిహారం | 50 |
| ప్రకృతి వ్యవసాయం | 311.62 |
| వైఎస్సార్ సమగ్ర వ్యవసాయపరీక్షా కేంద్రాలు | 88.57 |
| పశువుల దాణా కోసం (పశుగ్రాస భద్రతా పథకం) | 101.47 |

### వైఎస్సార్ సున్నా వడ్డీ పంట రుణాలు

అర్హత గల రైతుల బ్యాంకు ఖాతాలలోనే ప్రభుత్వం నేరుగా వడ్డీ రాయితీ మొత్తాన్ని జమచేస్తోంది. 2014-15 నుంచి 2018-19 వరకు చెల్లించవలసిన రూ. 688 కోట్ల బకాయిలను కూడా సీఎం జగన్ ప్రభుత్వమే చెల్లించింది. తద్వారా 51 లక్షల 81 వేల మంది లబ్ధి పొందారు. ఇక 2021-22 సంవత్సరానికి గానూ ఈ పథకం కోసం.. రూ. 500 కోట్లు కేటాయించింది.

### వైఎస్సార్ రైతు భరోసా కేంద్రాలు

ప్రభుత్వం 10,544 గ్రామీణ, 234 పట్టణ వైఎస్సార్ రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసింది. సమీకృత వ్యవసాయ పెట్టుబడి, రైతు విజ్ఞాన కేంద్రాలుగా ఇవి పనిచేస్తున్నాయి. ఇక వ్యవసాయ, ఉద్యానవన ఉత్పత్తులలో మార్కెట్ జోక్యం కోసం రూ. 3 వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. 2021-22 ఏడాదికి గానూ ధరల స్థిరీకరణ నిధి భర్తీ కోసమై రూ. 500 కోట్లు కేటాయించింది.

www.ourstudycircle.in/upsc



Scanned with CamScanner
Website ➔ https://ourstudycircle.in

https://t.me/upsc_iassquad Website ➜ https://ourstudycircle.in https://t.me/upsc_iassquad




# సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సూచీ-2020-21

మూడో విడత సుస్థిర అభివృద్ధి లక్ష్యాల(సస్టయినబుల్ డెవలప్‌మెంట్ గోల్స్ -ఎస్‌డీజీ) సూచిక డ్యాష్‌బోర్డు, 2020-21 నివేదికను నీతి ఆయోగ్ వైస్ ఛైర్మన్ రాజీవ్‌కుమార్, సీఈఓ అమితాబ్ కాంత్‌లు 2021 జూన్ 3న ఢిల్లీలో విడుదల చేశారు. 'సుస్థిర అభివృద్ధి లక్ష్యాల ఇండియా సూచిక & డ్యాష్‌బోర్డ్ 2020-21 దశాబ్దపు కార్యాచరణలో భాగస్వామ్యాలు' పేరుతో ఈ నివేదిక రూపొందింది.

దేశంలో ఈ సుస్థిర అభివృద్ధి లక్ష్యాల అమలు పర్యవేక్షణ బాధ్యతలను నీతి అయోగ్ నిర్వహిస్తుంది. ఐక్యరాజ్య సమితి రూపొందించిన సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు -2030 అమలు దిశగా దేశంలోని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల పురోగతి ఆధారంగా 'కేంద్ర గణాంకాలు, కార్యక్రమాలు అమలు శాఖ' గ్లోబల్ గ్రీన్ గ్రోత్ ఇన్‌స్టిట్యూట్ మరియు భారతదేశంలోని ఐక్యరాజ్యసమితి విభాగంలు కలిసి ఈ నివేదికను రూపొందించాయి. భారత సుస్థిర అభివృద్ధి సూచీ పురోగతిని గుర్తించడం కోసం నేషనల్ ఇండికేటర్ ఫ్రేమ్ వర్క్‌లోని 306 జాతీయ ఇండికేటర్లలో రాష్ట్రాలు మరియు కేంద్ర పాలిత ప్రాంతాలకు సంబంధించి 115 ప్రధాన సూచికలను నీతి ఆయోగ్ ఎంపిక చేసింది.

### ముఖ్యాంశాలు

- సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సూచిలో 75 స్కోర్ సాధించి కేరళ మొదటి స్థానంలో నిలవగా 74 స్కోర్‌తో హిమాచల్‌ప్రదేశ్, తమిళనాడు సంయుక్తంగా రెండో స్థానంలో ఉన్నాయి. 72 స్కోర్ సాధించి ఆంధ్రప్రదేశ్, గోవా, కర్ణాటక, ఉత్తరాఖండ్‌లు మూడోస్థానాన్ని పంచుకున్నాయి.
- తొలి ఐదు స్థానాల్లో నాలుగు దక్షిణాది రాష్ట్రాలు, రెండు హిమాలయ రాష్ట్రాలు, సిక్కిం, మహారాష్ట్ర, గోవా కలిపి మొత్తం 9 రాష్ట్రాలు నిలిచాయి.
- 52 స్కోర్‌తో బిహార్ చిట్టచివరి స్థానానికి పరిమితమైంది.
- కేంద్ర పాలిత ప్రాంతాల్లో చండీగఢ్ 79 స్కోర్‌తో అగ్రస్థానంలో నిలిచింది.
- 2019 స్కోరు నుంచి మెరుగుదల విషయంలో 2020-21వ సంవత్సరపు సూచీ ప్రకారం మిజోరాం, హర్యానా, ఉత్తరాఖండ్ అగ్రశ్రేణిలో లక్ష్యాలు సాధించాయి. మిజోరాం 12 పాయింట్లు, హర్యానా 10 పాయింట్లు, ఉత్తరాఖండ్ 8 పాయింట్లు ఎక్కువగా సాధించాయి.
- 2018-19, 2019-20 సంవత్సరాల సూచీలతో పోల్చినపుడు ఈ తాజా నివేదిక ఎంతో మెరుగుదల సాధించినట్టే చెప్పవచ్చు. దేశం మొత్తమ్మీద సుస్థిర అభివృద్ధి లక్ష్యాల స్కోరు 6 పాయింట్లు మెరుగుపడింది. 2019లో 60 పాయింట్లు ఉన్న స్కోరు 2020-21లో 66 పాయింట్లకు చేరింది. స్వచ్ఛమైన నీరు, పారిశుద్ధ్యం అనే ఆరవ లక్ష్యం, అందుబాటు ధరల్లో స్వచ్ఛమైన ఇంధనం అనే 7వ లక్ష్యం సాధనలో దేశవ్యాప్తంగా అత్యుత్తమ పనితీరు కనబరిచినందునే సుస్థిర అభివృద్ధిలో ఈ సానుకూల పరిమాణం సాధ్యమైంది.

### రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల పనితీరు

తాజా నివేదికలో మొత్తం 17 సుస్థిరాభివృద్ధి లక్ష్యాలకుగాను 16 లక్ష్యాలకు సంబంధించి ప్రగతిని పొందుపరచడం జరిగింది. 17వ లక్ష్యం అయిన 'అంతర్జాతీయ భాగస్వామ్యం'ను ఈ నివేదిక నుంచి తొలగించడం జరిగింది. ఈ నివేదికలో ప్రతి రాష్ట్రం / కేంద్ర పాలిత ప్రాంతంనకు ప్రతి లక్ష్యంనకు సంబంధించిన ప్రగతికి 0-100 మధ్య స్కోరును గుర్తించిన 13 సుస్థిరాభివృద్ధి లక్ష్యాలకు ఆయా రాష్ట్రాలు / కేంద్రపాలిత ప్రాంతాలు సాధించిన పురోగతి ఆధారంగా ఇవ్వడం జరిగింది. అలాగే ఆయా రాష్ట్రాలు / కేంద్ర పాలిత ప్రాంతాలు సాధించిన పురోగతి ఆధారంగా దేశంలోని మొత్తం రాష్ట్రాలు మరియు కేంద్ర పాలిత ప్రాంతాలను నాలుగు కేటగిరీలుగా గుర్తించడం జరిగింది. దీనిలో భాగంగా '0-49' మధ్య స్కోరు సాధించిన రాష్ట్రాలు / కేంద్ర పాలిత ప్రాంతాలను' ఆశావాహకులు (ఆస్పిరెంట్)'గాను, '50-64'



Scanned with CamScanner
Website ➜ https://ourstudycircle.in

https://t.me/upsc_iassquad Website ➔ https://ourstudycircle.in https://t.me/upsc_iassquad

మధ్య స్కోరు సాధించిన రాష్ట్రాలు / కేంద్ర పాలిత ప్రాంతాలను క్రియాశీలురు (పెర్‌ఫార్మర్)గాను, '65-99' మధ్య స్కోరు సాధించిన రాష్ట్రాలు / కేంద్ర పాలిత ప్రాంతాలను 'ముందు వరుస (ఫ్రంట్ రన్నర్)గాను, '100' స్కోరు సాధించిన రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలను 'సాధకులు (అఛీవర్)'గాను విభజించడం జరిగింది. తాజా నివేదిక ప్రకారం SDG ఇండియా ఇండెక్స్ స్కోరు ఆధారంగా కేటగిరీల వారీగా రాష్ట్రాలు / కేంద్రపాలిత ప్రాంతాల వివరాలు క్రింది విధంగా ఉన్నాయి.

| అంశము | రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలు |
|---|---|
| ఆశావహులు | ఏ రాష్ట్రం లేదు |
| క్రియాశీలురు | మణిపూర్, మధ్యప్రదేశ్, పశ్చిమ బెంగాల్, ఛత్తీస్‌గఢ్, నాగాలాండ్, ఒడిశా, అరుణాచల్‌ప్రదేశ్, మేఘాలయ, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్ , అస్సాం , బిహార్, జార్ఖండ్ రాష్ట్రాలు. దాద్రా నాగర్ హవేలీ, డయ్యూడామన్ |
| ముందు వరుస | కేరళ, హిమాచల్‌ప్రదేశ్, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, గోవా, కర్ణాటక, ఉత్తరాఖండ్, సిక్కిం, మహారాష్ట్ర, తెలంగాణ, గుజరాత్, మిజోరాం, పంజాబ్, హర్యానా , త్రిపుర రాష్ట్రాలు. చండీగఢ్, ఢిల్లీ, లక్షద్వీప్, పుదుచ్చేరి, అండమాన్ నికోబార్ దీవులు, జమ్మూ, కశ్మీర్, లడ్డాఖ్ |
| సాధకులు | ఏ రాష్ట్రమూ సాధించలేదు. |





2019లో అగ్రశ్రేణి రాష్ట్రాల కేటగిరీకి చెందిన పది రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాతాలు 65 నుంచి 99 పాయింట్ల స్కోర్లు సాధించగా, 2020-21లో మరో 12 రాష్ట్రాలు,కేంద్ర పాలిత ప్రాంతాలు ఇదే కేటగిరీలో చేరాయి. ఉత్తరాఖండ్, గుజరాత్, మహారాష్ట్ర, మిజోరాం, పంజాబ్, హర్యానా, త్రిపుర, ఢిల్లీ, లక్షద్వీప్, అండమాన్ నికోబార్ దీవులు, జమ్ము కాశ్మీర్, లధక్ వంటి రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు.. 65 నుంచి 99 పాయింట్లు సాధించి అగ్రశ్రేణి రాష్ట్రాలుగా ఎదిగాయి.

తాజా నివేదిక ఆధారంగా విభాగాల వారీగా ఆయా రాష్ట్రాలు సాధించిన ప్రగతికి సంబంధించి ఉత్తమ రాష్ట్రాలు / కేంద్రపాలిత ప్రాంతాలుగా క్రింది వాటిని గుర్తించడం జరిగింది.

1. పేదరికం లేకపోవడం (SDG-1) : తమిళనాడు, ఢిల్లీ
2. ఆకలి లేని స్థితి(SDG-2) : కేరళ, చండీగఢ్
3. మంచి ఆరోగ్యం మరియు శ్రేయస్సు (SDG-3) : గుజరాత్, ఢిల్లీ
4. నాణ్యమైన విద్య (SDG-4) : కేరళ, చండీగఢ్
5. లింగ సమానత్వం(SDG-5) : ఛత్తీస్‌గఢ్, అండమాన్ మరియు నికోబార్ దీవులు
6. పరిశుభ్రమైన నీరు మరియు పారిశుధ్యం(SDG-6) : గోవా, లక్షద్వీప్
7. చౌకైన మరియు శుభ్రమైన శక్తి వనరులు (SDG-7) : ఆంధ్రప్రదేశ్, గోవా, హర్యానా, హిమాచల్ ప్రదేశ్, కర్ణాటక, కేరళ, మహారాష్ట్ర, మిజోరాం, పంజాబ్, రాజస్థాన్, సిక్కిం, తమిళనాడు, తెలంగాణ, ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్, అండమాన్ మరియు నికోబార్ దీవులు, చండీగఢ్, ఢిల్లీ, జమ్మూ కాశ్మీర్, లడఖ్.
8. గౌరవప్రదమైన పని మరియు ఆర్థిక వృద్ధి (SDG-8) : హిమాచల్ ప్రదేశ్, చండీగర్
9. పరిశ్రమ, ఆవిష్కరణ మరియు మౌలిక సదుపాయాలు(SDG-9) : గుజరాత్, ఢిల్లీ
10. అసమానతల తగ్గింపు (SDG-10) : మేఘాలయ, చండీగర్
11. సుస్థిర నగరాలు మరియు సమాజాలు(SDG-10) :పంజాబ్, చండీగర్
12. సుస్థిర వినియోగము మరియు ఉత్పత్తి (SDG-12) : త్రిపుర, జమ్మూ కాశ్మీర్, లడఖ్
13. పర్యావరణ కార్యాచరణ (SDG-13) : ఒడిశా, అండమాన్ మరియు నికోబార్ దీవులు
14. జలాంతర జీవితం (SDG-14) : ఒడిశా
15. భూమిపై జీవితం (SDG-15) : అరుణాచల్ ప్రదేశ్, చండీగర్
16. శాంతి, న్యాయము మరియు దృఢమైన సంస్థలు (SDG-16) : ఉత్తరాఖండ్, పుదుచ్చేరి

**మూడవ స్థానంలో ఆంధ్రప్రదేశ్**



నీతి ఆయోగ్ ప్రకటించిన సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సూచికలో 72 మార్కులతో గోవా, కర్ణాటక, ఉత్తరాఖండ్‌లతో కలిసి ఆంధ్రప్రదేశ్ మొత్తంగా 4వ ర్యాంక్‌తో మూడవ స్థానంలో నిలిచింది. 72 మార్కులతో ఆంధ్రప్రదేశ్, గోవా, కర్ణాటక, ఉత్తరాఖండ్‌లు మూడోస్థానాన్ని పంచుకున్నాయి. తాజాగా మూడో విడత సూచీలో చౌక, సురక్షిత ఇంధన శక్తిలో వందకు వంద పాయింట్లు సాధించి ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో నిలిచింది. ఏపీ, తెలంగాణ సహా మరో 14 రాష్ట్రాలు, 5 కేంద్ర పాలిత ప్రాంతాలు కూడా ఈ విభాగంలో నూరు పాయింట్లు సాధించాయి. మిగిలిన వేటిలోనూ ఏపీకి అలా రాలేదు. మొత్తం 72 మార్కులతో ఆంధ్రప్రదేశ్ మూడోస్థానంలో నిలిచినా.. విభాగాలవారీగా చూసినప్పుడు 5 అంశాల్లోనే టాప్5లో ఉంది. 7 విభాగాల్లో 6-9 స్థానాల్లో, 4 విభాగాల్లో 10-19 స్థానాలకు పరిమితమైంది. క్రితంసారితో పోలిస్తే విద్యా నాణ్యత, రక్షిత నీరు, పారిశుద్ధ్యం, గౌరవప్రదమైన పని, ఆర్థికాభివృద్ధి, ఇండస్ట్రీ, ఇన్నోవేషన్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, భూమిపై జీవనం, శాంతి, న్యాయం, బలమైన వ్యవస్థల విభాగంలో ఆంధ్రప్రదేశ్‌కు మార్కులు తగ్గాయి. మిగిలిన అంశాల్లో పెరిగాయి. విద్యానాణ్యతలో ఉత్తర్‌ప్రదేశ్‌కంటే వెనుక నిలిచింది. 2019 డిసెంబరు 30న ఆవిష్కరించిన సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సూచికలో ఆంధ్రప్రదేశ్ 67 పాయింట్ల స్కోరుతో 3వ స్థానంలో నిలిచింది. అంతకుముందు ఏడాది




Scanned with CamScanner
Website ➔ https://ourstudycircle.in

https://t.me/upsc_iassquad Website ➔ https://ourstudycircle.in https://t.me/upsc_iassquad

2018 మొదటి సుస్థిరాభివృద్ధి సూచీలో 64 పాయింట్ల స్కోరుతో నాలుగో స్థానంలో ఉంది.

| సూచిక | స్కోర్ | ర్యాంక్ |
|---|---|---|
| 1. పేదరికం లేకపోవడం | 81 | 5 |
| 2. ఆకలి లేని స్థితి | 52 | 14 |
| 3. మంచి ఆరోగ్యము మరియు క్షేమము | 77 | 7 |
| 4. నాణ్యమైన విద్య | 50 | 19 |
| 5. లింగ సమానత్వం | 58 | 5 |
| 6. రక్షిత నీరు, పారిశుధ్యం | 92 | 4 |
| 7. అందుబాటు ధరల్లో నాణ్యమైన శక్తి వనరులు | 100 | 1 |
| 8. గౌరవప్రదమైన పని, ఆర్థిక వృద్ధి | 67 | 6 |
| 9. పరిశ్రమ, ఆవిష్కరణ మరియు మౌలిక సదుపాయాలు | 52 | 13 |
| 10. అసమానతల తగ్గింపు | 74 | 6 |
| 11. సుస్థిర నగరాలు, సమాజాలు | 78 | 11 |
| 12. సుస్థిర వినియోగము మరియు ఉత్పత్తి | 84 | 6 |
| 13. పర్యావరణ కార్యాచరణ | 63 | 7 |
| 14. జలాంతర జీవము | 79 | 2 |
| 15. భూమిపై జీవనం | 69 | 9 |
| 16. శాంతి, న్యాయము మరియు ధృఢమైన సంస్థలు | 77 | 9 |

## ఆరో స్థానంలో తెలంగాణ



నీతి ఆయోగ్ ప్రకటించిన సుస్థిరాభివృద్ధి సూచికలో తెలంగాణ మొత్తంగా 10వ ర్యాంక్‌తో ఆరో స్థానంలో నిలిచింది. తెలంగాణ 69 మార్కులు పొందింది. గత సంవత్సరం ఐదో స్థానంలో ఉంది. 16 లక్ష్యాల్లో తెలంగాణ ఒక్క అందుబాటు ధరల్లో, నాణ్యమైన ఇంధన లభ్యత విభాగంలోనే 100 మార్కులు సాధించింది. 15 రాష్ట్రాలతో కలిసి మొదటి స్థానంలో నిలిచింది. మిగిలిన ఏ విభాగంలోనూ అగ్రస్థానం సాధించలేదు. విభాగాల వారీగా చూసినప్పుడు 4 అంశాల్లో మాత్రమే టాప్-5లో నిలిచింది. మిగిలిన అన్ని విభాగాల్లో 10-23 స్థానాలకు పరిమితమైంది. మిషన్ భగీరథ పథకం కారణంగా గ్రామాలకు రక్షితనీరు అందించడంతో ఆ విభాగంలో రెండో స్థానంలో నిలిచింది. గోవా మొదటి స్థానం పొందింది. విద్య నాణ్యత, గౌరవప్రదమైన పని, ఆర్థికాభివృద్ధి, పరిశ్రమలు(ఇండస్ట్రీ), వినూత్న ఆలోచనలు (ఇన్నోవేషన్), మౌలిక సదుపాయాలు(ఇన్‌ఫ్రాస్ట్రక్చర్), అసమానతల తగ్గింపు, పర్యావరణ పరిరక్షణకు కార్యాచరణ, భూమిపై జీవనం, శాంతి, న్యాయం, బలమైన వ్యవస్థల విభాగాల్లో గత ఏడాదితో పోలిస్తే మార్కులు తగ్గాయి.

| సూచిక | స్కోర్ | ర్యాంక్ |
|---|---|---|
| 1. పేదరికం లేకపోవడం | 68 | 15 |
| 2. ఆకలి లేకపోవడం | 50 | 17 |
| 3. వైద్యం, ఆరోగ్యం | 67 | 19 |
| 4. నాణ్యమైన విద్య | 63 | 10 |
| 5. లింగ సమానత్వం | 41 | 23 |
| 6. రక్షిత నీరు, పారిశుధ్యం | 96 | 2 |
| 7. అందుబాటు ధరల్లో నాణ్యమైన విద్యుత్తు | 100 | 1 |
| 8. గౌరవప్రదమైన పని, ఆర్థిక వృద్ధి | 73 | 3 |
| 9. పరిశ్రమ, నవకల్పనలు మరియు మౌలిక సదుపాయాలు | 59 | 10 |
| 10. అసమానతల తగ్గింపు | 67 | 17 |
| 11. సుస్థిర నగరాలు, సమాజాలు | 76 | 15 |
| 12. సుస్థిర వినియోగము మరియు ఉత్పత్తి | 73 | 20 |
| 13. పర్యావరణ కార్యాచరణ | 43 | 22 |
| 14. జలాంతర జీవము | - | - |
| 15. భూమిపై జీవనం | 81 | 4 |
| 16. శాంతి, న్యాయం, బలమైన వ్యవస్థలు | 71 | 20 |

## సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు

సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు (SDG) అనేవి 2030 నాటికి ప్రపంచంలోని బహుముఖ రంగాలలో పేదరికాన్ని రూపుమాపడానికి మరియు ప్రజలు, సమస్త మిత్రమ మరియు శ్రేయో సమృద్ధి కోసం ఒక సమానమైన, న్యాయమైన, మరియు సురక్షితమైన ప్రపంచమును రూపొందించడానికి తీసుకున్న ఒక ధృఢమైన, సార్వత్రిక ఒప్పందము సుస్థిర అభివృద్ధి లక్ష్యాల అమలు కాలం 2016 జనవరి1 నుంచి 2030 డిసెంబర్ 31గా గుర్తించడం జరిగింది. ఈ మధ్య కాలంలో ఈ లక్ష్యాలను సాధించాల్సి ఉంటుంది.

- **1వ లక్ష్యము :** పేదరిక రాహిత్యం (No poverty)
- **2వలక్ష్యం :** ఆకలి లేని స్థితి (Zero Hyger)
- **3వ లక్ష్యము :** మంచి ఆరోగ్యము మరియు క్షేమము (Good health and well-being)
- **4వ లక్ష్యము :** నాణ్యమైన విద్య (Quality education)
- **5వ లక్ష్యము :** లింగ సమానత్వము (Genter equality)
- **6వ లక్ష్యము :** రక్షిత నీరు, పారిశుధ్యం (Clean water and sanitation)
- **7వ లక్ష్యము :** అందుబాటు ధరల్లో నాణ్యమైన శక్తి వనరులు (affodable and clean energy)
- **8వ లక్ష్యము :** హుందాతో కూడిన పని మరియు ఆర్థిక వృద్ధి (Decant work and economic growth)
- **9వ లక్ష్యము :** పరిశ్రమ, నవకల్పనలు మరియు మౌలిక సదుపాయాలు (Industry, innovation and infrastructure)
- **10వ లక్ష్యము :** అసమానతల తగ్గింపు (Reduced inequality)
- **11వ లక్ష్యము :** సుస్థిరమైన నగరాలు మరియు సమాజాలు (Sustainable cities and community)
- **12వ లక్ష్యము :** సుస్థిర వినియోగము మరియు ఉత్పత్తి (Sustainable consumption and production)
- **13వ లక్ష్యము :** పర్యావరణ కార్యాచరణ (Climate action)
- **14వ లక్ష్యము :** జలాంతర జీవము (Life below water)
- **15వ లక్ష్యము :** భూమిపై జీవము (Life on land)
- **16వ లక్ష్యము :** శాంతి, న్యాయము మరియు ధృఢమైన సంస్థలు (Peace, justice and strong institutions)
- **17వ లక్ష్యము :** లక్ష్యాల కొరకు భాగస్వామ్యాలు (Partnerships for the goals)



Scanned with CamScanner
Website ➔ https://ourstudycircle.in

https://t.me/upsc_iassquad Website ➔ https://ourstudycircle.in https://t.me/upsc_iassquad

# కరోనా బాధిత చిన్నారులకు, కుటుంబాలకు కేంద్ర సాయం





కోవిడ్(కరోనా) కారణంగా తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారులకు, కుటుంబ పెద్దలను కోల్పోయిన కుటుంబాలకు చేయూతనిచ్చే చర్యల్ని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. కరోనాతో తల్లిదండ్రులు ప్రాణాలు కోల్పోవడంతో అనాథలైన పిల్లల జీవితానికి ఆర్థిక భరోసా కల్పించడంతో పాటు విద్యనందించే ఏర్పాటు చేయనుంది. అనాథలైన చిన్నారులను 'పీఎం-కేర్స్ ఫర్ చిల్డ్రన్' పథకం కింద ఆదుకోనుంది. అనాథలైన పిల్లలు 18 ఏళ్ల వయసుకు వచ్చే నాటికి వారి పేరున రూ.10 లక్షల మూల నిధిని పీఎంకేర్స్ ఫర్ చిల్డ్రన్ ద్వారా ప్రభుత్వం సమకూర్చుతుంది. వారికి ఉచిత విద్యతోపాటు 23 ఏళ్లు నిండేనాటికి వారికి రూ.10లక్షలు అందేలా చూస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో మే 29న జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో ఈ కీలక నిర్ణయాలు తీసుకున్నారు.

## కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయాలు

### అనాథలైన పిల్లలకు ఇచ్చే చేయూత

**ఫిక్స్‌డ్ డిపాజిట్ :**

- అనాథలైన పిల్లల పేరు మీద ఒక ఫిక్స్‌డ్ డిపాజిట్ తెరుస్తారు.
- అనాథ అయిన ఆ అమ్మాయి/అబ్బాయికి 23 ఏళ్లు వచ్చేనాటికి డిపాజిట్ మొత్తం రూ.10 లక్షలకు చేరేలా పీఎం-కేర్స్ ఫండ్ నుంచి నిధులను బ్యాంకుల్లో జమచేస్తారు.
- వారికి 18 ఏళ్లు పూర్తయి 23 ఏళ్లు వచ్చే దాకా.. ఐదేళ్లపాటు ప్రతీ నెలా వారికి సొంత అవసరాల కోసం నెలవారీ భృతి(స్టైఫెండ్) ఇస్తారు.
- కార్పస్ ఫండ్ నుంచి వచ్చే వడ్డీని వారికి 23 ఏళ్లు వచ్చే వరకు వ్యక్తిగత/వృత్తిపరమైన అవసరాల కోసం అందివ్వనున్నారు.
- 23 ఏళ్ల వయసుకు వచ్చిన తర్వాత మొత్తంగా ఒకేసారి రూ.10 లక్షల డిపాజిట్ మొత్తాన్ని అందిస్తారు.

**పదేళ్లలోపు వారికి పాఠశాల విద్య :**

- తల్లిదండ్రుల్ని కోల్పోయిన 10 ఏళ్లలోపు వయసు ఉన్న చిన్నారులకు దగ్గర్లోని కేంద్రీయ విద్యాలయంలో, లేదా ప్రైవేటు పాఠశాలలో డే స్కాలర్‌గా ప్రవేశం కల్పిస్తారు.
- ఒకవేళ చిన్నారి ప్రైవేటు పాఠశాలలో చేరితే విద్యాహక్కు చట్టం నిబంధనల ప్రకారం వారి బోధనా రుసుములను పీఎం-కేర్స్ నిధుల ద్వారా చెల్లిస్తారు.
- యూనిఫామ్, పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాల కోసమూ పీఎం కేర్స్ నుంచి చెల్లింపులు జరుగుతాయి.

**11-18 ఏళ్లలో రెసిడెన్షియల్ చదువులు :**

- 11-18 ఏళ్ల వయసు పిల్లలకి సైనిక్ స్కూల్, నవోదయ విద్యాలయలాంటి కేంద్ర ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలల్లో ప్రవేశం కల్పిస్తారు.
- ఒకవేళ చిన్నారి... సంరక్షకులు(గార్డియన్)/అవ్వాతాతలు/సమీప బంధువుల సంరక్షణలో ఉన్నట్లయితే వారికి సమీపంలోని కేంద్రీయ విద్యాలయం, ప్రైవేటు విద్యా సంస్థల్లో డే స్కాలర్ కింద ప్రవేశం కల్పిస్తారు.
- ప్రైవేట్ స్కూల్‌లో చేరితే విద్యాహక్కు చట్ట ప్రకారం నిర్ణయించిన ఫీజులను పీఎం-కేర్స్ ఫండ్ నుంచి చెల్లిస్తారు.
- యూనిఫామ్, పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాల కోసమూ పీఎం-కేర్స్ నిధుల నుంచి డబ్బు ఇస్తారు.

**ఉన్నత విద్య కోసం సాయం :**

- ఉన్నత విద్య అవసరాల కోసం స్టైపెండ్ అందివ్వనున్నారు.
- దేశంలో వృత్తి విద్యా కోర్సులు చేయడానికి, ఉన్నత విద్య అభ్యసించడానికి అవసరమయ్యే ఖర్చుల కోసం విద్యా రుణ నిబంధనల కింద రుణాలు ఇప్పించడానికి ప్రభుత్వం సాయం చేస్తుంది. ఆ రుణాలపై వడ్డీని పీఎంకేర్స్ నిధుల నుంచి చెల్లిస్తారు.
- రుణాలు తీసుకోని వారికి.. అండర్ గ్రాడ్యుయేట్/ఒకేషనల్ కోర్సుల్లో చేరితే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పథకాల కింద వారి ట్యూషన్/కోర్సు ఫీజుకు సరిసమానమైన స్కాలర్‌షిప్‌నూ అందిస్తారు.
- ప్రస్తుతమున్న స్కాలర్‌షిప్ పథకాల కిందికి రాని వారికి పీఎం-కేర్స్ నుంచి ఉపకారవేతనాలకు సమానమైన మొత్తాన్ని చెల్లిస్తారు.

**ఆరోగ్య బీమా :**

- కరోనాతో తల్లిదండ్రులు ప్రాణాలు కోల్పోవడంతో అనాథలైన చిన్నారులందరికీ ఆయుష్మాన్ భారత్ లేదా ప్రధాన్ మంత్రి జన్ ఆరోగ్య యోజన పథకాన్ని వర్తింపచేస్తారు.
- దీంతో వీరందరికీ రూ.5లక్షల ఆరోగ్య బీమా లభించనుంది.
- వీరికి 18 ఏళ్లు వచ్చేంత వరకూ ఈ బీమా ప్రీమియం మొత్తాన్ని పీఎంకేర్స్ నిధుల నుంచే సమకూర్చుతారు.

### కొవిడ్ బాధిత కుటుంబాలకు పింఛన్లు

ఉద్యోగి మృతి చెందితే వర్తింపజేసే కార్మిక రాజ్య బీమా సంస్థ(ఈఎస్ఐసీ) పింఛను పథకం ప్రయోజనాన్ని కొవిడ్‌తో మృతి చెందినా బాధిత కుటుంబాలకూ వర్తింపజేయాలని నిర్ణయించారు. మరణించిన వ్యక్తిపై



Scanned with CamScanner
Website ➔ https://ourstudycircle.in

https://t.me/upsc_iassquad Website ➜ https://ourstudycircle.in https://t.me/upsc_iassquad

ఆధారపడిన కుటుంబ సభ్యులకు దివంగత ఉద్యోగి రోజువారీ వేతనంలో సగటున 90శాతానికి సమానమైన మొత్తాన్ని పింఛను కింద అందించనున్నారు. ప్రధాని నరేంద్ర మోడీ చేసిన ప్రకటనకు అనుగుణంగా కార్మికుల కుటుంబాలకు అదనపు ప్రయోజనాలు కల్పిస్తున్నట్లు మే 30న కేంద్ర కార్మిక శాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. కరోనా కారణంగా మరణించిన వారి కుటుంబాలకు లబ్ధి కలిగించేందుకు కార్మిక రాజ్య బీమా (ఈఎస్ఐసీ), ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ (ఈపీఎఫ్ఓ) నిబంధనల్లో ప్రస్తుతం కొన్ని మార్పులు చేసింది. యజమానులపై అదనపు భారం వేయకుండానే ఈ ఆర్థిక ప్రయోజనం కలిగించనుంది. కార్మికుల్లో భయాందోళనలు తగ్గించడానికే ఈ చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపింది.

**సంపాదించే వ్యక్తిని కోల్పోయిన కుటుంబాలకు పింఛను, బీమా :**

- కొవిడ్ కారణంగా సంపాదించే వ్యక్తిని కోల్పోయిన కుటుంబాలకు ఆర్థికంగా చేయూతనందించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నిర్ణయించారు. వీరికి పింఛనుతో పాటు సరళీకృత బీమా పరిహారం కూడా అందిస్తారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని ప్రధాని ప్రకటించారు.
- కార్మిక రాజ్య బీమా సంస్థ పథకం కింద బాధిత కుటుంబం పింఛను పొందాలంటే...బీమా కలిగిన వ్యక్తి మరణానికి కనీసం మూడు నెలల ముందు ఈఎస్ఐసీ ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదై ఉండాలి.
- బీమా కలిగిన వ్యక్తి ఏడాదిలో కనీసం 78 రోజుల పాటు పనిచేసి వేతనం పొందినట్లుగా నమోదై ఉండాలి.
- 2020 మార్చి 24 నుంచి ఈ ప్రయోజనాన్ని వర్తింపజేస్తారు. 2022 మార్చి 24 వరకు దీన్ని కొనసాగిస్తారు.

**ఈడీఎల్ఐ గరిష్ఠ ప్రయోజనం పెంపు :**

- ఉద్యోగుల భవిష్య నిధి సంస్థకు చెందిన...ఎంప్లాయిస్ డిపాజిట్ అనుసంధానిత బీమా పథకం(ఈడీఎల్ఐ) కింద బీమా ప్రయోజనాలను పెంచడంతో పాటు సరళీకృతం చేశారు. కొవిడ్ వల్ల మరణించే ఉద్యోగి కుటుంబీకులకూ ఇది సాయం చేస్తుంది. దీని కింద ఇచ్చే గరిష్ఠ బీమా ప్రయోజనాన్ని రూ.6 లక్షల నుంచి రూ.7 లక్షలకు పెంచారు.
- రూ.2.5 లక్షల కనిష్ఠ బీమా ప్రయోజనాన్ని పునరుద్ధరించారు. ఈ ప్రయోజనాన్ని 2020 ఫిబ్రవరి 15 నుంచి వచ్చే మూడేళ్ల పాటు వర్తింపజేస్తారు.
- ఒప్పంద/క్యాజువల్ కార్మికులు చనిపోవడానికి ముందు ఒకే సంస్థలో 12 నెలల పాటు విధులు నిర్వహించి ఉండాలన్న నిబంధనను సరళీకరించారు. మార్గదర్శకాలను త్వరలో కేంద్ర కార్మికశాఖ విడుదల చేయనుంది.





**నిబంధనలు :**

ఈఎస్ఐసీ పరిధిలోకి వచ్చే వేతన జీవులు, కార్మికులు కరోనాతో మరణిస్తే అతనిపై ఆధారపడిన కుటుంబ సభ్యులందరికీ నెలవారీ పింఛను చెల్లించనున్నట్లు కార్మికశాఖ ప్రకటించింది. కార్మికుని సర్వీసులో సగటు దినసరి వేతనంలో 90 శాతం మేర ఆ కుటుంబ సభ్యులకు పింఛనుగా ఇవ్వనుంది. ప్రస్తుత నిబంధనల మేరకు ఉద్యోగి సర్వీసులో ఉండి, ప్రమాదవశాత్తు మరణిస్తే ఈఎస్ఐసీ చట్టంలోని 58వ నిబంధన కింద అర్హులైన కుటుంబ సభ్యులకు ఈఎస్ఐసీ పింఛను చెల్లిస్తోంది. ప్రమాదాల్లోనే కాకుండా కరోనాతో చనిపోయిన కార్మికులకు ఈ సదుపాయం వర్తిస్తుందని తాజాగా కేంద్రం ప్రకటించింది. ప్రస్తుతం అమలవుతున్న నిబంధనల మేరకు కార్మికుడి జీవిత భాగస్వామి, వితంతు తల్లికి, పిల్లలకు 25 ఏళ్లు వచ్చేవరకు, ఆడపిల్లలైతే వివాహమయ్యే వరకు ఈ పింఛను ఇస్తోంది. పింఛనుగా నిర్ణయించిన 90 శాతం కార్మికుడి సగటు దినసరి వేతనాన్ని కుటుంబ సభ్యుల మధ్య నిష్పత్తిలో విభజించి చెల్లిస్తోంది. సవరించిన నిబంధన మేరకు కరోనా నిర్ధారణకు ముందుగా ఈఎస్ఐసీ పోర్టల్‌లో కార్మికుడిపై ఆధారపడిన కుటుంబ సభ్యులుగా నమోదైన వారందరికీ ఈ పింఛను సదుపాయం వర్తింప చేయనున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. అయితే కార్మికుడికి కరోనా నిర్ధరణకు ముందు మూడు నెలలుగా ఈఎస్ఐసీ పోర్టల్‌లో కార్మికుడి పేరు నమోదై ఉండాలి. ఉద్యోగంలో చేరి ఏడాదయి ఉండాలి. కనీసం 78 రోజుల బీమా ప్రీమియం చెల్లించినవారికే సదుపాయం వర్తిస్తుంది. ఈ నిబంధనల ప్రకారం అర్హత కలిగి కరోనాతో చనిపోయిన కార్మికుల వారసులకు కార్మికుడి సర్వీసు సగటు రోజు వారీ వేతనంలో 90 శాతం పింఛనుగా లభిస్తుంది. ఈ సదుపాయం 2020 మార్చి 24 నుంచి రెండేళ్ల పాటు అందుబాటులో ఉంటుందని కార్మికశాఖ స్పష్టం చేసింది.

**బీమా పరిహారం :**

ఈపీఎఫ్ఓ సంస్థ ఆధ్వర్యంలో ఉద్యోగుల డిపాజిట్ ఆధారిత బీమా పథకం (ఈడీఎల్ఐ) చేయించుకున్న కార్మికుల కుటుంబాలకు చెల్లించే గరిష్ఠ ప్రయోజనాన్ని ఇప్పటికే రూ.6 లక్షల నుంచి రూ.7 లక్షలకు పెంచింది. కనిష్ఠ ప్రయోజనం రూ.2.5 లక్షలుగా నిర్ణయించింది. గత ఏడాది(2020) నుంచే ఈ నిబంధనలు అమల్లోకి వచ్చినట్లుగా ఏప్రిల్‌లో నోటిఫికేషన్ జారీ చేసింది. రానున్న మూడేళ్లలో మరణించిన కార్మికుల కుటుంబాలకు ఈడీఎల్ఐ కింద రూ.2185 కోట్ల మేరకు అదనపు ప్రయోజనం కల్పించనున్నట్లు కార్మికశాఖ వెల్లడించింది. ఏడాదికి ఈ పథకం కింద కనీసం 50 వేల కుటుంబాలు లబ్ధిపొందే అవకాశముందని, ఇందులో కరోనాతో చనిపోయిన కార్మికుల కుటుంబాలు 10 వేల వరకు ఉంటాయని అంచనా.




www.ourstudycircle.in/upscpdf/
Scanned with CamScanner
Website ➜ https://ourstudycircle.in

https://t.me/upsc_iassquad Website ➔ https://ourstudycircle.in https://t.me/upsc_iassquad

# నదుల అనుసంధానంతో బహుళ ప్రయోజనాలు

దేశంలోని కొన్ని రాష్ట్రాలు ఎప్పుడూ కరవు కాటకాలతో అల్లాడుతుంటే, మరికొన్ని రాష్ట్రాల్లో ఊహించని వరదలు సంభవిస్తున్నాయి. అంతేకాకుండా పెద్దమొత్తున్న నదీజలాలు సముద్రంలో వృథాగా కలిసిపోతున్నాయి. ఈ సమస్యలు అన్నింటికీ పరిష్కారం నదుల అనుసంధానం. భారతదేశంలో ఏటా దాదాపు 68,969 శతకోటి ఘనపుటడుగుల (టీఎంసీ) మేరకు భూ ఉపరితల జలాలు అందుబాటులో ఉంటున్నాయి. అందులో 13 శాతం (8,814 టీఎంసీలు) మాత్రమే ఉపయోగించుకోగలుగుతున్నాం. మిగతా 87 శాతం (సుమారు 60,115 టీఎంసీలు) వృథా అవుతోంది. ఒక్క టీఎంసీ నీటిని సద్వినియోగం చేసుకోగలిగితే, రూ.32.5 కోట్ల విలువైన వరి, పప్పుధాన్యాలు పండించవచ్చని శాస్త్రజ్ఞులు చెబుతున్నారు. అంటే, ఏటా దాదాపు రూ.20 లక్షల కోట్ల విలువైన జలాల్ని సముద్రం పాలవుతున్నాయి. నదుల అనుసంధానం ద్వారా ఈ వృథాకు అడ్డుకట్ట వేసే అవకాశం ఉంది. నదుల అనుసంధానం వల్ల 3.4 కోట్ల హెక్టార్లను సాగులోకి తేవడమే కాకుండా ఉత్తరాదిన, ఈశాన్య సరిహద్దు రాష్ట్రాలలో తరచుగా సంభవించే వరదల్ని నియంత్రించవచ్చు. నీటి కొరతను నివారించవచ్చు. చవగ్గా, సురక్షితంగా సరకు రవాణాకు అవకాశం ఏర్పడుతుంది. అంతేకాక నేలకోత నివారణ, భూగర్భ జలాల పునఃపూరణ, జల, పర్యావరణ వ్యవస్థల మెరుగుదల, పర్యాటక అభివృద్ధి తద్వారా విదేశీ మారక ద్రవ్య ఆర్జన, ఉపాధి అవకాశాల పెంపుదల వంటి ప్రయోజనాలు చేకూరతాయి.



### నదుల అనుసంధాన ప్రతిపాదనలు

నదుల అనుసంధానమన్నది ఈనాటి ప్రతిపాదన కాదు. దాదాపు 150 ఏళ్లుగా నలుగుతున్నదే. అంతర్దేశీయ జలరవాణాను పెంపొందించడానికి దక్షిణ భారతదేశంలోని నదులన్నింటినీ అనుసంధానిస్తే బావుంటుందని, మొట్టమొదట పందొమ్మిదో శతాబ్దం చివర్లో అప్పటి మద్రాసు ప్రెసిడెన్సీ ఇంజినీర్ సర్ ఆర్థర్ కాటన్‌కు తట్టిన ఆలోచన. జవహర్‌లాల్ నెహ్రూ ప్రభుత్వంలో జలవనరుల శాఖ మంత్రిగా పనిచేసిన కె.ఎల్.రావు, గంగా-కావేరీ అనుసంధాన ప్రతిపాదనను 1972లో ముందుకు తెచ్చారు. తరవాత, 1977లో కెప్టెన్ దిన్‌షా దస్తూర్ మరో ఆసక్తికర ప్రతిపాదన చేశారు. కాల్వలు తవ్వి, పూలహారం తరహాలో నదులను కలపాలన్నారు. కాలువల హారాన్ని (గార్లాండ్ కెనాల్స్) రెండు ప్రాంతాల్లో నిర్మించాలని (ఒకటి.. హిమాలయ పరీవాహక ప్రాంతానికి, రెండోది పశ్చిమ కనుమల ప్రాంతానికి) కెప్టెన్ దిన్‌షా దస్తూర్ సూచించారు.

బేసిన్ల మధ్య నదీజలాల బదిలీపై జలవనరుల మంత్రిత్వశాఖ 1980లో జాతీయ దార్శనిక ప్రణాళిక (ఎన్‌పీపీ) రూపొందించింది. దీని సాధ్యాసాధ్యాలపై అధ్యయనాలు జరపడానికి 1982లో జాతీయ జల అభివృద్ధి సంస్థ (NWDA)ను ఏర్పాటు చేశారు. ఆ అధ్యయన నివేదికల సమీక్షకు 1999లో జాతీయ కమిషన్‌ను తెరమీదకు తెచ్చారు. ద్వీపకల్పంలో భారీయెత్తున నదీజలాల బదిలీ చేపట్టాల్సిన అవసరం లేదని, హిమాలయ ప్రాంతంలో నదుల అనుసంధానానికి సంబంధించి మరింత లోతుగా అధ్యయనం జరపాల్సి ఉంటుందని జాతీయ కమిషన్ అభిప్రాయపడింది. దాంతో నదుల అనుసంధాన ప్రతిపాదన తాత్కాలికంగా వెనక్కి వెళ్లిపోయింది. 2019లో భారత ప్రభుత్వం నూతన జాతీయ జల విధానం రూపొందించింది. అందులో భాగంగా భారత జాతీయ జలాభివృద్ధి వ్యవస్థ (ఇండియన్ నేషనల్ వాటర్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ) నదుల అనుసంధానాన్ని సిఫారసు చేసింది. దేశంలోని 37 నదులను 30 చోట్ల అనుసంధానించడానికి దీన్ని ఉద్దేశించారు. ఇందులో హిమాలయ ప్రాంతంలో 14, ద్వీపకల్ప ప్రాంతంలో 16 అనుసంధానాలుంటాయి.

**ఉత్తరాదిలో నదుల అనుసంధాన ప్రతిపాదనలు :**

- మానస్-సంకోష్-తీస్తా-గంగ కోసి, ఘాగ్ర
- గండక్ - గంగ
- ఘాగ్ర-యమున
- శారద-యమున
- యమున-రాజస్థాన్
- రాజస్థాన్-సబర్మతి
- చునార్-సోని జరాజ్
- సోని ఆనకట్ట- దక్షిణగంగ ఉపనదులు
- గంగ-దామోదర్-సువర్ణరేఖ
- సువర్ణరేఖ- మహానది
- కోసి-మేచి
- ఫరక్కా-సుందర్‌బన్‌లు
- జోగిఘోపా-తీస్తా-ఫరక్కా (మొదటి దానికి ప్రత్యామ్నాయం)

**దక్షిణాదిలో అనుసంధానానికి ప్రతిపాదించిన నదులు..**

- మహానది-గోదావరి(ధవళేశ్వరం)
- గోదావరి-కృష్ణా(పులిచింతల)
- గోదావరి-కృష్ణా(విజయవాడ)
- కృష్ణా (ఆల్మట్టి)-పెన్నార్
- గోదావరి-కృష్ణా(నాగార్జున సాగర్)
- కృష్ణా(శ్రీశైలం)-పెన్నార్
- కృష్ణా-పెన్నార్(సోమశిల)
- పెన్నార్-కావేరి
- కావేరి-వైగాయ్-గుందార్
- కెన్-బెత్వా
- పర్బతి-కల్సింద్-చంబల్
- పర్-తాపి-నర్మద
- దామన్‌గంగ-పింజల్ బెడ్తి(గంగవల్లి)-వర్ద
- నేత్రావతి-హేమావతి పంబ-అచంకోవిల్-వైప్పార్




Scanned with CamScanner
Website ➔ https://ourstudycircle.in
www.ourstudycircle.in/upscpdf/

https://t.me/upsc_iassquad Website ➜ https://ourstudycircle.in https://t.me/upsc_iassquad

## గోదావరి-కావేరి నదుల అనుసంధానంపై జాతీయ జల అభివృద్ధి సంస్థ తుది నివేదిక

గోదావరి- కావేరి నదుల అనుసంధానాన్ని జాతీయ జల అభివృద్ధి సంస్థ (NWDA) 2021 జూన్ 1న ఖరారు చేసింది. తుది సమగ్ర ప్రాజెక్టు నివేదిక (DPR)ను రూపొందించి రాష్ట్రాలకు పంపింది. ఈ ప్రాజెక్టు అనుసంధానానికి రూ. 85,962 కోట్లు ఖర్చవుతుందని తేల్చింది. తెలంగాణలోని ఇచ్చంపల్లి వద్ద గోదావరి నది (Godavari river)పై బ్యారేజీ నిర్మించి తమిళనాడులో కావేరి నదిపై ఉన్న గ్రాండ్ ఆనకట్ట వరకు 247 టీఎంసీల నీటిని మళ్లించి సాగు, తాగు, పారిశ్రామిక అవసరాలకు సరఫరా చేసే ఈ పథకానికి 2020-21 ధరల ప్రకారం రూ. 85,962 కోట్ల వరకూ ఖర్చవుతుందని తేల్చింది. రోజుకు 2.2 టీఎంసీల చొప్పున నీటిని మళ్లించే ఈ పథకం వల్ల తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడులో 4.53 లక్షల హెక్టార్ల కొత్త ఆయకట్టుకు, 4.91 లక్షల హెక్టార్ల ఆయకట్టు స్థిరీకరణకు నీరందుతుందని పేర్కొంది.




### ఇచ్ఛంపల్లి నుంచి 2.2 టీఎంసీలు

ఇచ్చంపల్లి నుంచి 2.2 టీఎంసీలు తెలంగాణలోని జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని ఇచ్చంపల్లి వద్ద గోదావరి నదిపై బ్యారేజీ నిర్మాణం చేపడతారు. దీని నిల్వ సామర్థ్యం 15.89 టీఎంసీలు. ఈ బ్యారేజీ బ్యాక్‌వాటర్ ప్రభావం కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మించిన మేడిగడ్డ బ్యారేజీపై ఉండదని డీపీఆర్ పేర్కొంది. ఇచ్చంపల్లి బ్యారేజీ నుంచి రోజూ 2.2 టీఎంసీల నీటిని నాగార్జునసాగర్‌కు మళ్లిస్తారు. మార్గంమధ్యలో గొట్టిముక్కల బ్రాంచి కాలువ కింద నల్గొండ జిల్లాలోని మునుగోడు, చండూరు ప్రాంతాల్లో 80 వేల హెక్టార్ల కొత్త ఆయకట్టుకు సాగు నీరందిస్తారు. ఎస్సారెస్పీ రెండో దశ కింద లక్షా 78 వేల హెక్టార్లు, శ్రీశైలం ఎడమగట్టు కాలువ కింద లక్షా .9 వేల హెక్టార్లకు నీరందుతుందని డీపీఆర్ (Dpr) పేర్కొంది. ఆంధ్రప్రదేశ్‌లో నాగార్జునసాగర్ కుడి కాలువ కింద లక్షా 26 వేల హెక్టార్లకు, నాగార్జునసాగర్- సోమశిల కింద లక్షా 68 వేల హెక్టార్ల కొత్త ఆయకట్టుకు నీరందుతుంది. సోమశిల -కావేరి మధ్య 2 లక్షల 5 వేల హెక్టార్ల కొత్త ఆయకట్టుకు, కావేరి డెల్టా కింద 78,250 హెక్టార్ల ఆయకట్టు స్థిరీకరణకు నీరందుతుంది. మూడు రాష్ట్రాల్లో తాగు, పారిశ్రామిక అవసరాలకు కేటాయింపులు అదనం. చెన్నై నగరానికి తాగు, పారిశ్రామిక అవసరాలకు ప్రత్యేకంగా 25 టీఎంసీలు కేటాయించారు.

### నీటి లభ్యత

నదుల అనుసంధానంలో భాగంగా ఒడిశాలోని మహానది నుంచి గోదావరికి మళ్లించి, ఇక్కడి నుంచి కావేరి వరకు మళ్లించాలన్నది తొలుత ప్రతిపాదించారు. మహానదిలో మిగులు జలాలు లేవంటూ ఒడిశా అంగీకరించలేదు. దీంతో మొదట గోదావరి నుంచే నీటిని మళ్లించాలని, రెండో దశలో బ్రహ్మపుత్ర-గంగ-సువర్ణరేఖ-మహానది-గోదావరి అనుసంధానం చేపట్టాలని నిర్ణయించారు. జాతీయ జల అభివృద్ధి సంస్థ నివేదిక ప్రకారం శ్రీరామసాగర్- ఇచ్చంపల్లి మధ్య ఎగువ, దిగువ అవసరాలు, దిగువన ప్రతిపాదనలో ఉన్న ప్రాజెక్టుల అవసరాలు పోనూ 75 శాతం నీటి లభ్యత కింద 176.65 టీఎంసీల లభ్యత ఉంటుంది. ఇంద్రావతి నుంచే వచ్చేవి, ఛత్తీస్‌గఢ్‌కు కేటాయించి ఇంకా నిర్మాణాలు ప్రారంభం కానివి.. ఇలా అన్నీ కలిసి ఇచ్చంపల్లి వద్ద మొత్తం 324 టీఎంసీల నీటి లభ్యత ఉంటుందని, ఇందులో 247 టీఎంసీలు గోదావరి- కావేరి అనుసంధానానికి మళ్లిస్తామని డీపీఆర్‌లో వివరించారు.

### తెలంగాణకు 65.8 టీఎంసీలు.. ఆంధ్రప్రదేశ్‌కు 79.92

దుమ్ముగూడెం, అకినేపల్లి, పోలవరం.. ఇలా పలు ప్రత్యామ్నాయాలపై అధ్యయనం చేసిన జాతీయ జల అభివృద్ధి సంస్థ అకినేపల్లి వద్ద బ్యారేజీ నిర్మించి నీటిని మళ్లించేలా సమగ్ర ప్రాజెక్టు నివేదికను తయారు చేసింది. 2019 మార్చిలో ముసాయిదా డీపీఆర్‌ను రాష్ట్రాలకు పంపి అభిప్రాయాలను కోరింది. ఆ తర్వాత దీనిపై అడుగు ముందుకు పడలేదు. 2020లో నదుల అనుసంధానం టాస్క్‌ఫోర్స్ కమిటీ ఛైర్మన్ వెదిరే శ్రీరాం అధ్యక్షతన జరిగిన సమావేశంలో అకినేపల్లి నుంచి కాకుండా ఇచ్చంపల్లి వద్ద బ్యారేజీ నిర్మించి నీటిని మళ్లించే ప్రతిపాదన తెరమీదకు రాగా.: సమావేశం ఆమోదం తెలిపింది. తాజాగా తుది డీపీఆర్‌ను తయారు చేసి రాష్ట్రాలకు పంపింది. తెలంగాణ ప్రభుత్వ సూచన మేరకు ఇచ్చంపల్లి నుంచి నీటిని మళ్లించే పథకాన్ని చేపట్టినట్లు అందులో పేర్కొంది. జూన్ నుంచి అక్టోబరు మధ్య 143 రోజుల్లో మళ్లించే 247 టీఎంసీలలో ఆవిరయ్యే నీరు పోనూ ఉండే 230 టీఎంసీలలో తెలంగాణలో 65.8, ఆంధ్రప్రదేశ్‌లో 79.92, తమిళనాడులో 84.28 టీఎంసీల వినియోగం ఉండేలా ప్రతిపాదించారు. 1,088 ట్రక్కర్లు... 3 లిఫ్టులు ఇచ్చంపల్లి నుంచి కావేరిపై ఉన్న గ్రాండ్ ఆనకట్ట వరకు 19 కి.మీ. దూరం సొరంగమార్గంతో కలిపి 1,211 కి.మీ. దూరం కాలువ తవ్వాల్సి ఉంటుంది. మార్గంమధ్యలో 1,088 ట్రక్కర్లు నిర్మించాలి. ఇచ్చంపల్లి నుంచి నాగార్జునసాగర్ వరకు నీటిని మళ్లించే క్రమంలో మూడు లిఫ్టుల అవసరం ఉంది. వీటి నిర్వహణకు 3,845 మిలియన్ యూనిట్ల విద్యుత్తు కావాలి. ఈ ఖర్చు ఏటా రూ.769 కోట్లు ఉంటుంది. 366 మిలియన్ యూనిట్ల సామర్థ్యం గల జల విద్యుత్తు కేంద్రాలను నిర్మిస్తారు. ఇచ్చంపల్లి వద్ద నిర్మించే బ్యారేజీతో 9,306 హెక్టార్లు ముంపునకు గురవుతాయని, ఇదంతా నదీ గర్భమేనని డీపీఆర్ పేర్కొంది. మార్గంమధ్యలో 9 గ్రామాలు, 5,475 కుటుంబాలకు చెందిన 21,575 మంది నిరాశ్రయులవుతారు.

### గోదావరి - కావేరి అనుసంధానం పథకం సమగ్ర స్వరూపం


- ఇచ్చంపల్లి నుంచి గ్రాండ్ ఆనకట్ట వరకు 247 టీఎంసీల నీటి మళ్లింపు
- 1,211 కి.మీ. కాలువ తవ్వకం..19 కి.మీ. సొరంగమార్గం
- 4.53 లక్షల హెక్టార్ల కొత్త ఆయకట్టుకు, 4.91 లక్షల హెక్టార్ల ఆయకట్టు స్థిరీకరణకు నీరు
- మూడు రాష్ట్రాల్లో తాగు, పారిశ్రామిక అవసరాలకూ కేటాయింపులు
- చెన్నైకి ప్రత్యేకంగా 25 టీఎంసీలు



Scanned with CamScanner
Website ➜ https://ourstudycircle.in

https://t.me/upsc_iassquad Website ➔ https://ourstudycircle.in https://t.me/upsc_iassquad

# 40 ఏళ్ల కనిష్ఠానికి భారతదేశ వృద్ధిరేటు



జాతీయ గణాంకాల కార్యాలయం (ఎన్ఎస్ఓ) మే 31న 2020-21 ఆర్థిక సంవత్సరం గణాంకాలను వెల్లడించింది. ఈ వివరాల ప్రకారం... దాదాపు 40 ఏళ్ల తర్వాత భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధి రేటు ప్రతికూలంగా నమోదైంది. కరోనా సంక్షోభం కారణంగా 2020-21 ఆర్థిక సంవత్సరంలో స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) వృద్ధి రేటు -7.3 శాతంగా నమోదైంది. భారత్‌లో కరోనా రెండో దశ పుంజుకోవడానికి ముందు అంటే జనవరి-మార్చి త్రైమాసికంలో వృద్ధి పుంజుకోవడంతో ఇది సాధ్యమైంది. జనవరి-మార్చిలో భారత్ 1.6% వృద్ధి నమోదు చేసింది. అక్టోబరు-డిసెంబరులో 0.5 శాతం వృద్ధి కనిపించింది. అంతక్రితం ఆరు నెలల పాటు లాక్‌డౌన్ కారణంగా ఆర్థిక వ్యవస్థ ఇబ్బంది పాలైన సంగతి తెలిసిందే. క్రితం ఆర్థిక సంవత్సరం(2020-21) జనవరి-మార్చిలో జీడీపీ 3% మేర వృద్ధి చెందింది. కొవిడ్-19 నేపథ్యంలో వచ్చిపడిన ఆంక్షలు అటు ఉత్పత్తిని, ఇటు వినిమయాన్ని దెబ్బతీయగా, ఆ ప్రభావం.. జీడీపీ గణాంకాలపై స్పష్టంగా కనిపించింది. అయినప్పటికీ ఊహించిన దానికంటే కాస్త మెరుగ్గానే జీడీపీ గణాంకాలు వెలువడ్డాయి. గత ఆర్థిక సంవత్సరం (2020-21) ప్రారంభం నుంచే కరోనా తీవ్రత మొదలైంది. దేశవ్యాప్తంగా మార్చి 25, 2020న లాక్‌డౌన్ విధించడంతో వినియోగం పడిపోయింది. ఆ తర్వాత దశలవారీగా ఆంక్షలు సడలించినప్పటికీ చాలా వరకు ఆర్థిక కార్యకలాపాలు స్తంభించాయి. దీంతో 1979-80 తర్వాత పూర్తి ఆర్థిక సంవత్సరంలో ఆర్థిక వ్యవస్థ తొలిసారిగా క్షీణించింది. ఆ సమయంలో ఆర్థిక వ్యవస్థ 5.2% కుంగింది. 2019-20లో భారత ఆర్థిక వ్యవస్థ 4 శాతం వృద్ధి చెందింది.

- జాతీయ గణాంక కార్యాలయం (ఎన్ఎస్ఓ) విడుదల చేసిన గణాంకాల ప్రకారం 2020-21లో భారత వాస్తవ జీడీపీ రూ.135 లక్షల కోట్లకు తగ్గింది. అంతక్రితం ఏడాది ఇది రూ.145 లక్షల కోట్లుగా ఉంది. తిరిగి రూ.145 లక్షల కోట్లకు చేరాలంటే ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 10-11 శాతం మేర ఆర్థిక వృద్ధి నమోదవ్వాల్సి ఉంటుంది. 2020-21లో ఆర్థిక వ్యవస్థ 8 శాతం కుంగుతుందని ఎన్ఎస్ఓ 7.5 శాతం తగ్గొచ్చని ఆర్‌బీఐ అంచనా వేసిన సంగతి తెలిసిందే. మరో వైపు చైనా మాత్రం జనవరి-మార్చి 2021లో 18.3 శాతం వృద్ధి చెందింది.
- గత ఆర్థిక సంవత్సరం(2020-21)లో స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) 7.3% క్షీణించి 40 ఏళ్ల కనిష్టానికి జారిపోయింది. 1979-80 ఆర్థిక సంవత్సరం తర్వాత అంటే దాదాపు నాలుగు దశాబ్దాల తర్వాత ఒక పూర్తి ఆర్థిక సంవత్సరంలో క్షీణ రేటు నమోదుకావడం ఇదే తొలిసారి. అప్పట్లో క్షీణత 5.2 శాతం. 1950-51 జీడీపీ డేటా అందుబాటులో ఉన్న నాటి నుంచి ఐదుసార్లు 1958, 1966, 1967, 1973, 1980 ఆర్థిక సంవత్సరాల్లోనూ మైనస్ వృద్ధి నమోదైంది. వర్షాలు సరిగ్గా లేక వ్యవసాయ రంగం దెబ్బతినడం ఇందుకు ప్రధాన కారణం. ఇప్పుడు ఆరవసారి క్షీణత నమోదయ్యింది. 2020-21 తలసరి ఆదాయం రూ.1,28,829గా నమోదయ్యింది. దాదాపు 2018-19 నాటి రూ.1,25,883 స్థాయికి పడిపోయింది.

### జీడీపీ విలువ రూ.197.46 లక్షల కోట్లు

ప్రస్తుత ధరల ప్రకారం 2020-21లో భారత జీడీపీ విలువ రూ. 197.46 లక్షల కోట్లు (2.8 లక్షల కోట్ల డాలర్లు)గా ఉన్నది. 2019-20లో ఇది రూ. 203.51 లక్షల కోట్లుగా ఉన్నది. దీంతో ఏడాదిలో 3 శాతం క్షీణించినట్లైంది. కాగా, 2011-12 ధరల ప్రకారం 2020-21లో దేశ జీడీపీ విలువ రూ.135.13 లక్షల కోట్లుగా ఉన్నట్లు జాతీయ గణాంకాల శాఖ చెప్తున్నది. 2019-20లో రూ. 145.69 లక్షల కోట్లుగా ఉన్నది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2021-22)లో ఈ స్థాయికి ఎకానమీ చేరుకోవాలంటే 10-11 శాతం వృద్ధిరేటు తప్పనిసరి.

### 9.3 శాతానికి ద్రవ్యలోటు

అధిక పన్ను వసూళ్ల కారణంగా ద్రవ్యలోటు 2020-21లో జీడీపీలో 9.3 శాతానికి పరిమితమైంది. కరెన్సీ విలువలో చెప్పాలంటే రూ.18,21,461 కోట్లుగా నమోదైంది. అంతక్రితం అంచనా 9.5 శాతం(రూ.18,48,655 కోట్లు)గా ఉంది. ఫిబ్రవరి 2020లో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో 3.5 శాతం(రూ.7.96 లక్షల కోట్లు)గానే అంచనా వేశారు. కరోనా లేని 2019-20లోనూ ఆదాయ వృద్ధి పెద్దగా లేకపోవడం వల్ల ద్రవ్యలోటు ఏడేళ్ల గరిష్ఠమైన 4.6 శాతానికి చేరిన విషయం తెలిసిందే. కాగా, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2021-22)లో ఇది 6.8 శాతంగా నమోదు కావొచ్చని ప్రభుత్వం అంచనా వేస్తోంది. ఏప్రిల్ 2021లో ద్రవ్యలోటు 5.2 శాతం(రూ.78,699 కోట్లు)గా ఉండొచ్చని అంచనా. లాక్‌డౌన్ అమల్లో ఉన్న ఏప్రిల్ 2020లో ఇది 35.1 శాతంగా ఉంది.

- ప్రస్తుత ధరల ప్రకారం చూస్తే తలసరి నికర ఆదాయం, వ్యయాలు 2018-19 స్థాయుల కంటే కాస్త ఎక్కువగా మాత్రమే ఉన్నాయి. తలసరి ఆదాయం ఏడాది క్రితం కంటే 4%, వ్యయం 7% తగ్గాయని తాత్కాలిక అంచనాలు వెల్లడిస్తున్నాయి.

| | 2020-21 | 2018-19 |
|---|---|---|
| తలసరి ఆదాయం | రూ.1,28,829 | రూ.1,25,883 |
| తలసరి వ్యయం | రూ.85,348 | రూ.84,567 |

- నిర్ణీత వ్యవధి (త్రైమాసికం లేదా ఆర్థిక సంవత్సరం)లో దేశంలో ఉత్పత్తి అయిన వస్తు, సేవల అంతిమ ద్రవ్య విలువనే స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ)గా పరిగణిస్తున్నాం. ఆర్థిక వ్యవస్థలో భాగస్వాములైన వినియోగదారులు, వ్యాపార సంస్థలు, ప్రభుత్వాల రాబడి, వ్యయం ఆధారంగా దీన్ని లెక్కిస్తారు. జీడీపీ = వినియోగం+పెట్టుబడులు+ప్రభుత్వ వ్యయం+నికర ఎగుమతులు. దేశ ప్రగతికి జీడీపీనే కొలమానం. జీడీపీ గణాంకాలు ఎక్కువగా ఉంటే దేశ ఆర్థిక వ్యవస్థ బలంగా ఉన్నట్లు. అన్ని రంగాలు ముందుకు వెళ్తున్నట్లే. అదే తక్కువగా ఉంటే కొనుగోళ్లు, ఉత్పత్తి మందగమనంలో పడినట్లే.


www.ourstudycircle.in/upscpdf/



Scanned with CamScanner
Website ➔ https://ourstudycircle.in

https://t.me/upsc_iassquad Website ➔ https://ourstudycircle.in https://t.me/upsc_iassquad

# కోవిడ్-19 బాధితులలో 'బ్లాక్ ఫంగస్' ఉపద్రవం



బ్లాక్ ఫంగస్ లేదా మ్యూకోర్‌మైకోసిస్ అనేది ఫంగల్ ఇన్ఫెక్షన్ వలన కలిగే సమస్య. పర్యావరణంలోని శిలీంధ్ర బీజాంశాలు గాలి ద్వారా శరీరంలోకి ప్రవేశించి ముఖ్యంగా కేంద్ర నాడీ వ్యవస్థ, కళ్ళు, సైనసెస్ మరియు ఊపిరితిత్తులపై ఇది ప్రభావితం చేస్తుంది. కొన్నిసార్లు చర్మం కట్ అయినపుడు, కాలినపుడు కూడా ఇన్ఫెక్షన్ అవుతుంది. అయితే ఈ వ్యాధి కొత్తదేమీ కాదు. కరోనా మహమ్మారి కంటే ముందే ఇటువంటి వ్యాధులు నివేదించబడినవి. కాని వాటి సంక్రమణ చాలా తక్కువ ఉంది. అయితే కోవిడ్-19 కారణంగా ఈ అరుదైన, ప్రాణాంతకమైన ఫంగల్ ఇన్ఫెక్షన్ పెద్దసంఖ్యలో గుర్తించబడినవి. వైద్య నిపుణుల ప్రకారం ఈ ఫంగస్ రక్తకణాలపై దాడి చేస్తుంది. అందువల్ల కణ జాలాలకు ఆక్సిజన్ సరఫరా జరగదు. తద్వారా కణ జాలాలు చనిపోతాయి. కణజాలం చనిపోయినప్పుడు అవి నల్లరంగులోకి మారతాయి. అందుకే దీనిని బ్లాక్ ఫంగస్ అని పిలుస్తారు.

కరోనా వైరస్ డిసీజ్ అసోసియేటెడ్ మ్యూకోర్‌మైకోసిస్ ప్రకారం కోవిడ్-19 నుండి కోలుకుంటున్న లేదా కోలుకున్న రోగులలో ప్రస్తుతం బ్లాక్ ఫంగస్ కనిపిస్తుంది. ఎయిమ్స్ (ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్) డైరెక్టర్ డాక్టర్ రణదీప్ గులేరియా చెప్పిన వివరాల ప్రకారం మ్యూకోర్‌మైకోసిస్ వ్యాధి డయాబెటిస్ మెల్లిటస్‌తో బాధపడుతున్నవారు, రక్తంలో చక్కెర స్థాయిలు అధికంగా ఉన్నవారిలో, కీమోథెరపీ చేయించుకుంటున్న క్యాన్సర్ రోగులు, అవయవ మార్పిడి చేసిన వారు మరియు రోగ నిరోధక శక్తి తక్కువగా ఉండి ఇమ్యునోసప్రెంట్స్ తీసుకుంటున్న వారిలో గతంలో ఈ బ్లాక్ ఫంగస్ వ్యాధి కనిపించేది. కాని ప్రస్తుతం కోవిడ్-19 దాని చికిత్స కారణంగా కేసుల సంఖ్య పెరుగుతోంది.

**కోవిడ్-19 రోగులను బ్లాక్ ఫంగస్ ఎందుకు, ఎలా ప్రభావితం చేస్తుంది?**

కోవిడ్-19 చికిత్సకు ఉపయోగించే మందులు శరీరంలోని లింఫోసైట్ల సంఖ్యను తగ్గిస్తాయి. బ్యాక్టీరియా, వైరస్‌లు మరియు పరాన్న జీవులు వంటి వ్యాధికారక సూక్ష్మక్రిములకు మన శరీరాన్ని రక్షించే మూడు రకాల తెల్లరక్త కణాల్లో లింఫోసైట్లు ఒకటి. లింఫోసైట్ల సంఖ్య తగ్గడాన్ని వైద్య పరిభాషలో లింఫోపేనియా అంటారు. తద్వారా కోవిడ్-19 రోగుల్లో ఫంగల్ ఇన్ఫెక్షన్ సంక్రమిస్తుంది. రోగనిరోధక వ్యవస్థ సరిగా పనిచేయని రోగులలో బ్లాక్ ఫంగస్ సంభవించే అవకాశం ఎక్కువగా ఉంది. కోవిడ్-19 చికిత్స రోగ నిరోధక వ్యవస్థ పనితీరును అణచివేస్తుంది. కాబట్టి, ఇటువంటి రోగులలో బ్లాక్ ఫంగస్ ఇన్ఫెక్షన్ వచ్చే ప్రమాదం ఉంది. మ్యూకోర్‌మైకోసిస్ రకాలను చూస్తే మానవ శరీరంలోని ఏ అవయవాన్ని దాడి చేస్తుందో దానిపై ఆధారపడి వర్గీకరించవచ్చు. ప్రభావితం అయిన శరీర భాగాన్ని బట్టి సంక్రమణ సంకేతాలు మరియు లక్షణాలు కూడా మారుతూ ఉంటాయి.

**రినో ఆర్బిటల్ సెరెబ్రల్ మ్యూకోర్‌మైకోసిస్ :** శిలీంధ్రాల బీజాంశాలను పీల్చినపుడు ఇది సంక్రమిస్తుంది. ఇవి ముక్కు, కన్ను లేదా కంటి సాకెట్, నోటి కుహరం మరియు మెదడుకు వ్యాపిస్తుంది. తలనొప్పి, నాసికా ఉత్సర్గనాళం ఆకుపచ్చ రంగులోకి మారడం, సైనస్‌లో నొప్పి, ముక్కులో రక్తస్రావం, ముఖం మీద వాపు, ముఖ స్పర్శ లేకపోవడం మరియు చర్మం రంగు మారడం వంటి లక్షణాలు రినో ఆర్బిటల్ సెరెబ్రల్ మ్యూకోర్‌మైకోసిస్‌లో కనిపిస్తాయి. తీవ్ర మధుమేహం ఉన్న వారిలో, మూత్రపిండ మార్పిడి చేసుకున్న వ్యక్తులలో ఈ రకమైన బ్లాక్ ఫంగస్ చాలా సాధారణం.

**పల్మోనరీ మ్యూకోర్‌మైకోసిస్ :** శిలీంధ్ర బీజాంశాలను శ్వాస ద్వారా తీసుకున్నప్పుడు శ్వాసకోశ వ్యవస్థకు చేరి ఊపిరితిత్తులను ప్రభావితం చేస్తుంది. ఈ బ్లాక్ ఫంగస్‌లో జ్వరం, ఛాతీనొప్పి, దగ్గు మరియు దగ్గినప్పుడు రక్తం పడటం లాంటి లక్షణాలు ఉంటాయి. క్యాన్సర్ రోగులు, అవయవ మార్పిడి చేసుకున్న లేదా మూలకణాల (స్టెమ్‌సెల్) మార్పిడి చేసిన వ్యక్తుల్లో ఈ పల్మోనరీ మ్యూకోర్‌మైకోసిస్ సర్వసాధారణం. పెద్దవారికంటే చిన్నపిల్లల్లో జీర్ణాశయాంతర పేగుల మ్యూకోర్‌మైకోసిస్ ఎక్కువగా కనిపిస్తుంది. నెలలు నిండకుండా జన్మించిన వారు మరియు తక్కువ జనన బరువు గల శిశువులు, నెలకన్నా తక్కువ వయసు గల శిశువుల్లో, యాంటీబయాటిక్స్ ఎక్కువ వాడేవారిలో ఈ జీర్ణాశయాంతర పేగుల మ్యూకోర్‌మైకోసిస్ కనిపిస్తుంది.

**కెటానియస్ (స్కిన్) మ్యూకోర్మైకోసిస్ :** శిలీంధ్రాలు శరీరంలోకి ప్రవేశించడం ద్వారా సంభవిస్తుంది. ముఖ్యంగా శస్త్ర చికిత్స తర్వాత, కాలి చర్మ గాయాల ద్వారా సంక్రమిస్తుంది. రక్త ప్రసరణ ద్వారా శరీరంలోని మరొక భాగాన్ని ప్రభావితం చేస్తుంది. వ్యాధి సంక్రమణ సాధారణంగా మెదడును ప్రభావితం చేస్తుంది. ప్లీహం, గుండె మరియు చర్మం వంటి ఇతర అవయవాలను కూడా ప్రభావితం చేస్తుంది. ఫంగస్ జీర్ణాశయ పేగులు, చర్మానికి కూడా సోకుతుంది.

కోవిడ్-19 రోగులు ముఖ్యంగా మధుమేహ వ్యాధిగ్రస్తులు, స్టెరాయిడ్స్ ఎక్కువగా వాడటం మరియు కోవిడ్ పాజిటివ్ అనే మూడు లక్షణాలు ఉన్నవారికి బ్లాక్ ఫంగస్ ఇన్ఫెక్షన్ వచ్చే ప్రమాదం ఉంది. కావున డయాబెటిస్ రోగులు వారి రక్తంలో చక్కెర స్థాయిని ఎల్లప్పుడూ పర్యవేక్షిస్తూ నియంత్రించుకోవాలి. స్టెరాయిడ్ల దుర్వినియోగం కూడా రోగనిరోధక శక్తిని ప్రత్యక్షంగా ప్రభావితం చేస్తుంది. కోవిడ్ సంక్రమణ తేలికపాటి రూపంలో ఉన్నవారు స్టెరాయిడ్లు తీసుకోవడం మానేయాలి. ఒకవేళ అధికంగా తీసుకుంటే కోవిడ్-19 నుండి కోలుకున్న తర్వాత ఇది ఫంగల్ ఇన్ఫెక్షన్ ద్వారా అధిక ప్రమాదానికి దారితీస్తుంది. కోవిడ్-19 సోకిన వ్యక్తి యొక్క ఆక్సిజన్ సంతృప్త స్థాయి సాధారణంగా ఉంటే వారు స్టెరాయిడ్లు తీసుకోవడం నివారించాలి.


భారత వైద్య పరిశోధన మండలి ప్రకారం కోవిడ్-19 రోగుల్లో అనియంత్రిత మధుమేహం, స్టెరాయిడ్లు అధికంగా తీసుకున్నవారు, ఎక్కువ రోజులు ఐసియులో ఉన్నవారు, సహ వ్యాధులు ఉన్నవారు లేదా అవయవ మార్పిడి అనంతరం లేదా క్యాన్సర్ వ్యాధిగ్రస్తులు మరియు తీవ్రమైన ఫంగల్ ఇన్ఫెక్షన్‌తో వెరికోనజోల్ థెరపి చేయించుకున్న వారికి బ్లాక్ ఫంగస్ ఇన్ఫెక్షన్ తీవ్రత ఎక్కువగా ఉంటుంది.



Scanned with CamScanner
Website ➔ https://ourstudycircle.in

https://t.me/upsc_iassquad Website ➜ https://ourstudycircle.in https://t.me/upsc_iassquad

# అణ్వస్త్ర సామర్థ్యంపై సిప్రి నివేదిక



ప్రకృతి విపత్తులకు మించిన ప్రళయం తప్పదని తెలిసినప్పటికీ.. అమెరికా, రష్యా, భారత్, చైనా సహా 9 దేశాలు తమ అణ్వాయుధాల(న్యూక్లియర్ వార్‌హెడ్స్)ను పెంచుకుంటూనే ఉన్నాయి. న్యూక్లియర్ వార్‌హెడ్స్ లెక్కలో భారత్ కన్నా చైనా, పాకిస్థాన్ ముందంజలో ఉన్నాయని సిప్రి(స్టాక్‌హోమ్ ఇంటర్నేషనల్ పీస్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్-SIPRI) నివేదిక వెల్లడించింది. 2021 జనవరి నాటికి చైనా వద్ద 350, పాకిస్థాన్ వద్ద 165 అణ్వాస్త్రాలుండగా, భారత్ వద్ద 156 అణ్వాస్త్రాలున్నాయని తెలిపింది. మూడు దేశాలు తమ అణ్వస్త్ర సామర్థ్యాన్ని పెంచుకునే పనిలో ఉన్నాయని వివరించింది. గతేడాది(2020) జనవరిలో చైనా, పాకిస్థాన్, భారత్ వద్ద వరుసగా 320, 160, 150 న్యూక్లియర్ వార్‌హెడ్స్ ఉన్నాయి. వీటిలో చైనా అణ్వాస్త్రాల ఆధునీకరణ, పెంపుదలలో ముందువరుసలో ఉందని నివేదిక తెలిపింది. ప్రపంచవ్యాప్తంగా 2021లో అణు వార్‌హెడ్ల సంఖ్య పెరిగిందని ఎస్ఐపీఆర్ఐ వెల్లడించింది. అణ్వాయుధ నిల్వలతో పోల్చితే ప్రయోగించడానికి సిద్ధంగా ఉన్న వార్‌హెడ్ల సంఖ్య 2021లో పెరిగినట్లు స్టాక్‌హోమ్ ఇంటర్నేషనల్ పీస్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (ఎస్ఐపీఆర్ఐ) ప్రకటించింది.

### సిప్రి ఇయర్ బుక్ 2021 ముఖ్యాంశాలు

- ప్రపంచంలో ప్రస్తుతం 9 దేశాలకు అణ్వస్త్ర సామర్థ్యం ఉంది. అమెరికా, రష్యా, యూకే, ఫ్రాన్స్, చైనా, భారత్, పాకిస్తాన్, ఇజ్రాయెల్, ఉత్తర కొరియాల వద్ద అణ్వాయుధాలున్నాయి.
- ప్రపంచంలోని మొత్తం అణ్వాయుధాలు దాదాపు 13,080 కాగా, వీటిలో 90 శాతం పైగా అణ్వాయుధాలు అమెరికా, రష్యా వద్దనే ఉన్నాయి. అంతకుముందున్న 13,400 అణ్వాయుధాలతో పోలిస్తే.. వీటి సంఖ్య 2021 ఏడాది ఆరంభానికి కొంత తగ్గినట్లే కనిపించిందని పేర్కొంది. అయితే ఏ క్షణమైనా ప్రయోగించేందుకు సిద్ధంగా మోహరించిన అణ్వాయుధాల సంఖ్య గతేడాది(2020) 3,720 ఉండగా.. 2021 సంవత్సరం 3,825కు పెరిగినట్లు ఎస్ఐపీఆర్ఐ వివరించింది.
- అణ్వాయుధాల కోసం వాడే ప్రధాన ముడి పదార్థాలు యురేనియం, ప్లుటోనియం. అణ్వాయుధాల తయారీకి అవసరమైన ముడి పదార్థంను ఫిస్సైల్ మెటీరియల్ అంటారు. అత్యంత శుద్ధిచేసిన యురేనియం లేదా సెపరేటెడ్ ప్లుటోనియంను ఫిస్సైల్ మెటీరియల్‌గా వాడతారు.
- భారత్, ఇజ్రాయెల్ ఎక్కువగా ప్లుటోనియంను ఉత్పత్తి చేస్తుండగా, పాకిస్తాన్ యురేనియం ఉత్పత్తి చేసుకుంటూ ప్లుటోనియం ఉత్పత్తి సామర్థ్యం పెంచుకునే పనిలో ఉంది.
- అటు చైనా, ఫ్రాన్స్, రష్యా, బ్రిటన్, అమెరికాలు కూడా తమ అణ్వాయుధాల తయారీ కోసం పెద్ద మొత్తంలో యురేనియం, ప్లుటోనియం ఉత్పత్తి చేసినట్లు అధ్యయనం బయటపెట్టింది.
- భారత్, పాకిస్థాన్‌లు తమ క్షిపణి పరీక్షల గురించి చెప్పినా.. తమ దగ్గర ఉన్న అణ్వాయుధ వివరాలను మాత్రం చెప్పలేదని ఈ నివేదిక పేర్కొంది.
- ప్రపంచంలోని మొత్తం 13080 అణ్వాయుధాల్లో సుమారు 2 వేల ఆయుధాలను ఉపయోగించడానికి పూర్తి సంసిద్ధంగా ఉంచినట్లు కూడా సిప్రి అధ్యయనం స్పష్టం చేసింది.
- 2016-20 మధ్య కాలంలో మొత్తం ఆయుధాల దిగుమతుల పరంగా చూస్తే సౌదీ అరేబియా, ఇండియా, ఈజిప్టు, ఆస్ట్రేలియా, చైనాలు టాప్ 5 దిగుమతిదారులుగా ఉన్నాయి.
- ఇక 2016 నుంచి 2020 మధ్య అత్యధికంగా ఆయుధాలను దిగుమతి చేసుకున్న దేశాల జాబితాలో సౌదీ అరేబియా, భారత్, ఈజిప్ట్, ఆస్ట్రేలియా, చైనా ముందు వరుసలో నిలిచినట్లు సిప్రి వెల్లడించింది. మొత్తం ప్రపంచ ఆయుధ దిగుమతుల్లో సౌదీ అరేబియా వాటా 11 శాతం కాగా.. భారత్ వాటా 9.5 శాతంగా ఉంది.
- ప్రచ్ఛన్న యుద్ధకాలం నుంచి పోటీపడి అణ్వాయుధాలను పెంచుకున్న అమెరికా, రష్యా 2010లో కుదిరిన ఒప్పందం మేరకు వ్యూహాత్మక అణ్వాయుధ బలగాలను నిర్ణీత పరిమితి మేరకే కొనసాగిస్తున్నాయి. న్యూస్టార్ట్‌గా పిలిచే ఈ అణ్వాయుధ నియంత్రణ ఒప్పందాన్ని మరో ఐదేళ్ల పొడిగించేందుకు ఫిబ్రవరిలో అమెరికా, రష్యా అంగీకరించాయి. తద్వారా ఈ ఒప్పందం 2026 ఫిబ్రవరి 5వ తేదీ వరకు అమల్లో ఉండనుంది. ఈ ఒప్పందం ప్రకారం రెండు దేశాలు 1550 అణు వార్‌హెడ్‌లు, 800 లాంచర్లు, 700 క్షిపణులు కలిగి ఉండాలి. న్యూస్టార్ట్ ఒప్పందం మేరకు 2018 నుంచి ఇరు దేశాలు అణ్వాయుధాల నిల్వ పరిమితి పాటిస్తున్నప్పటికీ అణ్వాయుధ మోహరింపులు మాత్రం ఎక్కువగానే ఉంటున్నాయని ఎస్ఐపీఆర్ఐ తెలిపింది. ఈ సంస్థ వివరాల ప్రకారం.. 2020లో అమెరికా, రష్యా తమ అణ్వాయుధాలను తగ్గించుకునే ప్రక్రియను కొనసాగించాయి. 2021 ఆరంభానికి మాత్రం రెండు దేశాల అణు వార్‌హెడ్ల మోహరింపులు అంతకు ముందు ఏడాదితో పోలిస్తే మరో 50 వరకు పెరిగాయని ఎస్ఐపీఆర్ఐ వెల్లడించింది.
- అమెరికా, రష్యా మధ్య కుదిరిన న్యూస్టార్ట్ ఒప్పందం.. వాటి అణు వార్‌హెడ్ల సంఖ్యను ఏమాత్రం నియంత్రించలేకపోతోందని పేర్కొంది. అగ్రదేశాలకు దీటుగా కండబలాన్ని పెంచుకుంటున్న చైనా.. తన అణ్వాయుధ సంపత్తిని మరింత ఆధునీకీకరించి, విస్తరించుకుంటోందని వివరించింది. చైనా బాటలోనే భారత్, పాకిస్థాన్ సైతం అణ్వస్త్రాలకు పదును పెడుతున్నాయని తెలిపింది. భారత్, చైనా, పాకిస్థాన్ కలిసి 2020లో 41 అణ్వాయుధాలను పెంచుకున్నట్లు పేర్కొంది. భారత్ తన అణ్వాయుధాలను 2021 జనవరి నాటికి 150 నుంచి 156కు పెంచుకున్నట్లు వెల్లడించింది. ఇదే సమయంలో చైనా తన అణు సంపత్తిని 320 నుంచి 350కు.. పాకిస్థాన్ 160 నుంచి 165కు పెంచుకున్నట్లు ఎస్ఐపీఆర్ఐ వివరించింది.


www.ourstudycircle.in/upscpdf/



Scanned with CamScanner
Website ➜ https://ourstudycircle.in

https://t.me/upsc_iassquad Website ➜ https://ourstudycircle.in https://t.me/upsc_iassquad

# 47వ జీ-7 శిఖరాగ్ర సదస్సు -2021



కెనడా, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, జపాన్, బ్రిటన్, అమెరికా దేశాలతో కూడిన 'జీ-7' కూటమి 47వ శిఖరాగ్ర సదస్సు 2021 జూన్ 11 నుంచి 13వ తేదీ వరకు బ్రిటన్‌లో కార్న్‌వాల్‌లోని కార్బిస్ బే రిసార్టులో జరిగింది. ఈ ఏడాది 'మళ్లీ మెరుగైన సమాజాన్ని నిర్మిద్దాం (బిల్డింగ్ బ్యాక్ బెట్టర్ ఫ్రమ్ కోవిడ్-19)' అనే ఇతివృత్తం(థీమ్)తో జరిగింది.

- కెనడా, అమెరికా, ఇటలీ, జర్మనీ, ఫ్రాన్స్, జపాన్, బ్రిటన్ సభ్య దేశాలుగా ఉన్న 'జీ-7' కూటమి శిఖరాగ్ర సదస్సులో అమెరికా అధ్యక్షుడు జో బైడెన్, కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయెల్ మాక్రాన్, జర్మనీ ఛాన్సలర్ ఎంజెలా మెర్కెల్, జపాన్ ప్రధాని యోషి హిడె సుగా, బ్రిటన్ ప్రధాని బోరిస్ జాన్సన్, ఇటలీ ప్రధాని మారియో డ్రగి పాల్గొన్నారు. అమెరికా అధ్యక్షుడిగా పదవి చేపట్టాక బైడెన్ చేపట్టిన తొలి విదేశీ పర్యటన ఇదే. ఇక జర్మనీ ఛాన్సలర్ ఎంజెలా మెర్కెల్ కూడా పదవీ బాధ్యతలు స్వీకరించాక తొలిసారి విదేశీ పర్యటనకు వచ్చారు.
- గ్రూప్ ఆఫ్ సెవెన్ (జీ7) అధ్యక్ష స్థానంలో ఉన్న బ్రిటన్ .. భారత్, ఆస్ట్రేలియా, దక్షిణ కొరియా, దక్షిణాఫ్రికాలను అతిథి దేశాలుగా ఈ సదస్సుకు ఆహ్వానించింది. జీ-7 సమావేశాల్లో భారత్ పాల్గొనడం రెండోసారి కాగా.. 2019లో జరిగిన సమావేశాలకు ఫ్రాన్స్, భారత్‌ను ఆహ్వానించింది. 2019లో జరిగిన సమావేశాలకు హాజరైన ప్రధాని నరేంద్ర మోడీ .. వాతావరణ మార్పులు, సముద్రాల్లోని జీవవైవిధ్యం, సాంకేతిక పరివర్తన అంశాలపై ప్రసంగించారు.
- బ్రిటన్ ప్రధానమంత్రి బోరిస్ జాన్సన్ 47వ జీ-7 దేశాల సదస్సులో ప్రారంభోపన్యాసం చేశారు. మహమ్మారి నుంచి పాఠాలు నేర్చుకోవాలని ప్రపంచ దేశాలకు ఆయన పిలుపునిచ్చారు. గత 18 నెలల్లో చేసిన పొరపాట్లను, 2008 నాటి ఆర్థిక మాంద్యం సమయంలో చేసిన తప్పులను పునరావృతం చేయొద్దని హితవు పలికారు.
- కరోనా విజృంభణ కారణంగా భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జీ-7 సదస్సులో ఢిల్లీ నుంచి వర్చువల్ విధానంలో పాల్గొన్నారు. జీ7 సదస్సును ఉద్దేశించి నరేంద్ర మోడీ జూన్ 12-13 తేదీల్లో రెండు విడతల్లో ప్రసంగించారు. జీ7 సదస్సులో 'బిల్డింగ్ బ్యాక్ స్ట్రాంగర్ హెల్త్' పేరిట నిర్వహించిన చర్చాగోష్టిలో నరేంద్ర మోడీ జూన్ 12న వర్చువల్‌గా ప్రసంగించారు. కరోనా మహమ్మారిని సమర్థంగా ఎదుర్కొనడానికి 'ఒకే భూమి, ఒకే ఆరోగ్యం (వన్ ఎర్త్.. వన్ హెల్త్)' అనే సమష్టి భావనతో ప్రపంచం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో ఇలాంటి మహమ్మారులను నివారించడానికి ప్రపంచమంతా ఏకతాటిపైకి రావాలని, ప్రపంచస్థాయి నాయకత్వం, సంఘీభావం అవసరమని పేర్కొన్నారు. కరోనా సంబంధిత సాంకేతికతలకు 'మేధో సంపత్తి హక్కుల పరమైన వాణిజ్య అంశాలను' (ట్రిప్స్‌ను) రద్దు చేయాలని 'ప్రపంచ వాణిజ్య సంస్థ(డబ్ల్యూటీఓ)' వద్ద భారత్, దక్షిణాఫ్రికాలు ఉమ్మడిగా చేసిన ప్రతిపాదనకు మద్దతు ఇవ్వాలని జీ7 దేశాధినేతలను నరేంద్ర మోడీ కోరారు. భారత్‌లో కరోనా సెకండ్‌వేవ్‌ను ఎదుర్కొనేందుకు జీ7దేశాలు అందించిన సాయానికి ప్రధాని నరేంద్ర మోడీ ధన్యవాదాలు తెలిపారు. జీ-7 సమావేశాల్లో భాగంగా జూన్ 13న 'స్వేచ్ఛాయుత సమాజాలు, ఆర్థిక వ్యవస్థలు(ఓపెన్ సొసైటీస్ అండ్ ఓపెన్ ఎకానమీస్)' అంశంపై ప్రధాని నరేంద్ర మోడీ వర్చువల్‌గా ప్రసంగించారు. గ్రూప్ 7(జీ-7) దేశాలకు భారత్ సహజ మిత్రదేశమని నరేంద్ర మోడీ పేర్కొన్నారు. నిరంకుశవాదం, తప్పుడు సమాచారం, ఉగ్రవాదం, హింసాత్మక తీవ్రవాదం, ఆర్థికపరమైన ఒత్తిడి.. తదితరాల నుంచి ఉద్భవించే సవాళ్ల నుంచి సభ్యదేశాల భాగస్వామ్య విలువలను రక్షించుకునే దిశగా భారత్ తన కృషిని కొనసాగిస్తుందన్నారు. ప్రజాస్వామ్య విలువలు, స్వేచ్ఛ, భావ వ్యక్తీకరణ హక్కులకు భారత్ కట్టుబడి ఉందన్న విషయాన్ని ప్రధాని ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు.
- ప్రధాని నరేంద్ర మోడీ ప్రతిపాదించిన 'వన్ ఎర్త్ వన్ హెల్త్'కు జర్మనీ ఛాన్సలర్ ఏంజెలా మెర్కెల్ నుంచి మద్దతు లభించింది. ప్రధాని నరేంద్ర మోడీతో పలు అంశాలపై తాను జరిపిన చర్చలను ఆస్ట్రేలియా ప్రధాని స్కాట్ మారిసన్ గుర్తు చేసుకున్నారు. భారత్‌లాంటి భారీ వ్యాక్సిన్ ఉత్పత్తి దేశాలకు కోవిడ్ వ్యాక్సిన్ ముడిపదార్థాలు సరఫరా చేయాలని ఫ్రాన్స్ అధినేత మాక్రాన్ సూచించారు.
- కోవిడ్‌పై పోరాటంతో పాటు భవిష్యత్‌లో వచ్చే మహమ్మారుల్ని ఎదుర్కొనేలా ప్రపంచ దేశాల ఆరోగ్య వ్యవస్థలను బలోపేతం చేయడం,



Scanned with CamScanner
Website ➜ https://ourstudycircle.in

స్వేచ్ఛా వాణిజ్య విధానానికి ప్రోత్సాహం, వాతావరణంలో మార్పుల్ని తట్టుకుంటూ జీవవైవిధ్యాన్ని కాపాడే చర్యలు ....వంటి అంశాల్ని ఎజెండాగా ఎంపిక చేసుకొని ఈ సదస్సును నిర్వహించారు.

- ప్రపంచ దేశాలకు కరోనా వ్యాక్సిన్, పర్యావరణ మార్పులు, చైనాలో మానవహక్కుల ఉల్లంఘన, బహుళజాతి కంపెనీలపై కనీస పన్ను తదితర అంశాలపై ఈ సమావేశంలో జీ7 దేశాల నేతలు సుదీర్ఘంగా చర్చించారు. కరోనా మహమ్మారితో పాటు చైనాలోని వుహాన్ నగరంలోని ప్రయోగ శాలలో ఈ వైరస్ మూలాలు ఉన్నాయన్న అంశంపైనా చర్చించారు.
- జీ -7 శిఖరాగ్ర సమావేశాల ముగింపు సందర్భంగా బ్రిటన్ ప్రధాన మంత్రి బోరిస్ జాన్సన్ మాట్లాడారు. పేద దేశాలకు 2022 చివరిలోగా 100 కోట్లకు పైగా కరోనా టీకా డోసులను అందించాలని జీ-7 కూటమి నిర్ణయించినట్లు బోరిస్ జాన్సన్ ప్రకటించారు. వీటిలో కొన్ని డోసులు నేరుగా ఆయా దేశాలకు వెళ్తాయనీ, మిగిలినవి కొవాక్స్ కార్యక్రమం ద్వారా అందుతాయని తెలిపారు. కరోనా వైరస్‌ను భూమ్మీద నుంచి తరిమికొట్టాలంటే ప్రపంచ జనాభాలో కనీసం 70% మందికి వ్యాక్సిన్లు వేయాలనీ, దీనికి 1100 కోట్ల డోసుల టీకాలు అవసరమని ప్రపంచ ఆరోగ్య సంస్థ(డబ్ల్యూహెచ్‌ఓ) లెక్కకట్టింది. ఈ నేపథ్యంలో 100 కోట్ల డోసులపై జీ-7 హామీ ఇచ్చింది. 100 కోట్ల టీకాలలో బ్రిటన్ 10 కోట్లు, అమెరికా 50 కోట్ల టీకాలను అందించనున్నాయి. సభ్య దేశాల మధ్య అద్భుతమైన సామరస్యత ఉందని, ప్రపంచంలోని పేద దేశాలకు చేయూత అందించడానికి తామంతా కట్టుబడి ఉన్నామని బోరిస్ జాన్సన్ స్పష్టం చేశారు. వ్యాక్సిన్ పంపిణీ కోసం ఐక్యరాజ్య సమితి నేతృత్వంలో ఏర్పాటైన కొవాక్స్ కూటమి ద్వారా ఈ టీకాలను 92 అల్పాదాయ దేశాలు, ఆఫ్రికా కూటమికి చేరవేయనున్నారు. ప్రపంచ దేశాలు కొవిడ్‌తో అతలాకుతలమవుతున్న తరుణంలో ధనిక దేశాలు మిగులు టీకాలను నిల్వ చేసుకోవడం పట్ల తీవ్ర విమర్శలు వెల్లువెత్తిన విషయం తెలిసిందే. ఈ తరుణంలో జీ-7 కూటమి నుంచి ఈ నిర్ణయం వెలువడడం ప్రాధాన్యం సంతరించుకుంది.
- అభివృద్ధి చెందుతున్న దేశాల్లో పెట్టుబడులు పెడుతూ ప్రాబల్యం పెంచుకుంటున్న చైనాకు చెక్ పెట్టాలని జీ-7 నేతలకు అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ప్రతిపాదించారు. ఈ ప్రతిపాదనకు కెనెడా, బ్రిటన్ , ఫ్రాన్స్ నుంచి మద్దతు లభించింది. అయితే జర్మనీ, ఇటలీ, యూరోపియన్ యూనియన్ (ఈయూ)లు బైడెన్ ప్రతిపాదన పట్ల అంతగా సుముఖత చూపలేదు. అదేవిధంగా మానవ హక్కుల ఉల్లంఘనపై చైనాను వేలెత్తి చూపడంపై కూడా తక్షణ ఏకాభిప్రాయం కుదరలేదు.
- చైనా అభివృద్ధి చేస్తున్న 'బెల్ట్ అండ్ రోడ్' ప్రాజెక్టుకు స్పందనగా జీ7 దేశాలు 'బిల్డ్ బ్యాక్ బెటర్ ఫర్ ది వరల్డ్' పేరుతో పలు దేశాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ఆర్థిక సాయం అందించనున్నాయి.
- పన్నులకు స్వర్గధామంగా ఉన్న దేశాలను ఉపయోగించుకుని బహుళజాతి కంపెనీలు పన్నులను ఎగవేస్తున్న నేపథ్యంలో వాటిపై 15 శాతం కనీస పన్ను విధించాలని జీ7 దేశాలు నిర్ణయించాయి.
- తాజాగా జరిగిన జీ7 శిఖరాగ్ర సదస్సుపై చైనా స్పందించింది. కొన్ని దేశాలతో కూడిన చిన్న కూటములు ప్రపంచాన్ని శాసించే రోజులు ఎప్పుడో పోయాయని చైనా వ్యాఖ్యానించింది. కరోనా వైరస్ పుట్టుక, మానవ హక్కుల ఉల్లంఘన, బెల్ట్ అండ్ రోడ్ ప్రాజెక్టు వంటి విషయాల్లో తమ దేశాన్ని తప్పుపడుతూ జీ7 దేశాల అధినేతలు తీర్మానాలు చేయడాన్ని చైనా ఆక్షేపించింది.
- 2021 నవంబరులో బ్రిటన్‌లోని గ్లాస్గోలో 26వ ఐక్యరాజ్య సమితి వాతావరణ మార్పు సదస్సు (సీఓపీ 26) నిర్వహించనున్న నేపథ్యంలో సీఈవోల బృందం ప్రపంచ నేతలకు బహిరంగ లేఖ రాసింది. వాతావరణ మార్పుల లక్ష్యాలను చేరుకోవడానికి అవసరమైన చర్యలను వేగవంతం చేయాల్సిందిగా జీ-7 దేశాల నేతలకు 70 మందికి పైగా ప్రముఖ కంపెనీల సీఈవోలు విజ్ఞప్తి చేశారు. భిన్న రంగాల మధ్య సహకారంతో 'నెట్-జీరో ఎకానమీ (వాతావరణంలోకి కొత్తగా వచ్చి చేరే.. పర్యావరణం నుంచి తొలగించే గ్రీన్‌హౌస్ వాయువుల మధ్య సంతులనం)'కి రూపాంతరం చెందే దిశగా చర్యలను వేగవంతం చేయాలని లేఖలో కోరారు.

### 47వ జీ7 శిఖరాగ్ర సదస్సులో తీర్మానాలు

- కరోనా విజృంభణ, వ్యాక్సిన్ల కొరత నేపథ్యంలో జీ-7 శిఖరాగ్ర సదస్సులో గ్రూప్ ఆఫ్ సెవెన్ (జీ7) దేశాల అధినేతలు కీలక నిర్ణయం తీసుకున్నారు. కరోనా మహమ్మారి నుంచి ప్రపంచాన్ని బయటపడేసేందుకు కలిసికట్టుగా పోరాడాలని జీ7 దేశాలు నిర్ణయించాయి. ఇందులో భాగంగా పేద దేశాలకు 100 కోట్లకు పైగా కరోనా టీకా డోసులు అందజేయాలని జీ7 దేశాల అధినేతలు తీర్మానించారు. వచ్చే ఏడాది(2022) చివరి నాటికి పేద దేశాలకు 100 కోట్ల డోసులను అందించనున్నట్లు నేతలు ప్రకటించారు.
  - అభివృద్ధి చెందుతున్న దేశాల ఆర్థిక వ్యవస్థలు మరింత వేగంగా పరుగులు పెట్టడానికి సహకరించాలని నిర్ణయించారు.
  - బహుళజాతి సంస్థలపై కనీస స్థాయిలో పన్ను విధించడానికి జీ-7 కూటమి దేశాలు అంగీకరించాయి.
- మార్కెటేతర ఆర్థిక విధానాలపై చైనాను సవాల్ చేయడానికి కలిసికట్టుగా పనిచేయాలని జీ-7 కూటమి దేశాలు నిర్ణయించాయి. దాంతోపాటు జిన్‌జియాంగ్ ప్రావిన్స్, హాంకాంగ్‌లలో హక్కుల ఉల్లంఘన విషయంలో చైనాను సవాల్ చేయాలని ఒక అవగాహనకు వచ్చాయి. చైనా దూకుడును ఖచ్చితంగా అడ్డుకుందామంటూ తీర్మానం చేశారు.
- ప్రపంచ మానవాళి పాలిట పెనుముప్పుగా పరిణమిస్తున్న వాతావరణ మార్పులపై కలిసికట్టుగా పోరాడాలని నిర్ణయించారు. 2050 నాటికి కర్బన ఉద్గారాలను సున్నా స్థాయికి తగ్గించుకోవాలని నిర్ణయానికొచ్చారు. బొగ్గు, శిలాజ ఇంధనాల వాడకాన్ని సాధ్యమైనంత తగ్గించుకోవాలని జీ-7 కూటమి దేశాలు నిర్ణయించాయి. ఏటా వంద బిలియన్ డాలర్ల (రూ.7.32 లక్షల కోట్లు) వాతావరణ ఆర్థిక వనరుల్ని సమకూర్చే పాత హామీ నెరవేర్చేందుకు త్వరలో కార్యాచరణ ప్రారంభిస్తామని సదస్సు పేర్కొంది.
- బాలికల విద్య, భవిష్యత్తులో మహమ్మారుల నివారణ, 'మళ్లీ మెరుగైన ప్రపంచం నిర్మాణం'లో భాగంగా ఆఫ్రికాలో రైల్వేలు, ఆసియాలో విండ్ ఫామ్స్‌కు సాయం అందించడం, పునరుత్పాదక ఇంధన వనరుల వినియోగాన్ని పెంచడం వంటి వాటిపై తీర్మానాలు చేశారు.


www.ourstudycircle.in/upscpdf/



Scanned with CamScanner
Website ➜ https://ourstudycircle.in

https://t.me/upsc_iassquad Website ➜ https://ourstudycircle.in https://t.me/upsc_iassquad

# 31వ నాటో శిఖరాగ్ర సదస్సు - 2021



31వ నార్త్ అట్లాంటిక్ ట్రీటీ ఆర్గనైజేషన్(NATO) కూటమి దేశాల వార్షిక శిఖరాగ్ర సదస్సు జూన్ 14న బెల్జియం రాజధాని బ్రస్సెల్స్‌లో జరిగింది. నాటో ప్రధాన కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో 30 దేశాల అధినేతలు పాల్గొన్నారు.

- చైనా అంతర్జాతీయ నిబంధనలను ఉల్లంఘిస్తోందని నార్త్ అట్లాంటిక్ ట్రీటీ ఆర్గనైజేషన్(నాటో) దేశాల అధినేతలు విమర్శించారు. వ్యాపార, వాణిజ్యం, సైనిక శక్తి, మానవ హక్కుల విషయంలో చైనా వైఖరిని ఖండించారు. ప్రపంచ భద్రతకు చైనా ఒక సవాలుగా పరిణమించిందని ఒక ఉమ్మడి ప్రకటనలో ఆందోళన వ్యక్తం చేశారు. చైనాను ప్రత్యర్థి దేశంగా పరిగణించేందుకు నాటో అధినేతలు ఇష్టపడనప్పటికీ ఆ దేశ నిరంకుశ విధానాలను మాత్రం తప్పుపట్టారు. చైనా బాధ్యతగా వ్యవహరించాలని, అంతర్జాతీయ నియమాలను గౌరవించాలని తీర్మానంలో పేర్కొన్నారు. నాటో తీర్మానంలో చైనా పేరును ప్రస్తావించడం ఇదే తొలిసారి. అత్యంత వేగంగా చైనా తన అణ్వాయుధ శక్తిని పెంచుకుంటోందని నాటో నేతలు ఆరోపించారు. రష్యాతో సైనిక అంశాల్లో చైనా సహకరిస్తున్నట్లు ఆరోపించారు. నాటో సెక్రటరీ జనరల్ జెన్స్ స్టోల్టెన్‌బర్గ్ మాట్లాడుతూ చైనాతో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కోవడానికి నాటో కూటమి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. బాల్టిక్స్ నుంచి ఆఫ్రికా వరకు ఎక్కడ చూసినా చైనాయే కనిపిస్తోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. సైనిక సత్తాలో.. సాంకేతిక అంశాల్లో నాటోకు సమానంగా చైనా నిలుస్తున్నట్లు నాటో చీఫ్ జెన్స్ స్టోల్టెన్‌బర్గ్ తెలిపారు.
- నాటో సమావేశానికి హాజరైన అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ కీలక ప్రకటన చేశారు. తాము ఐరోపాకు అండగా ఉంటామని స్పష్టం చేశారు. ట్రంప్ హయాంలో ఐరోపాతో.. అమెరికా సంబంధాలు దెబ్బతిన్నాయి. ఈ నేపథ్యంలో బైడెన్.. నాటో కూటమికి అమెరికా సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. బైడెన్ కూడా చైనా, రష్యాలు అనుసరిస్తున్న వైఖరిని తప్పుపట్టారు.

### నాటో

నాటో దళం అత్యంత శక్తివంతమైంది. దాంట్లో 30 యురోపియన్ దేశాలతో పాటు ఉత్తర అమెరికా దేశాలు సభ్యత్వం కలిగి ఉన్నాయి. ప్రచ్ఛన్న యుద్ధ సమయంలో తూర్పు ఐరోపాలోని కమ్యూనిస్టు దేశాలను కలుపుకొని బలపడిన సోవియట్ యూనియన్‌ను అడ్డుకునేందుకు ఉత్తర అమెరికా, ఐరోపా దేశాలు నార్త్ అట్లాంటిక్ ట్రీటీ ఆర్గనైజేషన్(నాటో)ను 1949 ఏప్రిల్ 4న ఏర్పాటు చేశాయి. ప్రస్తుతం ఐరోపా, ఉత్తర అమెరికాలోని 29 దేశాలు ఇందులో సభ్యత్వం కలిగి ఉన్నాయి. మరో 21 దేశాలు నాటో 'శాంతి భాగస్వామ్యం'లో పాలుపంచుకుంటున్నాయి. ఇంకో 15 దేశాలు సంస్థాగత చర్చల్లో భాగస్వాములుగా ఉన్నాయి. అంటే 64 దేశాలకు ఇందులో కీలక భూమిక ఉంది. ఈ దేశాల వైశాల్యం ప్రపంచంలో 70% భూభాగం కావడం గమనార్హం. ఈ కూటమిలోని మొత్తం 29 సభ్యదేశాలకుగాను పదిహేను దేశాలు తమ జిడిపిలో 1.5 శాతం లోపు రక్షణ రంగానికి బడ్జెట్‌లో కేటాయిస్తున్నాయి. మరో 8 దేశాలు రెండు శాతం ఖర్చు చేస్తున్నాయి. నాటో ప్రధాన కార్యాలయం బెల్జియం రాజధాని బ్రస్సెల్స్‌లో ఉంది. ప్రస్తుతం జెన్స్ స్టోల్టెన్‌బర్గ్ నాటో ప్రధాన కార్యదర్శిగా వ్యవహరిస్తున్నారు. నాటో తన సభ్యదేశాలకు సైనిక రక్షణ అందిస్తుంది. నాటో ఒప్పందంలోని ఐదో అధికరణం ప్రకారం.. కూటమిలోని ఒక దేశంపై సాయుధ దాడి జరిగినా, అది సభ్యదేశాలందరిపై దాడిగా పరిగణించాలి. ఆరంభంలో భూ, జల, వాయు మార్గాలనే ప్రస్తావించారు. తర్వాత సైబర్ దాడులను, తాజాగా అంతరిక్ష దాడులనూ ఈ అధికరణ పరిధిలోకి తెచ్చారు. సభ్యదేశానికి చెందిన ఉపగ్రహాలు లేదా అంతరిక్ష కేంద్రాలపై దాడులు జరిగినా.. కూటమిలోని మిగతా దేశాలు అండగా నిలుస్తాయి. యుగోస్లేవియా అంతర్యుద్ధం, బోస్నియా సంక్షోభం, ఇరాక్ యుద్ధం, 9/11 దాడుల తర్వాత అమెరికా ఆత్మరక్షణ నినాదానికి, ఆఫ్ఘనిస్థాన్‌లో అల్-ఖైదాపై దాడులకు నాటో అండగా నిలిచింది. నిజానికి నాటో రక్షణ వ్యయంలో 70 శాతం వరకు అమెరికానే భరిస్తోంది. ఐదు దేశాలు మాత్రమే అమెరికాకు రక్షణ చెల్లింపులు చేస్తున్నాయి. సోవియట్ యూనియన్ విచ్ఛిన్నం, బెర్లిన్ గోడ పతనం అనంతరం తూర్పు ఐరోపాలోని కమ్యూనిస్టు దేశాలు, సోవియట్ యూనియన్ నుంచి స్వతంత్రించిన దేశాలు నాటోలో చేరిపోవడం గమనార్హం. నిజానికి ఐరోపాలో శాంతిస్థాపన కోసం తాను కూడా నాటోలో చేరతానని సోవియట్ యూనియన్ 1952లోనే ప్రతిపాదించింది. కానీ, తమను బలహీనపరిచే కుట్రగా అనుమానించిన ఐరోపా దేశాలు ఇందుకు అంగీకరించలేదు.



Scanned with CamScanner
Website ➜ https://ourstudycircle.in

https://t.me/upsc_iassquad Website ➜ https://ourstudycircle.in https://t.me/upsc_iassquad


# 44వ జీఎస్‌టీ మండలి సమావేశం

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన జూన్ 12న ఢిల్లీలో జరిగిన వస్తు సేవల పన్ను (జీఎస్‌టీ) మండలి 44వ సమావేశం జరిగింది. ఇందులో కోవిడ్ విధానాలకు సంబంధించిన పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. పన్నుల తగ్గింపుపై మేఘాలయ ఉప ముఖ్యమంత్రి కన్రాడ్ సంగ్మా నేతృత్వంలో 2021 మే 28న ఏర్పాటైన మంత్రుల బృందం జూన్ 7న ఇచ్చిన నివేదికపై జీఎస్‌టీ కౌన్సిల్ చర్చించింది. మంత్రుల బృందం జీఎస్‌టీ సడలింపునకు సిఫార్సు చేస్తూ సమర్పించిన నివేదికను సమావేశం ఆమోదించింది.

**జీఎస్‌టీ మండలి 44వ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు**

- కరోనాపై పోరులో ఉపయోగించే ఔషధాలు, వైద్య పరికరాలు సహా ఇతర సామగ్రిపై పన్నులు తగ్గించారు. బ్లాక్ ఫంగస్ చికిత్సలో ఉపయోగించే ఔషధాలపైనా పన్నులు కుదించారు. టీకాలపై విధిస్తున్న 5 శాతం పన్నులో మార్పులు చేయడానికి తిరస్కరించింది. కొత్తగా నిర్ణయించిన ఈ పన్ను రేట్లు 2021 సెప్టెంబరు 30 వరకు అందుబాటులో ఉంటాయి. కోవిడ్ వ్యాక్సిన్లపై వసూలు చేస్తున్న పన్నును తగ్గించాలన్న డిమాండ్లను కౌన్సిల్ పరిగణనలోకి తీసుకోలేదు. దీంతో వ్యాక్సిన్లపై ప్రస్తుతమున్న 5శాతం పన్ను అలాగే కొనసాగనుంది. అయితే, ప్రజలు అందరికీ కేంద్ర ప్రభుత్వమే ఉచితంగా టీకాలు వేస్తున్నందున వారిపై ఎలాంటి అదనపు భారం పడబోదని ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ తెలిపారు. 75శాతం టీకాలను కేంద్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తున్న విషయాన్ని ఆమె గుర్తు చేశారు. మిగిలిన 25శాతం టీకాలను ప్రైవేటు ఆసుపత్రులకు కంపెనీలు విక్రయించుకొనే వెసులుబాటు ఉంది. ఈ టీకాలు వేయించుకునే వారికి మాత్రం 5శాతం జీఎస్‌టీ భారం తప్పదు.
- బ్లాక్ ఫంగస్ చికిత్సలో వాడే ఆంఫోటెరిసిన్-బి ఔషధంతో పాటు, టోసిలిజుమాబ్‌పై జీఎస్‌టీ పన్ను రేటును ప్రభుత్వం పూర్తిగా తొలగించింది. గతంలో ఈ రెండు ఔషధాలపై 5% జీఎస్‌టీ ఉండేది. అంబులెన్స్ సేవలపై జీఎస్‌టీ రేటును ప్రస్తుతమున్న 28 శాతం నుంచి 12 శాతానికి తగ్గించారు.
- కోవిడ్ సంబంధ ఔషధాలు, పరికరాలపై జీఎస్‌టీని 5 శాతానికి తగ్గించారు. హెపారిన్, రెమ్‌డెసివిర్ వంటి యాంటీ కోగ్యులెంట్ల జీఎస్‌టీ 12 % నుంచి 5 శాతానికి తగ్గింది.
- పరికరాలు, మెడికల్ గ్రేడ్ ఆక్సిజన్, ఆక్సిజన్ కాన్సంట్రేటర్లు/ జనరేటర్లు (వ్యక్తిగత దిగుమతులతో సహా), వెంటిలేటర్లు, వెంటిలేటర్ మాస్కులు/ హెల్మెట్లు, హై ఫ్లో నాసల్ కాన్యులా(హెచ్‌ఎఫ్‌ఎన్‌సీ) పరికరాల జీఎస్‌టీని 12% నుంచి ఐదు శాతానికి తగ్గించారు.
- కోవిడ్ టెస్టింగ్ కిట్స్, డి-డైమర్, ఐఎల్-6, ఫెరిటిన్, ఎల్‌డీహెచ్ వంటి స్పెసిఫైడ్ ఇన్‌ఫ్లమేటరీ డయాగ్నోస్టిక్ కిట్లపై పన్నును 12% నుంచి 5%కి తగ్గించారు.
- పల్స్ ఆక్సిమీటర్లపై ఉన్న 12 శాతం జీఎస్‌టీని 5 శాతానికి తగ్గించారు.
- ఉష్ణోగ్రతలను కొలిచే పరికరాలపై ఉన్న 15 శాతం జీఎస్‌టీని సైతం 5 శాతానికి తగ్గించారు.
- అంత్యక్రియల్లో వినియోగించే గ్యాస్, ఎలక్ట్రిక్ సహా ఇతర ఫర్నేస్‌లపై ఉన్న 18 శాతం జీఎస్‌టీని సైతం 5 శాతానికి కుదించారు.
- అంబులెన్సు సేవలపై ఉన్న 28 శాతం జీఎస్‌టీని 12 శాతానికి తగ్గించారు.

# నాలుగు రాష్ట్రాల్లో 'తౌక్టే' తుపాను బీభత్సం



అరేబియా సముద్రంలో ఏర్పడిన అల్ప పీడనం కారణంగా ప్రారంభమైన 'తౌక్టే(Tauktae)' తుపాను మే 18న గుజరాత్‌లోని పోరు బందర్, మహువా (భావ్‌నగర్ జిల్లా)ల మధ్య తీరాన్ని దాటింది. కేరళ, కర్ణాటక, మహారాష్ట్ర, గుజరాత్‌లతో పాటు గోవా తీర ప్రాంతాలపై 'తౌక్టే' తుపాను పెను ప్రభావం చూపించింది. అలలు ఉవ్వెత్తున ఎగిసిపడగా భీకరమైన గాలులతో కూడిన కుండపోత వర్షాలకు తీర ప్రాంతాలు అల్లకల్లోలమయ్యాయి. వందల ఇండ్లు దెబ్బతిన్నాయి. పెద్ద సంఖ్యలో విద్యుత్తు స్తంభాలు, చెట్లు నేలకొరిగాయి. 'భారత్‌లో ఈ ఏడాది వచ్చిన మొదటి తుపాను తౌక్టే. అత్యంత తీవ్ర తుపాను 'తౌక్టే' గుజరాత్‌లో పెను విధ్వంసం సృష్టించింది. తుపాను బీభత్సానికి గుజరాత్‌లో మొత్తం 46 మంది ప్రాణాలు కోల్పోయారు. భారీగా ఆస్తినష్టం వాటిల్లింది. టెలికం, విద్యుత్, రవాణా సేవలకు అంతరాయం కలిగింది. మహారాష్ట్ర తీర ప్రాంత జిల్లాల్లో తౌక్టే తుపాను విధ్వంసం సృష్టించింది. ముంబయి, థానెలను భారీ వర్షాలు ముంచెత్తాయి. ముంబయితో పాటు చుట్టుపక్కల ప్రాంతాల్లో భారీ వర్షం, ఈదురు గాలులు వీచాయి..

'తౌక్టే(Tauktae)' అనే పేరును మయన్మార్ పెట్టింది. బర్మా (మయన్మార్) భాషలో తౌక్టే అంటే.. పెద్దగా శబ్దం చేసే బల్లి. చీకట్లోనూ చూడగలదు. 2021లో ఏర్పడ్డ ఈ తొలి తుఫాన్‌కు పేరు పెట్టే అవకాశం మయన్మార్‌కు లభించింది. దాంతో మయన్మార్ వాతావరణ విభాగం తమ దేశంలో ప్రత్యేకంగా ఉండే బల్లి పేరును ఈ తుఫానుకు పెట్టింది. సాధారణంగా ఆసియా ప్రాంతంలో ఏర్పడే తుపానులకు నామకరణం చేసే అవకాశం ఈ ప్రాంతంలోని దేశాలకు వంతుల వారీగా దక్కుతుంది. ఈ నామకరణ కార్యక్రమాన్ని వరల్డ్ మెటియరోలాజికల్ ఆర్గనైజేషన్, యునైటెడ్ నేషన్స్ ఎకనామిక్ అండ్ సోషల్ కమిషన్ ఫర్ ఆసియా అండ్ పసిఫిక్, పానెల్ ఆన్ ట్రాపికల్ సైక్లోన్స్ సంస్థలు పర్యవేక్షిస్తుంటాయి. ఇందులో సభ్యదేశాలుగా భారత్, బంగ్లాదేశ్, పాకిస్థాన్, మాల్దీవులు, ఒమన్, శ్రీలంక, థాయిలాండ్, ఇరాన్, ఖతార్, సౌదీ అరేబియా, యూఏఈ, యెమెన్ దేశాలు ఉన్నాయి. 2004 నుంచి ఈ ప్రాంతంలో తుఫానులకు నామకరణం చేసే విధానాన్ని అమలు చేస్తున్నారు.



Scanned with CamScanner
Website ➜ https://ourstudycircle.in

https://t.me/upsc_iassquad Website ➔ https://ourstudycircle.in https://t.me/upsc_iassquad



# అంతర్జాతీయం



## ఇజ్రాయెల్ నూతన ప్రధానమంత్రి నఫ్తాలీ బెన్నెట్




ఇజ్రాయెల్ నూతన ప్రధానమంత్రిగా యామినా పార్టీ అధ్యక్షుడు నఫ్తాలీ బెన్నెట్ (49) ఎన్నికయ్యారు. జూన్ 13న సమావేశమైన ఇజ్రాయెల్ పార్లమెంట్ నెసెట్ ప్రధానిగా నఫ్తాలీ బెన్నెట్‌ను ఎన్నుకొంది. అనంతరం ఆయన ప్రధానిగా ప్రమాణస్వీకారం చేశారు. దీంతో ఇజ్రాయెల్‌లో ప్రధాని బెంజమిన్ నెతన్యాహు పన్నెండేళ్ల పాలన ముగిసింది. నఫ్తాలీ బెన్నెట్ గతంలో నెతన్యాహు నాయకత్వంలో మంత్రిగా పనిచేశారు. పరస్పర విరుద్ధ సిద్ధాంతాలు, భావజాలాలతో కూడిన ఎనిమిది పార్టీల సంకీర్ణ ప్రభుత్వానికి బెన్నెట్ నేతృత్వం వహిస్తున్నారు. 120 సభ్యులు గల ఇజ్రాయెల్ పార్లమెంటులో ఈ కూటమికి సరిగ్గా సాధారణ మెజారిటీ (61) ఉంది. 2021 మార్చిలో ఇజ్రాయెల్ పార్లమెంట్ 'నెసెట్'కు సాధారణ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో ఏ పార్టీకి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి కావలసిన మెజారిటీ రాలేదు. దీంతో అతిపెద్ద పార్టీ అయిన లికుడ్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేయాల్సిందిగా ఆ దేశ అధ్యక్షుడు ఆదేశించడంతో లికుడ్ పార్టీ అధ్యక్షుడు బెంజిమన్ నెతన్యాహు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. 120 మంది సభ్యులుగల ఇజ్రాయెల్ పార్లమెంటులో ప్రభుత్వం నిలబడాలి అంటే 61 మంది సభ్యుల బలం అవసరం. కానీ నెతన్యాహు పార్టీకి 30 మంది సభ్యుల బలమే ఉంది. దీంతో ఆయన బల నిరూపణలో ఓడిపోయారు. ఈ నేపథ్యంలోనే 17 మంది సభ్యులతో రెండవ అతిపెద్ద పార్టీగా ఉన్న యెష్ అటిడ్‌ను ప్రభుత్వం ఏర్పాటు చెయ్యా ల్సిందిగా అధ్యక్షుడు కోరాడు. దీంతో ఆ పార్టీ అధినేత లాపిడ్, యామినా పార్టీ అధినేత నఫ్తాలీ బెన్నెట్‌తో మంతనాలు జరిపారు. లాపిడ్, బెన్నెట్ మధ్య కుదిరిన ఒప్పందం ప్రకారం తొలుత బెన్నెట్ ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. యమినా పార్టీకి చెందిన బెన్నెట్ 2023 సెప్టెంబరు వరకు పదవిలో ఉండనున్నారు. తరువాత యెష్ అటిడ్ పార్టీ నాయకుడు యాయిర్ లాపిడ్‌కు బాధ్యతలు అప్పగించనున్నారు. ఈ కూటమి ఏర్పాటులో లాపిడ్ కీలక పాత్ర పోషించారు. ఆయన రెండేళ్లపాటు పదవిలో కొనసాగ నున్నారు. 30 సీట్లతో ఇప్పటికీ అతిపెద్ద పార్టీగా ఉన్న 'లికుడ్'కు ఆధ్వర్యం వహిస్తున్న నెతన్యాహు విపక్షనేత పాత్రను పోషిస్తారు.

## నేపాల్ పార్లమెంట్ రద్దు



హిమాలయ దేశం నేపాల్ మరోసారి రాజకీయ సంక్షోభంలోకి కూరుకుపోయింది. ప్రభుత్వం ఏర్పాటులో అధికార, ప్రతిపక్షాలు విఫలం కావడంతో నేపాల్ ప్రతినిధుల సభను రద్దు చేస్తూ ఆ దేశ అధ్యక్షురాలు బిద్యాదేవి భండారి 2021 మే 22న నిర్ణయం తీసుకున్నారు. 2021 నవంబరు 12, 19 తేదీల్లో రెండు విడతలుగా మధ్యంతర ఎన్నికలు జరుగుతాయని ప్రకటించారు. దీనికి ముందు మే 21న ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు తమకు అవకాశం కల్పించాలంటూ ఓ వైపు ఓలి, మరో వైపు ప్రతిపక్షాలు తమ లేఖలను అధ్యక్షురాలు బిద్యాదేవికి పంపారు. 2021 మే 22వ తేదీ సాయంత్రంలోగా ప్రభుత్వ ఏర్పాటుకు ముందుకు రావాల్సిందిగా ప్రస్తుత ప్రధానిగా ఉన్న కేపీ శర్మ ఓలికి, ప్రతిపక్ష పార్టీల సంకీర్ణ కూటమి నేతలకు ఆ దేశ అధ్యక్షురాలు బిద్యాదేవి గడువు ఇచ్చారు. తొలుత కేపీ శర్మ ఓలి బలాన్ని రుజువు చేసుకోవడంలో విఫలం కావడంతో ప్రతిపక్షాలను ప్రభుత్వం ఏర్పాటు చేయాల్సిందిగా అధ్యక్షురాలు పిలుపునిచ్చారు. అయితే ప్రతిపక్షాలు సంకీర్ణ కూటమి ఏర్పాటు చేయడంలో విఫలం చెందాయి. దాంతో మే 21 అర్ధరాత్రి సమావేశమైన మంత్రివర్గం పార్లమెంటును రద్దు చేయాలని, మధ్యంతర ఎన్నికలు జరపాలని సిఫార్సు చేస్తూ తీర్మానించింది. దాంతో మే 22న నేపాల్ పార్లమెంట్‌ను ఆ దేశ అధ్యక్షురాలు బిద్యాదేవి భండారి రద్దు చేశారు.

## చైనా నుంచి రక్షణకు జపాన్ సైనిక విన్యాసాలు



చైనా మారుమూల ద్వీపాలను ఆక్రమించకుండా నిరోధించడానికి జపాన్ ఆత్మ రక్షణ దళాలు మే 23న సైనిక విన్యాసాలు నిర్వహించాయి. షిజుకాలోని తూర్పు ఫుజి శిక్షణా ప్రాంతంలో జపాన్ ఈ వ్యాయామం చేపట్టింది. తూర్పు చైనా సముద్రంలో చైనా పెరుగుతున్న దూకుడును జపాన్ నిరంతరం జాగ్రత్తగా గమనిస్తున్నది. జపాన్ పాలిత సెంకాకు దీవులను కూడా తమవిగా చైనా పేర్కొంటున్న నేపథ్యంలో చైనా నుంచి తమ దీవులను రక్షించుకునేందుకు జపాన్ ఈ సైనిక విన్యాసాలు చేపట్టింది. నాన్సీ ద్వీపాన్ని రక్షించే సామర్థ్యాన్ని కూడా జపాన్ పెంచుకుంటున్నది. ఈ విన్యాసాల్లో 3,100 మంది జపనీస్ సైనికులు, 45 ట్యాంకులు, సాయుధ వాహనాలు పాల్గొన్నాయి. వీటితో పాటు పోరాట హెలికాప్టర్లు కూడా పాలు పంచుకున్నాయి. గతంలో జపాన్ ఆక్రమిత సెంకాకు దీవులపై ల్యాండ్‌స్కేప్ సర్వేను చైనా చేపట్టింది. చైనా దీనిని తన డియోయు ద్వీపం అని పిలుస్తుంది. చైనా సహజ వనరుల విభాగం సెంకాకుతో పాటు మరో రెండు ద్వీపాలను సర్వే చేసినప్పటి నుంచి చైనా దూకుడును జపాన్ అంచనా వేస్తూ వస్తున్నది. ఈ ద్వీపాన్ని జపాన్ ఆక్రమించినప్పటికీ, చైనా తన అధికారాన్ని నొక్కి చెప్తూనే ఉన్నది.




Scanned with CamScanner
Website ➔ https://ourstudycircle.in

https://t.me/upsc_iassquad Website ➡ https://ourstudycircle.in https://t.me/upsc_iassquad

### ఓపెన్ స్కైస్ ఒప్పందం నుంచి వైదొలిగిన రష్యా


అమెరికా, రష్యాల మధ్య 2002లో కుదిరిన ఓపెన్ స్కైస్ ఒప్పందం నుంచి రష్యా వైదొలిగింది. ఈ మేరకు ఒప్పందం నుంచి బయటకు వచ్చే బిల్లుపై రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ జూన్ 7న సంతకం చేశారు. బైడెన్ కంటే ముందు అధ్యక్షుడిగా వ్యవహరించిన ట్రంప్ ఈ ఒప్పందంలో అమెరికా కొనసాగదని వెల్లడించారు. అమెరికా ఎన్నికల సమయంలో ఈ ఒప్పందం నుంచి వైదొలిగే విషయంలో ట్రంప్‌ను తప్పు పట్టిన బైడెన్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఓపెన్ స్కైస్ ఒప్పందం నుంచి తప్పుకునేందుకే మొగ్గు చూపారు. తాజాగా పుతిన్ బిల్లుపై సంతకం చేయడంతో మరో ఆరు నెలల్లో రష్యా ఈ ఒప్పందం నుంచి బయటకు వెళ్లిపోవడం ఖాయమైంది. ప్రచ్ఛన్న యుద్ధకాలంలో అణ్వాయుధ మోహరింపులు, అనుమానాస్పద కార్యకలాపాలు సాగించకుండా విమానాల్లో నిఘా పెట్టడానికి కుదిరిన ఒప్పందం ఇది. 2002లో అమల్లోకి వచ్చిన ఈ ఒప్పందం కారణంగా దాదాపు 1500 సార్లు విమానాలతో ఇరు దేశాల గగనతలంలో సర్వేలు నిర్వహించారు.

### మాలిలో రాజకీయ సంక్షోభం



మాలిలో రాజకీయ సంక్షోభం నెలకొన్నది. మాలి అధ్యక్షుడు, ప్రధాని సహా రక్షణ మంత్రిని సైన్యం మే 24న అరెస్టు చేసింది. వారిని రాజధాని బమాకో వెలుపల కాటీలోని ఓ సైనిక స్థావరానికి తరలించారు. ఇటీవల జరిగిన ప్రభుత్వ పునర్వ్యవస్థీకరణలో ఇద్దరు సైనిక సభ్యులు తమ పదవులను కోల్పోయిన కొద్ది గంటల్లోపే అరెస్టు జరిగింది. మాలిలోని ఐక్యరాజ్యసమితి మిషన్ అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని సూచించింది. మాలి తాత్కాలిక ప్రభుత్వం మే నెల మొదట్లో రాజీనామా చేసింది. దేశ తాత్కాలిక అధ్యక్షుడు బాహ్‌డా కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని తాత్కాలిక పీఎం మోక్టర్ ఓవానేకు ఆదేశాలిచ్చారు. మాజీ రక్షణ మంత్రి అయిన బాహ్‌డా తాత్కాలిక అధ్యక్షుడిగా, మాజీ విదేశాంగ మంత్రి మోక్టర్ ఓవానే తాత్కాలిక ప్రధానిగా బాధ్యతలు తీసుకున్నారు. 2020 ఆగస్టులో అప్పటి అధ్యక్షుడు ఇబ్రహీం బౌబాకర్ కీతా, ప్రధానమంత్రి సిస్సేలను అరెస్టు చేస్తున్నట్లు తిరుగుబాటు దారులు ప్రకటించడంతో మాలిలో అస్థిరత నెలకొంది. ఆ తర్వాత అధ్యక్షుడు రాజీనామాను, దేశ పార్లమెంట్‌ను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారని స్పుత్నిక్ తెలిపింది.

### వుహాన్ ల్యాబ్‌లోనే తొలి కరోనా కేసులు




కరోనా వైరస్ చైనాలోని వివాదాస్పద వుహాన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ (డబ్ల్యుఐవీ) ల్యాబ్ నుంచే వచ్చిందన్న వాదనకు మరింత బలం చేకూర్చే ఆధారాలను అమెరికా నిఘా విభాగం బయటపెట్టింది. 2019 నవంబర్ నెలలో వుహాన్‌లోని వైరాలజీ ఇన్‌స్టిట్యూట్‌లో ముగ్గురు పరిశోధకులు అనారోగ్యానికి గురయ్యారని తన నివేదికలో పేర్కొన్నది. వారిలో కొవిడ్ లక్షణాలు ఉన్నట్టు తెలిపింది. అమెరికా నిఘా సంస్థకు సంబంధించిన ఒక రహస్య పత్రాన్ని ఉటంకిస్తూ 'వాల్‌స్ట్రీట్ జర్నల్' ఈ కథనాన్ని రాసింది. కొవిడ్‌కు కారణమైన సార్స్‌కోవ్-2 వుహాన్ ల్యాబ్ నుంచే లీకై ఉంటుందని అనేక మంది శాస్త్రవేత్తలు, నాయకులు వాదిస్తున్నారు. ఆ ల్యాబ్‌లో కరోనా వైరస్‌లు, ఇతర వ్యాధికారక సూక్ష్మజీవులపై పరిశోధనలు జరుగుతున్నాయి. డొనాల్డ్ ట్రంప్ హయాంలో అమెరికా విదేశాంగ శాఖ రూపొందించిన ఒక 'ఫ్యాక్ట్ షీట్' ఆధారంగా 'వాల్ స్ట్రీట్ జర్నల్' తాజా కథనాన్ని వెలువరించింది. ఇందులోని అంశాల ప్రకారం బాహ్య ప్రపంచంలో సార్స్‌కోవ్-2 వైరస్ వ్యాపించడానికి ముందే వుహాన్ ల్యాబ్‌లోని ముగ్గురు శాస్త్రవేత్తలు అస్వస్థతకు గురయ్యారు. వీరిలో కొవిడ్-19, సాధారణ ఫ్లూ వల్ల తలెత్తే జ్వరం, పొడి దగ్గు వంటి లక్షణాలు ఉన్నాయి. 'వాల్ స్ట్రీట్ జర్నల్' కథనాన్ని చైనా ఖండించింది. 2019 డిసెంబరు 30కి ముందు వుహాన్ ల్యాబ్‌లో ఒక్క కొవిడ్ పాజిటివ్ కేసు కూడా లేదని ఆ దేశ విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి ఝావో లిజియాన్ పేర్కొన్నారు. అమెరికాలోని మేరీల్యాండ్‌లో ఉన్న బయోల్యాబ్ నుంచే ఆ వైరస్ వచ్చి ఉంటుందని ఆరోపించారు. వుహాన్ ల్యాబ్ నుంచే వైరస్ బయటకు వచ్చిందని అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సైతం ఆరోపించిన విషయం తెలిసిందే. సార్స్‌కోవ్-2 వైరస్ చైనాలో ల్యాబ్ నుంచి లీక్ కాలేదని, ప్రకృతిలో సహజంగానే పుట్టి ఉండవచ్చని డబ్ల్యూహెచ్‌వో మార్చిలో ప్రకటించింది. అయితే వైరస్ పుట్టుకపై మరింత లోతుగా దర్యాప్తు జరుపాలని బ్రిటన్, అమెరికా శాస్త్రవేత్తలు డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో డబ్ల్యూహెచ్‌వో ఈ అంశంపై మళ్లీ సమావేశం అవుతున్నది.

### ఐరాస భద్రతామండలికి ఎన్నికైన ఐదు దేశాలు



ఐక్యరాజ్యసమితి(ఐరాస)లో శక్తివంతమైన భద్రతామండలికి జూన్ 12న బ్రెజిల్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ), అల్బేనియా, ఘనా, గబాన్ దేశాలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యాయి. అల్బేనియాకు భద్రతా మండలిలో చోటు లభించడం ఇదే మొదటిసారి. 2022 జనవరి 1 నుంచి ఈ దేశాల పదవీ కాలం ప్రారంభమై 2023 డిసెంబర్ 31 వరకు కొనసాగుతాయి. మండలిలోని 15 సభ్య దేశాల్లో వీటో అధికారం ఉన్న అమెరికా, రష్యా, చైనా, బ్రిటన్, ఫ్రాన్సులతో పాటు 10 తాత్కాలిక సభ్య దేశాలుంటాయి. ఐక్యరాజ్యసమితి తెలిపిన సమాచారం ప్రకారం, భద్రతా మండలిలో ఘనాకు ఎక్కువ ఓట్లు వచ్చాయి. ఘనాకు 185, గబాన్‌కు 183, బ్రెజిల్ 181, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ 179, అల్బేనియాకు 175 ఓట్లు వచ్చాయి. ఈ భద్రతా మండలిలో భారతదేశంతో పాటు ఐర్లాండ్, కెన్యా, మెక్సికో, నార్వే కూడా తాత్కాలిక సభ్య దేశాలుగా ఉన్నాయి. భద్రతా మండలిలో 15 సభ్య దేశాలు ఉండగా వీరిలో ఐదుగురు శాశ్వత సభ్యులు కాగా, పది మంది ఓటింగ్ ద్వారా ఎన్నికైనవారు ఉంటారు. అమెరికా, ఫ్రాన్స్, చైనా, రష్యా, బ్రిటన్ భద్రతా మండలిలో శాశ్వత సభ్యులు. భద్రతా మండలిలో శాశ్వత సభ్యునిగా మారడానికి ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో మూడింట రెండు వంతుల మెజారిటీ అవసరం. దీని కోసం రహస్య బ్యాలెట్ నిర్వహిస్తారు.



Scanned with CamScanner
Website ➡ https://ourstudycircle.in

https://t.me/upsc_iassquad Website ➔ https://ourstudycircle.in https://t.me/upsc_iassquad

## బిట్‌కాయిన్‌కి చట్టబద్ధత కల్పించిన తొలి దేశంగా ఎల్ సాల్వడార్




క్రిప్టోకరెన్సీ బిట్‌కాయిన్‌కు చట్టబద్ధత కల్పిస్తూ ఎల్ సాల్వడార్ నిర్ణయం తీసుకుంది. ఇందుకు సంబంధించిన చట్టానికి లెజిస్లేటివ్ అసెంబ్లీ ఆమోదముద్ర వేసింది. దీంతో బిట్‌కాయిన్‌కి చట్టబద్ధత కల్పించిన తొలి దేశంగా ఎల్ సాల్వడార్ నిల్చింది. ఎలాంటి లావాదేవీల కైనా ఈ డిజిటల్ కరెన్సీని ఉపయోగించవచ్చని, టెక్నాలజీ లేని సంస్థలు మినహా మిగతా వ్యాపార సంస్థలు బిట్‌కాయిన్ మారకంలో చెల్లింపులను స్వీకరించవచ్చని ఎల్ సాల్వడార్ వెల్లడించింది. అయితే, తమ దేశానికి అమెరికా డాలరే అధికారిక కరెన్సీగా కొనసాగుతుందని, బిట్‌కాయిన్ రూపంలో చెల్లింపులు జరపాలంటూ బలవంతమేమీ ఉండదని పేర్కొంది. ఈ క్రిప్టోకరెన్సీలో లావాదేవీలు జరపడం కోసం ప్రజలకు శిక్షణ కూడా కల్పించనున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. అధికారికంగా ప్రకటించాక 90 రోజుల తర్వాత కొత్త చట్టం అమల్లోకి వస్తుంది. అందరినీ ఆర్థిక సేవల పరిధిలోకి తెచ్చేందుకు, పెట్టుబడులు, పర్యాటకం, నవకల్పనలు, ఆర్థికాభివృద్ధికి ప్రోత్సాహమిచ్చేందుకు ఇది తోడ్పడగలదని ఎల్ సాల్వడార్ అధ్యక్షుడు నయీబ్ బుకెలె తెలిపారు. తీవ్ర హెచ్చుతగ్గులకు లోనయ్యే బిట్‌కాయిన్ మారకం విలువపరంగా ఎవరూ నష్టపోయే రిస్కులు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు.

### పాకిస్తాన్‌కు రక్షణ సాయం నిలిపివేసిన అమెరికా

పాకిస్థాన్ విషయంలో అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనుసరించిన విధానాన్నే ప్రస్తుత అధ్యక్షుడు జో బైడెన్ కొనసాగిస్తున్నారు. ఆ దేశానికి రక్షణ సాయాన్ని (సెక్యూరిటీ అసిస్టెన్స్) నిలిపివేస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఉగ్రవాదంపై పోరాటం విషయంలో పాకిస్తాన్ పాత్ర, సహకారం పట్ల సంతృప్తి కలగడం లేదని, అందుకే రక్షణ సాయాన్ని రద్దు చేస్తున్నట్లు 2021 మే 24న అధ్యక్షుడు జో బైడెన్ ప్రకటించారు. ఉగ్రవాదం నిరోధానికి పాకిస్తాన్ సహకరించకపోవడంతో అన్ని రకాల రక్షణ సహాయాన్ని నిలిపివేస్తున్నట్లు 2018 జూన్‌లో ట్రంప్ ప్రకటించారు. బైడెన్ కూడా దీన్నే అమలు చేస్తున్నారు.

### నమీబియాలో ఊచకోతకు పాల్పడినట్లు అంగీకరించిన జర్మనీ




ఆఫ్రికా దేశం నమీబియాలో ఊచకోతకు పాల్పడినట్లు తొలి సారి జర్మనీ అంగీకరించింది. వలస పాలన సమయంలో ఈ దారుణం చోటుచేసుకున్నట్లు చెప్పింది. నమీబియాకు బిలియన్ యూరోల ఆర్థిక మద్దతు ఇవ్వనున్నట్లు 2021 మే 27న జర్మనీ ప్రకటించింది. 1904 నుంచి 1908 మధ్య నమీబియాకు చెందిన స్థానిక హెరీరో, నామా తెగలపై జర్మనీ ఊచకోతకు పాల్పడింది. దీంతో ఆ రెండు దేశాల మధ్య సంబంధాలు చెడిపోయాయి. 20వ శతాబ్దంలో నమోదు అయిన తొలి ఊచకోత ఘటనగా నమీబియా సంఘటనను చరిత్రకారులు చెబుతారు. వలస పాలకుల ఆధిపత్యంలో ఆ అకృత్యాలు చోటుచేసుకున్నట్లు గతంలోనే జర్మనీ అంగీకరించింది. 1884 నుంచి 1915 వరకు నమీబియాను జర్మన్ సౌత్ వెస్ట్ ఆఫ్రికాగా పిలిచేవారు. ఆ సమయంలో జర్మనీ పాలకులు ఆ రాజ్యాన్ని పాలించారు. ఆ తర్వాత 75 ఏళ్లు సౌతాఫ్రికా కింద ఉన్నది. 1990లో నమీబియాకు స్వాతంత్ర్యం వచ్చింది. జర్మనీ సామ్రాజ్యవాద దళాలపై 1904లో హెరీరో తెగలు తిరుగుబాటు చేశారు. పశువులు, భూమిని లాక్కోవడంతో ఆ తిరుగుబాటు జరిగింది. నామా తెగలు కూడా ఆ పోరాటంలో పాల్గొన్నారు. 1904 ఆగస్టులో జరిగిన వాటర్‌బెర్గ్ యుద్ధంలో సుమారు 80 వేల మంది హెరీరోలు పరారీ అయ్యారు. కలహారీ ఎడారి వైపు వెళ్లిన వాళ్లలో కేవలం 15 వేల మంది మాత్రమే ప్రాణాలతో మిగిలారు. 1904 నుంచి 1908 వరకు 60 వేల మంది హెరీరోలు, పది వేల మంది నామాలు ఊచకోతలో ప్రాణాలు కోల్పోయారు.

### చైనాలో సంతానంపై ఆంక్షల సడలింపు



జనాభా నియంత్రణపై ఉన్న ఆంక్షలను చైనాలోని అధికార కమ్యూనిస్టు పార్టీ సడలించింది. ఇక నుంచి ఒక్కో జంట ముగ్గురు పిల్లలను కనేందుకు అనుమతి నిచ్చింది. అధికార కమ్యూనిస్ట్ పార్టీ పొలిట్‌బ్యూరో సమావేశంలో చైనా అధ్యక్షుడు, అధికార కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ చైనా (సీపీసీ) ప్రధాన కార్యదర్శి జీ జిన్‌పింగ్ ఈ నిర్ణయానికి ఆమోదం తెలిపినట్లు జిన్‌హువా వార్తా సంస్థ 2021 మే 31న వెల్లడించింది. ప్రస్తుతం ఇద్దరు పిల్లలకు మాత్రమే ఆమోదం ఉంది. ఇటీవల దేశంలో జననాల రేటు బాగా తగ్గిపోవడంతో ఈ నిర్ణయం తీసుకుంది.

- పదేళ్లకోసారి జరిగే జనాభా లెక్కల సేకరణకు సంబంధించిన డేటా 2021 మే నెలలో వెలువడింది. ఇందులో చైనాలో జననాల రేటు బాగా తగ్గిపోయినట్లు తేలింది. ఈ లెక్కల ప్రకారం చైనాలో గత దశాబ్దంలో జనాభా వృద్ధి రేటు 0.53 శాతంగా నమోదైంది. 2010 జనాభా లెక్కలతో పోల్చితే చైనాలో 16–59 ఏండ్ల వయసున్న జనాభా 4 కోట్లు తగ్గింది. చైనాలో ఒకే బిడ్డ విధానం 1979 నుంచి అమల్లో ఉన్నది. ఈ నిబంధనను అతిక్రమించిన వారిపై చర్యలు తీసుకొన్నారు. దీని వల్ల తొలుత ఫలితాలు కనిపించినా క్రమంగా వర్కింగ్ పాపులేషన్ (పనిచేయగల వయస్సు ఉన్న జనాభా) తగ్గి వృద్ధుల సంఖ్య పెరిగింది. కార్మికుల కొరత ఏర్పడింది. ఇది చైనా ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపింది. దీంతో 2016లో దీనిని సడలిస్తూ ఇద్దరు పిల్లలను కనడానికి వీలు కల్పించారు. రెండో సంతానాన్ని పొందేందుకు 2016లో అనుమతినిచ్చినప్పటికీ చైనాలో అనేక జంటలు దీనిపై ఆసక్తి చూపలేదు. గత దశాబ్ద కాలంలో చైనా జనాభా కేవలం 7.2 కోట్లు మాత్రమే పెరిగింది. గడిచిన కొన్ని దశాబ్దాలలో ఇదే అత్యల్పం కావడం గమనార్హం. 2020లో చైనాలో 1.2 కోట్ల మంది మాత్రమే జన్మించారు. దీంతో తాజాగా ముగ్గురు పిల్లలను కనొచ్చన్న నిర్ణయం తీసుకున్నారు. ప్రస్తుతం 141 కోట్ల జనాభాతో ప్రపంచంలో తొలిస్థానంలో చైనా కొనసాగుతోంది. 2020 నవంబర్ 1నాటికి చైనా ప్రధాన భూభాగంలో 141.78 కోట్ల జనాభా ఉంది. జనాభా వృద్ధి రేటు గడిచిన దశాబ్దంలో కేవలం 0.53 శాతంగా ఉంది.




Scanned with CamScanner
Website ➔ https://ourstudycircle.in

https://t.me/upsc_iassquad Website ➔ https://ourstudycircle.in https://t.me/upsc_iassquad

## కృత్రిమ ద్వీపాన్ని నిర్మించే ప్రాజెక్టుకు డెన్మార్క్ పార్లమెంట్ ఆమోదం

డెన్మార్క్ ఒక కృత్రిమ ద్వీపాన్ని సృష్టిస్తున్నది. కోపెన్‌హాగన్ నౌకాశ్రయాన్ని సముద్ర మట్టాలు పెరగకుండా కాపాడటానికి ఈ కృత్రిమ ద్వీపాన్ని నిర్మించే ప్రాజెక్టుకు డెన్మార్క్ పార్లమెంట్ జూన్ 4న ఆమోదం తెలిపింది. డెన్మార్క్ ఈ ద్వీపానికి లినెథోల్మ్ అని పేరు పెట్టింది. డెన్మార్క్ ప్రభుత్వం ప్రకారం, ఇది దేశ చరిత్రలో ఇప్పటివరకు అతిపెద్ద నిర్మాణ ప్రాజెక్టుల్లో ఒకటి. ఈ ద్వీపం పరిమాణం ఒక చదరపు మైలు. అంటే 2.6 చదరపు కిలోమీటర్లు. ఈ ఏడాది చివరి నాటికి ఈ ప్రాజెక్టు పనులు ప్రారంభం కానున్నాయి. ఈ ద్వీపం చుట్టూ ఆనకట్ట వ్యవస్థ నిర్మించి సముద్ర మట్టాలు, తుఫానుల నుంచి ఓడరేవును రక్షించడం ఈ ప్రాజెక్ట్ ఉద్దేశం. ఇక్కడ సుమారు 35,000 మంది నివసించేందుకు ఏర్పాట్లు ఉన్నాయి. రింగ్ రోడ్లు, సొరంగాలు, మెట్రో లైన్ల ద్వారా డెన్మార్క్ ప్రధాన భూభాగానికి అనుసంధానించేందుకు ప్రభుత్వం యోచిస్తున్నది. పనులు అనుకున్నట్లుగా జరిగితే 2035 నాటికి సిద్ధంగా ఉంటుంది. 2070 నాటికి ఈ ద్వీపం అన్ని హంగులతో అందుబాటులోకి రానున్నది.

## నేపాల్‌లోని దొలాఖా జిల్లాలో చైనా ఆక్రమణలు



నేపాల్ దొలాఖా జిల్లాలోని పలు ప్రాంతాలను తాజాగా చైనా ఆక్రమించింది. ఇప్పటికే నేపాల్‌లోని అనేక ఇతర సరిహద్దుల్లో చైనా ఇటువంటి కార్యకలాపాలు చేపట్టింది. అలాగే, నేపాల్ భూమిపై శాశ్వత నిర్మాణాలతో పాటు రహదారి పనులను కూడా చేపట్టింది. నేపాల్ దొలాఖా జిల్లాలోని వీగు గ్రామ శివారులో సరిహద్దు స్తంభాలు ఏర్పాటు చేసిన చైనా అనంతర కాలంలో వీగు గ్రామంలో శాశ్వత నిర్మాణాలు, రహదారి పనులను చేపట్టింది. చైనా చేపట్టిన ఈ చర్యపై నేపాల్ హోం మంత్రిత్వ శాఖ అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ విషయాన్ని హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ విదేశాంగ మంత్రిత్వ శాఖకు తెలియజేసింది. ఈ విషయంలో చైనాతో చర్చలు జరుపాలని నిర్ణయించింది.

## ప్రపంచంలోనే తొలిసారి రష్యాలో జంతువులకు వ్యాక్సినేషన్



మహమ్మారి కరోనా వైరస్ రాకుండా వ్యాక్సిన్ ప్రక్రియ ప్రపంచ దేశాల్లో ముమ్మరంగా సాగుతోంది. అయితే ఇన్నాళ్లు మానవులకు వ్యాక్సిన్ వేస్తుండగా ఇప్పుడు జంతువులకు వేయడం ప్రారంభించారు. ప్రపంచంలోనే తొలిసారి రష్యాలో జంతువులకు వ్యాక్సినేషన్ ప్రారంభమైంది. పెంపుడు జంతువులకు వ్యాక్సిన్ మే 27న రష్యా ప్రారంభించింది. రష్యా వెటర్నరీ విభాగం 17 వేల డోసులతో జంతువులకు వ్యాక్సిన్ వేయడం మొదలుపెట్టింది. జంతువుల కోసం రూపొందించిన వ్యాక్సిన్ 'కార్నివాక్ కోవ్'. ఈ టీకా జంతువులకు ఆరు నెలల వరకు రక్షణ ఉంటుందని ఆ దేశ వెటర్నరీ విభాగం తెలిపింది. పై వ్యాక్సిన్ కుక్కలు, పిల్లులు, నక్కలపై ప్రయోగించగా సత్ఫలితాలు వచ్చాయి. దీంతో జంతువులకు వ్యాక్సిన్‌ను రష్యా ప్రారంభించింది.

## బ్రిటన్‌లో మళ్లీ ప్రభుత్వ ఆధీనంలోకి రైల్వే సేవలు

బ్రిటన్‌లో రైల్ల సేవలు మళ్లీ ప్రభుత్వ ఆధీనంలోకి రానున్నాయి. రైళ్ల టికెట్ల ధరలను, షెడ్యూళ్లను అన్నింటిని ప్రభుత్వమే నియంత్రించనుంది. ఈ మేరకు బోరిస్ జాన్సన్ ప్రభుత్వం గ్రేట్ బ్రిటీష్ రైల్వేస్ అనే సంస్థను త్వరలో ఏర్పాటు చేయనుంది. దీని ద్వారా ప్రయాణికులకు ఏకీకృత రైల్వే సేవలను అందించనుంది. 1990లో బ్రిటన్ రైల్వేస్‌ను ప్రైవేటీకరణ చేశారు. దేశంలోని రైల్వే రూట్లను వివిధ ప్రయివేట్ సంస్థలకు ఇచ్చారు. అయినా పెద్దగా ప్రయాణికులకు ఒరిగిందేమీ లేదని భావించిన ప్రభుత్వం తిరిగి తానే రైల్వే బాధ్యతలు చేపట్టాలని నిర్ణయించింది.

## హిందూ ధర్మశాల కూల్చివేతపై పాకిస్థాన్ సుప్రీం కోర్టు ఆదేశాలు



పాకిస్థాన్‌లోని కరాచీలో ఉన్న ఓ పురాతన హిందూ ధర్మశాల కూల్చివేతను అక్కడి సుప్రీంకోర్టు అడ్డుకుంది. 1932లో నిర్మించిన ఆ భవనం వారసత్వ సంపద అయి ఉండొచ్చని అభిప్రాయపడింది. 716 చదరపు గజాల విస్తీర్ణమున్న ఆ నిర్మాణం శరణార్థుల ఆస్తుల పరిరక్షణ బోర్డు ఆధీనంలో ఉండేది. దాన్ని ఆ సంస్థ ఓ ప్రైవేటు వ్యక్తికి లీజుకు ఇచ్చింది. లీజుదారు ఆ భవనాన్ని కూలగొట్టి వాణిజ్య సముదాయాన్ని నిర్మించడానికి సిద్ధమయ్యాడు. మైనారిటీ హక్కుల కోసం ఏర్పాటైన కమిషన్ దీనిపై సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ప్రధాన న్యాయమూర్తి గుల్జార్ అహ్మద్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. ధర్మశాలకు సంబంధించి నివేదిక అందజేయాలని సింధ్ వారసత్వ విభాగ కార్యదర్శికి నోటీసులిచ్చింది. అప్పటివరకూ అక్కడ కూల్చివేత పనులను ఆపివేయాలని ఆదేశించింది. దాని నిర్వహణను కరాచీ కమిషనర్‌కు అప్పగించింది.

## సంక్షిప్త సమాచారం

- ఇజ్రాయెల్ దేశ 11వ అధ్యక్షుడిగా సీనియర్ రాజకీయవేత్త ఇసాక్ హెర్జోగ్ ఎన్నికయ్యారు. జూన్ 1న ఆ దేశ పార్లమెంట్‌లో జరిగిన ఓటింగ్‌లో ఆయన గెలుపొందారు. మొత్తం 120 మంది సభ్యులు ఉన్న పార్లమెంట్‌లో ఆయన 87 ఓట్లు పొందారు. ఆయన ప్రత్యర్థి పెరెజ్ కేవలం 26 ఓట్లు మాత్రమే పొందగలిగారు.
- కరోనా వైరస్‌పై ఇజ్రాయెల్ దేశవాసులు సమిష్టి విజయం సాధించారు. 2020 డిసెంబర్ 20న ప్రారంభించిన టీకా కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసి జూన్ 15 నుంచి మాస్కులను ధరించే నిబంధనలను పూర్తిగా ఎత్తివేసారు. దాంతో తొలి మాస్క్ రహిత దేశంగా ఇజ్రాయెల్ నిలిచింది.
- చైనా సామాజిక యాప్‌లు టిక్ టాక్, వీ చాట్‌లపై విధించిన నిషేధాన్ని ఎత్తివేయాలని జో బైడెన్ నేతృత్వంలోని అమెరికా ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు టిక్ టాక్, వీ చాట్ సహా ఎనిమిది యాప్‌లపై ఉన్న నిషేధాన్ని ఎత్తివేస్తూ జూన్ 9న అమెరికా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.




Scanned with CamScanner
Website ➔ https://ourstudycircle.in

https://t.me/upsc_iassquad Website ➜ https://ourstudycircle.in https://t.me/upsc_iassquad




# భారత్ - ప్రపంచం

## భారత్‌లో కనిపించిన కరోనా రకానికి పేరు పెట్టిన డబ్ల్యూహెచ్‌వో



భారత్‌లో మొదట వెలుగు చూసిన కరోనా రకానికి 'డెల్టా వేరియంట్' అనే పేరును ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో) మే 31న ఖరారు చేసింది. భారత్‌లో గతేడాది (2020) అక్టోబర్‌లో తొలిసారిగా వెలుగుచూసిన బి.1.617.2 వేరియంట్‌ను 'డెల్టా వేరియంట్'గా పిలువాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో) పేర్కొంది. సాంకేతికంగా 'బి.1.617'గా పిలిచే ఈ వైరస్ రకం.. అధికారికంగా 53 దేశాల్లో కనిపించిందని సంస్థ తెలిపింది. దీన్ని 'ఇండియన్ వేరియంట్'గా పిలవడంపై భారత ప్రభుత్వం ఇటీవల అభ్యంతరం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. వైరస్ రకాన్ని అది మొదట వెలుగు చూసిన దేశం పేరుతో పిలవరాదని డబ్ల్యూహెచ్‌వో అంతకు ముందే స్పష్టం చేసింది. ఆ అలవాటును మాన్పించే దిశగా సంస్థ చొరవ తీసుకుంది. వైరస్ రకాలను సులువుగా ప్రస్తావించడానికి వీలుగా గ్రీకు వర్ణమాలలోని అక్షరాల పేర్లను ఖరారు చేస్తోంది. ఈ విధానంతో సులభంగా వేరియంట్లను గుర్తుపట్టొచ్చని వివరించింది. ఈ కొత్త స్కీము కింద బ్రిటన్‌లో వెలుగు చూసిన కరోనా రకానికి ఆల్ఫా అని, దక్షిణాఫ్రికాలో తొలుత కనిపించిన వేరియంట్‌కు బీటా అని, బ్రెజిల్‌లో ఉత్పన్నమైన వైరస్ రకానికి గామా అని, భారత్‌లో అంతకు ముందు కనిపించిన మరో వేరియంట్‌కు 'కప్పా' అనే పేర్లను ఖరారు చేశారు. గ్రీకు వర్ణమాలలో 24 అక్షరాలు ఉన్నాయి.

### ఇజ్రాయెల్-గాజా మధ్య యుద్ధనేరాల ఉల్లంఘనలపై ఓటింగ్‌కు భారత్ గైర్హాజరు



ఇజ్రాయెల్-గాజా మధ్య 11రోజుల సైనిక ఘర్షణలో యుద్ధనేరాల ఉల్లంఘనలపై దర్యాప్తు కోరుతూ ఐక్యరాజ్యసమితి మానవహక్కుల కౌన్సిల్‌లో జరిగిన ఓటింగ్‌కు భారత్ గైర్హాజరైంది. ఈ ఓటింగ్‌లో తీర్మానానికి అనుకూలంగా 24 దేశాలు ఓటు వేయగా, వ్యతిరేకంగా 9 దేశాలు ఓటు వేశాయి. 14 దేశాలు గైర్హాజరయ్యాయి. అనుకూలంగా ఓటేసిన దేశాల్లో చైనా, రష్యా కూడా ఉన్నాయి. పాకిస్థాన్, చైనా, బంగ్లాదేశ్, రష్యా, మెక్సికో, సూడాన్ దేశాలు తీర్మానానికి అనుకూలంగా ఓటు వేశాయి. కాగా జర్మనీ, యూకే తదితర దేశాలు వ్యతిరేకంగా ఓటు వేశాయి. జెనీవాలో మే 27న జరిగిన ఐరాస మానవ హక్కుల సంఘం ప్రత్యేక సమావేశంలో ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. పాలస్తీనా భూభాగంలో మానవహక్కుల చట్టాలు అమలు చేసేలా ఈ తీర్మానం జరిగింది. ఇది ఇజ్రాయెల్, తూర్పు జెరూసలెంకు కూడా వర్తిస్తుంది అని ఐరాస మానవహక్కుల కౌన్సిల్ వెల్లడించింది. పాలస్తీనా, తూర్పు జెరూసలెంలో మానవహక్కుల పరిస్థితిపై ఈ సమావేశంలో చర్చించారు. పాలస్తీనాకు చెందిన మిలిటెంట్ సంస్థ హమాస్ ఇజ్రాయెల్‌పై రాకెట్లు ప్రయోగించడంతో ప్రతిగా ఇజ్రాయెల్ గాజాలోని పాలస్తీనా శిబిరాలపై బాంబు దాడులు చేసింది. అనేక మంది సాధారణ పౌరులు ప్రాణాలు కోల్పోయారు.

### నేపాల్ సైన్యానికి భారత్ నుంచి రూ.18 కోట్ల విలువైన వైద్య సామగ్రి

కొవిడ్‌పై పోరులో నేపాల్‌కు భారత్ స్నేహహస్తం చాచింది. ఆ దేశ సైన్యానికి రూ.18 కోట్లకు పైగా విలువైన వైద్య సామగ్రిని తాజాగా అందించింది. అందులో వెంటిలేటర్లు, అంబులెన్సులు, పీపీఈ సెట్లు, ఐసీయూ బెడ్లు ఉన్నాయి. భారత సైన్యం సమకూర్చిన ఈ సామగ్రిని.. తుండిఖేల్‌లో నేపాల్ సైన్యాధిపతి జనరల్ పూర్ణచంద్ర థాపాకు నేపాల్‌లోని భారత రాయబారి వినయ్ మోహన్ క్వాత్రా జూన్ 11న అప్పగించారు.

### పట్టణాభివృద్ధిలో భారత్‌కు జపాన్ సహకారం



సుస్థిర పట్టణాభివృద్ధికి జపాన్ సహకారం తీసుకోవాలని కేంద్ర మంత్రి వర్గం జూన్ 2న నిర్ణయించింది. ఈ విషయమై కేంద్ర గృహ నిర్మాణ, పట్టణాభివృద్ధి శాఖ జపాన్ దేశ భూ, మౌలిక వసతులు, రవాణా, పర్యాటక శాఖల మధ్య 2007లో కుదిరిన అవగాహన ఒప్పందం కాలపరిమితి ముగియడంతో కొత్తగా సహకార ఒప్పందాన్ని (ఎంఓసీ) కుదుర్చుకోన్నాయి. ఈ ముసాయిదాకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. భారత్ తరఫున గృహ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వశాఖ, అలాగే జపాన్ తరఫున భూ, మౌలిక, రవాణా, పర్యాటక మంత్రిత్వశాఖల ప్రతినిధులు ఎంఓసీపై సంతకాలు చేయనున్నారు. పట్టణ ప్రణాళిక, ఆకర్షణీయ నగరాలు, అందుబాటులోని ఇళ్ల, నగర వరదల నివారణ, మురుగునీటి వ్యవస్థ, పట్టణ రవాణా తదితర అంశాల్లో ఉభయ దేశాలు సహకరించుకుంటాయి. సహకారం విషయంలో వ్యూహం, కార్యక్రమాల అమలు వంటి కార్యకలాపాలకు సంయుక్త కార్యాచరణ బృందం (జేడబ్ల్యూజీ) కూడా ఏర్పాటవుతుంది. ఏడాదికి ఒకసారి జేడబ్ల్యూజీ సమావేశమవుతుంది. ఈ సమావేశం ఒక ఏడాది భారత్‌లో జరిగితే మరో సంవత్సరం జపాన్‌లో జరుగుతుంది. సంతకాలు జరిగిన తేదీ నుంచి నూతన ఒప్పందం అయిదేళ్ల పాటు అమల్లో ఉంటుంది. మరోవైపు పట్టణాభివృద్ధి విషయంలో మాల్దీవులతోనూ ఒప్పందం కుదిరింది. ఫిబ్రవరిలో కుదిరిన ఈ ఒప్పందానికి కేంద్రం తాజాగా ఆమోదం తెలిపింది.

### అర్జెంటీనా- భారత్ ఎమ్ఓయూకు కేంద్ర కేబినెట్ ఆమోదం

భారత ప్రభుత్వ గనుల మంత్రిత్వ శాఖకు, అర్జెంటీనాకు చెందిన మినిస్ట్రీ ఆఫ్ ప్రొడక్టివ్ డెవలప్‌మెంట్ తాలూకు మైనింగ్ పాలసీ సెక్రటేరియట్‌కు మధ్య అవగాహన ఒప్పంద పత్రం (ఎమ్ఓయూ) కు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర మంత్రివర్గం జూన్ 2న ఆమోదం తెలిపింది.




Scanned with CamScanner
Website ➜ https://ourstudycircle.in

https://t.me/upsc_iassquad Website ➜ https://ourstudycircle.in https://t.me/upsc_iassquad

ఖనిజ వనరుల రంగంలో సహకారానికి, సంస్థాగత యంత్రాంగాన్ని ఏర్పాటు చేసేందుకు ఈ ఎమ్ఓయూ మార్గాన్ని సుగమం చేస్తుంది. లిథియమ్ గనుల తవ్వకం, వాటి తాలూకు లబ్ధిని పొందడం సహా ఖనిజ వనరుల అన్వేషణను, అభివృద్ధిని, ఖనిజ నిక్షేపాల వెలికితీతను ప్రోత్సహించడానికి ఉద్దేశించిన సహకారం, మౌలిక లోహాలు , వ్యూహాత్మక ఖనిజాల రంగంలో ఒక సంయుక్త సంస్థను ఏర్పాటు చేసేందుకు అవకాశాలను పరిశీలించడం, సాంకేతిక పరమైనటువంటి, విజ్ఞాన శాస్త్రపరమైన సమాచారాన్ని అందించుకోవడంతో పాటు ఆలోచనలను, జ్ఞానాన్ని పరస్పరం ఒక పక్షానికి మరొక పక్షం ఇచ్చి పుచ్చుకోవడం, శిక్షణ, సామర్థ్యాల పెంపుదల వంటివన్నీ ఈ ఎమ్ఓయూ ఉద్దేశ్యాలలో భాగంగా ఉన్నాయి. గనుల తవ్వకంకు సంబంధించిన కార్యకలాపాలలో పెట్టుబడిని, అభివృద్ధిని ప్రోత్సహించడం నూతన ఆవిష్కరణల లక్ష్యాన్ని సాధించడంలో ఈ ఒప్పందం తోడ్పడగలుగుతుంది.

## తూర్పు లద్దాఖ్‌లో చైనా యుద్ధ విమానాల విన్యాసాలు



చైనా తూర్పు లద్దాఖ్‌లోని వాస్తవాధీన రేఖ (ఎల్ఏసీ)కి చేరువలో భారీ స్థాయిలో యుద్ధవిమానాలతో విన్యాసాలను చేపట్టింది. ఈ చర్యలను భారత భద్రత దళాలు నిశితంగా గమనిస్తున్నాయి. తూర్పు లద్దాఖ్‌లో భారత్, చైనాల మధ్య ఏడాదిగా సైనిక ప్రతిష్టంభన ఏర్పడింది. ఘర్షణలు కూడా జరిగి, రెండువైపులా ప్రాణనష్టం సంభవించిన సంగతి తెలిసిందే. తీవ్ర చర్చల తర్వాత కొన్ని ప్రాంతాల నుంచి ఇరుదేశాల బలగాలు వెనక్కి మళ్లాయి. మిగతా ప్రాంతాల్లో ఉపసంహరణపై చర్చలు జరిగినా ముందడుగు పడలేదు. ఈ నేపథ్యంలో భారత సరిహద్దులకు చేరువలో 20కి పైగా ఫైటర్ జెట్‌లతో ఇటీవల భారీ వైమానిక విన్యాసాలు చేపట్టింది. ఇందులో జె-11, జె-16 యుద్ధవిమానాలు పాల్గొన్నాయి. గతేడాది(2020) భారత్‌తో తీవ్ర ఉద్రిక్తతలు ఏర్పడిన సమయంలో తమ సైన్యానికి మద్దతుగా వైమానిక కార్యకలాపాలు సాగించిన స్థావరాల కేంద్రంగానే తాజా విన్యాసాలు జరిగాయి. అందువల్ల ఈ అంశానికి ప్రాధాన్యం ఏర్పడింది. కష్గర్, హోటాన్, ఎంగారి గున్సా, షిగాట్సే, లాసా గోంగ్కర్, నియంగిచి, చాంగ్ పొంట్గా నుంచి ఈ విన్యాసాలు సాగాయి. ఆ సమయంలో చైనా జెట్‌లు హద్దులు దాటలేదని భారత వర్గాలు పేర్కొన్నాయి. చైనా వైమానిక దళం ఇటీవల ఈ స్థావరాలను భారీగా ఆధునీకరించింది. యుద్ధవిమానాలను భద్రపరిచేందుకు వీలుగా బాంబులను తట్టుకునేలా కాంక్రీట్ షెల్టర్లు నిర్మించింది. రన్‌వేల నిడివిని పొడిగించడం, అదనంగా మానవ వనరులను మోహరించడం వంటివి కూడా చేపట్టింది. బలగాల ఉపసంహరణ ప్రక్రియలో భాగంగా పాంగాంగ్ సరస్సు వంటి ప్రాంతాల నుంచి తమ సైనికులను వెనక్కి తీసుకెళ్లినప్పటికీ, హెచ్‌క్యూ-9, హెచ్‌క్యూ-16 వంటి గగనతల రక్షణ వ్యవస్థలను అలాగే ఉంచింది. చైనా సైనిక కార్యకలాపాలను ఉపగ్రహాలు, ఇతర ఆధునిక నిఘా వ్యవస్థల సాయంతో భారత్ ఎప్పటికప్పుడు గమనిస్తోంది. చైనాలోని షింజియాంగ్, టిబెట్ స్వయం ప్రతిపత్తి సైనిక ప్రాంతంలోని ఏడు చైనా సైనిక స్థావరాలపై నిఘా ఉంచింది. అధునాతన రఫేల్ సహా ఈ ప్రాంతంలో మోహరించిన యుద్ధవిమాన స్క్వాడ్రన్లను అప్రమత్తం చేసింది. అత్యున్నత స్థాయి పోరాట సన్నద్ధతను కలిగి ఉండాలని వాటిని ఆదేశించింది.

## పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ అసెంబ్లీకి ఎన్నికలు

పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ (పీఓకే) అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ 2021 జూలై 25న జరగనుంది. ఈ విషయాన్ని పీఓకే ఎన్నికల సంఘం ఉన్నతాధికారి జూన్ 10న ప్రకటించారు. ఎన్నికల షెడ్యూల్‌ను పీఓకే రాజధాని పట్టణమైన ముజఫరాబాద్‌లో పీఓకే చీఫ్ ఎలక్షన్ కమిషనర్, మాజీ జడ్జి అబ్దుల్ రషీద్ సులేరియా విడుదల చేశారు. 2020 ఏడాది పాకిస్తాన్ ప్రభుత్వం గిల్గిత్-బాల్టిస్తాన్ అసెంబ్లీ ఎన్నికలను నిర్వహించింది. సైన్యం కబంధ హస్తాల్లో ఉన్న గిల్గిత్-బాల్టిస్తాన్‌లో ఎన్నికలు నిర్వహించినంత మాత్రాన అక్కడి పరిస్థితుల్లో మార్పు రాబోదని భారత్ తెలిపింది. జమ్మూకశ్మీర్, లద్దాఖ్ కేంద్ర పాలిత ప్రాంతాలు సహా గిల్గిత్-బాల్టిస్తాన్ భారత్‌లో అంతర్భాగమని పేర్కొంది.

## గల్వాన్ ఘర్షణకు ఏడాది పూర్తి



తూర్పు లద్దాఖ్‌లోని గల్వాన్ లోయలో భారత్, చైనా సైన్యాల మధ్య చోటుచేసుకున్న ఘర్షణకు జూన్ 15వ తేదీతో ఏడాది పూర్తయింది. ఈ సందర్భంగా సైన్యాధిపతి నరవణె, సైన్యంలోని అన్ని హోదాల అధికారులు, భద్రతా దళాలు అమర వీరుల ధైర్యసాహసాలను, ప్రాణత్యాగాలను స్మరించుకున్నారు. లేహ్‌లో ఉన్న యుద్ధ స్మారకం వద్ద పుష్పాలతో నివాళి అర్పించారు. గల్వాన్ సాహస వీరులకు నివాళిగా రూపొందించిన వీడియో గీతాన్ని భారత ఆర్మీ విడుదల చేసింది. ప్రముఖ గాయకుడు హరిహరన్ ఈ పాటకు స్వరాన్ని అందించారు. 2020 జూన్ 15న గల్వాన్‌లోయలో కీలక ప్రాంతాలను ఆక్రమించుకునేందుకు చైనా ఆర్మీ ప్రయత్నించింది. తెలంగాణకు చెందిన కల్నల్ సంతోష్ కుమార్ నేతృత్వంలో భారత సైనికులు వీరోచితంగా పోరాడారు. అయితే ఈ ఘర్షణలో 16వ బిహార్ రెజిమెంట్‌కు చెందిన కర్నల్ సంతోష్‌బాబు సహా 20 మంది భారత సైనికులు ప్రాణాలు కోల్పోయారు. దీంతో దాదాపు 5 దశాబ్దాల తర్వాత రెండు దేశాల సరిహద్దుల్లో తొలిసారిగా ప్రాణనష్టం సంభవించింది. ఈ ఘటన నేపథ్యంలో రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు పెరిగి పోయాయి. భారీగా బలగాలు, ఆయుధాలను సరిహద్దుల్లోకి తరలించాయి. గల్వాన్ ఘర్షణల్లో తమ సైనికులు ఐదుగురు చనిపోయినట్లు 2021 ఫిబ్రవరిలో చైనా మొదటిసారిగా అంగీకరించింది. భారత్, చైనాల విదేశాంగ మంత్రుల మధ్య సంప్రదింపులు, సైనిక చర్చల అనంతరం ఈ ఏడాది ఫిబ్రవరిలో పాంగాంగ్ సరస్సు ఉత్తర, దక్షిణ రేవుల్లో ఇరు దేశాలు తమ బలగాలను వెనక్కి తీసుకున్నాయి ఘర్షణకు కేంద్ర బిందువుగా ఉన్న ఇతర ప్రాంతాల్లో ఉపసంహరణ పూర్తి కాలేదు.



Scanned with CamScanner
Website ➜ https://ourstudycircle.in

https://t.me/upsc_iassquad Website ➔ https://ourstudycircle.in https://t.me/upsc_iassquad




## 2021-22 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి 14 పంటలకు కనీస మద్దతు ధర



ప్రధానమంత్రి నరేంద్రమోడీ అధ్యక్షతన జూన్ 9న జరిగిన ఆర్థిక వ్యవహారాల మంత్రివర్గ సంఘం సమావేశంలో 2021-22 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి 14 పంటలకు కనీస మద్దతు ధరను పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. నూతన ధరల ప్రకారం వరి సాధారణ రకం క్వింటాలుకు గతంలో రూ.1868 ఉండగా ఇప్పుడు అది రూ.1940కి పెరిగింది. వరి గ్రేడ్-ఏ రకానికి గతంలో రూ.1888 ఉండగా ఇప్పుడు రూ.1960కి పెరిగింది. పత్తి మధ్యరకం గింజ ధర రూ.5515 నుంచి రూ.5726కి పెరుగగా, పొడవు గింజ రకం రూ. 5825 నుంచి రూ.6025కి పెరిగింది. ఇక వేరుశనగ గతంలో రూ.5275 నుంచి రూ.5550కు, సోయాబీన్ ధర రూ.3880 నుంచి రూ.3950కి, నువ్వులు రూ: 6855 నుంచి రూ.7307కు, కందులు, మినుముల ధర రూ.6 వేల నుంచి రూ.6300కు పెరిగింది.

- అత్యధికంగా నువ్వులకు రూ.452 ధర పెంచగా, ఆ తర్వాత కందులు, మినుములకు రూ.300 చొప్పున, వేరుశనగకు రూ. 275 ధర పెంచింది. ఇక ఎక్కువ మంది రైతులు సాగు చేసే పత్తికి రూ.200, వరికి రూ.72 పెంచింది. పత్తి మధ్యరకానికి రూ.211, పొడవు గింజకు రూ.200 పెరిగింది. అత్యంత తక్కువగా మొక్కజొన్నకు కేవలం రూ.20 మాత్రమే పెంచింది.

| పంట | కనీస మద్దతు ధర | | పెరుగుదల |
|---|---|---|---|
| | 2020-21 | 2021-22 | |
| వరి (సాధారణ) | 1868 | 1940 | 72 |
| వరి (గ్రేడ్-ఎ) | 1888 | 1960 | 72 |
| జొన్న(హైబ్రిడ్) | 2620 | 2738 | 118 |
| జొన్న (మాల్దండి) | 2640 | 2758 | 118 |
| సజ్జ | 2150 | 2250 | 100 |
| రాగి | 3295 | 3377 | 82 |
| మొక్కజొన్న | 1850 | 1870 | 20 |
| కంది | 6000 | 6300 | 300 |
| పెసర | 7196 | 7275 | 79 |
| మినప | 6000 | 6300 | 300 |
| వేరుసెనగ | 5275 | 5550 | 275 |
| పొద్దుతిరుగుడు విత్తనం | 5885 | 6015 | 130 |
| సోయాబీన్స్ | 3880 | 3950 | 70 |
| నువ్వులు | 6855 | 7307 | 452 |
| నువ్వులు (నైగర్) | 6695 | 6930 | 235 |
| పత్తి (మధ్యస్థాయి పింజ) | 5515 | 5726 | 211 |
| పత్తి (పొడుగు పింజ) | 5825 | 6025 | 200 |

### ముస్లిమేతర శరణార్థులకు భారత పౌరసత్వం



ఆఫ్ఘనిస్థాన్, బంగ్లాదేశ్, పాకిస్థాన్ నుంచి వలస వచ్చి గుజరాత్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, హర్యానా, పంజాబ్ రాష్ట్రాల్లోని 13 జిల్లాల్లో నివసిస్తున్న ముస్లిమేతర శరణార్థులు భారత పౌరసత్వం కోసం దరఖాస్తు చేసుకోవచ్చని కేంద్ర ప్రభుత్వం మే 28న పేర్కొంది. ఈ మేరకు కేంద్ర హోంశాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. ఆఫ్ఘనిస్థాన్, బంగ్లాదేశ్, పాకిస్థాన్ నుంచి భారత్‌కు వచ్చి గుజరాత్ (మోర్బీ, రాజ్‌కోట్, పటాన్, వడోదరా జిల్లాలు), రాజస్థాన్ (జలోర్, ఉదయ్‌పూర్, పాలి, బర్మేర్, సిరోహి), ఛత్తీస్‌గఢ్ (దర్గ్, బలోదాబజార్), హర్యానా (ఫరీదాబాద్), పంజాబ్‌లోని జలంధర్ జిల్లాతో కలిపి మొత్తం 13 జిల్లాల్లో నివాసం ఉంటున్న శరణార్థులు దీనికి అర్హులని వెల్లడించింది. హిందువులు, సిక్కులు, బౌద్ధులు, జైనులు, పార్సీలు, క్రైస్తవ మైనార్టీ వర్గానికి చెందిన వారు దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. పౌరసత్వ చట్టం-1955 కింద, 2009లో చేసిన చట్టంలోని నిబంధనల కింద ఈ నోటిఫికేషన్‌ను ప్రభుత్వం జారీ చేసింది. 2019లో ఆమోదం పొందిన పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ) కింద నిబంధనలను ప్రభుత్వం ఇంకా రూపొందించాల్సి ఉంది. అందువల్ల ప్రస్తుత నోటిఫికేషన్‌కు ఈ చట్టంతో సంబంధం లేదు. బంగ్లాదేశ్, పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్‌లో వేధింపులకు గురై, 2014 డిసెంబరు 31కు ముందు భారత్‌కు వలస వచ్చిన ముస్లిమేతరులకు భారత దేశ పౌరసత్వం ఇవ్వాలని ఈ చట్టం చెబుతోంది.

### దేశ ప్రజలందరికీ ఉచితంగా కోవిడ్ 19 వ్యాక్సిన్



అర్హులైన దేశ ప్రజలందరికీ కేంద్ర ప్రభుత్వమే ఉచితంగా కోవిడ్ టీకా అందిస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జూన్ 7న తెలిపారు. దేశ వ్యాప్తంగా 18 ఏళ్లు పైబడిన వారందరికీ 2021 జూన్ 21 నుంచి ఉచితంగా టీకా అందించనున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు టీకా డోసులను రాష్ట్రాలకు పంపిస్తామన్నారు. దేశంలో ఉత్పత్తి అయ్యే వ్యాక్సిన్లలో 75 శాతాన్ని తామే కొనుగోలు చేసి రాష్ట్రాలకు ఉచితంగా అందిస్తామని స్పష్టం చేశారు. ఉచితంగా వద్దనుకొనేవారి కోసం 25% వ్యాక్సిన్‌ను ప్రైవేటు ఆసుపత్రుల ద్వారా అందించనున్నట్లు తెలిపారు. వారు వ్యాక్సిన్ గరిష్ఠ ధరపై రూ.150 మాత్రమే సేవా రుసుం తీసుకోవాలని స్పష్టం



www.ourstudycircle.in/upscpdf
Scanned with CamScanner
Website ➔ https://ourstudycircle.in

https://t.me/upsc_iassquad Website ➔ https://ourstudycircle.in https://t.me/upsc_iassquad

చేశారు. 'ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ అన్న యోజన' ద్వారా 80 కోట్ల మంది నిరుపేదలకు 2021 నవంబర్ వరకు ఉచితంగా ఆహారధాన్యాలు ఇవ్వనున్నట్లు ప్రధాని తెలిపారు.

### రైల్వేకు స్పెక్ట్రమ్ కేటాయింపు

రైల్వేలో కమ్యూనికేషన్, సిగ్నలింగ్ వ్యవస్థను బలోపేతం చేయాలని కేబినెట్ నిర్ణయించింది. ఇందుకు రైల్వేకు 5 మెగాహెర్ట్జ్ స్పెక్ట్రంను కేటాయిస్తూ కేంద్ర మంత్రి మండలి జూన్ 9న నిర్ణయం తీసుకుంది. మొత్తం 700ఎంహెచ్‌జడ్ సామర్థ్యం గల స్పెక్ట్రంలో రైల్వేల సిగ్నల్లు, కమ్యూనికేషన్ల నిమిత్తం 5 ఎంహెచ్‌జడ్‌లను ఇచ్చింది. ఇంతవరకు ఆప్టికల్ ఫైబర్ విధానం ద్వారా సిగ్నలింగ్, ఇతర వ్యవస్థలను నిర్వహిస్తుండగా, ఇకపై అత్యంత వేగం గల రేడియో తరంగాల ద్వారా వీటిని నడుపుతారు. ఇందుకు అయిదేళ్లలో రూ.25 వేల కోట్లు వ్యయం చేస్తారు. రైల్వేలో ఇది కీలక మార్పు కానుంది. లైవ్ వీడియో ద్వారా రైలు కదలికలను గుర్తించడానికి వీలు కలుగుతుంది.

### పోషకాహార లోపంతో 9,27,606 మంది చిన్నారులు



దేశంలో 2020 నవంబర్ నాటికి ఆరు నెలల నుంచి ఆరేళ్ల వయసున్న చిన్నారుల్లో 9,27,606 మంది తీవ్రమైన పోషకాహార లోపంతో బాధపడుతున్నట్లు తేలిందని కేంద్ర మహిళా, శిశు అభివృద్ధి శాఖ వెల్లడించింది. బాధితుల్లో ఎక్కువ మంది ఉత్తరప్రదేశ్, బిహార్‌లోనే ఉన్నారని జూన్ 6న తెలియజేసింది. సమాచార హక్కు చట్టం(ఆర్‌టీఐ) కింద అడిగిన ప్రశ్నకు ఈ మేరకు సమాధానం ఇచ్చింది. దేశవ్యాప్తంగా ఉన్న 10లక్షలకు పైగా అంగన్‌వాడీ కేంద్రాల నుంచి ఈ సమాచారం సేకరించారు. కేంద్ర మహిళా, శిశు అభివృద్ధి శాఖ తెలిపిన వివరాల ప్రకారం... అత్యధికంగా ఉత్తరప్రదేశ్‌లో 3,98,359 మంది, బిహార్‌లో 2,79,427 మంది చిన్నారులు తీవ్రమైన పోషకాహార లోపంతో బాధపడుతున్నారు. లద్దాఖ్, లక్షద్వీప్, నాగాలాండ్, మణిపూర్, మధ్యప్రదేశ్‌లో తీవ్రమైన పోషకాహార కొరతను ఎదుర్కొంటున్న చిన్నారులెవరూ లేరు మహారాష్ట్రలో 70,665 మంది, గుజరాత్‌లో 45,749, ఛత్తీస్‌గఢ్‌లో 37,249, ఒడిశాలో 15,595, తమిళనాడులో 12,489, జార్ఖండ్‌లో 12,059, ఆంధ్రప్రదేశ్‌లో 11,201 మంది బాధిత బాలలు ఉన్నారు. తెలంగాణలో 9,045, అస్సాంలో 7,218, కర్ణాటకలో 6,899, కేరళలో 6,188, రాజస్థాన్‌లో 5,732 మంది బాలలు పోషకాహార లోపంతో బాధపడుతున్నారు. ఎత్తుకు తగిన బరువు లేకుండా చాలా బలహీనంగా ఉంటే తీవ్రమైన పోషకాహార లోపంగా (ఎస్ఏఎం) ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) నిర్వచించింది. ఈ సమస్యతో బాధ పడుతున్న చిన్నారులు ఉండాల్సిన దానికంటే చాలా తక్కువ బరువు ఉంటారు. వారిలో రోగనిరోధక శక్తి బలహీనంగా ఉంటుంది. అందువల్ల సాధారణ ఆరోగ్యవంతులతో పోలిస్తే.. అలాంటి వారికి ఏదైనా వ్యాధి సోకితే మరణించే అవకాశాలు 9 రెట్లు అధికంగా ఉంటాయి.


### డీఏపీ ఎరువుపై సబ్సిడీ రూ.500 నుంచి రూ.1200కి పెంపు




కేంద్ర ప్రభుత్వం డీఏపీ ఎరువుపై ప్రస్తుతం బస్తాకు ఇస్తున్న రూ.500 రాయితీని రూ.1,200కి పెంచింది. తద్వారా ఈ ఎరువుపై రైతుకు అదనంగా 140%మేర రాయితీ ప్రయోజనం లభించనుంది. ప్రభుత్వ తాజా నిర్ణయంతో బస్తా డీఏపీ ఎరువు రూ.1,200 ధరకే రైతుకు లభించనుంది. గత ఏడాది(2020) డీఏపీ బస్తా వాస్తవ ధర రూ.1,700 ఉండగా కేంద్ర ప్రభుత్వం రూ.500మేర సబ్సిడీ ఇచ్చింది. కేంద్ర ప్రభుత్వం ఎరువుల రాయితీల కోసం ఏటా రూ.80 వేల కోట్లు వెచ్చిస్తోంది ఇప్పుడు డీఏపీపై సబ్సిడీ పెంచడంతో రూ.14,775 కోట్ల అదనపు భారం పడుతుందని పీఎంవో వెల్లడించింది.

## రూ.43వేల కోట్ల మెగా ప్రాజెక్టుకు రక్షణ శాఖ ఆమోదం

భారత నావికాదళాన్ని మరింత శక్తిమంతం చేసేందుకు కేంద్రప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నది. రూ.43 వేల కోట్లతో ఆరు అత్యాధునిక సాంప్రదాయ ఏఐపీ జలాంతర్గాములను (సబ్‌మెరైన్లు) తయారు చేయనున్నట్టు ప్రకటించింది. ఎయిర్- ఇండిపెండెంట్ ప్రొపల్షన్ (ఏఐపీ) ఆధారంగా ఇవి పనిచేస్తాయని వెల్లడించింది. భారత్‌లో తయారీ(మేకిన్ ఇండియా) పథకంలో భాగంగా 'పీ-75 ఇండియా' పేరుతో చేపడుతున్న ఈ మెగా ప్రాజెక్టుకు రక్షణ మంత్రిత్వ శాఖ అనుమతులనిచ్చింది. ఈ మేరకు రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ నేతృత్వంలో జూన్ 4న జరిగిన రక్షణ ఉత్పత్తుల సేకరణ మండలి (డీఏసీ) సమావేశంలో దీనికి ఆమోదం లభించింది. ఈ క్రమంలో రెండు భారతీయ కంపెనీలు, ఓ విదేశీ కంపెనీతో కలిసి పనిచేయడానికి అనుమతిస్తూ రక్షణ మంత్రిత్వ శాఖ రిక్వెస్ట్ ఫర్ ప్రపోజల్ (ఆర్ఎఫ్‌పీ)ను జారీ చేసింది. మజ్‌గావ్ డాక్స్ (ఎండీఎల్), ప్రైవేట్ షిప్-బిల్డర్ లార్సెన్ అండ్ టూబ్రో (ఎల్ అండ్ టీ)లకు రక్షణ శాఖ ఆర్ఎఫ్‌పీ జారీ చేసింది. ఈ రెండు కంపెనీలు వ్యూహాత్మక భాగస్వామ్య నమూనా క్రింద కలిసి పని చేస్తాయి. ప్రాజెక్టులో భాగంగా ఈ ఆరు అధునాతన జలాంతర్గాములను



మజ్‌గావ్ డాక్‌యార్డ్‌లో వీటిని నిర్మించనున్నారు. 'మేకిన్ ఇండియా'లో ఇప్పటివరకు ఇదే అతిపెద్ద ప్రాజెక్టు. తాజాగా డీఏసీ ఆమోదం తెలిపిన జలాంతర్గాముల ప్రాజెక్టును పి-75(ఇండియా)గా పేర్కొంటున్నారు. దీని కింద నిర్మించే ఆరు సబ్‌మెరైన్లకు అధునాతన 'ఎయిర్ ఇండిపెండెంట్ ప్రొపల్షన్' వ్యవస్థ ఉంటుంది. అందువల్ల అవి ఎక్కువ సేపు నీటి అడుగున ఉండగలవు. శత్రువులకు ఆచూకీ దొరకని రీతిలో వీటిని స్టెల్త్ పరిజ్ఞానంతో రూపొందిస్తారు. ఈ ప్రాజెక్టు పూర్తికావడానికి 12 ఏళ్లు పడుతుంది. మొత్తం మీద 24 కొత్త జలాంతర్గాములను సమకూర్చుకోవాలన్నది నౌకాదళ ప్రణాళిక. వీటిలో ఆరు అణుశక్తితో నడిచే అటాక్ సబ్‌మెరైన్లు ఉన్నాయి.

- తాజా డీఏసీ సమావేశంలో రూ.6,800 కోట్లతో సైన్యానికి గగనతల రక్షణ తుపాకులు, మందుగుండు సామగ్రి సహా పలు ఆయుధాల కొనుగోలుకూ ఆమోదం లభించింది. సైనిక బలగాలు చేపట్టే అత్యవసర ఆయుధ కొనుగోళ్లకు సంబంధించిన కాలావధిని ఈ ఏడాది ఆగస్టు 31 వరకూ పొడిగించేందుకూ సమ్మతి లభించింది. దీనివల్ల సైనిక దళాలు తమ అత్యవసర కొనుగోళ్లను పూర్తిచేయడానికి వీలవుతుంది.

www.ourstudycircle.in/upscpdf



Scanned with CamScanner
Website ➔ https://ourstudycircle.in


https://t.me/upsc_iassquad Website ➜ https://ourstudycircle.in https://t.me/upsc_iassquad

## సైనిక చరిత్రను వర్గీకరించే విధానానికి ఆమోదం




యుద్ధ కార్యకలాపాల చరిత్రల సంకలనం, ప్రచురణ విధానాన్ని రక్షణశాఖమంత్రి రాజనాథ్ సింగ్ ఆమోదించారు. రక్షణ మంత్రిత్వ శాఖలోని సర్వీసులు, ఇంటిగ్రేటెడ్ డిఫెన్స్ స్టాఫ్, అస్సాం రైఫిల్స్, ఇండియన్ కోస్ట్ గార్డ్ వంటి సంస్థల యుద్ధ డైరీలు, లెటర్స్ ఆఫ్ ప్రొసీడింగ్స్ అండ్ ఆపరేషనల్ రికార్డ్ బుక్స్ మొదలైన రికార్డులను సరైన రక్షణ, ఆర్కైవల్, చరిత్రలను రాయడం కోసం రక్షణ మంత్రిత్వ శాఖ చరిత్ర విభాగానికి బదిలీ చేయడానికి ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. రికార్డుల వర్గీకరణ బాధ్యత పబ్లిక్ రికార్డ్ యాక్ట్-1993, పబ్లిక్ రికార్డ్ రూల్స్-1997లో పేర్కొన్న విధంగా సంబంధిత సంస్థలపై ఉంటుంది. ఈ విధానం ప్రకారం రికార్డులను సాధారణంగా 25 ఏండ్లలో వర్గీకరించాలి. 25 ఏండ్ల కంటే పాత రికార్డులను ఆర్కైవల్ నిపుణులు అంచనా వేయాలి. యుద్ధ కార్యకలాపాల చరిత్రలను సంకలనం చేసిన తర్వాత నేషనల్ ఆర్కైవ్స్ ఆఫ్ ఇండియాకు బదిలీ చేయాలి. యుద్ధ కార్యకలాపాల చరిత్రలను సంకలనం చేసేటప్పుడు, ఆమోదం పొందేటప్పుడు, ప్రచురించేటప్పుడు వివిధ విభాగాలతో సమన్వయానికి చరిత్ర విభాగం బాధ్యత వహిస్తుంది. యుద్ధ కార్యకలాపాల చరిత్రల సంకలనం, ప్రచురణకు సంబంధించి ఈ విధానం స్పష్టమైన గడువును నిర్దేశించింది. యుద్ధ కార్యకలాపాలు పూర్తయిన రెండేళ్లలో ఆయా కమిటీని ఏర్పాటు చేయాలి. ఆ తరువాత,రికార్డుల సేకరణ,సంకలనం మూడేళ్లలో పూర్తి చేసి, సంబంధిత కమిటీకి అందించాలి. నేర్చుకున్న పాఠాలను విశ్లేషించడానికి, భవిష్యత్తులో జరిగే తప్పులను నివారించడానికి యుద్ధ రికార్డులను వర్గీకరణపై స్పష్టమైన విధానంతో రాయవలసిన అవసరాన్ని కె. సుబ్రహ్మణ్యం నేతృత్వంలోని కార్గిల్ రివ్యూ కమిటీ, ఎన్ ఎన్ వోహ్రా కమిటీ సిఫార్సు చేసింది. కార్గిల్ యుద్ధం తరువాత, జాతీయ భద్రతపై గోమ్ సిఫార్సులు కూడా అధికారిక యుద్ధ చరిత్ర అవసరమని పేర్కొన్నాయి. యుద్ధ చరిత్రలను సకాలంలో ప్రచురించడం వల్ల ప్రజలకు సంఘటనల గురించి ఖచ్చితమైన సమాచారం అందిస్తుంది.

### స్వచ్ఛ భారత్ కోసం 2 లక్షలకు పైగా గ్రామాలకు రూ.40,700 కోట్లు




స్వచ్ఛభారత్ (గ్రామీణ) పథకంలో భాగంగా తడి, పొడి వ్యర్థాల నిర్వహణ కోసం దేశవ్యాప్తంగా 2 లక్షలకు పైగా గ్రామాలకు రూ.40,700 కోట్లు అందనున్నాయి. ఇందులో కేంద్రం రూ. 14 వేల కోట్లను, రాష్ట్రాలు రూ. 8,300 కోట్లను కేటాయిస్తాయని, 15వ ఫైనాన్స్ కమిషన్ ద్వారా రూ. 12,730 కోట్లను, వివిధ ఇతర మార్గాల ద్వారా మిగతా మొత్తాన్ని సేకరిస్తామని కేంద్ర జలశక్తి శాఖ జూన్ 8న తెలిపింది. స్వచ్ఛభారత్ (గ్రామీణ) పథకం అమలును జలశక్తి శాఖ సహాయ మంత్రి రతన్‌లాల్ కటారియా జూన్ 8న సమీక్షించారు. ఈ పథకం ఫేజ్-2లో భాగంగా 50 లక్షల వ్యక్తిగత మరుగుదొడ్లను, లక్ష కమ్యూనిటీ టాయిలెట్లను, 386 జిల్లాల్లో 'గోబర్ధన్' ప్రాజెక్టులను నిర్మిస్తామని జలశక్తి శాఖ తెలిపింది.

### డీఆర్‌డీవో 2-డీజీ ఔషధం ధర రూ.990




కరోనా బాధితుల చికిత్స కోసం భారత రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీవో) అభివృద్ధి చేసిన 2-డీజీ (2-డియాక్సీ-డి-గ్లూకోజ్) ఔషధం ధర ఖరారైంది. పొడి రూపంలో ఉండే ఈ ఔషధం ఒక్కో సాచెట్ ధర రూ. 990గా డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్ నిర్ణయించినట్లు కేంద్ర ప్రభుత్వం మే 28న ప్రకటించింది. డాక్టర్ రెడ్డీస్ ల్యాబొరేటరీస్ సహకారంతో భారత రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థకు (డీఆర్‌డీవో) చెందిన 'ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూక్లియర్ మెడిసిన్ అండ్ అలైడ్ సైన్సెస్' (ఇన్‌మాస్) ఈ ఔషధాన్ని అభివృద్ధి చేసింది. నీటిలో కలుపుకొని తాగేలా పౌడర్ రూపంలో ఉన్న ఈ ఔషధానికి భారత ఔషధ నియంత్రణ సంస్థ (డీజీసీఐ) ఇటీవల అత్యవసర వినియోగ అనుమతిని ఇచ్చింది.

### ఉద్యాన క్లస్టర్ల అభివృద్ధి పథకానికి ఎంపికైన 53 క్లస్టర్లు



ఉద్యాన పంటల సాగుకు కేంద్రప్రభుత్వం ఉద్యాన క్లస్టర్ల అభివృద్ధి పథకాన్ని మే 31న ప్రారంభించింది. ఈ పథకంలో భాగంగా దేశవ్యాప్తంగా 53 క్లస్టర్లను గుర్తించింది. వీటి సమగ్ర, మార్కెట్ ఆధారిత అభివృద్ధికి క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం(సీడీపీ)ని అమలు చేస్తోంది. ఈ పథకం పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసిన 10 క్లస్టర్లలో ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లా (అరటి సాగు), తెలంగాణ రాష్ట్రంలోని మహబూబ్‌నగర్ జిల్లా (మామిడి తోటల పెంపకం) ఉన్నాయి.

### తెలుగు సహా 14 భాషల్లో ఈకోర్ట్స్ సర్వీసెస్ మొబైల్ యాప్



సుప్రీంకోర్టులో కేసు స్థితిగతులు, ఇతరత్రా పలు అంశాలు తెలుసుకోవడానికి 'ఈ-కోర్టుల సేవల మొబైల్ యాప్' మాన్యువల్‌ని 14 భాషల్లో సుప్రీంకోర్టు ఈ- కమిటీ విడుదల చేసింది. సామాన్యులకి కూడా అర్థమయ్యేలా స్క్రీన్ షాట్స్‌తో సహా వివరణాత్మకంగా ఉండేలా ఆంగ్లం, తెలుగు ఇతర ప్రాంతీయ భాషల్లో ఉచితంగా అందుబాటులో ఉండేలా రూపొందించిన ఈ మాన్యువల్‌ను సుప్రీంకోర్టు ఈ-కమిటీ ఛైర్మన్ జస్టిస్ డీవై చంద్రచూడ్ మే 23న విడుదల చేశారు. ఆంగ్లం, హిందీ, తెలుగు, అస్సామీ, బెంగాలీ, గుజరాతీ, కన్నడ, ఖాసి, మలయాళం, మరాఠీ, నేపాలీ, ఒడియా, పంజాబీ, తమిళం భాషల్లో ఈ మాన్యువల్ రూపొందించారు. దీనివల్ల కక్షిదారులు, సాధారణ ప్రజలు, న్యాయవాదులు, పోలీసులు, ప్రభుత్వ సంస్థలు కేసుల స్థితిగతులను తెలుసుకోవడానికి వీలవుతుంది. ఇప్పటివరకు ఈ యాప్‌ను 57 లక్షల మంది డౌన్‌లోడ్ చేసుకున్నట్లు కేంద్ర న్యాయశాఖ పేర్కొంది. యాప్‌లో కేసు, సీఎన్ఆర్, ఫైలింగ్ నెంబర్లు, పార్టీ పేర్లు, ఎఫ్ఐఆర్ నెంబర్, న్యాయవాది వివరాల ఆధారంగా శోధించవచ్చు. కేసు విచారణ ముగిసే వరకు చరిత్ర అందుబాటులో ఉంటుంది.




Scanned with CamScanner
Website ➜ https://ourstudycircle.in

https://t.me/upsc_iassquad Website ➜ https://ourstudycircle.in https://t.me/upsc_iassquad

### రక్షణరంగంలో పరిశోధనలకు రూ.499 కోట్లు

ఇన్నోవేషన్స్ ఫర్ డిఫెన్స్ ఎక్సలెన్స్ (ఐడెక్స్), డిఫెన్స్ ఇన్నోవేషన్ ఆర్గనైజేషన్ (డీఓఓ)కు వచ్చే ఐదేళ్లకు రూ.498.8 కోట్ల బడ్జెట్ మద్దతును రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఆమోదించారు. వచ్చే ఐదేళ్ల కాలంలో రక్షణ రంగంలో స్వావలంబన లక్ష్యంతో దాదాపు 300 స్టార్టప్‌లు, సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఈ), వ్యక్తిగత ఆవిష్కర్తలకు ఆర్థిక సహాయం అందించడానికి ఈ నిధులు ఉపయోగపడతాయి. రక్షణ, ఏరోస్పేస్ రంగంలో ఆవిష్కరణ, సాంకేతిక అభివృద్ధిని పెంపొందించడానికి పర్యావరణ వ్యవస్థను సృష్టించడం లక్ష్యంగా రక్షణ ఉత్పత్తి విభాగం (డీడీపీ) ఐడెక్స్ ఫ్రేమ్‌వర్క్ ఏర్పాటు, డీఓఓను ఏర్పాటు చేయడం జరిగింది.

### ఆరు జాతీయ హెల్ప్ లైన్ నంబర్లపై ప్రజల్లో అవగాహన




కోవిడ్ సంక్షోభ కాలంలో ఎంతగానో సాయపడే ఆరు జాతీయ హెల్ప్‌లైన్ నంబర్లపై ప్రజల్లో మరింత అవగాహన పెంచాలని దేశం లోని అన్ని ప్రైవేట్ ఎంటర్‌టైన్‌మెంట్ ఛానెళ్లను జూన్ 3న కేంద్ర సమాచార, ప్రసార శాఖ ఆదేశించింది. వీటిలో కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖకు చెందిన 1075 హెల్ప్‌లైన్ నంబర్, మహిళా శిశు సంక్షేమ శాఖకు చెందిన 1098 నంబర్, జాతీయ మానసిక ఆరోగ్య సపోర్టు 08046110007 నంబర్, ఆయుష్ కోవిడ్ కౌన్సెలింగ్ నంబర్ 14443, మైగవర్నమెంట్ వాట్సాప్ హెల్ప్ డెస్క్ నంబర్ 9013151515, సీనియర్ సిటిజన్ల సామాజిక న్యాయ శాఖ నంబర్ 14567 ఉన్నాయి. ఆయా ఛానళ్లలో కార్యక్రమాల మధ్యలో వచ్చే విరామ సమయాల్లో ఈ హెల్ప్‌లైన్ నంబర్లను చూపించాలని సూచించింది.

### దివ్యాంగుల పునరావాసం కోర్సు ప్రారంభం

దివ్యాంగుల పునరావాసానికి సంబంధించి ఆరునెలల నూతన అధ్యయన కోర్సును కేంద్ర సామాజిక న్యాయ, సాధికారత శాఖ మంత్రి తావర్ చంద్ గెహ్లాట్ మే 19న లాంఛనంగా ప్రారంభించారు. సమూహం ప్రాతిపదికన రూపొందించిన సమ్మిళిత అభివృద్ధి ప్రాజెక్టు (సీ.బీ.ఐ.డీ.)ను కోర్సుగా చేపట్టడం దేశంలో ఇదే తొలిసారి. ఏడు జాతీయ స్థాయి సంస్థల్లో అందుబాటులో ఉండనున్న ఈ కోర్సు ఇంగ్లీష్, హిందీ భాషల్లోను, గుజరాతీ, మరాఠీ, ఒడియా, బెంగాలీ, తెలుగు, తమిళం, గారో వంటి ప్రాంతీయ భాషల్లో అందుబాటులో ఉంటుంది. ఈ కోర్స్ బోధనలో మెల్‌బోర్న్ వర్సిటీ సహకారం అందించనుంది.

### 108 రకాల రక్షణ పరికరాల దిగుమతులపై నిషేధం

దేశీయ ఆయుధ పరిశ్రమకు మరింత ప్రోత్సాహమిచ్చే దిశగా రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మే 31న కీలక నిర్ణయం తీసుకున్నారు. 108 రకాల రక్షణ ఉపకరణాల దిగుమతిపై నిషేధం విధించే ప్రతిపాదనకు ఆయన ఆమోదం తెలిపారు. ఈ జాబితాలో కొత్తతరం కార్వెట్ యుద్ధనౌకలు, గగనతల ముందస్తు హెచ్చరిక వ్యవస్థలు, ట్యాంకు ఇంజన్లు, రాడార్లు వంటివి ఉన్నాయి. 101 రకాల ఆయుధాలు, సైనిక ఉపకరణాలతో కూడిన తొలి నిషేధ జాబితాను గత ఏడాది(2020) ప్రభుత్వం జారీ చేసింది. తాజాగా ఖరారైన రెండో జాబితాలోని 108 రకాల ఉపకరణాలపై 2021 డిసెంబరు నుంచి 2025 డిసెంబరు మధ్య దశల వారీగా ఆంక్షలు అమల్లోకి వస్తాయి. దేశంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఆయుధ పరిశ్రమలతో విస్తృతంగా చర్చించాకే దీన్ని సిద్ధం చేశారు. మొదటి జాబితాలో టోడ్ శతఘ్నులు, ఉపరితలం నుంచి గగనతలంలోని లక్ష్యాలను ఛేదించగల స్వల్పశ్రేణి క్షిపణులు, క్రూయిజ్ క్షిపణులు, తీర ప్రాంత గస్తీ నౌకలు, ఎలక్ట్రానిక్ యుద్ధ వ్యవస్థలు, క్షిపణి ప్రయోగ యుద్ధనౌకలు, జలాంతర్గామి విధ్వంసక రాకెట్ లాంచర్లు ఉన్నాయి.

### "న్యూస్ ఆన్ ఎయిర్" యాప్ సేవల వినియోగంలో మొదటి స్థానంలో వివిధ్ భారతి

"న్యూస్ ఆన్ ఎయిర్" యాప్ సేవల వినియోగంలో హైదరాబాద్ మూడో స్థానం దక్కించుకుంది. ప్రసార భారతి సంస్థ అధికారిక యాప్ 'న్యూస్ ఆన్ ఎయిర్'లో ఆల్ ఇండియా రేడియోకు సంబంధించిన 240 రేడియో సేవలు అందుబాటులో ఉన్నాయి. మొత్తం 90 దేశాల్లో శ్రోతలు ఉన్నారు. మే 15-31వ తేదీల మధ్య ఈ యాప్‌లోని సేవల ర్యాంకులను జూన్ 11న ప్రసార భారతి విడుదల చేసింది. న్యూస్ ఆన్ ఎయిర్ రేడియో సర్వీసుల్లో వివిధ్ భారతి మొదటి స్థానంలో నిలిచింది. నగరాల వారీగా చూస్తే 'న్యూస్ ఆన్ ఎయిర్'యాప్ సేవలు వినియోగించిన నగరాల్లో పుణె, బెంగళూరు, హైదరాబాద్ వరుసగా తొలి మూడు స్థానాల్లో నిలిచాయి.

### 'బయోలాజికల్-ఇ'సంస్థతో కేంద్ర ఆరోగ్య శాఖ ఒప్పందం

దేశంలో వ్యాక్సినేషన్ డ్రైవ్‌లో ఎలాంటి ఆటంకం రాకుండా ఉండేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అందులో భాగంగా హైదరాబాద్‌కు చెందిన వ్యాక్సిన్ తయారీదారు 'బయోలాజికల్-ఇ'తో 30 కోట్ల కోవిడ్ టీకా డోసులను రిజర్వు చేసేందుకు కేంద్ర ఆరోగ్య శాఖ రూ.1,500 కోట్లు చెల్లించింది. వ్యాక్సిన్ డోసులను 2021 ఆగస్టు నుంచి డిసెంబర్ వరకు బయోలాజికల్-ఇ తయారు చేసి నిల్వ చేయనుంది. ఆర్బీడి ప్రోటీన్ సబ్-యూనిట్ పేరుతో బయోలాజికల్-ఇ కోవిడ్ వ్యాక్సిన్‌ను అభివృద్ధి చేస్తోంది. రాబోయే కొద్ది నెలల్లో ఈ వ్యాక్సిన్ అందుబాటులోకి రానుంది. మొదటి 2 దశల ట్రయల్స్‌లో మంచి ఫలితాలను చూపింది. ప్రస్తుతం మూడో దశ ట్రయల్స్‌లో ఉంది. 'మిషన్ కోవిడ్ సురక్ష', ఇండియన్ కోవిడ్ వ్యాక్సిన్ డెవలప్‌మెంట్ మిషన్‌లో భాగంగా బయోలాజికల్-ఇ కోవిడ్ వ్యాక్సిన్‌కు ప్రీ క్లినికల్ దశ నుంచి మూడో దశ ట్రయల్స్ వరకు కేంద్రం మద్దతు అందిస్తోంది.


### సంక్షిప్త సమాచారం

- ప్రధానమంత్రి ఆవాస్ యోజన (పట్టణ) పథకం కింద పట్టణాల్లో 3.61 లక్షల గృహాల నిర్మాణానికి కేంద్రం ప్రభుత్వం జూన్ 9న ఆమోదం తెలిపింది.
- కరోనాకు సంబంధించి ప్రజలకు ఉన్న సందేహాలను తీర్చేందుకు కేంద్ర ఆయుష్ శాఖ 14443 టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. దీని ద్వారా ఆయుష్‌లోని ఆయుర్వేద, హోమియోపతి, యోగా, నేచురోపతి, యునానీ, సిద్ధ తదితర విభాగాల నిపుణులు హిందీ, ఇంగ్లీష్ భాషల్లో సలహాలు, అనారోగ్య సమస్యలకు చికిత్స మార్గాలను సూచిస్తారు.
- కోవిడ్ చికిత్స నుంచి ప్లాస్మాథెరపీని కేంద్ర ప్రభుత్వం మే 17న తొలగించింది. కరోనా రోగుల్లో పరిస్థితి విషమించకుండా ప్లాస్మా థెరపీ నిరోధించలేకపోతోందని, మరణాలను నిలువరించలేకపోతుందని తేలిన నేపథ్యంలో కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది.




Scanned with CamScanner
Website ➜ https://ourstudycircle.in

# పర్యావరణం & జీవవైవిధ్యం




## పర్యావరణ ప్రమాద జాబితా-2021




ప్రపంచవ్యాప్తంగా చాలా దేశాలు పర్యావరణ అసమతుల్యత, వాతావరణ మార్పులను ఎదుర్కొంటున్నాయి. జూన్ 5న విడుదల చేసిన ఎన్విరాన్‌మెంట్ రిస్క్ ఔట్‌లుక్- 2021 నివేదికలో ఈ విషయం వెల్లడైంది. ఈ నివేదిక ప్రకారం, ఆసియాలోని 100 నగరాల్లో 99 నగరాలు వివిధ పర్యావరణ ప్రమాదాలను ఎదుర్కొంటున్నాయి. ఎక్కువ పర్యావరణ నష్టాలను ఎదుర్కొంటున్న 100 నగరాల్లో 43 భారతదేశంలోనే ఉన్నాయి.

- ఈ నివేదిక ప్రకారం, కాలుష్యపరంగా పర్యావరణ రిస్క్ అధికంగా ఉన్న జాబితాలో ఇండోనేషియాలోని జకార్తా నగరం మొదటి స్థానంలో ఉండగా ఢిల్లీ రెండో స్థానంలో, చెన్నై మూడవ స్థానంలో ఉన్నాయి. ఈ జాబితాలో సైబీరియాలోని క్రాస్నోయార్స్క్ నగరం సురక్షితమైన నగరంగా.. ఈ సూచికలో 576వ స్థానంలో ఉన్నది.
- సహజ విపత్తుల జాబితాలో వరద ముప్పును ఎదుర్కొంటున్న నగరాల్లో చైనాలోని డొంగ్వాన్ మరియు గాంగ్జూలు తొలి రెండు స్థానాల్లో ఉన్నాయి. జపాన్‌లోని ఒసాకా మరియు టోక్యో నగరాలు ఆ తరువాతి స్థానాల్లో ఉన్నాయి. జపాన్‌లోని నగరాలు టైఫూన్‌లు మరియు భూకంపాల ముప్పును ఎదుర్కొంటున్నాయి. ఈ జాబితాలో గ్లాస్గో సురక్షిత నగరంగా నిలిచింది.

### 24 వేల ఏండ్ల క్రితం గడ్డకట్టుకుపోయిన సూక్ష్మజీవి గుర్తింపు




సుమారు 24 వేల ఏండ్ల క్రితం గడ్డకట్టుకుపోయిన ఓ సూక్ష్మజీవిని రష్యా శాస్త్రవేత్తలు తాజాగా గుర్తించారు. దానిపై లోతుగా పరిశోధనలు చేయగా, అది బతికే ఉన్నట్టు తేలింది. ఈ అరుదైన ఘటన సైబీరియాలో జరిగింది. డెల్లాయిడ్ రోటిఫర్ అనే బహుకణ సూక్ష్మజీవి మంచినీటిలో జీవిస్తుంది. అత్యంత శీతలమైన పరిస్థితుల్లో.. ఆక్సిజన్, ఆహారం, నీరు లేకపోయినప్పటికీ ఈ జీవి దశాబ్దాల పాటు బతుకగలదు. సైబీరియా సమీపంలోని అలాజెయా నదిలో పరిశోధనల నిమిత్తం అక్కడి మట్టి అవశేషాలను శాస్త్రవేత్తలు సేకరించారు. అవి 23,960 నుంచి 24,485 ఏండ్ల క్రితం నాటివిగా నిర్ధారించారు. ఆ నమూనాలను విశ్లేషించగా అందులో 'డెల్లాయిడ్ రోటిఫర్' జీవి ఉన్నట్టు గుర్తించారు. తొలుత అది శిలాజం అని భ్రమపడిన శాస్త్రవేత్తలు లోతుగా పరీక్షలు జరుపగా.. అది ఇంకా ప్రాణాలతో ఉన్నట్టు గమనించారు. బహుకణ జీవి వేల ఏండ్ల పాటు శీతల వాతావరణంలో ప్రాణాలతో ఉండటం అరుదైన విషయమని తెలిపారు. సంపర్కంలో పాల్గొనకుండానే ఈ జీవులు సంతానాన్ని వృద్ధి చేసు కుంటాయన్నారు.

### అంతరించిపోతున్న ఆఫ్రికన్ వయలెట్ ప్లాంట్ మిజోరాంలో గుర్తింపు

భూపాల్‌లోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ సంస్థ అంతరించిపోతున్న ఆఫ్రికన్ వయలెట్ వృక్షాన్ని మిజోరాంలో గుర్తించారు. దీంతో జీవవైవిధ్యానికి ఈశాన్య ప్రాంతం ఒక వేదికగా నిలిచింది. ఇది మిజోరాంలోని మూడు ప్రాంతాలతో పాటు మయన్మార్ పరిసర ప్రాంతాల్లో కనిపిస్తుంది. ఆఫ్రికన్ వయలెట్ యొక్క జెస్నేరియాసి కుటుంబానికి చెందిన సెయింట్ జాలియా జాతికి చెందిన పుష్పించే మొక్క ఇది ఉష్ణమండల తూర్పు ఆఫ్రికాలో అధిక ఎత్తులో పెరుగుతాయి. అండాకార ఆకులు కలిగి అవి ముదురు ఆకుపచ్చరంగుల్లో ఉంటాయి. ఇవి పొడవాటి కాండాన్ని కలిగి ఉంటాయి. ఈ మొక్కలు ద్వైపాక్షికంగా ఐదు రేకులని కలిగి ఉంటాయి. అవి తెలుపు, వయలెట్ లేదా గులాబి రంగులో ఉంటాయి.

### అస్సాంలో 7వ జాతీయ పార్కుగా దిహాంగ్ పట్కాయ్



అస్సాం లోయలోని ఉష్ణమండల సతత హరిత అడవుల్లో చివరన ఉన్న దిహాంగ్ పట్కాయ్ ఆ రాష్ట్రంలో 7వ జాతీయ పార్కుగా అవతరించింది. అస్సాంలోని డిబ్రూగర్ మరియు టిన్సూకియా జిల్లాల్లో 234.26 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఈ పార్కు కలదు. అస్సాంలోని కోక్రాజర్ జిల్లాలో రైమోనా జాతీయ పార్కు ఆ రాష్ట్రంలో 6వ జాతీయ పార్కుగా ఏర్పాటైన విషయం తెలిసిందే. దీంతో అత్యధిక జాతీయ పార్కులు ఉన్న మూడో రాష్ట్రంగా అస్సాం నిలిచింది. 12 జాతీయ పార్కులలో మధ్యప్రదేశ్ మొదటి స్థానంలో ఉండగా, 9 నేషనల్ పార్కులతో అండమాన్ & నికోబార్ దీవులు రెండో స్థానంలో ఉంది. దిహాంగ్ పట్కాయ్ పార్కులో ప్రధానంగా ఏనుగులు ఉంటాయి. ఇందులో 310 జాతుల సీతాకోకచిలుకలు, పులులు మరియు లియోపార్డ్‌తో పాటు 47 రకాల క్షీరదాలు మరియు సరీసృపాల జాతులు ఇక్కడ ఉన్నాయి.

### లాక్‌డౌన్‌తో పెరిగిన వాయు నాణ్యత




కోవిడ్ కట్టడి చర్యల్లో భాగంగా గత ఏడాది భారత్‌లో విధించిన తొలి లాక్‌డౌన్ ఫలితంగా వాయు నాణ్యత పెరిగినట్లు తాజాగా ఓ అధ్యయనం వెల్లడించింది. దేశంలోని ప్రధాన పట్టణ ప్రాంతాల్లో భూ ఉపరితల ఉష్ణోగ్రతలు కూడా తగ్గినట్లు పేర్కొంది. ఈ మేరకు ఎన్విరాన్‌మెంట్ రీసెర్చ్ జర్నల్‌లో అధ్యయన విశేషాలు ప్రచురితమయ్యాయి. లాక్‌డౌన్‌తో కీలకమైన వాతావరణ ప్రయోజనాలు



Scanned with CamScanner

చేకూరినట్లు అధ్యయనంలో తేలింది. లాక్‌డౌన్ నిబంధనల్లో భాగంగా భూ, వాయు మార్గాల్లో రవాణా గణనీయంగా తగ్గడం, పారిశ్రామిక కార్యకలాపాలు ఒక్కసారిగా తగ్గిపోవడం వల్ల వాతావరణం బాగా మెరుగైనట్లు అధ్యయనం వెల్లడించింది. అధ్యయనానికి గాను పరిశోధకులు యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ పరిధిలోని సెంటినెల్-5పీ, నాసాకు చెందిన మోడీస్ సెన్సర్లు సహా పలు భూ పరిశోధన సెన్సర్ల నుంచి సేకరించిన సమాచారాన్ని (డేటా) వినియోగించారు. దీని ద్వారా భూ ఉపరితల ఉష్ణోగ్రతలు, వాతావరణ కాలుష్యం వంటి వాటిలో మార్పులను అధ్యయనం చేసిన పరిశోధకులు వివరాలను వెల్లడించారు. ప్రధానంగా హైదరాబాద్, ఢిల్లీ , ముంబయి, కోల్‌కతా, చెన్నై, బెంగళూరు నగరాలపై పరిశోధకులు దృష్టి సారించారు. గత ఏడాది మార్చి నుంచి మే మధ్య లాక్‌డౌన్ సమయంలో పరిస్థితులను విశ్లేషించారు. దేశవ్యాప్తంగా నైట్రోజన్ డై ఆక్సైడ్ 12 శాతం తగ్గగా పై 6 నగరల్లో అది 31.5% మేర తగ్గింది. దేశ రాజధాని ఢిల్లీలో ఏకంగా 40% తగ్గుదల కనిపించింది. 2015-2019 మధ్య ఐదేళ్ల సగటుతో పోలిస్తే.. గత ఏడాది విధించిన లాక్‌డౌన్‌తో దేశ ప్రధాన నగరాల్లో భూ ఉపరితల ఉష్ణోగ్రతలు కూడా తగ్గాయి. పగటి వేళ 1 డిగ్రీ, రాత్రి 2 డిగ్రీల సెల్సియస్ మేర తగ్గడం విశేషం. గ్రీన్‌హౌస్ ఉద్గారాల తీవ్రతతో పాటు, నీరు ఆవిరైపోయే పరిస్థితులు తగ్గడం..వాతావరణ పరిస్థితులు వంటివాటి వల్ల భూ ఉపరితల ఉష్ణోగ్రతలు తగ్గాయి.

### పర్యావరణ అనుకూల సంస్థగా గుర్తింపు పొందిన 'సైకిల్ ప్యూర్'


SINCE 1948 CYCLE PURE AGARBATHI

మైసూర్ ప్రధాన కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహిస్తోన్న సైకిల్ ప్యూర్ అగర్‌బత్తీస్ సంస్థ... పర్యావరణానికి ఎటువంటి హాని చేయని తొలి అగర్‌బత్తీల కంపెనీగా గుర్తింపును సొంతం చేసుకుంది. సంస్థ చేపట్టిన పర్యావరణ అనుకూల విధానాలను బ్రిటన్‌కు చెందిన నేచురల్ క్యాపిటల్ పార్ట్‌నర్స్ గుర్తించి.. జీరో కార్బన్ లేదా కార్బన్ న్యూట్రల్ సర్టిఫికేషన్ (ఎటువంటి కర్బన ఉద్గారాలు విడుదల చేయని సంస్థగా ధ్రువీకరించడం)ను జారీ చేసింది. ఈ విషయాన్ని సైకిల్ ప్యూర్ అగర్‌బత్తీస్ జూన్ 7న ప్రకటించింది.

### అత్యంత వేడి సంవత్సరంగా 2020

రికార్డయిన అత్యంత వేడి సంవత్సరాల్లో 2020 కూడా ఒకటి అని ప్రపంచ వాతావరణ సంస్థ (డబ్ల్యూఎంవో) వెల్లడించింది. గతేడాది లానినా ఏర్పడినప్పటికీ ఉష్ణోగ్రతలు మాత్రం పెరిగినట్లు ఆ సంస్థ తెలిపింది. పారిశ్రామికీకరణకు ముందు (1850-1900) ఉన్న ఉష్ణోగ్రతల కంటే గతేడాది సగటున 1.2 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత ఎక్కువ నమోదైనట్లు చెప్పింది. 2015 నుంచి ఆరేళ్ల రికార్డులో నమోదైన అత్యంత వేడి సంవత్సరాలు కావడం గమనార్హం. 2011-2020 రికార్డులో నమోదైన అత్యంత వేడి దశాబ్దంగా నిలిచింది. 1993లో తొలిసారి ప్రపంచ వాతావరణ సంస్థ వాతావరణ నివేదికను వెలువరించింది. ప్రపంచ వాతావరణ స్థితి 2020 పేరుతో ఈ నివేదిక వెలువడింది.

### కొత్త డైనోసార్ జాతిని గుర్తించిన ఆస్ట్రేలియా శాస్త్రవేత్తలు




ఆస్ట్రేలియా శాస్త్రవేత్తలు మరో కొత్త డైనోసార్ జాతిని గుర్తించారు. ప్రపంచంలో ఇప్పటి వరకూ గుర్తించిన అతిపెద్ద డైనోసార్లలో ఇదీ ఒకటని వెల్లడించారు. మొక్కలు తిని బతికే సౌరపోడ్ జాతికి చెందిన ఈ డైనోసార్లు 92 నుంచి 96 మిలియన్ సంవత్సరాల క్రితం జీవించాయని తమ పరిశోధనా పత్రంలో శాస్త్రవేత్తలు తెలిపారు. ఇవి 5 నుంచి ఆరున్నర మీటర్ల ఎత్తు సుమారు 25 నుంచి 30 మీటర్ల వెడల్పు ఉండేవని వివరించారు. అంటే సుమారు బాస్కెట్ బాల్ కోర్టంత వెడల్పు రెండు అంతస్తుల భవనమంతా ఎత్తు ఉండేదని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. ఆ డైనోసార్ శిలాజాన్ని ఉపయోగించుకుని, త్రీడీ టెక్నాలజీతో వీరు ఓ ఎముకను తయారు చేశారు. ఆస్ట్రేలియాలో ఇప్పటివరకు కనుగొన్న డైనోసార్ జాతుల్లో ఇదే అతి పెద్దదని ప్రపంచంలో మొదటి 5 స్థానాల్లో నిలిచిందని తెలిపారు.

### వ్యాపారాలపై వాయు కాలుష్యం ప్రభావం ఏటా రూ.7,000 కోట్లు

దేశీయ వ్యాపారాలపై వాయు కాలుష్యం ప్రతి ఏటా రూ. 7,000 కోట్ల (95 బిలియన్ డాలర్లు) భారాన్ని మోపుతున్నది. ఇది భారత జీడీపీలో 3 శాతానికి సమానమని క్లీన్ ఎయిర్ ఫండ్, కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సీఐఐ)కి భాగస్వామ్యంగా ఉన్న కన్సల్టింగ్ సంస్థ డాల్బర్గ్ ఎడ్వైజర్స్ నివేదిక పేర్కొంది. గాలి కాలుష్యం వల్ల వ్యాపార సంస్థలకు వాటిల్లే ఖర్చులు ఆరు విధాలుగా ఉంటాయి. కార్మిక ఉత్పాదన, వినియోగదారులను తగ్గించడం, అకాల మరణాలు, ఆరోగ్య ఖర్చులు, సంక్షేమ నష్టాలను పెంచడం, ఆస్తుల ఉత్పాదన తగ్గించడం వంటివి కలుగుతాయని వెల్లడించింది. వీటిలో ముఖ్యంగా ఉద్యోగుల ఉత్పాదకత, వినియోగదారుల క్షీణత, అకాల మరణాల ప్రభావం వ్యాపారాలపై నేరుగా ఉంటుందని ఆ నివేదిక పేర్కొంది.

### 121 సంవత్సరాల్లో మే 2021లో రెండో అత్యధిక వర్షపాతం నమోదు

భారత వాతావరణ శాఖ (ఐఎండి) ప్రకారం గత 121 సంవత్సరాల్లో మే 2021లో రెండో అత్యధిక వర్షపాతం నమోదు అయింది. లాంగ్ పీరియడ్ సరాసరి వర్షపాతం (62 మిల్లీమీటర్లు) కన్నా 74 శాతం అధికంగా మే 2021లో 107.9 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు అయింది. అరేబియా సముద్రం మరియు బంగాళాఖాతంలో ఏర్పడ్డ తుఫానుల మూలంగా ఈ వర్షపాతం నమోదయింది. అరేబియా సముద్రంలో ఏర్పడ్డ 'తౌక్టే' తుఫాన్ మే 17న గుజరాత్ తీరాన్ని తాకింది.



బంగాళాఖాతంలో ఏర్పడ్డ యాస్ తుఫాన్ మే 26న ఒడిశా తీరాన్ని తాకింది. తద్వారా రాష్ట్రాల్లో మరియు తూర్పు, పశ్చిమ తీరాల్లో వర్షపాతం నమోదయింది. సగటు గరిష్ట ఉష్ణోగ్రతను చూస్తే 1901 నుండి మే, 2021లో నమోదైన 34.18 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నాల్గవ అత్యల్పంగా నమోదైంది. 1917 మే లో భారతదేశంలో కనిష్ట ఉష్ణోగ్రత 32.68 డిగ్రీల సెల్సియస్‌గా నమోదు. ఉష్ణోగ్రత కూడా 1977 నుండి 33.84 డిగ్రీల సెల్సియస్‌తో అత్యల్పంగా రికార్డు అయింది.




www.ourstudycircle.in/upscpdf/
Scanned with CamScanner
Website ➜ https://ourstudycircle.in

https://t.me/upsc_iassquad Website ➔ https://ourstudycircle.in https://t.me/upsc_iassquad




## 2020-21 పరిశ్రమలు, ఐటీ శాఖల వార్షిక నివేదికల విడుదల




2020-21 వార్షిక పరిశ్రమలు, ఐటీ శాఖల ప్రగతి నివేదికలను జూన్ 10న హైదరాబాద్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రం (ఎంసీహెచ్‌ఆర్‌డీ)లో పరిశ్రమలు, ఐటీ శాఖల మంత్రి కేటీఆర్ విడుదల చేశారు. స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ)తో పోలిస్తే తెలంగాణ స్థూల రాష్ట్ర దేశీయోత్పత్తి (జీఎస్‌డీపీ) మెరుగ్గా ఉందని, 2020-21లో తెలంగాణ జీఎస్‌డీపీ రూ. 9.78 లక్షల కోట్లకు చేరినట్లు మంత్రి కేటీఆర్ వెల్లడించారు. కరోనా మహమ్మారి కారణంగా 1.26 శాతం జీడీపీ తగ్గినా జాతీయ స్థాయి జీడీపీతో పోలిస్తే తెలంగాణ మెరుగ్గా ఉందన్నారు. రాష్ట్ర ఆర్థిక రంగంలో వ్యవసాయ, అనుబంధ రంగాల వాటా ఏకంగా 20.9 శాతం పెరగ్గా జాతీయ స్థాయిలో కేవలం 3 శాతమే పెరిగిన విషయాన్ని కేటీఆర్ ప్రత్యేకంగా ప్రస్తావించారు. తెలంగాణ ఆవిర్భావం తర్వాత వ్యవసాయ రంగం జీఎస్‌డీపీకి ఈ స్థాయిలో వాటా అందించడం ఇదే తొలిసారన్నారు. ఇక జీడీపీలో తెలంగాణ ఆర్థిక రంగం 26 బేసిస్ పాయింట్లు పెరిగి 2020-21లో 5 శాతానికి చేరిందని చెప్పారు. 2019-20లో ఇది కేవలం 4.74 శాతంగా ఉండేదని ఆయన గుర్తుచేశారు. అలాగే తలసరి వార్షిక ఆదాయంలో జాతీయ సగటు రూ. 1,27,768 కాగా తెలంగాణలో రూ. 2,27,145గా ఉందన్నారు.

2020-21 గ్రాస్ స్టేట్ వ్యాల్యూ అడిషన్ (జీఎస్‌వీఏ)లో రంగాల వారీగా వ్యవసాయ రంగం 20.6 శాతం, పారిశ్రామిక రంగం 19.1 శాతం, సేవా రంగం 60.3 శాతం చొప్పున వాటా ఉందన్నారు. నిజామాబాద్, మహబూబ్‌నగర్ ఐటీ టవర్లను ఈ ఏడాది ప్రారంభించి వచ్చే ఏడాది నల్లగొండ, రామగుండం, సిద్దిపేటలో ఐటీ టవర్ల నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. 'టీ-హబ్' రెండో దశ, దేశంలోనే అతిపెద్ద ప్రోటోటైపింగ్ సౌకర్యం 'టీ-వర్క్స్'ను ఈ ఏడాదే ప్రారంభిస్తామని, ఎలక్ట్రానిక్స్ రంగంపై ప్రత్యేక దృష్టి పెడతామన్నారు. హైదరాబాద్ మినహా మిగతా పాత 9 జిల్లాల పరిధిలో 250 ఎకరాలకు పైగా విస్తీర్ణంలో సీఎం ఆదేశాల మేరకు 'స్పెషల్ ఫుడ్ ప్రాసెసింగ్ జోన్లు'ఏర్పాటు చేస్తామని కేటీఆర్ ప్రకటించారు. కోవిడ్-19 మహమ్మారి తీవ్రత నెలకొని ఉన్నా రాష్ట్ర ఐటీ రంగం 2020-21లో 46,489 కొత్త కొలువులను సృష్టించింది. దీంతో రాష్ట్రంలో ఐటీ ఉద్యోగుల సంఖ్య 6,28,615కు పెరిగింది. 2019-20తో పోల్చితే 2020-21లో ఉద్యోగాల్లో 7.99% వృద్ధి నమోదైంది. 12.98 శాతం వృద్ధితో రాష్ట్రం ఈ ఏడాది రూ. 1,45,522 కోట్ల విలువ చేసే ఐటీ/ఐటీ రంగ సేవలను ఎగుమతి చేసింది.

### తెలంగాణలో బీసీ రిజర్వేషన్లు మరో పదేళ్లు పొడిగింపు

తెలంగాణలోని వెనకబడిన తరగతుల(బీసీ)కు విద్యా ఉద్యోగ నియామకాల్లో రిజర్వేషన్లను పదేళ్లపాటు పొడిగిస్తూ తెలంగాణ ప్రభుత్వం మే 28న ఉత్తర్వులు జారీ చేసింది. జూన్ ఒకటో తేదీ నుంచి 2031 మే నెల 31వరకు ఈ ఉత్తర్వులు అమల్లో ఉంటాయని పేర్కొంది. దీంతో పాటు రాబోయే పదేళ్ల కాలంలో జరిగే ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో అయిదేళ్ల వయో పరిమితి పెంపును కొనసాగించేందుకూ ఆదేశించింది. అందుకు అనుగుణంగా అన్ని సాధారణ, సేవా, ప్రత్యేక నిబంధనలను ప్రభుత్వ శాఖలు సడలించాలని ఆదేశాలిచ్చింది. అన్ని శాఖలు ఈ ఉత్తర్వులను కచ్చితంగా అమలు చేయాలని సూచించింది. ప్రస్తుతం బీసీలకు తెలంగాణలో 29 శాతం రిజర్వేషన్లు అమలవుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రంలో తొలిసారిగా కేఎన్ అనంతరామన్ కమిషన్ సిఫార్సులను అనుసరించి 1970 సెప్టెంబరులో బీసీలకు విద్యా, ఉద్యోగ నియామకాల్లో పదేళ్ల పాటు రిజర్వేషన్లు కల్పిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఆ తర్వాత దాన్ని కొనసాగిస్తూ వస్తున్నారు. తాజాగా రిజర్వేషన్ల గడువు మే నెల 31తో ముగుస్తున్నందున బీసీ కమిషన్ కార్యదర్శి సిఫార్సుల మేరకు ప్రభుత్వం మరోసారి పొడిగింపు ఉత్తర్వులను ఇచ్చింది. ఉమ్మడి రాష్ట్ర విభజన సమయంలో తెలంగాణలో 112 బీసీ కులాలున్నాయి. 2014 ఆగస్టులో అనాథలను బీసీ (ఎ-గ్రూపు) జాబితాలో చేర్చారు. 2020 సెప్టెంబరులో సంచార జాతుల్లోని 17 కులాలనూ చేర్చడంతో ఈ సంఖ్య 130కి చేరింది.

### తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తుల సంఖ్య 42కు పెంపు



తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తుల సంఖ్య 24 నుంచి 42 కు పెంచుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి(సీజేఐ) జస్టిస్ ఎన్వీ రమణ కీలక నిర్ణయం తీసుకున్నారు. రెండేళ్లుగా పెండింగ్‌లో ఉన్న సంబంధిత ఫైలుపై ఆయన జూన్ 9న సంతకం చేశారు. న్యాయమూర్తుల సంఖ్య పెంచాలని కోరుతూ తెలంగాణ హైకోర్టు నుంచి రెండేళ్లుగా సుప్రీంకోర్టుకు అనేక విజ్ఞప్తులు అందాయి. హైకోర్టు న్యాయమూర్తుల నియామకం సుప్రీంకోర్టు కొలీజియం ద్వారా జరుగుతుంది. వివిధ రాష్ట్రాల హైకోర్టుల నుంచి వచ్చిన విజ్ఞప్తులను జస్టిస్ ఎన్.వి.రమణ పరిశీలిస్తున్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ హైకోర్టులో న్యాయమూర్తుల సంఖ్యను ఏకంగా 75 శాతం వరకు పెంచుతూ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇకపై తెలంగాణ హైకోర్టులో న్యాయమూర్తుల సంఖ్య 42కు చేరనుంది. వీరిలో 32 మంది శాశ్వత న్యాయమూర్తులు, మిగిలిన పది మంది అదనపు న్యాయమూర్తులుగా విధులు నిర్వర్తిస్తారు. తాజా పెంపుతో మొత్తం 25 హైకోర్టుల్లో జడ్జీల సంఖ్యా పరంగా తెలంగాణ 13వ స్థానానికి చేరింది. ఉమ్మడి హైకోర్టులో మొత్తం న్యాయమూర్తుల సంఖ్య 61 ఉండగా, విభజన తర్వాత అందులో 37 ఏపీకి, 24 తెలంగాణకు వచ్చాయి. ఇప్పుడు తెలంగాణ హైకోర్టులో జడ్జిల సంఖ్య 42 కానుంది.



Scanned with CamScanner
Website ➔ https://ourstudycircle.in

https://t.me/upsc_iassquad Website ➜ https://ourstudycircle.in https://t.me/upsc_iassquad

### పెండింగ్ కేసుల్లో తొమ్మిదో స్థానంలో తెలంగాణ హైకోర్టు

పెండింగ్ కేసుల్లో తెలంగాణ హైకోర్టు దేశంలో తొమ్మిదో స్థానంలో ఉంది. దేశవ్యాప్తంగా హైకోర్టుల్లో మొత్తం 58,34,618 కేసులు పెండింగ్‌లో ఉండగా అందులో తెలంగాణవి 2,46,554. ఇందులో 30 ఏళ్లకుపైబడి పెండింగ్‌లో ఉన్న వాటి సంఖ్య 1,103. సివిల్ దావాల్లో 5-10 సంవత్సరాల మధ్యవి గరిష్ఠంగా 56,517 ఉన్నాయి. క్రిమినల్ కేసుల్లో అత్యధికంగా 1-2 సంవత్సరాల మధ్యవి 10,512 ఉన్నాయి.

### టిప్పన్ నక్ష ప్రాతిపదికన రాష్ట్రంలో భూముల సర్వే



రాష్ట్రంలో భూముల సర్వేను నాటి నిజాం సర్కారు వినియోగించిన టిప్పన్ నక్ష ప్రాతిపదికన చేపడతామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. శిస్తు వసూలు కోసం ఎవరి దగ్గర ఎంత భూమి ఉందనే లెక్క తేల్చేందుకు నాటి నిజాం సర్కారు భూముల సర్వే చేపట్టింది. అప్పట్లోనే శాస్త్రీయ ప్రమాణాలకు అనుగుణంగా, గ్రామీణ ప్రజానీకానికి అర్థమయ్యే రీతిలో ఈ సర్వే సాగింది. సర్వే కోసం ఇనుప లింకులను అప్పట్లో వాడుకలో ఉన్న అణాల లెక్కన లెక్కగట్టారు. ఏక్ అణాదో అణా పేరుతో 16 అణాలకు 50 లింకులు కలిపి ఒక గొలుసు (అణాకు మూడు లింకులు2 అధికం) తయారు చేశారు. ఈ గొలుసులతో భూములను కొలిచి హద్దులు నిర్ణయించి కొలత రికార్డు నమోదు చేసి నంబర్ ఇచ్చారు. దీన్నే సర్వే నంబర్‌గా, ప్రతి సర్వే నంబర్‌లోని కొలత రికార్డును (పేపర్) టిప్పన్‌గా వ్యవహరించే వారు. ఇలా గ్రామంలోని అన్ని సర్వే నంబర్ల టిప్పన్ రికార్డుల ఆధారంగా ఒక గ్రామ పటం తయారు చేశారు. దీనికి నక్ష అని పేరు పెట్టారు. అంటే ఒక గ్రామంలోని భూ రికార్డులను సంక్షిప్తం చేసిన గ్రామ పటమే టిప్పన్ నక్ష అన్నమాట. ఈ నక్ష రికార్డులను మార్చడానికి లేదా ట్యాంపర్ చేయడానికి అవకాశం లేదు. దీని ఆధారంగానే ఇప్పుడు రాష్ట్రంలోని గ్రామీణ భూముల సర్వే జరపాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది.

### తెలంగాణ మంత్రిమండలి కీలక నిర్ణయాలు

ముఖ్యమంత్రి కేసీఆర్ అధ్యక్షతన మే 30న హైదరాబాద్‌లోని ప్రగతిభవన్‌లో జరిగిన మంత్రిమండలి సమావేశంలో పలు నిర్ణయాలు తీసుకున్నారు. మహబూబాబాద్, సంగారెడ్డి, జగిత్యాల, కొత్తగూడెం, వనపర్తి, నాగర్‌కర్నూల్, మంచిర్యాలలో కొత్త వైద్యకళాశాలల ఏర్పాటుకు మంత్రిమండలి ఆమోదం తెలిపింది. వీటికి అనుబంధంగా నర్సింగ్ కళాశాలలను నెలకొల్పేందుకు అనుమతించింది. రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో ప్రస్తుతం 9 వైద్య కళాశాలలుండగా కొత్తవాటితో ఈ సంఖ్య 16కి చేరుతుంది. కేంద్ర ప్రభుత్వ పరిధిలో బీబీనగర్ ఎయిమ్స్, సనత్‌నగర్ ఈఎస్ఐ వైద్యకళాశాలున్నాయి. ప్రైవేటు రంగంలో మరో 23 ఉన్నాయి. మొత్తంగా రాష్ట్రంలో వైద్యకళాశాలల సంఖ్య 41కి చేరనుంది.

### ఉద్యోగుల వేతన సవరణకు రాష్ట్ర కేబినెట్ ఆమోదం

ముఖ్యమంత్రి కేసీఆర్ అధ్యక్షతన జూన్ 8న ప్రగతిభవన్‌లో జరిగిన రాష్ట్ర మంత్రిమండలి సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. తెలంగాణలోని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల వేతనాల సవరణకు మంత్రిమండలి ఆమోదం తెలిపింది. వీరితో పాటు ఒప్పంద, పొరుగుసేవల ఉద్యోగులందరికీ కలిపి మొత్తం 9,21,037 మందికి 30 శాతం ఫిట్‌మెంట్ (వేతనాల పెంపు) ఇవ్వాలని 2021 మార్చిలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలకు మంత్రిమండలి జూన్ 8న ఆమోదం తెలిపింది. పెంచిన వేతనాన్ని 2021 జూన్ నెల నుంచి చెల్లించాలని నిర్ణయించింది. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొన్న ఈ నిర్ణయం వల్ల ఉద్యోగులకు రూ. 12,595 కోట్ల వరకు లబ్ధి చేకూరనున్నది. ఉద్యోగులకు నోషనల్ బెనిఫిట్‌ను 2018 జూలై 1 నుంచి, మానిటరీ బెనిఫిట్‌ను 2020 ఏప్రిల్ 1 నుంచి, క్యాష్ బెనిఫిట్‌ను 2021 ఏప్రిల్ 1 నుంచి అమలుచేయాలని క్యాబినెట్ నిర్ణయించింది. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను జారీచేయాలని అధికారులను మంత్రిమండలి ఆదేశించింది. పెన్షనర్లకు 2020 ఏప్రిల్ 1వ తేదీ నుంచి 2021 మే 31 వరకు చెల్లించాల్సిన ఎరియర్స్ (బకాయిలను) 36 వాయిదాల్లో చెల్లించాలని క్యాబినెట్ నిర్ణయించింది. కేజీబీవీ, కాంట్రాక్టు మహిళా ఉద్యోగులకు 180 రోజుల ప్రసూతి సెలవును మంజూరుచేయాలని నిర్ణయించింది. హెచ్ఆర్ఏ మీద పరిమితిని తొలగించాలని కూడా క్యాబినెట్ నిర్ణయించింది.

- హైదరాబాద్ జిల్లా మినహా పాత తొమ్మిది జిల్లాల్లో 'తెలంగాణ ప్రత్యేక ఆహారశుద్ధి మండళ్ల' ఏర్పాటుకు అనుమతించింది. ఒక్కొక్కటి కనీసం 250 ఎకరాలుండే ఈ జోన్లలో రైస్‌మిల్లులు, ఇతర ఆహారశుద్ధి పరిశ్రమల ఏర్పాటుకు సత్వరమే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించింది.
- దేశంలో ఉత్తమ వైద్యసేవలందించే ఎయిమ్స్ స్థాయిలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని వరంగల్ సెంట్రల్‌జైలు స్థలంలో నిర్మించాలని కేబినెట్ నిర్ణయించింది.

### తెలంగాణలో అమలు కాబోతున్న కేంద్ర ప్రభుత్వ పథకం ఆయుష్మాన్ భారత్

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోన్న ఆయుష్మాన్ భారత్ (ఏబీ) పథకాన్ని రాష్ట్రంలోనూ అమలు చేయడానికి మార్గం సుగమమైంది. రాష్ట్రంలో పేదలకు ప్రైవేటు వైద్యాన్ని చేరువ చేస్తున్న ఆరోగ్యశ్రీ హెల్త్‌కేర్ స్కీం, ఆయుష్మాన్ భారత్-ప్రధానమంత్రి జన ఆరోగ్య యోజన పథకాలు కలిసి ఆయుష్మాన్ భారత్-ఆరోగ్యశ్రీగా మారింది. దీంతో రాష్ట్రప్రజలకు ఆరోగ్యశ్రీ పథకంలోని చికిత్సలతో పాటు, ఆయుష్మాన్ భారత్‌లో ఉన్న చికిత్సలు కూడా అందుబాటులోకి రానున్నాయి. కేంద్రప్రభుత్వం అమలుచేస్తున్న ఆయుష్మాన్ భారత్ (ఏబీ) పథకంలో చేరాలని రాష్ట్ర ప్రభుత్వం గతంలోనే నిర్ణయించిన మేరకు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మే 18న నేషనల్ హెల్త్ అథారిటీతో అవగాహన ఒప్పందం (ఎంవోయూ) కుదుర్చుకొన్నది. దేశ జనాభాలో ఆర్థికంగా అట్టడుగున ఉన్న 40% జనాభాకు ఉచిత ఆరోగ్య బీమా సదుపాయాన్ని అందించే ఉద్దేశంతో 'ఆయుష్మాన్ భారత్'గా పేరొందిన 'ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన' (పీఎం-జేఏవై) ఆరోగ్య బీమా పథకాన్ని తీసుకొచ్చారు. నెలకు రూ.పదివేల కంటే తక్కువ సంపాదన ఉన్న వాళ్లంతా ఈ పథకానికి అర్హులు. పథకంలో భాగంగా ఒక్కో కుటుంబానికి ఏటా రూ. 5 లక్షల విలువైన వైద్య సేవలను ఉచితంగా అందిస్తారు. ఇందుకోసం ఎలాంటి ప్రీమియం చెల్లించాల్సిన అవసరం లేదు. 1,393 వ్యాధులకు దేశవ్యాప్తంగా సుమారు 20 వేలకు పైగా ప్రభుత్వ, ప్రైవేటు దవాఖానాల్లో ఈ పథకం కింద చికిత్సలు చేస్తారు. దవాఖానల్లో చేరే మూడు రోజుల కంటే ముందు (ప్రీ-హాస్పిటలైజేషన్) నుంచి దవాఖానలో చికిత్స అనంతరం 15 రోజుల వరకు (పోస్ట్-హాస్పిటలైజేషన్) అయ్యే మందులు, ఇతరత్రా ఖర్చులన్నీ ఈ పథకం పరిధిలోకే వస్తాయి. వ్యాధి నిర్ధారణ, వైద్యుడి రుసుము, గది, సర్జన్ రుసుము, ఐసీయూ, ల్యాబ్ ఛార్జీలు, భోజనం తదితర ఖర్చులు కూడా దీని పరిధిలోకి వస్తాయి.




Scanned with CamScanner
Website ➜ https://ourstudycircle.in




## రాష్ట్రవ్యాప్తంగా వైఎస్సార్-జగనన్న కాలనీల్లో 15.60 లక్షల ఇళ్ల నిర్మాణాలు ప్రారంభం

'నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు' కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్సార్-జగనన్న కాలనీల్లో మొదటి దశ ఇళ్ల నిర్మాణాలకు జూన్ 3న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయం నుంచి వర్చువల్ విధానం ద్వారా శంకుస్థాపన చేశారు. 'నవరత్నాలు- పేద లందరికీ ఇళ్లు' కార్యక్రమంలో భాగంగా 2023 జూన్ నాటికి ప్రభుత్వం రెండు దశల్లో 28,30,227 పక్కా గృహాలను రూ.50,994 కోట్లతో నిర్మించనుంది. తొలిదశలో రూ.28,084 కోట్లతో 15,60,227 పక్కా గృహాలను నిర్మించనున్నారు. తొలిదశను 2022 జూన్ నాటికి పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. రెండో దశలో 12.70 లక్షల ఇళ్లను రూ.22,860 కోట్ల వ్యయంతో నిర్మిస్తారు. దీని గడువు 2023 జూన్‌గా నిర్దేశించుకుంది. ఈ రెండు దశల్లో కలిపి 30 లక్షల మందికి లబ్ధి చేకూరబోతుంది. మూడు విభాగాలుగా గృహ నిర్మాణ పథకం అమలు చేస్తున్న ప్రభుత్వం.. ఆయా ఐచ్ఛికాల ఎంపికను లబ్ధిదారులకే వదిలేసింది. వారు ఎంచుకున్న ప్రకారం తొలిదశలో 8,905 లేఅవుట్లలో 11.26 లక్షల ఇళ్లను 'వైఎస్సార్ జగనన్న కాలనీలు' పేరిట నిర్మిస్తుంది. సొంతగా కట్టుకునే స్తోమత లేనివారికి ప్రభుత్వమే ఇళ్లు నిర్మించి ఇస్తుంది. సొంత స్థలాలు ఉండి, ఇళ్లు కట్టుకునే లబ్ధిదారులకు నిర్మాణ సామగ్రి కొనుగోలు, కూలీల ఖర్చు కింద ప్రభుత్వం తన వాటా భరిస్తుంది. ఇలాంటి వారు మరో 4.33 లక్షల మంది ఉన్నారు. జగనన్న కాలనీల్లో ఒకే రకమైన నమూనాతో ప్రతి ఇంటిని 340 చదరపు అడుగుల పరిధిలో నిర్మించనుంది. ప్రతి ఇంటికి రెండు ఫ్యాన్లు, రెండు ట్యూబ్‌లైట్లు, నాలుగు బల్బులు, ఒక సింటెక్స్ ట్యాంకును అందించనుంది.




### రెండో విడత 'జగనన్న తోడు' కార్యక్రమం ప్రారంభం



రాష్ట్రంలోని చిరు వ్యాపారులు, సాంప్రదాయ వృత్తి కళాకారులకు జగనన్న తోడు పథకంలో రెండో విడత కింద రూ.370 కోట్ల ఆర్థిక సహాయాన్ని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విడుదల చేశారు. తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో జూన్ 8న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కంప్యూటర్ బటన్ నొక్కి 'జగనన్న తోడు' పథకం రెండో విడత కింద 3.70 లక్షల మంది చిరు వ్యాపారుల బ్యాంకు ఖాతాల్లో రూ.10 వేల చొప్పున రూ.370 కోట్ల వడ్డీ లేని రుణాలను జమ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులను ఉద్దేశించి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖ్యమంత్రి మాట్లాడారు. 3.70 లక్షల మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున స్త్రీ నిధి, ఆప్కాబ్, ఇతర బ్యాంకుల నుంచి వడ్డీలేని ఆర్థిక సాయం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. రెండో విడతతో కలిపి (తొలి విడతలో 5.35 లక్షల మందికి రూ.535 కోట్లు) ఈ పథకం కింద 9.05 లక్షల మంది చిరు వ్యాపారులకు వడ్డీ లేని రుణం కింద రూ.905 కోట్లు అందించామని తెలిపారు. తిరిగి రుణాలను వడ్డీతో సహా సకాలంలో బ్యాంకులకు చెల్లిస్తే, ఆ వడ్డీని లబ్ధిదారుల ఖాతాల్లో ప్రభుత్వమే నేరుగా జమ చేస్తుందని వెల్లడించారు. ఆరు నెలలకోసారి జగనన్న తోడు పథకంలో చిరు వ్యాపారులకు సున్నా వడ్డీకి రుణాలు అందిస్తామని, ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించారు. చిరు వ్యాపారులు, సంప్రదాయ వృత్తిదారులకు రూ.పది వేల వరకు వడ్డీలేని రుణం అందించేందుకు ఉద్దేశించిన 'జగనన్న తోడు' పథకాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలు చేస్తోంది. గతేడాది(2020) నవంబర్ 25న ఈ పథకానికి శ్రీకారం చుట్టిన సీఎం ఆ రోజు రాష్ట్రవ్యాప్తంగా 5.35 లక్షల మంది లబ్ధిదారులకు సున్నా వడ్డీకే రూ.10 వేల చొప్పున రుణాలను అందించిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం అందించిన 3.70 లక్షల మందిని కూడా కలిపితే మొత్తం 9.05 లక్షల మంది లబ్ధిదారులకు రూ.905 కోట్లను ఇచ్చారు.

### 'ఆంధ్రప్రదేశ్‌లో 14 వైద్య కళాశాలల నిర్మాణానికి సీఎం జగన్ శంకుస్థాపన



ఆంధ్రప్రదేశ్‌లో కొత్తగా 14 వైద్య కళాశాలల నిర్మాణానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మే 31న శంకుస్థాపన చేశారు. తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి వర్చువల్ విధానం ద్వారా పిడుగురాళ్ల, మచిలీపట్నం, విజయనగరం, అనకాపల్లి, రాజమండ్రి, అమలాపురం, పాలకొల్లు, ఏలూరు, బాపట్ల, మార్కాపురం, మదనపల్లె, పెనుకొండ, నంద్యాల, ఆదోనిలో ఏర్పాటు చేయనున్న కాలేజీలకు సీఎం శంకుస్థాపన చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 16 మెడికల్ కాలేజీలు, వాటికి అనుబంధంగా నర్సింగ్ కళాశాలలను రూ.8,000 కోట్ల వ్యయంతో నెలకొల్పాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే. వీటిలో ఇప్పటికే పాడేరు, పులివెందుల వైద్య కళాశాలల పనులు ప్రారంభం కాగా తాజాగా విజయనగరం, అనకాపల్లి, అమలాపురం, రాజమండ్రి, పాలకొల్లు, ఏలూరు, మచిలీపట్నం, బాపట్ల, పిడుగురాళ్ల, మార్కాపురం, మదనపల్లె, పెనుకొండ, నంద్యాల, ఆదోనిలో ఏర్పాటయ్యే 14 మెడికల్ కాలేజీలు, నర్సింగ్ కాలేజీల శిలాఫలకాలను ముఖ్యమంత్రి తన క్యాంపు కార్యాలయం నుంచి వర్చువల్ విధానంలో ఆవిష్కరించారు.



Scanned with CamScanner
Website ➔ https://ourstudycircle.in

### దేశంలోనే తొలి ఇండస్ట్రియల్-4 సీవోఈ ఏపీలో ఏర్పాటు

నాలుగో పారిశ్రామిక విప్లవంలో భాగంగా కొత్త టెక్నాలజీని అభివృద్ధి చేసేందుకు దేశంలోనే తొలి ఇండస్ట్రియల్-4 సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (సీవోఈ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏర్పాటవుతోంది. అత్యున్నత సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఉత్పత్తులు పెంచడానికి ఇది ఉపయోగపడనుంది. విశాఖపట్నం రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ (ఆర్ఐఎన్ఎల్)లో ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ పార్క్ ఆఫ్ ఇండియా (ఎస్‌టీపీఐ). ఈ సీవోఈని ఏర్పాటు చేస్తోంది. ఎస్‌టీపీఐ ఏర్పాటు చేసి 30 ఏళ్లు పూర్తయిన సందర్భంగా దేశవ్యాప్తంగా వివిధ టెక్నాలజీలను అభివృద్ధి చేయడానికి 12 సీవోఈలను ఏర్పాటు చేస్తున్నట్లు జూన్ 13న ఎస్‌టీపీఐ డైరెక్టర్ ఓంకార్ రాయ్ తెలిపారు. ఇందులో భాగంగా అత్యంత కీలకమైన ఇండస్ట్రీస్-4 సీవోఈ విశాఖపట్నంలో ఏర్పాటవుతోంది.

### బీసీలకు మరో పదేళ్లు రిజర్వేషన్లు


వెనకబడిన కులాల(బీసీ)కు రిజర్వేషన్లను మరో పదేళ్లు పొడిగిస్తూ ప్రభుత్వం మే 19న ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఆ వర్గాలకు విద్యాసంస్థలు, ఉద్యోగ నియామకాలు, వయసు సడలింపు విషయంలో ప్రస్తుతం అమలులో ఉన్న నిబంధనలు మరో పదేళ్లు వర్తిస్తాయని పేర్కొంది. బీసీల్లోని ఎ,బి,సి,డి,ఈ కేటగిరీలకు ప్రస్తుతం వర్తింప చేస్తున్న రిజర్వేషన్ల గడువు మే నెలాఖరుతో ముగుస్తుంది. సామాజికంగా ఇతర వర్గాలతో సమానంగా బీసీలు అభివృద్ధి చెందాలంటే రిజర్వేషన్లను మరో పదేళ్లు కొనసాగించాలని రాష్ట్ర వెనకబడిన తరగతుల కమిషన్ ప్రభుత్వానికి నివేదిక అందించింది. ఈ మేరకు రిజర్వేషన్లను 2031 మే వరకు పొడిగించినట్లు ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది.

### మూడో ఏడాది 'వైఎస్సార్ మత్స్యకార భరోసా' పథకం నిధుల విడుదల




సముద్రంలో చేపలవేట నిషేధ సమయంలో జీవనోపాధి కోల్పోయే మత్స్యకార కుటుంబాలకు ఆర్థికంగా చేయూతనిచ్చే 'వైఎస్సార్ మత్స్యకార భరోసా' పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం వరుసగా మూడో ఏడాది కూడా అమలుచేసింది. 'వైఎస్సార్ మత్స్యకార భరోసా' పథకం కింద వరుసగా మూడో ఏడాది 1,19,875 మత్స్యకార కుటుంబాలకు మే 18న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయం నుంచి కంప్యూటర్‌లో బటన్ నొక్కి రూ.10 వేల చొప్పున రూ.119.88 కోట్లను వారి ఖాతాల్లో జమ చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఆక్వా రైతులతో పాటు ఏ ఒక్క మత్స్యకారుడు నష్టపోకూడదనే ఉద్దేశంతో రాష్ట్ర వ్యాప్తంగా 100కు పైగా ఆక్వా హబ్‌ల నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. ఒక్కో హబ్ కింద 120 రిటైల్ షాప్‌ల చొప్పున మొత్తం 12 వేల షాప్‌లు వస్తాయని, రెండేళ్లలో వీటిని అందుబాటులోకి తెచ్చేందుకు కార్యాచరణ అమలు చేస్తున్నామని వెల్లడించారు. చేపల వేటను నిషేధించిన సమయంలో జీవనోపాధి కోల్పోయిన ఒక్కో మత్స్యకార కుటుంబానికి ఏటా రూ.10 వేల ఆర్థిక సహాయం అందించే లక్ష్యంతో ప్రభుత్వం 'వైఎస్సార్ మత్స్యకార భరోసా' పథకాన్ని అమలు చేస్తోంది. ఇందులో భాగంగా 2019లో 1,02,478 కుటుంబాలకు రూ.102.48 కోట్లు లబ్ధి చేకూర్చగా, 2020లో 1,09,231 కుటుంబాలకు రూ.109.23 కోట్ల మేర సాయమందించారు.

### చీని, నిమ్మ సంవత్సరంగా 2021-22




రాష్ట్రంలో నిమ్మ, బత్తాయి సాగు, ఎగుమతులను ప్రోత్సహించే సంకల్పంతో 2021-22 సంవత్సరాన్ని చీని, నిమ్మ సంవత్సరంగా ప్రకటిస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కురసాల కన్నబాబు జూన్ 8న తెలిపారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో డిమాండ్ ఉన్న ఆంధ్రా బత్తాయితోపాటు నిమ్మ సాగు ఎగుమతులను ప్రోత్సహించే లక్ష్యంతో ఈ ఏడాదిని చీని, నిమ్మ నామ సంవత్సరంగా ప్రకటించామన్నారు. రాష్ట్రంలో నిమ్మ, బత్తాయి (చీని) సాగును ప్రోత్సహించడం ద్వారా రైతులకు రెట్టింపు ఆదాయం, గ్రామాల్లో ఉపాధి, వారి జీవనప్రమాణ స్థాయిని పెంపొందించేలా పరిశోధనలు చేయాల్సిన అవసరం ఉందన్నారు.

### వైఎస్సార్ వాహనమిత్ర పథకం మూడో విడత ఆర్థిక సాయం విడుదల



'వైఎస్సార్ వాహనమిత్ర పథకం' కింద 2.48 లక్షల మంది ఆటో, ట్యాక్సీ, మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్ల ఖాతాల్లో రూ.10 వేల చొప్పున మొత్తం రూ.248.47 కోట్లను ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జూన్ 15న తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో బటన్ నొక్కి జమ చేశారు. గత ఏడాది లబ్ధి పొందిన వారితోపాటు, ఏడాదిలో కొత్తగా ఆటో, ట్యాక్సీ, మ్యాక్సీ క్యాబ్ కొన్న, యాజమాన్య హక్కులు పొందిన 42,932 మందికి ఈసారి అదనంగా సాయం అందింది. ఆటోలు, క్యాబ్‌లు, కార్లు నడుపుకొని జీవించే పేద వర్గాలకు

### రూ.2.83 లక్షల కోట్ల రుణ ప్రణాళిక ఆవిష్కరణ



2021-22 ఆర్థిక సంవత్సరంలో వివిధ రంగాలకు రూ.2.83 లక్షల కోట్ల రుణ పరపతి కల్పించాలని రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమితి (ఎస్ఎల్‌బీసీ) ప్రణాళిక రూపొందించింది. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జూన్ 14న ఈ ప్రణాళికను ఆవిష్కరించారు.

- ఖరీఫ్, రబీ పంట కాలాల్లో రూ.1.10 లక్షల కోట్లను పంట రుణాలుగా ఇవ్వాలని ఎస్ఎల్‌బీసీ నిర్ణయించింది. ఇందులో కౌలు రైతులకు రూ.4,100 కోట్లను కేటాయించారు. మొత్తంగా వ్యవసాయ రంగానికి ఇచ్చే రుణాల మొత్తం గతేడాది కంటే 15% పెంచి రూ.1,48,500 కోట్లు అందించనున్నారు. వ్యవసాయ, అనుబంధ కార్యకలాపాలకు రూ.31,041 కోట్ల రుణాలు ఇవ్వాలని నిర్ణయించారు. ఇది గతేడాది కంటే (రూ.2.52 లక్షల కోట్లు) 13% అధికంగా ఉంది.
- ప్రాధాన్య రంగానికి 14%, ప్రాధాన్యేతర రంగానికి 9% పెంపు కనిపిస్తోంది.
- సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు (ఎంఎస్ఎంఈలు) గతేడాది కంటే 12% పెంచి.. రూ.44,500 కోట్లను రుణాలుగా ఇవ్వనున్నారు.



Scanned with CamScanner

https://t.me/upsc_iassquad Website → https://ourstudycircle.in https://t.me/upsc_iassquad

ఆర్థిక భద్రత కల్పించేందుకు ఏటా రూ.10 వేలు చొప్పున అందించే 'వైఎస్సార్ వాహనమిత్ర' పథకాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 2019 అక్టోబర్ 4న ప్రారంభించారు.

### జాతీయ రహదారుల పనులకు రూ.14,630 కోట్లు




రాష్ట్రంలో 2021-22 ఆర్థిక సంవత్సరంలో రహదారి రవాణా, జాతీయ రహదారుల శాఖ (మోర్త్), భారత జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ(ఎన్‌హెచ్ఏఐ) పరిధిలో వివిధ రహదారుల నిర్మాణం, విస్తరణ తదితరాలకు కలిపి రూ.14,630 కోట్లతో వార్షిక ప్రణాళికకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ వివరాలను కేంద్ర హోంశాఖ సహాయమంత్రి కిషన్‌రెడ్డి మే 31న హైదరాబాద్‌లో విడుదల చేశారు. మోర్త్ పరిధిలో 34 పనుల కింద 609 కి.మీ.మేర విస్తరణ, వంతెనల నిర్మాణానికి రూ.6,421 కోట్లు, ఎన్‌హెచ్ఏఐ పరిధిలో 3 రహదారులను 263 కి.మీ.మేర ఏడు ప్యాకేజీల్లో చేపట్టేందుకు రూ.8,209 కోట్లు మంజూరు చేశారు. ఎన్‌హెచ్ఏఐ కింద బెంగళూరు-చెన్నై ఎక్స్‌ప్రెస్‌వేలో భాగంగా కర్ణాటకలోని బేతమంగళ నుంచి చిత్తూరు జిల్లాలోని బైరెడ్డిపల్లి-బంగారుపాళ్యం-గుడిపాల వరకు మూడు ప్యాకేజీల్లో 85 కి.మీ.మేర నాలుగు వరుసల గ్రీన్‌ఫీల్డ్ రహదారికి రూ.4,129.57 కోట్లు మంజూరు చేశారు. ఖమ్మం-దేవరపల్లి మధ్య 4 వరుసల రహదారిలో 56 కి.మీ.మేర నిర్మాణానికి రూ.1,279.36 కోట్లు కేటాయించారు. కడప నుంచి రేణిగుంట వరకు రెండు ప్యాకేజీల్లో 120.85 కి.మీ.మేర నాలుగు వరుసల రహదారికి రూ.2,800 కోట్లు మంజూరు చేశారు.

### మూడు కులాలకు కార్పొరేషన్ల ఏర్పాటు

రాష్ట్రంలో మూడు కులాలకు ప్రత్యేక కార్పొరేషన్లు ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం మే 21న వేర్వేరు ఉత్తర్వులను జారీ చేసింది. ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంక్షేమ అభివృద్ధి సంస్థ, ఆంధ్రప్రదేశ్ కమ్మ సంక్షేమ అభివృద్ధి సంస్థ, ఆంధ్రప్రదేశ్ క్షత్రియ సంక్షేమ అభివృద్ధి సంస్థలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ కులాలు ఓసీ వర్గాల్లో ఉన్నా ఎక్కువ మంది వ్యవసాయంపై ఆధారపడ్డారు. ప్రతికూల వాతావరణ పరిస్థితులతో వ్యవసాయం గిట్టుబాటు కాక ఆర్థిక ఇబ్బందులతో పేదరికాన్ని అనుభవిస్తున్నారు. పిల్లల చదువు కోసం వ్యవసాయ భూముల విక్రయం, తనఖా పెట్టే పరిస్థితుల్లో ఆయా వర్గాల్లో ఎక్కువ మంది ఉన్నారు. అలాంటి వారికి కార్పొరేషన్ల ద్వారా ఆర్థికంగా సాయం అందించనున్నట్లు ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది.

### విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఏపీ అసెంబ్లీ తీర్మానం



విశాఖ ఉక్కును ప్రైవేటీకరించాలన్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో మే 20న ప్రవేశపెట్టిన తీర్మానాన్ని సభ ఏకగ్రీవంగా ఆమోదించింది. తీర్మాన ప్రతిలో ప్రస్తావించిన అంశాలివి. కర్మాగారాన్ని ప్రైవేటీకరించే దిశగా రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్(ఆర్ఐఎన్ఎల్)లో కేంద్ర ప్రభుత్వానికి ఉన్న వాటా మొత్తాన్ని పూర్తిగా ఉపసంహరించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. దీనిపై కార్మిక సంఘాలు, ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వచ్చింది. కేంద్ర ప్రభుత్వం నిర్ణయంపై సీఎం జగన్ ఫిబ్రవరి 6న ప్రధానికి లేఖ రాశారు. పెట్టుబడుల ఉపసంహరణ నిర్ణయాన్ని మార్చుకోవాలని కోరుతూ, ఆర్ఐఎన్ఎల్‌ను లాభాల బాటలోకి తీసుకురావటానికి ప్రత్యామ్నాయ సూచనలు చేశారు. ఇదే విషయాన్ని ఫిబ్రవరి 17న కార్మిక సంఘాలతో జరిగిన సమావేశంలో సీఎం వెల్లడించారు. ఈ అంశంపై మంత్రిమండలి సైతం చర్చించి, ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ తీర్మానాన్ని సభలో ప్రవేశపెట్టాలని నిర్ణయించింది. ప్రస్తుతం విశాఖ ఉక్కుకు అవసరమైన ముడి ఇనుమును ఎన్ఎండీసీ నుంచి మార్కెట్ ధరకు కొనుగోలు చేస్తోంది. దీనివల్ల ఒక టన్నుకు రూ.5,260 చొప్పున(సొంత గనుల ద్వారా వచ్చే ధరతో పోలిస్తే) ఎక్కువ మొత్తాన్ని చెల్లించాల్సి వస్తోంది. ఇతర ఉక్కు పరిశ్రమలకు సొంత గనులున్నాయి. ఉత్పత్తికి అవసరమైన ముడి ఇనుములో 60 శాతాన్ని సొంత గనుల నుంచి తీసుకుని, మిగిలిన 40% మాత్రమే ఎన్ఎండీసీ నుంచి కొనుగోలు చేస్తున్నాయి. ముడి ఖనిజాన్ని అధిక ధరకు కొనుగోలు చేయటంతో విశాఖ ఉక్కుపై ఏటా రూ.3,472 కోట్ల అదనపు భారం పడుతోంది.

### అదానీ సెజ్‌లో గంగవరం పోర్టు విలీనం

విశాఖపట్నం గంగవరం పోర్టు లిమిటెడ్‌ను(జీపీఎల్) అదానీ పోర్ట్స్ స్పెషల్ ఎకనమిక్ జోన్ లిమిటెడ్ (ఏపీసెజ్)లో విలీనం చేయటానికి అనుమతిస్తూ ప్రభుత్వం మే 25న ఉత్తర్వులు జారీ చేసింది. గత రాయితీ ఒప్పందంలోని నిబంధనలకు ఇబ్బంది లేకుండా ప్రత్యేక వాహక కంపెనీ(ఎస్‌పీసీ) ఏర్పాటు చేయాలని పేర్కొంది. డీవీఎస్ రాజు కన్సార్టియం పోర్టును అభివృద్ధి చేసింది. ఇందులో డీవీఎస్ రాజుకు 58.10 శాతం, విండీ లేక్‌సైడ్ ఇన్వెస్ట్‌మెంట్ లిమిటెడ్‌కు 31.5 శాతం, రాష్ట్ర ప్రభుత్వానికి 10.4 శాతం వాటాలు ఉన్నాయి.

### పశ్చిమగోదావరి జిల్లాలో ఏపీ-అమూల్ పాల సేకరణ ప్రారంభం

ఏపీ అమూల్ పాల వెల్లువ ప్రాజెక్టులో భాగంగా పశ్చిమగోదావరి జిల్లాలోని 153 గ్రామాల్లో ఏపీ-అమూల్ పాల సేకరణ కార్యక్రమాన్ని జూన్ 4న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించారు. అమూల్ సంస్థ ఇప్పటికే చిత్తూరు, వైఎస్సార్ కడప, ప్రకాశం, గుంటూరు జిల్లాల్లో పాలు సేకరిస్తోంది. పాల నాణ్యత, వెన్న శాతం ఆధారంగా లీటర్‌కు రూ.5 నుంచి రూ.7 వరకు పాడి రైతులకు అదనపు ఆదాయం లభిస్తోంది.

### సంక్షిప్త సమాచారం

- 2021 జులై 8 నుంచి 100 రోజుల పాటు గ్రామాల్లో నిర్వహించే జగనన్న స్వచ్ఛ సంకల్పం కార్యక్రమానికి 15వ ఆర్థిక సంఘం రూ.1,312.40 కోట్ల నిధులను కేటాయించింది.
- వైఎస్సార్ ఉచిత పంటల బీమా పథకం కింద ఖరీఫ్-2020 సీజన్‌కు సంబంధించి అర్హులైన 15.15 లక్షల మంది రైతుల ఖాతాల్లో రాష్ట్ర ప్రభుత్వం రూ.1,820.23 కోట్ల పరిహారం విడుదల చేసింది.
- కర్నూలు జిల్లా ఓర్వకల్లు పరిధిలో ఉన్న విమానాశ్రయానికి ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విమానాశ్రయంగా నామకరణం చేస్తూ ప్రభుత్వం అధికారిక ఆమోదం తెలిపింది.
- దక్షిణ కొరియా ఆటోమొబైల్ దిగ్గజం కియా తాజాగా తమ భారత విభాగం పేరును అధికారికంగా మార్చింది. కియా మోటార్స్ పేరును.. కియా ఇండియాగా మార్చినట్లు మే 25న వెల్లడించింది.


www.ourstudycircle.in/upscpdf



Scanned with CamScanner
Website → https://ourstudycircle.in

# ఇతర రాష్ట్రాల సమాచారం

## జమ్మూలో శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన



జమ్మూ సమీపంలోని మజీన్ గ్రామంలో శ్రీవేంకటేశ్వర స్వామివారి ఆలయ నిర్మాణానికి జూన్ 13న శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, ఈవో కె.ఎస్.జవహర్ రెడ్డి యాగశాలలోని కలశ జలాలను శంకుస్థాపన ప్రాంతానికి తీసుకువచ్చి శిలను అభిషేకించారు. అనంతరం అర్చకులు అక్కడ శిలాన్యాస పూజ చేశారు. జమ్మూ-కశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ (ఎల్జీ) మనోజ్ సిన్హా, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి కిషన్‌రెడ్డి, కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ భూమి పూజలో పాల్గొన్నారు. అనంతరం ఆలయ నిర్మాణానికి సంబంధించిన శిలా ఫలకాన్ని ఆవిష్కరించారు. రూ.33.22 కోట్లతో నిర్మిస్తున్న ఈ ఆలయాన్ని 18 నెలల్లో పూర్తి చేస్తామని టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి తెలిపారు.

### మహారాష్ట్రలో 'కరోనా ఫ్రీ విలేజ్' పోటీ

పల్లెలకూ ఎగబాకుతున్న కరోనా వైరస్‌ను కట్టడి చేసేందుకు మహారాష్ట్ర ప్రభుత్వం సరికొత్త ప్రోత్సాహకాన్ని జూన్ 2న ప్రకటించింది. మహమ్మారిని తరిమికొట్టడంలో విజయం సాధించే గ్రామాలకు రూ.50లక్షల పారితోషికాన్ని అందజేస్తా రు. కొవిడ్ నియంత్రణలో సమర్థంగా వ్యవహరించిన గ్రామాలను ముఖ్యమంత్రి ఉద్ధవ్ ఠాక్రే ఇటీవల ప్రశంసించారు. మిగిలిన అన్ని గ్రామాలను కూడా ఈ దిశగా నడిపించేందుకు 'కరోనా ఫ్రీ విలేజ్' పేరుతో పోటీని నిర్వహిస్తున్నారు. ప్రతి రెవిన్యూ డివిజన్ నుంచి అత్యుత్తమ కట్టడి చర్యలు తీసుకున్న మూడు గ్రామాలను ఎంపిక చేసి ప్రథమ స్థానంలో నిలిచిన గ్రామానికి రూ.50లక్షలు, ద్వితీయ స్థానం పొందిన గ్రామానికి రూ.25లక్షలు, తృతీయ స్థానంలో నిలిచి గ్రామానికి రూ.15 లక్షల నగదు అందజేస్తారు.

### నారదా స్టింగ్ ఆపరేషన్ కేసులో ఇద్దరు పశ్చిమ బెంగాల్ మంత్రుల అరెస్టు

నారదా స్టింగ్ ఆపరేషన్ కేసులో తృణమూల్ కాంగ్రెస్(టీఎంసీ) నేతృత్వంలోని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వంలో మంత్రులుగా ఉన్న ఫిర్హాద్ హకీమ్, సుబ్రతా ముఖర్జీలను సీబీఐ అధికారులు 2021 మే 17న అరెస్టుచేశారు. మరో టీఎంసీ ఎమ్మెల్యే మదన్ మిత్రా, రాష్ట్ర మాజీ మంత్రి సోవన్ ఛటర్జీలనూ అదుపులోకి తీసుకున్నారు. దీంతో రాష్ట్రంలో రాజకీయ దుమారం చెలరేగింది. తీవ్ర ఉద్రిక్తతలకు దారి తీసింది. అరెస్టుల విషయం తెల్సుకున్న టీఎంసీ చీఫ్, ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వెంటనే కోల్‌కతాలో సీబీఐ కార్యాలయం ఉన్న 'నిజాం ప్యాలెస్' భవంతికి వచ్చి ధర్నా చేపట్టారు. అరెస్టులపై తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. సీఎంగా ప్రమాణం చేసిన రెండు రోజులకే.. మంత్రులపై విచారణకు గవర్నర్ అనుమతినివ్వడం వివాదానికి బీజం వేసింది. సీబీఐ అధికారులు కోల్‌కతాలోని ఇద్దరు మంత్రులు, ఒక ఎమ్మెల్యే, మరో మాజీ మంత్రి ఇళ్లకు వెళ్లి వారిని అరెస్టు చేశారు. సీబీఐ ప్రత్యేక కోర్టు ఆ నలుగురికీ బెయిల్ మంజూరు చేసింది. దీనిపై సీబీఐ వెంటనే హైకోర్టును ఆశ్రయించడంతో ఆ న్యాయస్థానం బెయిల్‌ను రద్దు చేస్తూ స్టే ఇచ్చింది. వీరిపై దర్యాప్తునకు అనుమతి ఇస్తూ మే 7న గవర్నర్ జగదీప్ ధన్‌ఖడ్ ఉత్తర్వులు జారీచేశారు.

### జార్ఖండ్ రాష్ట్రంలో అత్యధిక కరోనా టీకాలు వృథా

దేశవ్యాప్తంగా జార్ఖండ్ రాష్ట్రంలో అత్యధికంగా కోవిడ్ వ్యాక్సిన్ డోస్‌లు వృథా అయినట్లు వెల్లడైంది. కోవిడ్ టీకా డోస్‌లను సమర్థవంతంగా వినియోగిస్తున్న రాష్ట్రాల జాబితాలో పశ్చిమబెంగాల్ అగ్రస్థానంలో నిలిచింది. టీకా డోస్‌ల సరఫరా, పంపిణీ సమయాల్లో కొన్ని డోస్‌లు ధ్వంసమవడం తదితరాల కారణాలతో వృథా అవుతాయి. వ్యాక్సినేషన్ ప్రక్రియను సమర్థవంతంగా అమలుచేయడంతో పశ్చిమ బెంగాల్ రాష్ట్రం 2021, మే నెలలో ఏకంగా 1.61 లక్షల డోస్‌లనుఆదాచేయగలిగింది. కేరళ కూడా 1.10 లక్షల కోవిడ్ టీకాలను ఆదాచేసింది. 2021, మే నెలలో మొత్తంగా కేంద్రప్రభుత్వం 7.9 కోట్ల డోస్‌లను రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు సరఫరా చేసింది. మేలో వ్యాక్సినేషన్ పూర్తయ్యాక ప్రస్తుతం రాష్ట్రాల వద్ద 2.1 కోట్ల డోస్‌లు అందుబాటులో ఉన్నాయి.

### పిల్లల కోసం ముఖ్యమంత్రి కరోనా బాల్ కళ్యాణ్ యోజన

కరోనా మహమ్మారి వల్ల తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలను ఆదుకునేందుకు రాజస్థాన్ ప్రభుత్వం ఒక ప్రత్యేక పథకాన్ని జూన్ 12న ప్రకటించింది. ముఖ్యమంత్రి కరోనా బాల్ కళ్యాణ్ యోజనను వెల్లడించింది. దీని కింద బాధిత పిల్లలకు తొలుత ఏక మొత్తంగా రూ. లక్షతోపాటు 18 ఏండ్లు వచ్చే వరకు ప్రతి నెలా రూ.2,500 చెల్లిస్తారు. అలాగే 18 ఏండ్లు నిండిన తర్వాత వారు తమ కాళ్లపై నిలబడేందుకు రూ .5 లక్షలు కూడా ఇస్తామని రాజస్థాన్ రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది. ఈ పథకానికి సంబంధించిన ఉత్తర్వులను జూన్ 12న జారీ చేసింది.

### నవీ ముంబయి విమానాశ్రయానికి బాల్ ఠాక్రే పేరు

నవీ ముంబయి సమీపంలో నిర్మిస్తున్న అంతర్జాతీయ విమానాశ్రయానికి శివసేన వ్యవస్థాపకుడు, దివంగత బాల్ ఠాక్రే పేరు పెట్టడానికి ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు రాష్ట్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఏక్‌నాథ్ శిందే జూన్ 10న ప్రకటన చేశారు. ఈ విమానాశ్రయ సేవలు అందుబాటులోకి వస్తే ముంబయి అంతర్జాతీయ విమానాశ్రయంపై ఒత్తిడి తగ్గుతుంది.

www.ourstudycircle.in/upscpdf/



Scanned with CamScanner
Website ➔ https://ourstudycircle.in

https://t.me/upsc_iassquad Website ➜ https://ourstudycircle.in https://t.me/upsc_iassquad




## 2020-21లో భారత్‌లో అత్యధికంగా ఎఫ్‌డీఐలు పెట్టిన దేశంగా సింగపూర్



2020-21 ఆర్థిక సంవత్సరంలో భారత్‌లో అత్యధికంగా విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల (ఎఫ్‌డీఐ)లను పెట్టిన దేశంగా సింగపూర్ నిలిచింది. పరిశ్రమ, అంతర్గత వాణిజ్య ప్రోత్సాహ విభాగం (డీపీఐఐటీ) మే 28న విడుదల చేసిన గణాంకాల ప్రకారం 2020-21లో సింగపూర్ నుంచి 17.41 బిలియన్ డాలర్ల మేర ఎఫ్‌డీఐలు వచ్చాయి. సింగపూర్ తర్వాతి స్థానాల్లో వరుసగా అమెరికా, మారిషస్ ఉన్నాయి. అమెరికా నుంచి 13.82 బిలియన్ డాలర్లు, మారిషస్ నుంచి 5.64 బిలియన్ డాలర్ల ఎఫ్‌డీఐలు దేశంలోకి వచ్చాయి. మరోవైపు, భారత్‌లో అత్యధికంగా ఎఫ్‌డీఐలు పెట్టిన దేశాల జాబితాలో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (4.2 బిలియన్ డాలర్లు), కేమ్యాన్ ఐలాండ్ (2.8 బిలియన్ డాలర్లు), నెదర్లాండ్స్ (2.79 బిలియన్ డాలర్లు), బ్రిటన్ (2.04 బిలియన్ డాలర్లు), జపాన్ (1.95 బిలియన్ డాలర్లు), జర్మనీ (665 మిలియన్ డాలర్లు), సైప్రస్ (386 మిలియన్ డాలర్లు) ఉన్నాయి. భారత ప్రభుత్వం విధానపరమైన సంస్కరణలు, వ్యాపారాలకు అనువైన పరిస్థితులను కల్పించేందుకు తీసుకున్న ఇతరత్రా చర్యల ఊతంతో 2020-21లో మొత్తం మీద 59.64 బిలియన్ డాలర్ల ఎఫ్‌డీఐలు వచ్చాయి. ఇవి అంతక్రితం ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 19 శాతం అధికం. కంప్యూటర్ సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్ రంగం అత్యధికంగా 26.14 బిలియన్ డాలర్లు, నిర్మాణం.. మౌలిక సదుపాయాల రంగం 7.87 బిలియన్ డాలర్లు, సర్వీసుల రంగం 5 బిలియన్ డాలర్ల పెట్టుబడులను ఆకర్షించాయి.

### దేశ ఫారెక్స్ నిల్వల చరిత్రాత్మక రికార్డు



భారత్ విదేశీ మారక ద్రవ్య నిల్వలు జూన్ 4వ తేదీతో ముగిసిన వారంలో 600 బిలియన్ డాలర్లను దాటాయి. దేశ ఫారెక్స్ నిల్వలు ఈ స్థాయికి చేరడం ఇదే తొలిసారి. మే 28వ తేదీతో ముగిసిన వారంతో పోల్చిచూస్తే నిల్వలు 6.842 బిలియన్ డాలర్లు పెరిగి 605.008 డాలర్లకు చేరినట్లు ఆర్‌బీఐ జూన్ 11న విడుదల చేసిన గణాంకాలు తెలిపాయి. 2020 జూన్ 5తో ముగిసిన వారంలో మొట్టమొదటిసారి భారత్ ఫారెక్స్ నిల్వలు అర ట్రిలియన్ మార్క్ దాటి 501.70 బిలియన్ డాలర్లకు చేరాయి. ప్రస్తుత నిల్వలు భారత్ 20 నెలల దిగుమతులకు దాదాపు సరిపోతాయన్నది అంచనా. అంతర్జాతీయంగా భారత్ ఎకానమీకి వచ్చే కష్టనష్టాలను, ఒడిదుడుకులను ఎదుర్కొనడానికి ప్రస్తుత స్థాయి నిల్వలు దోహదపడతాయి. ఫారెక్స్‌లో భాగమైన పసిడి నిల్వల విలువ 37.604 బిలియన్ డాలర్లకు పెరిగింది.

### దేశంలోకి అత్యధిక ఎఫ్‌డీఐలను ఆకర్షించిన రాష్ట్రంగా గుజరాత్

2020-21 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి దేశంలోకి అత్యధిక విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల(ఎఫ్‌డీఐ)ను ఆకర్షించిన రాష్ట్రాల్లో గుజరాత్ తొలి స్థానంలో నిలిచింది. ప్రభుత్వం మే 28 తెలిపిన గణాంకాల ప్రకారం... దేశంలోకి వచ్చిన మొత్తం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల్లో 37 శాతం దక్కించుకుని గుజరాత్ అగ్రస్థానంలో ఉండగా, మహారాష్ట్ర 27 శాతంతో, కర్ణాటక 13 శాతంతో తర్వాతి స్థానాల్లో నిలిచాయి. గుజరాత్‌కు వచ్చిన ఎఫ్‌డీఐ ఈక్విటీలో 94 శాతం కంప్యూటర్ సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్ రంగానికే దక్కింది. ఎఫ్‌డీఐలను ఆకర్షించిన రాష్ట్రాల్లో 2020-21 ఆర్థిక సంవత్సరానికి తెలంగాణకు 8వ స్థానం, ఆంధ్రప్రదేశ్‌కు 12వ స్థానం దక్కింది. టాప్ టెన్‌లో వరుసగా గుజరాత్, మహారాష్ట్ర, కర్ణాటక, ఢిల్లీ, తమిళనాడు, జార్ఖండ్, హర్యానా, తెలంగాణ, పంజాబ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలు నిలిచాయి.

### ఎంఎస్ఎంఈ రంగానికి ప్రపంచ బ్యాంక్ రూ.3,750 కోట్ల సాయం



కొవిడ్-19 సంక్షోభంతో భారీగా నష్టపోయిన సూక్ష్మ, చిన్న, మధ్య స్థాయి పరిశ్రమల (ఎంఎస్ఎంఈ) రంగానికి చేయూతనిచ్చేందుకు ప్రపంచ బ్యాంక్ ముందుకొచ్చింది. భారత్‌లోని ఎంఎస్ఎంఈలకు మద్దతుగా 500 మిలియన్ డాలర్ల (సుమారు రూ.3,750 కోట్లు) ఆర్థిక సాయం చేసేందుకు ప్రపంచ బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ల బోర్డు ఆమోదం తెలిపింది. ఈ మొత్తం రుణ రూపంలో అందనుంది. 5.5 ఏళ్ల గ్రేస్ పీరియడ్‌తో కలిపి మొత్తం 18.5 ఏళ్ల కాల వ్యవధితో ఈ రుణం లభించనుంది. ఈ కార్యక్రమం కింద 5,55,000 ఎమ్ఎస్ఎమ్ఈలకు లబ్ధి చేకూరనుంది. భారత్‌లో ఎంఎస్ఎంఈల పురోగతికి ప్రపంచ బ్యాంక్ ఆర్థిక సాయం ప్రకటించడం ఇది రెండోసారి. గత ఏడాది(2020) జులైలో ఎంఎస్ఎంఈ ఎమర్జెన్సీ రెస్పాన్స్ ప్రోగ్రామ్ కింద 750 మిలియన్ డాలర్ల సాయం ప్రకటించిన ప్రపంచ బ్యాంక్, ఈసారి రైజింగ్ అండ్ యాక్సిలరేటింగ్ మైక్రో, స్మాల్, మీడియం ఎంటర్‌ప్రైజ్ పెర్ఫార్మెన్స్ (ర్యాంప్) కార్యక్రమం కింద తాజా రుణాన్ని అందించబోతున్నట్లు తెలిపింది. తీవ్రంగా దెబ్బతిన్న ఎంఎస్ఎంఈలకు తక్షణం ద్రవ్య లభ్యత, రుణ పరపతి అవసరాలను ప్రపంచ బ్యాంకు కేటాయించిన నిధులు తోడ్పాటునిస్తాయి. ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమం కింద 50 లక్షల ఎంఎస్ఎంఈలు నిధులు పొందాయి.

www.ourstudycircle.in/upscpdf



Scanned with CamScanner
Website ➜ https://ourstudycircle.in

### కేంద్రానికి ఆర్‌బీఐ నుంచి డివిడెండ్ రూపంలో రూ.99,122 కోట్లు



2021-22 ఆర్థిక సంవత్సరంలో రూ. 99,122 కోట్ల మిగులు ద్రవ్యాన్ని ఆర్‌బీఐ కేంద్ర ప్రభుత్వానికి డివిడెంట్ రూపంలో చెల్లించనుంది. ఈ మేరకు ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ ఆధ్వర్యంలో మే 21న జరిగిన బోర్డు సమావేశంలో ఆమోదించారు. కరోనా కారణంగా ప్రభుత్వ ఆదాయం భారీగా పడిపోయిన వేళ ఈ నిధులు ఉపయోగపడనున్నాయి. కరెన్సీ ట్రేడింగ్, బాండ్ల ట్రేడింగ్ నుంచి ఆర్‌బీఐ భారీగా ఆదాయం పొందుతుంది. దీనిలో తన కార్యాకలాపాల కోసం కొంత మొత్తం ఉంచుకొని మిగులు నిధులను కేంద్ర ప్రభుత్వ ఆర్థిక అవసరాల కోసం అందజేస్తుంది. గతేడాది కరోనా తొలి దశ సమయంలోనూ రిజర్వ్ బ్యాంకు డివిడెంట్ పంపించింది. అప్పుడు మొత్తం మిగులు ద్రవ్యంలో 44 శాతం అంటే రూ. 57 వేల కోట్లకు కేంద్రానికి ఇచ్చింది.

### భారత వృద్ధిరేటు అంచనాలు

**ప్రపంచ బ్యాంక్ :** ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2021-2022)లో భారత జీడీపీ వృద్ధిరేటు అంచనాలను ప్రపంచబ్యాంక్ తగ్గించింది. గత ఏప్రిల్‌లో 10.1 శాతం వృద్ధిరేటు లభిస్తుందని అంచనా వేయగా, తాజాగా 8.3 శాతానికి తగ్గించింది. 2022-23లో 7.5 శాతం, 2023-24లో 6.5 శాతం వృద్ధిరేటు నమోదు కావొచ్చని పేర్కొంది. కొవిడ్ మొదటిదశ పరిణామాల నుంచి ఆర్థిక వ్యవస్థ పునరుత్తేజితం అవుతున్న క్రమంలో, రెండోదశ కేసుల వల్ల ప్రతికూల ప్రభావం పడుతోందని వివరించింది. 2019లో 4 శాతం వృద్ధి సాధించిన భారత ఆర్థిక వ్యవస్థ 2020-21లో 7.3 శాతం క్షీణించింది.

**గోల్డ్‌మన్‌శాక్స్ :** ప్రముఖ ఆర్థిక సేవల సంస్థ గోల్డ్‌మన్‌శాక్స్ 2021-22 ఆర్థిక సంవత్సరంలో భారత వృద్ధిరేటును స్వల్పంగా తగ్గించింది. సవరించిన అంచనాల ప్రకారం 31 మార్చి 2022 నాటికి భారత్ 11.1శాతం వృద్ధి సాధిస్తుందని పేర్కొంది.

**ఎస్‌బీఐ 'ఎకోర్యాప్' :** 2020-21 ఆర్థిక సంవత్సరంలో భారత స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) అనే అంశంపై స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) 'ఎకోర్యాప్' పేరుతో ఒక పరిశోధనా నివేదికను మే 25న విడుదల చేసింది. 2020-21 ఆర్థిక ఏడాది భారత జీడీపీ మైనస్ 7.3 శాతం వరకు క్షీణిస్తుందని ఈ నివేదిక అంచనా వేసింది.

### ఆర్‌బీఐ 2020-21 వార్షిక నివేదిక విడుదల

2020-21 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) తన వార్షిక నివేదికను మే 27న విడుదల చేసింది. ఈ నివేదిక ప్రకారం.. కరోనా తర్వాత జీడీపీ వృద్ధి కొనసాగాలంటే ప్రైవేటు వినియోగం, పెట్టుబడులు పుంజుకోవాలి. జీడీపీలో 85 శాతం వాటా వీటిదే. భారత స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) 2020-21 ఆర్థిక సంవత్సరంలో దాదాపు 8 శాతం క్షీణిస్తుందన్న అంచనాల నేపథ్యంలోనూ దేశీయ ఈక్విటీ మార్కెట్లు రికార్డు పరుగులు చేయడంపై స్వయంగా బ్యాంకింగ్ రెగ్యులేటర్ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) అనుమానాలు వ్యక్తం చేసింది. 'బుడగ పేలే (రిస్క్ ఆఫ్ ఏ బబుల్) అవకాశం ఉంది' అని హెచ్చరిక చేసింది. తద్వారా స్టాక్ మార్కెట్ పెరుగుదల నిలబడకపోవచ్చని సూచించింది. జీడీపీ క్షీణ అంచనాల నేపథ్యంలోనూ మార్కెట్ భారీ పెరుగుదల 'బబుల్ రిస్క్'ను సూచిస్తోంది. వాస్తవిక ఆర్థిక క్రియాశీల రికవరీకి అలాగే అసెట్ ప్రైస్ పెరుగుదలకు మధ్య వ్యత్యాసం భారీగా పెరుగుతుండడం ఇప్పుడు గ్లోబల్ విధాన నిర్ణయ అంశాల విషయంలో ఆందోళనకు కారణమవుతోంది. కొవిడ్-19 సంక్షోభం నేపథ్యంలో ప్రజలు ముందు జాగ్రత్త చర్యగా చేతిలో నగదు ఉంచుకునేందుకు మొగ్గు చూపడం వల్ల, 2020-21లో కరెన్సీ నోట్ల చలామణీ సగటు కంటే అధికమైందని రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) వెల్లడించింది. 2020-21లో చలామణీలోని నోట్ల విలువ 16.8 శాతం, పరిమాణం 7.2 శాతం చొప్పున పెరిగాయి. 2019-20లో ఇవి వరుసగా 14.7 శాతం, 6.6 శాతం వృద్ధి చెందాయని ఆర్‌బీఐ పేర్కొంది.

### ఆర్‌బీఐ కీలక వడ్డీరేట్లు యథాతథం

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2021-22) రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) రెండవ ద్వైమాసిక ద్రవ్య పరపతి విధాన సమీక్ష నిర్ణయాలను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) గవర్నర్ శక్తికాంత దాస్ జూన్ 4న వెల్లడించారు. కొవిడ్ ఉధృతి, అధిక ద్రవ్యోల్బణం భయాల కారణంగా కీలక వడ్డీరేట్లను మరోసారి యథాతథంగానే ఉంచాలని ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ నాయకత్వంలోని ద్రవ్య విధాన కమిటీ (ఎంపీసీ) ఏకగ్రీవంగా నిర్ణయించింది. రెపో రేటును 4 శాతంగా, రివర్స్ రెపో రేటును కూడా 3.35శాతంగా యథాతథంగా కొనసాగించాలని నిర్ణయం తీసుకుంది.

- కరోనా సెకండ్ వేవ్ భారత్ ఆర్థిక వ్యవస్థను అనిశ్చితిలోకి నెట్టిందని ఆర్‌బీఐ పేర్కొంది. ఈ పరిస్థితుల్లో ప్రస్తుత ఆర్థిక సంవత్సరాని (2021-22)కి జీడీపీ వృద్ధి అంచనాలను 1 శాతం తగ్గించి 9.5 శాతానికి సవరించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2021-22)లో రిటైల్ ద్రవ్యోల్బణ అంచనాలను 0.10% పెంచి 5.1 శాతానికి చేర్చింది.
- వ్యక్తులు, చిన్న వ్యాపారులు, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా సంస్థలకు (ఎంఎస్ఎంఈ) రుణ పునర్‌వ్యవస్థీకరణ పరిమితిని (రిజల్యూషన్ ఫ్రేమ్‌వర్క్ 2.0) రూ.50 కోట్లకు ఆర్‌బీఐ పెంచింది. అంతకుముందు ఇది రూ.25 కోట్లుగా ఉంది. అంటే రూ.50 కోట్ల వరకు రుణాలను ఇప్పుడు పునర్వ్యవస్థీకరించుకునే వీలుంది.
- 2021-22 ఆర్థిక సంవత్సరంలో తీవ్రంగా నష్టపోయిన రంగాలకు రుణ సహాయాన్ని అందించడానికి భారత చిన్న పరిశ్రమల అభివృద్ధి బ్యాంక్ (ఎస్ఐడీబీఐ- సిడ్బీ)సహా ఫైనాన్షియల్ సంస్థలకు తాజా మద్దతు ప్రకటించింది. ఇందులో భాగంగా 2022 మార్చి 31 వరకూ రూ.15,000 కోట్ల ప్రత్యేక లిక్విడిటీ విండో (ద్రవ్య లభ్యత సౌలభ్యం)ను ప్రకటించింది. ఈ విండో కింద బ్యాంకులు మూడేళ్ల కాలానికి రెపో రేటుకు రుణాలను తీసుకోవచ్చు. తద్వారా హోటల్స్, రెస్టారెంట్లు, పర్యాటకం వంటి కోవిడ్ బాధిత రంగాల పునరుద్ధరణకు బ్యాంకులు రుణ సహాయం అందించవచ్చు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా సంస్థలకు (ఎంఎస్ఎంఈలు) చేయూతను ఇవ్వడానికి సిడ్బీకి రూ.16,000 కోట్ల అదనపు నిధిని కేటాయించింది.




Scanned with CamScanner

https://t.me/upsc_iassquad Website ➔ https://ourstudycircle.in https://t.me/upsc_iassquad

# కమిటీలు-నివేదికలు

## పాఠశాల విద్య పనితీరు సూచిక 2019-20


కేంద్ర విద్యాశాఖ పాఠశాల విద్య పనితీరు సూచిక 2019-20 (పెర్ఫార్మెన్స్ గ్రేడింగ్ ఇండెక్స్)ను విడుదల చేసింది. కేంద్ర విద్యాశాఖ పాఠశాల విద్యా నాణ్యతలో రాష్ట్రాలు కనబరుస్తున్న పని తీరును పది లెవెల్స్‌గా విభజించి వాటికి తొమ్మిది గ్రేడ్‌లను ప్రకటించింది. పాఠశాల విద్యలో చేపట్టిన మార్పులను పరిగణన లోకి తీసుకుని 70 కొలమానాల ఆధారంగా రాష్ట్రాల పనితీరును అంచనా వేశారు. విద్యావ్యవస్థలోని లోపాలను సరిదిద్ది పాఠశాల విద్యను బలోపేతం చేయడానికి ఈ గ్రేడ్లు ఉపయోగ పడతాయని కేంద్ర విద్యాశాఖ పేర్కొంది.




**సూచికలోని ముఖ్యాంశాలు :**

- ఇందులో లెవెల్-1లో ఒక్క రాష్ట్రమూ స్థానాన్ని దక్కించుకోలేదు.
- లెవెల్-2లో గ్రేడ్ I ++ జాబితాలో (901-950 మార్కులతో) అండమాన్ నికోబార్, చండీగఢ్, కేరళ, పంజాబ్, తమిళనాడు రాష్ట్రాలు ప్రథమ స్థానంలో నిలిచాయి.
- లెవెల్-3లో గ్రేడ్ I + జాబితా (851-900 మార్కులు)లో దాద్రానగర్ హవేలి, గుజరాత్, హర్యానా, మహారాష్ట్ర, ఢిల్లీ, పుదుచ్చేరి, రాజస్థాన్‌లు ద్వితీయ స్థానం సాధించాయి.
- లెవెల్-4లో గ్రేడ్-1 విభాగం(801-850 మార్కులు)లో ఆంధ్రప్రదేశ్, పశ్చిమ బెంగాల్, డామన్ దయ్యూ, హిమాచల్ ప్రదేశ్, కర్ణాటక, ఒడిశా, త్రిపుర, ఉత్తరప్రదేశ్‌లు ఉన్నాయి.
- లెవెల్-5లో 751-800 మార్కులతో గ్రేడ్-2లో తెలంగాణ, గోవా, ఉత్తరాఖండ్, జమ్ముకాశ్మీర్, జార్ఖండ్, లక్షద్వీప్, మణిపూర్, సిక్కిం రాష్ట్రాలు స్థానం సంపాదించాయి.

## సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సూచీలో 117వ స్థానంలో భారత్




సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్‌మెంట్ (CSE) విడుదల చేసిన 'ద స్టేట్ ఆఫ్ ఇండియాస్ ఎన్విరాన్‌మెంట్ రిపోర్ట్-2021' ప్రకారం సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సూచీలో భారత్ 117వ స్థానంలో నిలిచింది. గతేడాది(2020) సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సూచీలో భారత్ 115వ స్థానంలో ఉండగా ప్రస్తుతం 117కు పడిపోయినట్లు నివేదిక పేర్కొంది. 2030 ఎజెండాలో భాగంగా 2015లో 193 ఐక్యరాజ్యసమితి సభ్యదేశాలు 17 సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను స్వీకరించిన సంగతి తెలిసిందే. ప్రధాన సవాళ్లైన ఆకలి నిర్మూలన (సుస్థిరాభివృద్ధి లక్ష్యం-2), స్త్రీ, పురుష సమానత్వం (సుస్థిరాభివృద్ధి లక్ష్యం-5), పర్యావరణ అనుకూల మౌలిక వసతుల నిర్మాణం, అనుసరణీయ, సమ్మిళిత పారిశ్రామికీకరణ, నవకల్పనలను ప్రోత్సహించడం వంటి అంశాల్లో పనితీరు కారణంగా భారత్ రెండు స్థానాలు దిగువకు పడిపోయినట్లు నివేదిక వెల్లడించింది. సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను చేరుకోవడంలో పురోగతి సాధిస్తున్న దేశాల జాబితాలో భారత్ 61.9/100 స్కోర్‌తో 117వ స్థానంలో ఉండగా.. దక్షిణాసియా దేశాలైన భూటాన్, నేపాల్, శ్రీలంక, బంగ్లాదేశ్ భారత్ కంటే మెరుగైన స్థానంలో ఉండడం గమనార్హం.

- రాష్ట్రాల వారీగా చూస్తే 2030 నాటికి సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను చేరుకోవడంలో జార్ఖండ్, బిహార్ వెనుకబడ్డాయని నివేదిక తెలిపింది. జార్ఖండ్ ఐదు సుస్థిరాభివృద్ధి లక్ష్యాల్లో, బిహార్ ఏడింటిలో వెనుకబడినట్లు పేర్కొంది. ఇక కేరళ, హిమాచల్‌ప్రదేశ్, చండీగఢ్ లక్ష్యాలను చేరుకోవడంలో ముందు వరుసలో ఉన్నట్లు తెలిపింది.
- పారిశుద్ధ్యం, తాగునీరు, పర్యావరణ సేవలు, జీవవైవిధ్యం, వాయు కాలుష్యం, ఎన్విరాన్‌మెంటల్ హెల్త్ వంటి అంశాల ఆధారంగా రూపొందించే పర్యావరణ ప్రదర్శన సూచీలో భారత్ 180 దేశాలకు గాను 168వ స్థానంలో నిలిచింది. ఆరోగ్యం, వాతావరణం, వాయు కాలుష్యం, పారిశుద్ధ్యం, తాగునీరు, పర్యావరణ వ్యవస్థలకు సంబంధించిన సేవలు, జీవవైవిధ్యం వంటి అంశాల ఆధారంగా దీనిని గణిస్తారు. పర్యావరణ ఆరోగ్యం విభాగంలో భారత్ ర్యాంకు 172గా నమోదైంది.

## ఉన్నత విద్యపై ఆల్ ఇండియా సర్వే ఆన్ హయ్యర్ ఎడ్యుకేషన్ నివేదిక విడుదల




ఆల్‌ఇండియా సర్వే ఆన్ హయ్యర్ ఎడ్యుకేషన్ (ఏఐఎస్‌హెచ్ఈ) 2019-20 నివేదికను కేంద్ర విద్యా శాఖ మంత్రి రమేష్ పోఖ్రియాల్ జూన్ 10న న్యూఢిల్లీలో విడుదల చేశారు. దేశవ్యాప్తంగా ఆయా విద్యా సంస్థలు సర్వేకు సమర్పించిన గణాంకాల ఆధారంగా ఈ నివేదికను కేంద్ర విద్యా శాఖ విడుదల చేసింది. నివేదిక ప్రకారం ..దేశంలో మొత్తం విద్యార్థుల చేరికల్లో 54 శాతం ఉత్తరప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర, రాజస్థాన్, మధ్యప్రదేశ్, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌ల నుంచే ఉన్నాయి. విదేశీ విద్యార్థులను ఆకర్షిస్తున్న రాష్ట్రాల్లో కర్ణాటక (10,231) మొదటి స్థానంలో ఉండగా ఏపీ (2,094) 9వ స్థానం, తెలంగాణ (2,261) ఏడో స్థానంలో నిలిచాయి. ఉత్తరప్రదేశ్‌లో ప్రతి లక్ష మంది జనాభాకు ఉన్న కాలేజీల సంఖ్య కేవలం 31. అలాగే ఈ సంఖ్య మహారాష్ట్రలో 34, రాజస్థాన్‌లో 37, ఆంధ్రప్రదేశ్‌లో 51గా ఉంది. కాలేజీల సంఖ్యా పరంగా ఆల్‌ఇండియా యావరేజ్ 30 కాగా ఏపీలో 51 ఉన్నాయి. ఉన్నత విద్యను అభ్యసించే బాలికల సంఖ్య పెరుగుతూ వస్తున్నది. గతంతో పోలిస్తే ఇప్పుడు ఎక్కువగా యువతులు కళాశాలలకు వెళ్లేందుకు ఆసక్తి చూపుతున్నారు. దీని ద్వారా బాల, బాలికల మధ్య అంతరం తగ్గుతున్నది. ప్రస్తుతం కాలేజీల్లో


www.ourstudycircle.in/upscpdf



Scanned with CamScanner
Website ➔ https://ourstudycircle.in

49 శాతం విద్యార్థినులు చదువుతున్నారని ఉన్నత విద్యపై నిర్వహించిన ఆల్ ఇండియా స్థాయి సర్వేలో వివరాలు వెల్లడయ్యాయి. 2015-16 నుంచి 2019-20 మధ్య ఐదేళ్ల కాలంలో విద్యార్థినుల నమోదులో 11.4 శాతం వృద్ధి కనబరిచింది. ఈ సమయంలో మహిళల నమోదు 18.2 శాతం పెరిగింది. ఉన్నత విద్యలో 38.5 మిలియన్ల విద్యార్థులు చేరగా.. ఇందులో 19.6 మిలియన్ల బాలురు, 18.9 మిలియన్ల బాలికలు ఉన్నట్లు సర్వే అంచనా వేసింది.

### రెండు దశాబ్దాల తర్వాత మళ్లీ పెరిగిన బాల కార్మికుల సంఖ్య



బాల కార్మికుల సంఖ్య మళ్లీ పెరిగింది. రెండు దశాబ్దాల తర్వాత ఆ సంఖ్య పెరగడం ఇదే మొదటిసారి. కరోనా వైరస్ సంక్షోభం వల్ల లక్షల సంఖ్యలో యువకులు కూడా ఇదే తరహా భవితవ్యాన్ని ఎదుర్కోవాల్సి ఉంటుందని ఐక్యరాజ్య సమితి పేర్కొన్నది. అంతర్జాతీయ కార్మిక సంస్థ(ఐఎల్ఓ)తో పాటు యూఎన్‌కు చెందిన యునిసెఫ్ ఈ రిపోర్ట్‌ను సంయుక్తంగా తయారు చేశాయి. 2020 నాటికి బాలకార్మికులు 16 కోట్లుగా ఉన్నారని, గత నాలుగేళ్లలో 84 లక్షల మంది బాల కార్మికులు పెరిగినట్లు ఆ నివేదిక చెప్పింది. కరోనా మహమ్మారి మొదలైన తర్వాత పది మందిలో ఒక చిన్నారి బాల కార్మికుడిగా మారినట్లు రిపోర్ట్‌లో వెల్లడించారు. ఆఫ్రికాలో ఇది మరీ ఎక్కువగా ఉన్నట్లు తేలింది. రానున్న రెండేళ్లలో మరో 5 కోట్ల మంది పిల్లలు బాల కార్మికులుగా మారే ప్రమాదం ఉందని యూఎన్ హెచ్చరించింది.

### 10.8 కోట్ల ప్రజలను పేదరికంలోకి నెట్టిన కరోనా


ఐక్యరాజ్యసమితి (ఐరాస)కి చెందిన అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్ఓ) 'వరల్డ్ ఎంప్లాయిమెంట్ అండ్ సోషల్ అవుట్‌లుక్: ట్రెండ్స్ 2021' పేరిట జూన్ 2న నివేదికను విడుదల చేసింది. ప్రపంచవ్యాప్తంగా కొవిడ్ మహమ్మారి రేపుతున్న కల్లోలం ప్రజారోగ్యాన్నే కాకుండా ప్రజల సామాజిక, ఆర్థిక స్థితిగతులనూ తీవ్రంగా దెబ్బతీస్తున్నట్లు తాజాగా ఐక్యరాజ్య సమితి (ఐరాస) నివేదిక వెల్లడించింది. 2022లో 20.5 కోట్ల మంది నిరుద్యోగులయ్యే అవకాశం ఉందని అంచనా వేసింది. 2019తో పోలిస్తే ప్రస్తుతం అదనంగా 10.8 కోట్ల మంది కార్మికులను 'పేదలు లేదా నిరుపేదలు'గా మహమ్మారి మార్చిందని పేర్కొంది. పేదరిక నిర్మూలన దిశగా ఐదేళ్లుగా సాధించిన వృద్ధిని నష్టపోయి నట్లయిందని తెలిపింది. నిర్దిష్టమైన చర్యలు చేపట్టకపోతే ఏళ్ల తరబడి సామాజిక, ఉపాధి పరిస్థితులపై మహమ్మారి ప్రభావం ఉంటుందని స్పష్టం చేసింది. కనీసం 2023 వరకు ఉద్యోగ వృద్ధి తగినంతగా ఉండదని, నష్టాలు తప్పవని పేర్కొంది. మహమ్మారి ప్రభావంతో 2020లో ప్రపంచవ్యాప్తంగా 8.8 శాతం పని గంటలు పోయాయి. ఇది 25.5 కోట్ల మంది కార్మికుల ఏడాది పనికాలంతో సమానం. 2021 ప్రథమార్ధంలో లాటిన్ అమెరికా, కరీబియన్, ఐరోపా, మధ్య ఆసియాలు అత్యంత ప్రభావానికి గురయ్యాయి. ఆయా ప్రాంతాల్లో తొలి త్రైమాసికంలో 8 శాతం, రెండో త్రైమాసికంలో 6 శాతం పని గంటలకు నష్టం వాటిల్లింది. అదే సమయంలో ప్రపంచవ్యాప్తంగా ఈ నష్టం వరుసగా 4.8%, 4.4%గా ఉంది. 2021లో ప్రపంచవ్యాప్త నిరుద్యోగిత కొంత రికవరీ అయ్యే అంచనాలున్నా.. ఇది అన్నిచోట్ల ఒకేలా ఉండదు. వ్యాక్సిన్ లభ్యతలో అసమానతలు వంటివి ఇందుకు కారణాలు. కరోనా సంక్షోభం మహిళలపైనా పడింది. వారి ఉపాధి 2020లో పురుషుల (3.9%) కంటే ఎక్కువగా (5 శాతం) పడిపోయింది. అదే ఏడాది యువతకు ఉపాధి అవకాశాలు 8.7 శాతం తగ్గిపోయాయి. మధ్య ఆదాయ దేశాల్లో ఈ నష్టం ఎక్కువగా ఉంది.

### 2025 నాటికి 90 కోట్ల ఇంటర్నెట్ యూజర్లు



దేశంలో యాక్టివ్ ఇంటర్నెట్ వినియోగదార్లు 2025 నాటికి 90 కోట్లకు చేరుకోనున్నారు. ఇంటర్నెట్ అండ్ మొబైల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా, కాంటార్ క్యూబ్ సంయుక్తంగా రూపొందించిన నివేదిక ఈ విషయాన్ని వెల్లడించింది. నివేదిక ప్రకారం... 2020లో దేశంలో ఇంటర్నెట్ యూజర్ల సంఖ్య 62.2 కోట్లుంది. అయిదేళ్లలో ఇంటర్నెట్ వాడుతున్న మొత్తం కస్టమర్లలో అత్యధికులు గ్రామీణ భారత్ నుంచి ఉంటారు. దేశంలో డిజిటల్ వ్యవస్థను బలోపేతం చేయాల్సిన అవసరాన్ని ఇది సూచిస్తోంది. నివేదిక ప్రకారం .. దేశంలో యాక్టివ్ యూజర్ సగటున రోజూ 107 నిముషాలు నెట్ వాడుతున్నారు. గ్రామీణ యూజర్లతో పోలిస్తే అర్బన్ కస్టమర్లు 17 శాతం అధికంగా నెట్ వాడకంలో సమయం వెచ్చిస్తున్నారు. ఇంటర్నెట్ వాడకం విషయంలో మొబైల్ తొలి ఎంపిక అయింది. 143.3 కోట్ల జనాభాలో 43 శాతం మంది (62.2 కోట్లు) యాక్టివ్ ఇంటర్నెట్ కస్టమర్లు ఉన్నారు.

## పునరుత్పాదక ఇంధన దేశాల ఆకర్షణీయత సూచీలో మూడోస్థానంలో భారత్




57వ ఈవై పునరుత్పాదక ఇంధన దేశాల ఆకర్షణీయత సూచీ వివరాలను ఈవై మే 19న విడుదల చేసింది. ఈవై పునరుత్పాదక ఇంధన దేశాల ఆకర్షణీయత సూచీ (ఈవై-ఆర్ఈసీఏ)-2021లో భారత్ మూడో స్థానంలో నిలిచింది. 2020 ఏడాది సూచీలో భారత్ నాలుగో స్థానంలో ఉంది. ఈవై ఆర్ఈసీఏ సూచీలో అమెరికా మొదటి స్థానంలో, చైనా రెండో స్థానంలో నిలిచాయి. సోలార్ ఫోటోవోల్టాయిక్ (పీవీ) విభాగంలో భారత్ చూపించిన అసాధారణ పనితీరు స్థానం మెరుగుపడడానికి దోహదపడింది. భారత్... సోలార్ పీవీ సామర్థ్యం 39 మెగావాట్లకు చేరుకుని, పవన విద్యుత్ సామర్థ్యాన్ని తొలిసారిగా దాటేసింది. 2020లో అంతర్జాతీయంగా పునరుత్పాదక విద్యుత్ సామర్థ్యంపై పెట్టుబడులు 2 శాతం పెరిగి 303 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. భవిష్యత్తు లక్ష్యాలను చేరుకునేందుకు 5.2 లక్షల కోట్ల పెట్టుబడులు ఈ రంగంలోకి రావాల్సి ఉంటుంది. 2030 నాటికి 450 గిగావాట్లకు పునరుత్పాదక విద్యుత్ సామర్థ్యాన్ని చేరుకోవాలన్నది భారత సర్కారు లక్ష్యం. దీన్ని సాధిస్తే మొత్తం విద్యుత్‌లో పునరుత్పాదక ఇంధన విద్యుత్ వాటా 54 శాతానికి చేరుకుంటుంది. 2040 కంటే ముందుగానే భారత్‌లో బొగ్గు ఆధారిత విద్యుదుత్పాదనను పీవీ ఆధారిత పునరుత్పాదక సామర్థ్యం మించిపోతుంది.



Scanned with CamScanner

## క్యూఎస్ వరల్డ్ యూనివర్సిటీ ర్యాంకింగ్స్-2022 విడుదల




క్యూఎస్ వరల్డ్ యూనివర్సిటీ ర్యాంకింగ్స్-2022 జూన్ 9న విడుదలయ్యాయి. బ్రిటన్‌కు చెందిన క్వాక్వారెల్లి సైమండ్స్ సంస్థ ఏటా ప్రపంచవ్యాప్తంగా ఉన్న యూనివర్సిటీలకు ర్యాంకులను ప్రకటిస్తుంది. ఈ ఏడాది 1,300 వర్సిటీలకు ర్యాంకులు కేటాయించారు. ఈ జాబితాలో భారత్ నుంచి మొత్తం 38 వర్సిటీలు ఉన్నాయి. ముఖ్యంగా 6 అంశాల ఆధారంగా క్యూఎస్ ర్యాంకులు కేటాయించింది. బోధన, బోధన సిబ్బంది, అధ్యాపకులు-విద్యార్థి నిష్పత్తి, అధ్యాపకులకు దక్కిన సైటేషన్స్, విదేశీ విద్యార్థులు, విదేశీ ఆచార్యుల ఆధారంగా ర్యాంకులు ఇచ్చింది.

- ప్రతిష్ఠాత్మక క్యూఎస్ ప్రపంచ ర్యాంకింగ్స్‌లో వరుసగా పదోసారీ మసాచుసెట్స్ వర్సిటీ అగ్రస్థానంలో నిలిచింది. ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ రెండో స్థానంలో, స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ, కేంబ్రిడ్జ్ యూనివర్సిటీలు మూడో స్థానంలో ఉన్నాయి.
- ప్రతిష్ఠాత్మక క్యూఎస్ ప్రపంచ ర్యాంకింగ్స్‌లో భారతదేశానికి చెందిన 22 ఐఐటీలు, విశ్వవిద్యాలయాలు 1000లోపు స్థానం దక్కించుకున్నాయి. బాంబే, ఢిల్లీ ఐఐటీలతోపాటు బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్(ఐఐఎస్సీ) మాత్రమే టాప్-200లో చోటు సంపాదించాయి. అధ్యాపకుల పరిశోధన పత్రాల సమర్పణ (సైటేషన్స్ ఫర్ ఫ్యాకల్టీ)లో బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ (ఐఐఎస్సీ) ప్రపంచంలోనే అత్యుత్తమ పరిశోధనా విశ్వవిద్యాలయంగా క్యూఎస్ వరల్డ్ యూనివర్సిటీ ర్యాంకింగ్స్‌లో చోటు సంపాదించింది. ఈ విభాగంలో 100/100 మార్కులు సాధించి మసాచుసెట్స్, ప్రిన్స్‌టన్, హార్వర్డ్ యూనివర్సిటీల సరసన నిలిచింది. ఓవరాల్ ర్యాంకింగ్‌లో గతేడాది కన్నా ఒక ర్యాంకు దిగజారి 186వ స్థానంలో నిలిచింది. ఐఐటీ బాంబే 177వ ర్యాంకుతో దేశంలోనే అత్యుత్తమ వర్సిటీగా నిలిచింది. కానీ గతేడాది కంటే నాలుగు ర్యాంకులు పడిపోయింది. ఐఐటీ ఢిల్లీ 185వ ర్యాంకు పొందింది. ఐఐటీ మద్రాస్ 20 స్థానాలు మెరుగుపర్చుకొని 255వ ర్యాంకు సాధించింది. ఐఐటీ గువాహటి 395వ ర్యాంకుతో తొలిసారి టాప్ 400లో చోటు సాధించింది. జేఎన్‌యూ తొలిసారి ఈ ఏడాది ఈ ర్యాంకింగ్స్‌లో చోటు సాధించింది.
- కోల్‌కతా జాదవ్‌పూర్ వర్సిటీ(651-700), హెచ్‌సీయూ(651-700), ఐఐటీ భువనేశ్వర్(701-750), సోనీపేటలోని ఓపీ జిందాల్ గ్లోబల్ వర్సిటీ(701-750), జామియా మిలియా ఇస్లామియా(751-800), మణిపాల్ అకాడమీ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్(751-800), అన్నా విశ్వవిద్యాలయం(801-1000), పాండిచ్చేరి వర్సిటీ(801-1000), శిక్షా 'ఓ' అనుసంధాన్ డీమ్డ్ వర్సిటీ, భువనేశ్వర్(801-1000), కోల్‌కతా విశ్వవిద్యాలయం(801-1000) మధ్యలో ర్యాంకులు సాధించాయి.
- క్యూఎస్ వరల్డ్ యూనివర్సిటీ ర్యాంకింగ్స్‌లో తెలంగాణ నుంచి మూడు విశ్వవిద్యాలయాలు చోటు సంపాదించాయి. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ-హైదరాబాద్ (ఐఐటీహెచ్) (591-600) మధ్యలో ర్యాంకు సాధించగా, యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్(యూవోహెచ్) (651-700) మధ్యలో స్థానం సంపాదించింది. ఉస్మానియా యూనివర్సిటీ (1001-2000) మధ్య ర్యాంకుల్లో స్థానం సాధించింది.

### భారత్‌లో 'కరోనా సెకండ్‌వేవ్'పై ఐఎంఎఫ్ నివేదిక



భారత్‌లో సాగుతున్న కొవిడ్ రెండో విజృంభణ (కరోనా సెకండ్‌వేవ్).. త్వరలో వర్ధమాన దేశాల్లో కరోనా వికృత రూపం దాల్చబోతోందనడానికి నిదర్శనం కావొచ్చని అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ (ఐఎంఎఫ్) పేర్కొంది. కరోనా తాకిడికి గురికాని ఆఫ్రికా ఖండంలోని దేశాలు సహా అల్ప, మధ్యాదాయ దేశాలకు ఇది హెచ్చరిక అని తెలిపింది. ఈ మేరకు ఐఎంఎఫ్ ముఖ్య ఆర్థికవేత్త గీతా గోపీనాథ్, ఆర్థికవేత్త రుచిర్ అగర్వాల్‌లు ఓ నివేదికను వెలువరించారు. భారత్‌లో వ్యాక్సినేషన్ ఇలాగే కొనసాగితే 2021 చివరినాటికి 35% కన్నా తక్కువ మందికే టీకా అందుతుందని నివేదిక తెలిపింది. ప్రస్తుతం భారత్ సాగిస్తున్న టీకా కొనుగోళ్ల, 'కొవాక్స్' కింద అందుతున్న వ్యాక్సిన్లను పరిగణనలోకి తీసుకుంటే 2022 ప్రథమార్థం నాటికి దేశ జనాభాలో 25 శాతం మందికే వ్యాక్సిన్ అందుతుంది. అదనపు ఉత్పత్తి ద్వారా ఈ లోటును పూడ్చుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది. భారత్‌లో ఘోరమైన సెకండ్ వేవ్, బ్రెజిల్‌లో మరో కరోనా కల్లోలం తలెత్తడం గమనిస్తే అభివృద్ధి చెందుతున్న దేశాల్లో మరింత దారుణమైన పరిస్థితులు తలెత్తుతాయని అనిపిస్తున్నట్లు పేర్కొన్నది. 2021 చివరినాటికి ప్రపంచ జనాభాలో కనీసం 40% మందికి, 2022 ప్రథమార్థం నాటికి 60% మందికి కొవిడ్ టీకాలు వేసేలా 5వేల కోట్ల డాలర్లతో అంతర్జాతీయ వ్యాక్సినేషన్ ప్రణాళికను ఐఎంఎఫ్ ప్రతిపాదించింది. ఇందులో భాగంగా కొవాక్స్‌కు అదనపు గ్రాంట్లు, మిగులు టీకా డోసులను ధనిక దేశాలు విరాళంగా ఇవ్వడం, వ్యాక్సిన్లు, వాటి ముడి పదార్థాలు దేశాల మధ్య రవాణా అయ్యేలా వెసులుబాట్లు ఉండాలని సంస్థ ఎండీ క్రిస్టాలినా జార్జీవా పేర్కొన్నారు.

### వృద్ధులపై పెరిగిన వేధింపులు

జూన్ 15న 'ప్రపంచ వయోవృద్ధులపై వేధింపుల కట్టడి రోజు'గా పాటిస్తున్న సందర్భంగా 'హెల్పేజ్ ఇండియా' సర్వే చేసి రూపొందించిన 'నిశబ్ద హింస – కరోనా, వృద్ధులు' నివేదికను విడుదల చేసింది. ఢిల్లీ, ముంబయి, బెంగళూరు, హైదరాబాద్, చెన్నై, కోల్‌కతా నగరాల్లోని ఇళ్లలో, వృద్ధాశ్రమాల్లో ఉంటున్న 3,526 మంది వృద్ధులపై సర్వే జరిగింది. కరోనా మహమ్మారి కాలంలో దేశవ్యాప్తంగా వృద్ధులపై వేధింపులు ఎక్కువయ్యాయని 'హెల్పేజ్ ఇండియా' సర్వేలో వెల్లడైంది. అసహ్యించుకోవడం, తిట్లు, భౌతిక దాడులను 15.6 శాతం మంది వృద్ధులు ఎదుర్కొంటున్నారు. ఇళ్లలోనే కాదు.. వృద్ధాశ్రమాల్లో ఉంటున్నవారికీ వేధింపులు తప్పడం లేదు. లాక్‌డౌన్‌తో ఇరుగుపొరుగు, ఆత్మీయులతో సంబంధాలు, బంధుత్వాలు దూరమయ్యాయని సర్వేలో పాల్గొన్న వృద్ధులు అభిప్రాయపడ్డారు. ఇంటి నుంచి పని, చదువుల విధానం, కుటుంబ సభ్యులు ఉద్యోగాలు కోల్పోవడం, వేతన కోతలు, ఆర్థిక ఇబ్బందులు, పెద్దల సంరక్షణ బాధ్యతలు మీదపడటం తదితర కారణాలతో ఈ ఏడాది వేధింపులు ఎక్కువయ్యాయని నివేదిక పేర్కొంది.




Scanned with CamScanner
Website ➔ https://ourstudycircle.in

https://t.me/upsc_iassquad Website ➜ https://ourstudycircle.in https://t.me/upsc_iassquad

# సైన్స్ & టెక్నాలజీ

## అంగారకుడిపై చైనా రోవర్ 'ఝురాంగ్' అన్వేషణ మొదలు



అంగారక గ్రహం ఉపరితలంపై జీవం మనుగడకు గల పరిస్థితులను అన్వేషించేందుకు చైనా తొలిసారిగా ప్రయోగించిన రోవర్ 'ఝురాంగ్' మే 22న అరుణ గ్రహంపై అన్వేషణ మొదలుపెట్టింది. అరుణ గ్రహంపై పరిశోధనల కోసం చైనా ఆర్బిటర్, ల్యాండర్, రోవర్‌తో కూడిన తియాన్‌వెన్-1 వ్యోమనౌకను 2020 జులై 23న చైనా ప్రయోగించింది. 2021 ఫిబ్రవరిలో అది విజయవంతంగా అంగారక కక్ష్యలోకి ప్రవేశించింది. మే 15న వ్యోమనౌకలోని ల్యాండర్, రోవర్ భాగం విడిపోయి, అరుణ గ్రహ ఉపరితలంపై 'ఉటోపియా ప్లానిషియా' అనే ప్రాంతంలో దిగింది. ల్యాండర్ పైభాగంలో ఉన్న ఝురాంగ్ రోవర్ తాజాగా ఒక ర్యాంప్ సాయంతో కిందకు దిగి, అంగారకుడిపై కాలు మోపింది. ఇది కనీసం మూడు నెలల పాటు అక్కడ పరిశోధనలు సాగిస్తుంది. హై రిజల్యూషన్ త్రీడీ చిత్రాలను అందిస్తుంది. ఆ గ్రహ ఉపరితలంలో ఉన్న మూలకాలను విశ్లేషిస్తుంది. ఉపరితలం దిగువన కూడా పరిశీలనలు సాగిస్తుంది. వాతావరణంపైనా పరిశీలనలు జరుపుతుంది. ఇందుకోసం ఈ రోవర్‌లో టెరైన్ కెమెరా, మల్టీ స్పెక్ట్రల్ కెమెరా, సబ్‌సర్ఫేస్ ఎక్స్‌ప్లొరేషన్ రాడార్, సర్ఫేస్ కాంపొజిషన్ డిటెక్టర్, మ్యాగ్నెటిక్ ఫీల్డ్ డిటెక్టర్, మెటీరియాలజీ మోనిటర్ వంటి సాధనాలు ఉన్నాయి. 240 కిలోల బరువున్న ఝురాంగ్.. గంటకు 200 మీటర్ల వేగంతో పయనిస్తుంది. 20 డిగ్రీల వాలు కలిగిన ఇసుక దిబ్బలపైనా ప్రయాణించగలదు. ప్రత్యేకంగా రూపొందించిన సౌర ఫలకాల సాయంతో ఇది శక్తిని ఉత్పత్తి చేసుకుంటుంది. అంగారకుడిపై భారీగా ఇసుక తుపాన్లు చెలరేగుతుంటాయి. దీనివల్ల ఆ ప్రాంతంలో సూర్యకాంతికి అవరోధం ఏర్పడుతుంది. ఆ సమయంలో రోవర్ సొంతంగా నిర్ణయాలు తీసుకుంటూ నిద్రాణ స్థితిలోకి వెళ్లిపోతుంది. తిరిగి సూర్యకాంతి అందుబాటులోకి వచ్చాక క్రియాశీలమవుతుంది. భూమి నుంచి పంపే సంకేతం ఈ రోవర్‌ను చేరుకోవడానికి దాదాపు 20 నిమిషాలు పడుతుంది. అందువల్ల దీన్ని ఎప్పటికప్పుడు నియంత్రించడం సాధ్యం కాదు. సంక్లిష్ట సమస్యలను సొంతంగా అధిగమించేలా రోవర్‌లో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

### ఇండియన్ కోస్ట్ గార్డ్ షిప్ సజాగ్ జలప్రవేశం


ఇండియన్ కోస్ట్ గార్డ్ షిప్ సజాగ్ మే 29న జలప్రవేశం చేసింది. సజాగ్ జూన్ 12న గుజరాత్‌లోని పోరుబందర్ షిప్ ఫ్లీట్‌లో చేరింది. ఈ ఓడ బాహ్య సర్దుబా లేకుండా సముద్రంలో ఒక నెల పాటు ఉండగలదు. ఇది బహుళార్థ సాధక నౌక. దీనిపై 15-16 మంది అధికారులు, 90-100 మంది జవాన్లు ఉండవచ్చు.

### డ్రైస్వాబ్ కిట్లను అభివృద్ధి చేసిన సీసీఎంబీ



కోవిడ్ వ్యాధి నిర్ధారణను వేగవంతం చేసే డ్రైస్వాబ్ కిట్లను సెంటర్ ఫర్ సెల్యులార్ అండ్ మాలిక్యులర్ బయాలజీ (సీసీఎంబీ) అభివృద్ధి చేసింది. ఈ డ్రైస్వాబ్ కిట్ల ద్వారా ఆర్‌టీ-పీసీఆర్ పరీక్షలు వేగంగా, చౌకగా జరుగుతాయి. భారత వైద్య పరిశోధన సమాఖ్య కూడా ఈ డ్రైస్వాబ్ కిట్ల వినియోగానికి అనుమతిచ్చిన నేపథ్యంలో వాటిని వాణిజ్య స్థాయిలో తయారు చేసేందుకు మెరిల్ డయాగ్నస్టిక్స్ ముందుకొచ్చింది. ఈ మేరకు దేశం మొత్తంమీద డ్రైస్వాబ్ ఆధారిత పరీక్షలను పెద్ద ఎత్తున చేపట్టేందుకు సీసీఎంబీ, మెరిల్ డయాగ్నస్టిక్స్ మధ్య ఒప్పందం కుదిరింది. కోవిడ్ వ్యాధి నిర్ధారణకు ముక్కు లేదా నోటి లోపల ఉండే ద్రవాలను పొడవాటి పుల్లల్లాంటి వాటితో సేకరిస్తారు. వీటినే స్వాబ్స్ అంటారు. ఆర్‌టీ-పీసీఆర్ టెస్టులు జరిగే కేంద్రాలకు ఈ నమూనాలను తీసుకెళ్లాలంటే వాటిని వైరల్ ట్రాన్స్‌పోర్ట్ మీడియం (వీటీఎం) ద్రావణంలో ఉంచి తీసుకెళ్లాల్సి ఉంటుంది. అంతేకాకుండా స్వాబ్స్‌లోని జీవ పదార్థాన్ని జాగ్రత్త పరిచేందుకు కొన్ని రీ ఏజెంట్లను కూడా వాడతారు. ఇవేవీ లేకుండా పొడిగా ఉండే స్వాబ్స్‌నే నేరుగా పరీక్షలు జరిగే కేంద్రాలకు తరలించేందుకు వీలుగా సీసీఎంబీ అభివృద్ధి చేసిన కొత్త టెక్నాలజీనే డ్రైస్వాబ్స్ టెక్నాలజీ. సాధారణ ఆర్‌టీ-పీసీఆర్ టెస్ట్ ద్వారా ఫలితాలకు ఒకట్రెండు రోజుల సమయం పడితే డ్రైస్వాబ్స్ టెక్నాలజీతో మూడు గంటల్లోనే ఫలితాలు తెలుసుకోవచ్చు.

### మొదటి డిస్ట్రాయర్ యుద్ధనౌక 'ఐఎన్ఎస్ రాజ్‌పుత్' నిష్క్రమణ



భారత నౌకాదళానికి చెందిన మొట్ట మొదటి డిస్ట్రాయర్ యుద్ధనౌక 'ఐఎన్ఎస్ రాజ్‌పుత్' నిష్క్రమణ(డీ కమిషన్) కార్యక్రమాన్ని మే 21న విశాఖపట్నంలోని నేవల్ డాక్‌యార్డులో నిర్వహించారు.


- మొట్టమొదటి గైడెడ్ క్షిపణి డిస్ట్రాయర్‌గా 41 ఏళ్ల పాటు రాజ్‌పుత్ సుదీర్ఘ సేవలందించింది. 1980 నుంచి 1988 వరకు పశ్చిమ నౌకాదళంలో సేవలందించిన రాజ్‌పుత్.. 1989లో తూర్పు నౌకాదళంలో చేరింది.
- ఐఎన్ఎస్ రాజ్‌పుత్ అనేక కార్యకలాపాల్లో పాల్గొంది. ఐపీకేఎఫ్‌కు సహాయంగా ఆపరేషన్ అమన్, శ్రీలంక తీరంలో పెట్రోలింగ్ విధుల కోసం ఆపరేషన్ పవన్, మాల్దీవుల బందీ పరిస్థితులను పరిష్కరించేందుకు ఆపరేషన్ కాక్టస్, లక్షద్వీప్‌కు చెందిన క్రోన్‌నెస్ట్ ఆపరేషన్‌లో రాజ్‌పుత్ పాల్గొంది.
- బ్రహ్మోస్ క్రూయిజ్ క్షిపణికి ట్రయల్ ప్లాట్‌ఫామ్‌గా రాజ్‌పుత్ సేవలందించింది.
- 2005లో ధనుష్ బాలిస్టిక్ క్షిపణి ప్రయోగాన్ని కూడా రాజ్‌పుత్ నుంచి ట్రాక్ చేశారు.
- 2007 మార్చిలో పృథ్వి-3 క్షిపణిని ఈ యుద్ధ నౌక నుంచి పరీక్షించారు.



Scanned with CamScanner
Website ➜ https://ourstudycircle.in

https://t.me/upsc_iassquad Website ➜ https://ourstudycircle.in https://t.me/upsc_iassquad

### ఆటోమేటెడ్ వెంటిలేటర్లను ఆవిష్కరించిన ఇస్రో




కరోనా చికిత్సకు ఆటోమేటెడ్ కంప్రెషన్ ఆధారంగా వినియోగించే ప్రాణ (ప్రోగ్రామబుల్ రెస్పిరేటరీ అసిస్టెన్స్ ఫర్ ద నీడీ ఎయిడ్) అనే మూడు రకాల వెంటిలేటర్లను ఇస్రో రూపొందించింది. కృత్రిమ మేధస్సుతో పని చేసే ఈ వెంటిలేటర్లు ఎయిర్ వే ప్రెజర్ సెన్సర్, ఫ్లో సెన్సర్, ఆక్సిజన్ సెన్సర్, సర్వో యాక్చుయేటర్ వ్యవస్థలతో టచ్‌స్క్రీన్ ద్వారా రోగికి అవసరమైన ఆక్సిజన్‌ను అందిస్తాయి. విద్యుత్ లేకున్నా బ్యాటరీతో పని చేసే ఈ వెంటిలేటర్ రోగి ఆరోగ్యస్థితికి అనుగుణంగా వ్యవస్థలను నియంత్రించు కుంటుంది. బ్యాక్టీరియల్ వైరల్ ఫిల్టర్లున్న ఈ వెంటిలేటర్లు ఇతరులకు వైరస్ సోకకుండా నియంత్రిస్తాయి.

### ఉప్పునీటి పుక్కిలింతతో ఆర్‌టీ-పీసీఆర్ పద్ధతి అభివృద్ధి


శాస్త్ర విజ్ఞాన, పారిశ్రామిక పరిశోధనా మండలి (సీఎస్ఐఆర్)కి అనుబంధంగా, నాగ్‌పూర్‌లో ఉన్న జాతీయ పర్యావరణ ఇంజినీరింగ్ పరిశోధనా సంస్థ (నీరీ-ఎన్ఈఈఆర్ఐ)శాస్త్రవేత్తలు కోవిడ్-19 నమూనాల పరీక్ష కోసం సరికొత్తగా ఉప్పు నీటిని పుక్కిలించే ఆర్‌టీ-పీసీఆర్ పద్ధతిని అభివృద్ధి చేశారు. ఉప్పునీటిని పుక్కిలించే పద్ధతిలో జరిపే ఈ వినూత్న పరీక్ష ప్రయోజనాలన్నీ ఒకే పరీక్షతోనే లభిస్తాయి. ఈ పద్ధతికి భారతీయ వైద్య పరిశోధనా మండలి (ఐసీఎంఆర్) ఆమోదం కూడా లభించింది. మౌలిక సదుపాయాల పరంగా అతితక్కువ పరికరాలు అవసరమవుతాయి కాబట్టి, ఈ పరీక్షా విధానం గ్రామీణ ప్రాంతాలకు, గిరిజన ప్రాంతాలకు అనువుగా ఉంటుంది.

### అంతరిక్ష విమాన ప్రయోగం విజయవంతం




సాధారణ పౌరుల అంతరిక్ష యాత్రకు అవకాశం కల్పించేలా అమెరికాలోని వర్జిన్ గెలాక్టిక్ సంస్థ కీలక ప్రయోగం చేపట్టింది. రాకెట్ తరహా విమానాన్ని మే 22న విజయవంతంగా ప్రయోగించింది. దీని ద్వారా ఇద్దరు పైలట్లు అంతరిక్షానికి చేరుకున్నారు. 'వీఎస్ఎస్ యూనిటీ' అనే ఈ అంతరిక్ష విమానం.. పర్యాటకులను భూ వాతావరణపు అంచులకు తీసుకెళ్లేందుకు ఉపయోగ పడుతుంది. తాజా ప్రయోగంలో ఈ విమానాన్ని 'వీఎంఎస్ ఈవ్' అనే వాహకనౌకకు అనుసంధానించారు. దీన్ని న్యూ మెక్సికో నుంచి నింగిలోకి పంపారు. కొద్దిసేపటికి ఈవ్ నుంచి పైలట్లు సి.జె.స్టుర్కోవ్, డేవ్ మెకేతో కూడిన యూనిటీ విడిపోయింది. వెంటనే పైలట్లు యూనిటీలోని రాకెట్‌ను ఆన్ చేశారు. కొద్ది నిమిషాల తర్వాత దాన్ని నిలిపి వేశారు. అయినా ఆ విమాన ప్రయాణం కొనసాగింది. ఈ క్రమంలో అది 55.5 మైళ్ల ఎత్తులో అంతరిక్షానికి చేరుకుంది. ధ్వని కన్నా మూడు రెట్లు ఎక్కువ వేగంతో ప్రయాణించింది. గంటన్నర తర్వాత అది తిరిగి భూ వాతావరణంలోకి ప్రవేశించింది. గ్లైడర్‌లా విహరిస్తూ నేలపై క్షేమంగా ల్యాండ్ అయింది. ఈ యాత్రలో అమెరికా అంతరిక్ష సంస్థ 'నాసా'కు చెందిన కొన్ని పరిశోధక సాధనాలనూ రోదసిలోకి పంపారు. తాజా ప్రయోగం విజయవంతంగా సాగిందని, దీనికి సంబంధించిన డేటాను పూర్తిస్థాయిలో విశ్లేషిస్తామని పేర్కొన్నారు. మరికొన్ని నెలలపాటు వివిధ పరీక్షలు నిర్వహించిన అనంతరం 2022 నుంచి ఈ అంతరిక్ష విమానం ద్వారా వాణిజ్య కార్యకలాపాలను ప్రారంభించాలని వర్జిన్ గెలాక్టిక్ భావిస్తోంది.

### గురు గ్రహం యొక్క ఉపగ్రహం 'జెనీమీడ్' ఫోటోలు విడుదల




సూర్యకుటుంబంలో అతి పెద్దదైన గురు గ్రహం యొక్క ఉపగ్రహం 'జెనీమీడ్' ఫోటోలను నార్త్ అమెరికా స్పేస్ ఏజెన్సీ (నాసా) విడుదల చేసింది. జూనో మిషన్‌లో భాగంగా నాసా 2011లో జూనో స్పేస్‌క్రాఫ్ట్‌ను ప్రయోగించింది. 2016లో ఇది గురుగ్రహ కక్ష్యలోకి చేరింది. జూన్ 7న జూనో స్పేస్‌క్రాఫ్ట్ జెనీమీడ్‌కి దగ్గరగా వెళ్లింది. ఆ సమయంలో జెనీమీడ్‌కి సంబంధించిన చిత్రాలను ఫోటో తీసింది. ఇందులో రెండు చిత్రాలను నాసా విడుదల చేసింది. జెనీమీడ్ ఉపరితలం, ఎత్తు వంపులు ఈ చిత్రంలో స్పష్టంగా కనిపిస్తున్నాయి. సూర్య కుటుంబంలో పెద్దదైన గురు గ్రహానికి మొత్తం 79 ఉపగ్రహాలు ఉండగా ఇందులో 53 గ్రహాలను ఇప్పటి వరకు గుర్తించారు. వీటిలో అన్నింటి కంటే జెనీమీడ్ పెద్దది. మొత్తం సౌరకుటుంబంలోనే ఉపగ్రహాల్లో జెనిమీడ్ పెద్దదిగా గుర్తింపు పొందింది.

### అంగారక గ్రహంపై ఆక్సిజన్



అంగారక గ్రహ వాతావరణంలోని కార్బన్ డయాక్సైడ్‌ను ఆక్సిజన్‌గా మార్చడంలో నాసా ముందడుగు వేసింది. అంగారక గ్రహంపై పరిశోధనల కోసం పర్సెవరెన్స్ రోవర్‌ను అంగారక గ్రహంపై తొలిసారిగా ఆక్సిజన్‌ను ఉత్పత్తి చేసింది. ఈ ప్రక్రియను పూర్తి చేయడానికి పర్సెవరెన్స్ రోవర్‌లో 'మోక్సీ 'అనే పరికరాన్ని అమర్చారు. ఈ పరికరం మార్షియన్ వాతావరణంలోని కార్బన్ డయాక్సైడ్‌ను గ్రహించి, ఎలక్ట్రాలసిస్ ప్రక్రియ ద్వారా కార్బన్ డయాక్సైడ్‌ను విచ్ఛిన్నం చేసి ఆక్సిజన్‌ను ఉత్పత్తి చేసింది. కాగా, తొలి ప్రయోగంలో మోక్సీ పరికరం 5 గ్రాముల ఆక్సిజన్‌ను ఉత్పత్తి చేసింది. ఇది వ్యోమగామికి అందించే సుమారు 10 నిమిషాల విలువైన శ్వాసకు సమానం అని నాసా తెలిపింది.

### అంగారక గ్రహంపై పర్సెవరెన్స్ దిగిన స్థలానికి 'ఆక్టేవియా ఇ బట్లర్' పేరు



అంగారక గ్రహంపై పరిశోధనల నిమిత్తం నాసా పంపిన పర్సెవరెన్స్ రోవర్ దిగిన స్థలానికి నాసా పేరు పెట్టింది. రోవర్ దిగిన స్థలానికి ప్రముఖ సైన్స్ ఫిక్షన్ రచయిత 'ఆక్టేవియా ఇ బట్లర్ ' పేరును పెట్టారు. 2020 జూలై 30న పర్సెవరెన్స్ రోవర్‌ను నాసా ప్రయోగించగా అది 203 రోజుల ప్రయాణం తరువాత ఫిబ్రవరి 18న అంగారక గ్రహానికి చేరింది. అంగారక గ్రహంపై రాళ్లు, మట్టిని పరిశోధించడం, సూక్ష్మజీవుల ఉనికిని అన్వేషించడం, నేరుగా మానవుడు ల్యాండ్ అవ్వడానికి అనువైన స్థలాన్ని వెతకడం పర్సెవరెన్స్ విధి. గతంలో మార్స్‌పై దిగిన క్యూరియాసిటీ రోవర్ ల్యాండింగ్ స్థలానికి 'రే బ్రాడ్‌బరీ' రచయిత పేరును పెట్టారు.

www.ourstudycircle.in/upscpdf



Scanned with CamScanner
Website ➜ https://ourstudycircle.in

https://t.me/upsc_iassquad Website ➔ https://ourstudycircle.in https://t.me/upsc_iassquad



# వార్తల్లో వ్యక్తులు

## ఎన్‌హెచ్‌ఆర్‌సీ నూతన ఛైర్మన్‌గా జస్టిస్ అరుణ్‌మిశ్ర




సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ అరుణ్‌మిశ్ర జాతీయ మానవ హక్కుల సంఘం (ఎన్‌హెచ్‌ఆర్‌సీ) ఛైర్మన్‌గా జూన్ 2న పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఆయనతో పాటు ప్యానెల్ సభ్యులుగా జమ్మూ కాశ్మీర్ హైకోర్ట్ మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ మహేష్ మిట్టల్ కుమార్, ఇంటెలిజెన్స్ బ్యూరో మాజీ డైరెక్టర్ రాజీవ్ జైన్ బాధ్యతలు చేపట్టారు. అయిదేళ్ల పాటు లేదా 70 ఏళ్ల వయసు వచ్చే వరకు మిశ్ర ఈ పదవిలో కొనసాగుతారు. ఇదివరకు అధ్యక్షుడిగా ఉన్న భారత మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ హెచ్.ఎల్.దత్తు పదవీకాలం గతేడాది(2020) డిసెంబరుతో ముగియగా.. ఎన్‌హెచ్‌ఆర్‌సీలో సభ్యునిగా ఉన్న జస్టిస్ ప్రఫుల్ల పంత్ తాత్కాలిక ఛైర్మన్‌గా విధులు నిర్వహిస్తున్నారు. దాదాపు ఆరు నెలల అనంతరం పూర్తిస్థాయి ఛైర్మన్‌ను, సభ్యులను కేంద్ర ప్రభుత్వం నియమించింది. అరుణ్ మిశ్రా 2014 నుంచి సెప్టెంబర్ 2020 వరకు సుప్రీంకోర్టులో న్యాయమూర్తిగా పనిచేశారు. కోల్‌కతా, రాజస్థాన్ హైకోర్టుల్లో ఆయన చీఫ్ జస్టిస్‌గా పనిచేశారు. జస్టిస్ మిశ్రా తండ్రి హర్‌గోవింద్ మిశ్రా మధ్యప్రదేశ్ హైకోర్టు జడ్జిగా చేశారు.

## సీబీఐ డైరెక్టర్‌గా సుబోధ్‌కుమార్ జైశ్వాల్



కేంద్ర దర్యాప్తు సంస్థ (సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్-సీబీఐ)కి 31వ డైరెక్టర్‌గా సీనియర్ ఐపీఎస్ అధికారి సుబోధ్ కుమార్ జైశ్వాల్‌ను కేంద్ర ప్రభుత్వం నియమించింది. ఆయన మే 26న బాధ్యతలు స్వీకరించారు. సీబీఐ డైరెక్టర్‌గా ఆయన రెండేళ్ల పాటు తన విధులు నిర్వర్తించనున్నారు. మహారాష్ట్ర కేడరుకు చెందిన జైశ్వాల్ 1985 బ్యాచ్ అధికారి. కేంద్ర పారిశ్రామిక భద్రతాదళం (సీఐఎస్ఎఫ్) డైరెక్టర్ జనరల్‌గా ఉంటూ ప్రస్తుతం సీబీఐ బాధ్యతలు చేపట్టిన సుబోధ్ గతంలో మహారాష్ట్ర డీజీపీగా కూడా పనిచేశారు. ఇంటెలిజెన్స్ బ్యూరో (ఐబీ)లో సేవలందించారు. రీసెర్చ్ అండ్ అనాలిసిస్ వింగ్ (రా)లో తొమ్మిదేళ్ల సుదీర్ఘకాలం సేవలందించారు.

## ఐరాస 'చెఫ్ డీ క్యాబినెట్' గా నాగరాజ్ నాయుడు



ఐక్యరాజ్యసమితి (ఐరాస) 'చెఫ్ డీ క్యాబినెట్'గా నాగరాజ్ నాయుడు ఎన్నికయ్యారు. ఐరాస 76వ సమావేశానికి అధ్యక్షుడిగా నియమితులైన మాల్దీవుల విదేశాంగ మంత్రి అబ్దుల్లా షాహిద్ ఐక్యరాజ్య సమితిలో భారత శాశ్వత ఉప ప్రతినిధిగా ఉన్న కే నాగరాజ్ నాయుడును 'చెఫ్ డీ క్యాబినెట్'గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఐక్యరాజ్య సమితిలో బ్యూరోక్రసీ 'చెఫ్ డీ క్యాబినెట్' నియంత్రణలో ఉంటుంది. 'చెఫ్ డీ క్యాబినెట్' ఏ అంతర్జాతీయ సంస్థలోనైనా సీనియర్ బ్యూరోక్రాట్.

## కేంద్ర ఎన్నికల సంఘం కమిషనర్‌గా అనూప్‌చంద్ర



కేంద్ర ఎన్నికల సంఘం కమిషనర్‌గా, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి అనూప్‌చంద్ర పాండే జూన్ 9న బాధ్యతలు స్వీకరించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 324 (2) ప్రకారం రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఎన్నికల కమిషనర్‌గా అనూప్‌చంద్ర పాండేను నియమిస్తూ జూన్ 9న ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం సుశీల్ చంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ కాగా, సభ్యులుగా రాజీవ్‌కుమార్, అనూప్‌చంద్ర పాండే ఉన్నారు. ఆయన నియామకంతో ఎన్నికల సంఘంలో పూర్తిస్థాయిలో ముగ్గురు సభ్యులు ఉన్నారు. అనూప్ చంద్ర 1984 బ్యాచ్ ఉత్తరప్రదేశ్ క్యాడర్ అధికారి. అనూప్‌చంద్ర గతంలో ఉత్తర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా పని చేసి పదవీ విరమణ పొందారు.

## ఆక్స్‌ఫర్డ్ స్టూడెంట్స్ యూనియన్ అధ్యక్షురాలిగా అన్వీ భుటానీ



ప్రపంచ ప్రఖ్యాత ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయ విద్యార్థి సంఘం ఉపఎన్నికల్లో భారత సంతతి విద్యార్థిని అన్వీ భుటానీ విజయం సాధించింది. 2021-22 సంవత్సరానికి సంబంధించి జరిగిన ఈ ఎన్నికల్లో.. ఆక్స్‌ఫర్డ్ స్టూడెంట్స్ యూనియన్ అధ్యక్షురాలిగా గెలుపొందింది. ఒక భారతీయ విద్యార్థిని ఈ పదవిని దక్కించుకోవడం ఇది రెండోసారి. 2021 ఫిబ్రవరిలో జరిగిన ఎన్నికల్లో గెలుపొందిన భారత విద్యార్థిని రష్మీ సమంత్ చేసిన కొన్ని సామాజిక మాధ్యమాల పోస్ట్‌లు వివాదాస్పదమయ్యాయి. దీంతో ఆమె ఆ పదవి నుంచి వైదొలగడంతో ఎన్నికలు అనివార్యమయ్యాయి. అన్వీ భుటానీ ప్రస్తుతం వర్సిటీలోని మ్యాగ్డలెన్ కాలేజీలో హ్యూమన్ సైన్స్ చదువుతున్నది.

## ఎన్‌సీఎల్‌టీ తాత్కాలిక అధ్యక్షుడిగా బి.పి.మోహన్



జాతీయ కంపెనీ లా ట్రిబ్యునల్(ఎన్‌సీఎల్‌టీ) తాత్కాలిక అధ్యక్షుడిగా భాస్కర్ పంతుల మోహన్ జూన్ 10న ఢిల్లీలోని ఎన్‌సీఎల్‌టీ ప్రధాన బెంచ్‌లో బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు అధ్యక్షుడిగా ఉన్న ఆర్.వరదరాజన్ పదవీ కాలం జూన్ 9వ తేదీతో ముగియగా, అదే రోజు బి.పి.మోహన్‌ను తాత్కాలిక అధ్యక్షుడిగా నియమిస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 1988లో కర్నూలు జిల్లా కోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీస్ ప్రారంభించిన ఆయన



Scanned with CamScanner
Website ➔ https://ourstudycircle.in

https://t.me/upsc_iassquad Website ➜ https://ourstudycircle.in https://t.me/upsc_iassquad

ఉమ్మడి హైకోర్టులో న్యాయవాదిగా పనిచేశారు. సివిల్, రాజ్యాంగ, కార్పొరేట్ లాలో నైపుణ్యం సాధించిన ఆయన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఏపీఐఐసీ స్టాండింగ్ కౌన్సిల్‌గా విధులు నిర్వహించారు.

### బిల్ అండ్ మెలిండా గేట్స్ ఫౌండేషన్ డైరెక్టర్‌గా కల్పన కొచ్చర్



ప్రముఖ భారతీయ ఆర్థికవేత్త కల్పన కొచ్చర్ తాజాగా బిల్ అండ్ మెలిండా గేట్స్ ఫౌండేషన్‌లో డైరెక్టర్‌గా (డెవలప్‌మెంట్ పాలసీ అండ్ ఫైనాన్స్ విభాగం) చేరనున్నారు. ప్రస్తుతం ఆమె అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్)లో మానవ వనరుల విభాగం హెడ్‌గా ఉన్నారు. ఐఎంఎఫ్‌లో దాదాపు మూడు దశాబ్దాల పాటు వివిధ హోదాల్లో సుదీర్ఘ కాలం పాటు సేవలు అందించిన కొచ్చర్ 2021 జులై 30న పదవీ విరమణ చేయనున్నారు. ఆ తర్వాత బిల్ అండ్ మెలిండా గేట్స్ ఫౌండేషన్‌లో చేరతారు.

### కృష్ణా నదీ యాజమాన్య బోర్డు ఛైర్మన్‌గా ఎం.పి.సింగ్



కృష్ణా నదీ యాజమాన్య బోర్డు ఛైర్మన్‌గా ఎం.పి.సింగ్‌ను నియమిస్తూ కేంద్ర జల్ శక్తి మంత్రిత్వశాఖ జూన్ 11న ఉత్తర్వులు జారీ చేసింది. కృష్ణా బోర్డు ఛైర్మన్‌గా పని చేసిన పరమేశం మే 31న పదవీ విరమణ చేశారు. అప్పటి నుంచి గోదావరి బోర్డు ఛైర్మన్ చంద్రశేఖర్ అయ్యర్ కేఆర్ఎంబీ ఇన్‌ఛార్జి ఛైర్మన్‌గా అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఎం.పి. సింగ్... ఇటీవల వరకు ఎన్‌టీబీవో (నర్మదా తపతి బేసిన్ ఆర్గనైజేషన్) సీఈవోగా పనిచేశారు.

### తెలంగాణ శాసనమండలి ప్రొటెం ఛైర్మన్‌గా భూపాల్‌రెడ్డి



తెలంగాణ రాష్ట్ర శాసనమండలి ప్రొటెం (తాత్కాలిక) ఛైర్మన్‌గా తెరాస ఎమ్మెల్సీ వెన్నవరం భూపాల్‌రెడ్డి జూన్ 3న బాధ్యతలు చేపట్టారు. ఇంతకుముందు శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, వైస్ ఛైర్మన్ నేతి విద్యాసాగర్ పదవీకాలం ముగియడంతో ప్రభుత్వం ప్రొటెం ఛైర్మన్‌ను నియమించింది. మండలికి కొత్త ఛైర్మన్‌ను ఎన్నుకొనే వరకు ఈ నియామకం అమల్లో ఉండనుంది.

### సీసీఎంబీ నూతన డైరెక్టర్‌గా డా.వినయ్ కుమార్ నందికూరి



హైదరాబాద్‌లోని కేంద్ర పరిశోధన సంస్థ సెంటర్ ఫర్ సెల్యులార్ అండ్ మాలిక్యులర్ బయాలజీ (సీసీఎంబీ) నూతన డైరెక్టర్‌గా ప్రముఖ ఇమ్యునాలజిస్ట్ డా.వినయ్‌కుమార్ నందికూరి జూన్ 1న బాధ్యతలు స్వీకరించారు. ఇది వరకు డైరెక్టర్‌గా ఉన్న డా.రాకేశ్ మిశ్రా నెల రోజుల క్రితం పదవీ విరమణ చేయడంతో.. కేంద్రం ఆయన స్థానంలో డా.వినయ్‌ను నియమించింది. డా.వినయ్ పాతికేళ్లకు పైగా ఇమ్యునాలజిస్టుగా, బయోటెక్నాలజిస్టుగా వివిధ హోదాల్లో సేవలందించారు. క్షయ వ్యాధిపై పరిశోధనలు చేసి వ్యాధికారక ప్రొటీన్లను గుర్తించడంలో కీలక పాత్ర పోషించారు.

### ఐరాస వెబ్ టీవీలో ప్రసంగించిన తెలుగమ్మాయి దీపిక




ప్రపంచ మహాసముద్రాల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఐక్యరాజ్యసమితి జూన్ 8న సమావేశం నిర్వహించింది. ఇందులో ఆంధ్రప్రదేశ్‌లోని తూర్పుగోదావరి జిల్లా సఖినేటిపల్లి మండలం అంతర్వేదికి చెందిన గ్రీన్‌వార్మ్స్ సభ్యురాలు తాడి దీపిక పాల్గొని ఐక్యరాజ్యసమితి (ఐరాస) వెబ్ టీవీలో మాట్లాడింది. తొమ్మిదో తరగతి వరకు చదువుకున్న ఈమె సముద్ర కాలుష్యం నివారణ దిశగా చేపట్టిన కార్యాచరణ, ప్రజల్లో తీసుకొచ్చిన చైతన్యంపై మాట్లాడారు. అంతర్వేది కేంద్రంగా గ్రీన్‌వార్మ్స్, స్మార్ట్ విలేజ్ మూవ్‌మెంట్ ఆధ్వర్యంలో 2021 ఫిబ్రవరిలో జీరోవేస్ట్ ప్రాజెక్టు ఏర్పాటైంది. గోదావరి నదీపాయలు, సముద్ర జలాల్లో ప్లాస్టిక్ కాలుష్యాన్ని నివారించడం దీని ఉద్దేశం.

### ఐరాస సెక్రటరీ జనరల్‌గా మరోసారి గుటెరస్



ఐక్యరాజ్యసమితి(ఐరాస) సెక్రటరీ జనరల్‌గా వరుసగా రెండోసారి ఆంటోనియో గుటెరస్‌ను నియమించాలని ఐరాస భద్రతా మండలి సిఫారసు చేసింది. 2021 డిసెంబరు 31తో ఆయన ప్రస్తుత పదవీ కాలం ముగుస్తుంది. ఐరాస సెక్రటరీ జనరల్‌గా మళ్లీ ఆంటోనియోకే అవకాశం ఇవ్వాలని జూన్ 8న జరిగిన సమావేశంలో 15 దేశాల

### మిస్ యూనివర్స్- 2020 విజేతగా ఆండ్రియా మెజా



విశ్వసుందరి (మిస్ యూనివర్స్) -2020 కిరీటాన్ని మెక్సికోకు చెందిన ఆండ్రియా మెజా కైవసం చేసుకున్నారు. మిస్ యూనివర్స్ 69వ ఎడిషన్‌లో మొత్తం 74 దేశాలకు చెందిన యువతులు పోటీ పడగా మెజా విజేతగా నిలిచారు. మెజాకు 2019 విశ్వసుందరి జోజిబినీ టూన్జీ(దక్షిణాఫ్రికా) మిస్ యూనివర్స్ కిరీటాన్ని అలంకరించారు. ఫస్ట్ రన్నరప్‌గా (రెండో స్థానంలో) బ్రెజిల్ యువతి జూలియా గామా, సెకండ్ రన్నరప్‌గా(మూడో స్థానంలో) పెరూ యువతి జనిక్ మాసెటా నిలిచారు. అమెరికాలోని ఫ్లోరిడాలో ఉన్న సెమినోల్ హార్డ్‌రాక్ హోటల్, క్యాసినోలో మే 16న విశ్వ సుందరి పోటీలు జరిగాయి. పోటీలో భారత్ తరుపున ప్రాతినిధ్యం వహించిన అడిలైన్ క్యాస్టిలినో నాలుగోస్థానం (థర్డ్ రన్నరప్) లో నిలిచారు. ఆండ్రియా మెజా.. మెక్సికోలోని చిహువాకు చెందినవారు. సాఫ్ట్‌వేర్ ఇంజనీరింగ్‌లో పట్టా పుచ్చుకున్నారు. మోడలింగ్‌పై ఆసక్తి గల ఆమె.. చిహువా టూరిజం బ్రాండ్ అంబాసిడర్‌గా ఉంటూ తమ సంస్కృతీ సంప్రదాయాల గురించి ప్రపంచానికి చాటిచెబుతున్నారు. అంతేగాకుండా, మహిళా హక్కులపై ఉద్యమిస్తూ.. లింగ వివక్షకు వ్యతిరేకంగా పోరాటం సాగిస్తున్నారు. మెక్సికో నుంచి మిస్ యూనివర్స్‌గా ఎంపికైన మూడో మహిళగా 26 ఏండ్ల ఆండ్రియా మెజా నిలిచారు. చివరిసారి మిస్ యూనివర్స్ పోటీలను 2019లో నిర్వహించారు. ఆ పోటీల్లో దక్షిణాఫ్రికాకు చెందిన జోజిబినీ టూన్జీ విజేతగా నిలిచింది. కరోనా వ్యాప్తి నేపథ్యంలో గతేడాది(2020) విశ్వ సుందరి పోటీలు రద్దు అయ్యాయి.



Scanned with CamScanner
Website ➜ https://ourstudycircle.in

https://t.me/upsc_iassquad Website ➜ https://ourstudycircle.in https://t.me/upsc_iassquad

## భారతదేశ తొలి మహిళా ఫ్లయిట్ టెస్ట్ ఇంజినీర్‌గా ఆశ్రిత


భారతదేశ తొలి మహిళా ఫ్లయిట్ టెస్ట్ ఇంజినీర్‌గా కర్ణాటక రాష్ట్రానికి చెందిన ఆశ్రిత వి. ఓలేటి నియమితులయ్యారు. కర్ణాటకలోని కొల్లెగల్‌కు చెందిన ఆశ్రిత బెంగళూరులో ఇంజినీరింగ్ చేసి... 2014లో ఇండియన్ ఎయిర్‌ఫోర్స్‌లో చేరి స్క్వాడ్రన్ లీడర్ అయ్యింది. తర్వాత 'ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ టెస్ట్ పైలెట్ స్కూల్' ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే 'ఫ్లయిట్ టెస్ట్ కోర్స్' (43వ బ్యాచ్)లో ఉత్తీర్ణత చెందింది. ప్రపంచంలో కేవలం 7 మాత్రమే ఉండే



ఇలాంటి స్కూల్స్‌లో ఈ కోర్సులో ఉత్తీర్ణత చెందడమే కాకుండా భారతదేశ తొలి మహిళా ఫ్లయిట్ టెస్ట్ ఇంజినీర్ అయింది. 1973 నుంచి ఎయిర్‌ఫోర్స్ నిర్వహిస్తున్న ఫ్లయిట్ టెస్ట్ ఇంజినీర్ పరీక్షల్లో కేవలం 275 మంది పాసవ్వగా వారిలో తొలి మహిళగా ఆశ్రిత చరిత్ర సృష్టించింది. ఇకమీద భారతీయ ఎయిర్‌ఫోర్స్‌లో ఏ విమానం కొనాలన్నా, సేవలు మొదలెట్టాలన్నా దానిని పరీక్షించి అనుమతి ఇవ్వాల్సిన బాధ్యత ఆశ్రితదే.

భద్రతామండలి ఏకగ్రీవంగా తీర్మానించింది. గుటెరస్ పేరుని సూచిస్తూ ఐక్యరాజ్యసమితి సర్వ ప్రతినిధి సభకు తీర్మానాన్ని పంపింది. జూన్ 18న జరిగే ఐరాస సమావేశంలో గుటెరస్ తిరిగి ఎన్నికవుతారు. 193 సభ్యదేశాలున్న సర్వ ప్రతినిధి సభ (జనరల్ అసెంబ్లీ) ఆమోదిస్తే వరుసగా రెండోసారి... 2022 జనవరి 1 నుంచి అయిదేళ్ల పాటు గుటెరస్ ఈ పదవిలో ఉంటారు. గుటెరస్‌ను మళ్లీ ఎన్నుకోవాలన్న ప్రతిపాదనను భారత్ ఆహ్వానించింది.


### అమెజాన్ సీఈఓగా వైదొలగనున్న జెఫ్ బెజోస్



ఈ-కామర్స్ దిగ్గజం అమెజాన్ సీఈవో బాధ్యతల నుంచి జెఫ్ బెజోస్ 2021 జులై 5న తప్పుకోనున్నారు. ఆ రోజున కొత్త సీఈవోగా ఆండీ జెస్సీ బాధ్యతలు చేపట్టనున్నారు. కంపెనీ వ్యవస్థాపకుడు బెజోస్ మే 27న ఈ విషయాలు వెల్లడించారు. ఇంటర్నెట్ బుక్‌స్టోర్ నుంచి ఆన్‌లైన్ షాపింగ్ దిగ్గజంగా అమెజాన్‌ను మలచడంలో బెజోస్ కీలక పాత్ర పోషించారు. సరిగ్గా 27 ఏళ్ల క్రితం జులై 5న అమెజాన్ కార్పొరేట్ సంస్థగా మారిందని, అందుకే ఈ తేదీ తనకు సెంటిమెంట్ అని వాటాదార్ల సమావేశంలో ఆయన వెల్లడించారు. అమెజాన్‌లో బెజోస్ గౌరవ సీఈఓగా కొనసాగనున్నారు.

### రాజాచారి నేతృత్వంలో 'స్పేస్ ఎక్స్ క్రూ 3' మిషన్


రోదసి ప్రయోగాల్లో దూసుకుపోతున్న ప్రైవేట్ అంతరిక్ష పరిశోధన సంస్థ 'స్పేస్ఎక్స్', నాసాతో కలిసి 2021 అక్టోబర్ 23న 'స్పేస్ ఎక్స్ క్రూ 3' మిషన్‌ను ప్రయోగించనున్నది. ఈ మిషన్ ద్వారా నలుగురు వ్యోమగాములు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్)లో ఆరు నెలల పాటు గడప నున్నారు. అంతరిక్ష ప్రయోగాల్లో మరో మైలురాయిగా నిలిచిపోయే ఈ మిషన్‌కు తెలంగాణ మూలాలున్న రాజా జాన్ వుర్పుటూర్ 'గ్రైండర్' చారి (రాజాచారి) నేతృత్వం వహిస్తున్నారు. ఆయన తండ్రి శ్రీనివాస్ చారి పాలమూరుకు చెందినవారు.



### తెలంగాణలో పది వర్సిటీలకు కొత్త వీసీలు

తెలంగాణలోని పది విశ్వవిద్యాలయాలకు ప్రభుత్వం కొత్త ఉపకులపతు (వైస్‌చాన్స్‌లర్-వీసీ)లను నియమించింది. గవర్నర్ తమిళిసై ఆమోదం అనంతరం మే 22న ఉప కులపతుల పేర్లను అధికారికంగా ప్రకటించింది. ఈమేరకు అదే రోజు ఉత్తర్వులు వెలువడ్డాయి. విద్యాశాఖ పరిధిలో మొత్తం 11 వర్సిటీలు ఉండగా.. బాసరలోని రాజీవ్‌గాంధీ వైజ్ఞానిక, సాంకేతిక విశ్వవిశ్వవిద్యాలయం (ఆర్‌జీయూకేటీ) తప్ప మిగిలిన వాటికి ఉపకులపతులను నియమించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయ వీసీగా డీ రవీందర్, అంబేద్కర్ ఓపెన్ వర్సిటీకి కే సీతారామారావు, శాతవాహన వర్సిటీ వీసీగా ఎస్ మల్లేశం, మహాత్మాగాంధీ యూనివర్సిటీ వీసీగా సీహెచ్ గోపాల్‌రెడ్డి, పాలమూరు వర్సిటీ వీసీగా ఎల్‌బీ లక్ష్మీకాంత్ రాథోడ్, తెలంగాణ యూనివర్సిటీకి ఉపకులపతిగా డాక్టర్ డీ రవీందర్‌గుప్తా, జేఎన్ఏఎఫ్‌యూ వీసీగా కవిత దర్యాని, కాకతీయ యూనివర్సిటీకి తాటికొండ రమేశ్, తెలుగు వర్సిటీ వైస్‌చాన్స్‌లర్‌గా కిషన్‌రావు, జేఎన్‌టీయూ వీసీగా కట్టా నర్సింహారెడ్డి పేర్లను ప్రభుత్వం ప్రకటించింది. వీసీలు మూడేండ్ల పాటు పదవిలో కొనసాగనున్నారు.

### 26 గంటల్లోనే ఎవరెస్ట్ అధిరోహణతో సాంగ్ ఇన్-హుంగ్ ప్రపంచ రికార్డు



హాంకాంగ్ పర్వతారోహకురాలు, 44 ఏండ్ల సాంగ్ ఇన్-హుంగ్ సరికొత్త ప్రపంచ రికార్డు సృష్టించారు. 8,848.86 మీటర్ల (29,031 అడుగులు) ఎవరెస్ట్ పర్వతాన్ని కేవలం 25 గంటల 50 నిమిషాల్లో అధిరోహించారు. ఇప్పటి వరకు మహిళల్లో ఇంత తక్కువ వ్యవధిలో ఎవరూ ఎవరెస్టును ఎక్కలేదు. మే 23న సాంగ్ ఇన్-హుంగ్ ఈ ఘనతను సాధించారు. హుంగ్ బేస్ క్యాంప్ నుంచి ఆ ముందు రోజు మధ్యాహ్నం గం. 1.20 లకు ఎవరెస్టును ఎక్కడం ప్రారంభించి, మర్నాడు మధ్యాహ్నం గం. 3.10 ని.లకు శిఖరాగ్రానికి చేరుకున్నారు.

### బ్రిటన్ ప్రధాని బోరిస్ జాన్సన్ వివాహం

బ్రిటన్ ప్రధానమంత్రి బోరిస్ జాన్సన్ మే 29న లండన్‌లో తన ప్రియురాలు క్యారీ సిమండ్స్‌ను పెళ్లాడారు. లండన్‌లోని రోమన్ క్యాథలిక్ వెస్ట్‌మినిస్టర్ క్యాథెడ్రల్ చర్చిలో ఈ వివాహం జరిగినట్లు డౌనింగ్ స్ట్రీట్ కార్యాలయం మే 30న వెల్లడించింది. బోరిస్ జాన్సన్, క్యారీ సైమండ్స్ చాలాకాలంగా సహజీవనం చేస్తున్నారు. వారికి 2020 ఏప్రిల్‌లో కుమారుడు విల్‌ఫ్రెడ్ క్యారీ నికోలస్ జాన్సన్ జన్మించాడు. సైమండ్స్‌కు ఇది మొదటి పెళ్లి కాగా, జాన్సన్‌కు మూడో వివాహం.



### వోగ్ పత్రిక ముఖచిత్రంపై మలాలా


ప్రముఖ బ్రిటిష్ పత్రిక వోగ్ తన ముఖచిత్రంపై మలాలా యూసుఫ్‌జాయ్‌ను చేర్చింది. ది ఎక్స్‌ట్రాడినరీ లైఫ్ ఆఫ్ మలాలా.. సర్వైవర్, ఆక్టివిస్, లెజెండ్ అనే టైటిల్‌తో మలాలా ఘనకార్యాలను ప్రపంచానికి చాటి చెప్పింది. జులై నెల సంచిక మలాలా కవర్ పేజీతో వెలువడ నున్నది. మలాలా చరిత్రలో అతి పిన్న వయస్కురాలైన నోబెల్ బహుమతి గ్రహీత.






Scanned with CamScanner
Website ➜ https://ourstudycircle.in

### జినోమ్ కన్సార్టియం ఛైర్మన్ పదవికి షాహిద్ జమీల్ రాజీనామా



ఇండియన్ సార్స్-కోవ్-2 జినోమిక్ సీక్వెన్సింగ్ కన్సార్టియం (ఐఎన్ఎస్ఏసీఓజీ-ఇన్సాకోగ్) ఛైర్మన్ పదవికి ప్రముఖ వైరాలజిస్టు షాహిద్ జమీల్ రాజీనామా చేశారు. మే 14న ఇన్సాకోగ్ సమావేశం లో జమీల్ తన నిర్ణయాన్ని ప్రకటించారు. సార్స్ కోవ్-2 జన్యు మార్పులను ఎప్పటికప్పుడు ఇన్సాకోగ్ పర్యవేక్షిస్తోంది. మార్పులకు అనుగుణంగా ప్రభుత్వానికి సలహాలు ఇస్తుంది. కరోనాను ఎదుర్కోవడంలో కేంద్ర ప్రభుత్వం తీరుపై జమీల్ అసంతృప్తిగా ఉన్నారు.

### గాంధీ మునిమనవరాలు ఆశిష్ లతా రాంగోబిన్‌కు ఏడేళ్ల జైలు శిక్ష



దక్షిణాఫ్రికాలో మహాత్మా గాంధీ మునిమనవరాలు ఆశిష్ లతా రాంగోబిన్‌కు స్థానిక కోర్టు ఏడేళ్ల జైలు శిక్ష విధించింది. మహాత్మాగాంధీ ముని మనవరాలైన ఆశిష్ లతా రాంగోబిన్ 62 లక్షల ర్యాండ్ (దాదాపు 3.32 కోట్ల రూపాయల)ల మేరకు స్థానిక వ్యాపారవేత్త ఎస్ఆర్ మహారాజ్‌ను మోసం చేయడంతో పాటు, ఫోర్జరీకి పాల్పడినట్లు రుజువు కావడంతో డర్బన్‌లోని ఒక కోర్టు జూన్ 7న ఆమెకు ఈ శిక్ష విధించింది. గాంధీజీ మనవరాలు, దక్షిణాఫ్రికాలోని ప్రముఖ మానవహక్కుల కార్యకర్త ఈలా గాంధీ కుమార్తె లతా రాంగోబిన్. ఆమె దక్షిణాఫ్రికాలోని ఓ ఎన్జీవోలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు. ఆ దేశానికి చెందిన న్యూ ఆఫ్రికా అలయన్స్ ఫుట్‌వేర్ సంస్థ డైరెక్టర్ ఎస్ఆర్ మహారాజ్‌ను నకిలీ పత్రాలతో మోసం చేసినట్లు 2015లో లతాపై కేసు నమోదైంది.

### అమరావతి ఎంపీ నవనీత్ కౌర్ కుల ధ్రువీకరణ పత్రం రద్దు



మహారాష్ట్రలోని అమరావతి నియోజకవర్గ ఎంపీ, సినీ నటి నవనీత్ కౌర్ రాణా కుల ధ్రువీకరణ పత్రాన్ని బాంబే హైకోర్టు జూన్ 8న రద్దు చేసింది. ఆమె తప్పుడు పత్రాలు సమర్పించి, మోసపూరితంగా కుల ధ్రువీకరణ పత్రం పొందారంది. రూ. 2 లక్షల జరిమానా విధించింది. చర్మకారులైన 'మోచీ' కులానికి చెందిన మహిళనంటూ నవనీత్ షెడ్యూల్డ్ కులం (ఎస్సీ) సర్టిఫికెట్ పొందారని కోర్టు పేర్కొంది. నవనీత్ కౌర్ 2019 లోక్‌సభ ఎన్నికల్లో అమరావతి ఎస్సీ రిజర్వ్‌డ్ స్థానం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా గెలుపొందారు.

### కుల్‌భూషణ్ జాదవ్‌కు అప్పీలు చేసుకునే హక్కు



గూఢచర్యం ఆరోపణలతో పాకిస్తాన్‌లో మరణ శిక్షను ఎదుర్కొంటూ జైల్లో మగ్గిపోతున్న భారతీయ నౌకాదళ మాజీ అధికారి కులభూషణ్ జాదవ్‌కు తన శిక్షపై అప్పీల్ చేసుకునే హక్కు ఎట్టకేలకు లభించింది. అంతర్జాతీయ న్యాయస్థానం(ఐసీజే) తీర్పు మేరకు పాకిస్తాన్ పార్లమెంట్ లోని దిగువ సభ ఐసీజే (రివ్యూ అండ్ రీ కన్సిడరేషన్) బిల్లు-2020ను జూన్ 10న ఆమోదించింది. దీంతో తనకు విధించిన మరణ శిక్షపై జాదవ్ ఏ హైకోర్టుల్లోనైనా అప్పీలు చేసుకోవచ్చు. జాదవ్‌ని గూఢచర్యం, ఉగ్రవాదం ఆరోపణలపై 2017 ఏప్రిల్‌లో పాకిస్థాన్ మిలటరీ కోర్టు మరణ శిక్ష విధించింది.

### ఆసియాలో అత్యధిక సంపద కలిగిన కుబేరులుగా ముకేశ్ అంబానీ, గౌతం అదానీ


ఆసియాలో అత్యధిక సంపద కలిగిన కుబేరులుగా రిలయన్స్ ఇండస్ట్రీస్ ఛైర్మన్ ముకేశ్ అంబానీ, అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతం అదానీ నిలిచారని బ్లూమ్‌బర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ వెల్లడించింది. ముకేశ్ సంపద 8400 కోట్ల డాలర్లకు, అదానీ సంపద విలువ 7800 కోట్ల డాలర్లకు చేరిందని తెలిపింది. ప్రపంచ కుబేరుల్లో అంబానీ 12వ స్థానంలో, అదానీ 14వ స్థానంలో ఉన్నారు. 100 మంది జాబితాలో విప్రో అజీమ్ ప్రేమ్‌జీ 43, హెచ్‌సీఎల్ వ్యవస్థాపకులు శివ్ నాడార్ 70, లక్ష్మీ మిత్తల్ 88వ స్థానంలో ఉన్నారు.

### డొమినికాలో మెహుల్ చోక్సీ అరెస్ట్



దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన పంజాబ్ నేషనల్ బ్యాంకు (పీఎన్‌బీ) కుంభకోణం కేసులో నిందితుడు, వజ్రాల వ్యాపారి మెహుల్ చోక్సీని 2021 మే 26న డొమినికాలో పోలీసులు అరెస్ట్ చేశారు. గత రెండేళ్లుగా ఆంటిగ్వా, బార్బుడాలో తలదాచుకున్న చోక్సీ అక్కడి నుంచి డొమినికాకు చేరుకున్నాడు. ఆయనపై ఎల్లో నోటీస్ జారీ కావడంతో మెహుల్ చోక్సీని డొమినికా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మొత్తం రూ. 13,578 కోట్ల పీఎన్‌బీ కుంభకోణం కేసులో అక్రమాలకు పాల్పడినట్లు నీరవ్ మోడీ, మెహుల్ చోక్సీలు ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. 2018లో పీఎన్‌బీ కుంభకోణం బయటపడడంతో నీరవ్‌మోడీ బ్రిటన్‌కు, మెహుల్ చోక్సీ ఆంటిగ్వాకు పరారయ్యాడు. నీరవ్‌మోడీ 2019 మార్చిలో లండన్‌లో అరెస్ట్ కాగా తాజాగా చోక్సీ డొమినికాలో అరెస్ట్ అయ్యాడు. మరోవైపు చోక్సీని భారతదేశానికి రప్పించడం కోసం భారత ప్రభుత్వం ఆంటిగ్వా డొమినికన్ ప్రభుత్వాలతో చర్చలు జరుపుతోంది.

### ఫోర్బ్స్ రియల్ టైమ్ బిలియనీర్స్ జాబితాలో అగ్రస్థానంలో బెర్నార్డ్



రియల్ టైమ్ బిలియనీర్స్ జాబితాను ఫోర్బ్స్ మే 25న విడుదల చేసింది. లగ్జరీ గూడ్స్ కంపెనీ అధినేత బెర్నార్డ్ ఆర్నాల్ట్ అండ్ ఫ్యామిలీ ప్రపంచంలోనే అత్యంత ధనవంతుల జాబితాలో మొదటి స్థానాన్ని దక్కించుకుంది. రియల్ టైమ్ బిలియనీర్స్ జాబితా ప్రకారం ఆర్నాల్ట్ అండ్ ఫ్యామిలీ మొత్తం నికర ఆస్తుల విలువ 186.4 బిలియన్ డాలర్లు. అంటే భారతీయ కరెన్సీలో 13 లక్షల 57 వేల 737 కోట్ల పైనే. ఇప్పటి వరకు ప్రపంచ నెంబర్ వన్ కుబేరుడుగా కొనసాగుతున్న అమెజాన్ అధినేత జెఫ్ బెజోస్ రెండవ స్థానానికి పడిపోయారు. ప్రస్తుతం జెఫ్ బెజోస్ ఆస్తుల విలువ 186 బిలియన్ డాలర్లు. బెర్నార్డ్ ఆర్నాల్ట్ అండ్ ఫ్యామిలీ లూయిస్ విటన్ మోట్ హెనెస్సీ అనే కంపెనీ పేరు మీద లగ్జరీ గూడ్స్ విక్రయిస్తుంది. ఆ సంస్థ స్టాక్స్ 765 మిలియన్ డాలర్ల మేర పెరగడంతో ఆర్నాల్ట్ కుటుంబం ఆస్తులు జెఫ్ బెజోస్‌ను మించి పోయాయి. లూయిస్ విటన్ మోట్ హెనెస్సీ అనే కంపెనీ పేరు మీద అనేక బ్రాండ్స్ ఉన్నాయి. ఈ బ్రాండ్స్ ద్వారా లగ్జరీ గూడ్స్ విక్రయిస్తుంది.



Scanned with CamScanner

https://t.me/upsc_iassquad Website ➔ https://ourstudycircle.in https://t.me/upsc_iassquad

## రెజ్లర్ సుశీల్ కుమార్ అరెస్టు



సాగర్ రాణా అనే రెజ్లర్ హత్య కేసులో అభియోగాలు ఎదుర్కొంటున్న భారత యువ రెజ్లర్ సుశీల్ కుమార్‌తో పాటు అతని అనుచరుడు అజయ్ అలియాస్ సునీల్‌ను మే 23న పశ్చిమ ఢిల్లీలోని ముండ్కాలో పోలీసులు అరెస్టు చేశారు. మే 4న ఢిల్లీలోని ఛత్రసాల్ స్టేడియం వద్ద రెండు వర్గాల రెజ్లర్ల మధ్య జరిగిన కొట్లాటలో సాగర్ రాణా అనే రెజ్లర్ మరణించాడు. సుశీల్ కుమార్ వరుసగా రెండు ఒలింపిక్స్ (2008లో కాంస్యం, 2012లో రజతం)ల్లో రెండు పతకాలతో పాటు.. కామన్వెల్త్ గేమ్స్‌లో మూడు స్వర్ణాలు, ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో ఓ స్వర్ణం, ఆసియా క్రీడల్లో ఓ కాంస్యం, ఆసియా ఛాంపియన్‌షిప్‌లో 4 పతకాలు సాధించాడు.

## చిప్కో ఉద్యమ నేత సుందర్‌లాల్ బహుగుణ మృతి



ప్రఖ్యాత పర్యావరణవేత్త, చిప్కో ఉద్యమ నేత సుందర్‌లాల్ బహుగుణ(94) కరోనాతో మే 21న ఉత్తరాఖండ్‌లోని రిశికేశ్‌లో మరణించారు. హిమాలయ ప్రాంతాల్లో అడవుల నరికివేతను వ్యతిరేకిస్తూ సుందర్ లాల్ బహుగుణ ఎన్నో ఉద్యమాలు చేశారు. 1927 జనవరి 9న తెహ్రీ (ఇప్పుడు ఉత్తరాఖండ్ రాష్ట్ర జిల్లా) ప్రాంతం మరోడ గ్రామంలో బహుగుణ జన్మించారు. 1960 నుంచి పర్యావరణ పరిరక్షణపై దృష్టి సారించి, దానికోసమే తన జీవితాన్ని అంకితం చేశారు. అటవీ సంరక్షణ కోసం 1970లలో మొదలైన చిప్కో ఉద్యమానికి నేతృత్వం వహించారు. చెట్లు, పర్యావరణం, మానవ సమాజం అంటూ అందరికీ అర్థమయ్యే రీతిలో చిప్కో ఉద్యమాన్ని చేపట్టారు. హిందీలో చిప్కో అంటే కౌగిలించుకోవడం అని అర్థం. తెహ్రీ ఆనకట్ట వ్యతిరేక ఉద్యమంలోనూ సుందర్‌లాల్ ప్రముఖ పాత్ర పోషించారు.

## హైబ్రిడ్ వరి సృష్టికర్త యువాన్ లాంగ్‌పింగ్ మృతి

సంకరజాతి వరి వంగడాల సృష్టికర్త, చైనా శాస్త్రవేత్త యువాన్ లాంగ్‌పింగ్ (91) మే 22న మరణించారు. హైబ్రిడ్ వడ్ల తయారీలో పరిశోధనలకు గాను ఆయనను 'ఫాదర్ ఆఫ్ హైబ్రిడ్ రైస్' అని పిలుస్తారు. 1973లో ఆయన తొలిసారి సంకరజాతి వరి వంగడాలను అభివృద్ధి చేశారు.

## ప్రముఖ సాహితీవేత్త రామిరెడ్డి మృతి

తెలంగాణ సాయుధ పోరాటానికి తనదైన శైలిలో సాహిత్యం అందించిన ప్రముఖ సాహితీవేత్త వెలపాటి రామిరెడ్డి (89) మే 26న మరణించారు. ఆయన తెలంగాణ కావ్యం, వీర తెలంగాణ, వెలుగునీడలు, తెలంగాణ పద్యమంజరి, కోటి గాయాల మౌనం, నవశకం తదితర రచనలు రచించారు.

## ప్రముఖ కథా రచయిత కాళీపట్నం రామారావు మృతి

ప్రముఖ కథా రచయిత, సాహితీవేత్త, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత కాళీపట్నం రామారావు (97)శ్రీకాకుళంలో జూన్ 4న మరణించారు. కారా మాస్టారుగా ప్రసిద్ధి చెందిన ఆయన పూర్తి పేరు కాళీపట్నం వెంకట సూర్యరామ సుబ్రహ్మణ్యేశ్వరరావు. కాళీపట్నం రామారావు రచించిన 'నేనెందుకు వ్రాసాను వ్యాసం', 'తీర్పు', 'ఇల్లు', 'యజ్ఞం', 'మహదాశీర్వచనం' కథలు ఆయనకు మంచి గుర్తింపు తెచ్చాయి.

## సంక్షిప్త సమాచారం

- నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ (NALSA) ఎగ్జిక్యూటివ్ చైర్మన్‌గా సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యు.యు.లలిత్ నియమితులయ్యారు.
- అమెరికా అధ్యక్షుడు జో బైడెన్‌కు సీనియర్ సలహాదారుగా భారతీయ-అమెరికన్ నీరా టాండన్ నియమితులయ్యారు. ఆమె హెల్త్‌కేర్, ఇంటర్నెట్ యాక్సెస్ అంశాలపై దృష్టి సారించనున్నారు.
- తుంగభద్ర నది యాజమాన్య బోర్డు(టీబీ) ఛైర్మన్‌గా డీఎం రాయ్‌పురే నియమితులయ్యారు.
- విమానం నేలకూలిన ప్రమాదంలో నైజీరియా సైన్యాధిపతి లెఫ్టినెంట్ జనరల్ ఇబ్రహీమ్ అట్టహిరుతో పాటు మరో 10 మంది మే 22న మృతి చెందారు.
- అంతర్జాతీయ హాకీ సమాఖ్య (ఎఫ్ఐహెచ్) అధ్యక్షుడిగా నరీందర్ ధ్రువ్ బాత్రా మే 22న మళ్లీ ఎన్నికయ్యారు. 2016లో తొలిసారి బత్రా ఎఫ్ఐహెచ్ అధ్యక్షుడిగా ఎన్నికయ్యాడు.
- రాష్ట్రీయ లోక్‌దళ్ పార్టీ అధ్యక్షుడిగా జయంత్ చౌదరి ఎన్నికయ్యారు. ఆర్ఎల్‌డీ అధ్యక్షుడు అజిత్ సింగ్ ఇటీవల కోవిడ్ 19తో మరణించడం తో అధ్యక్షుడి నియామకం అనివార్యమైంది.
- ఉత్తర అమెరికా తెలుగు సంఘం(తానా) కార్యనిర్వాహక ఉపాధ్యక్షుడిగా నిరంజన్ శృంగవరపు ఎన్నికయ్యారు. 2023-25 కాలానికి తానా తదుపరి అధ్యక్షుడిగా ఆయన వ్యవహరిస్తారు.
- భారత పరిశ్రమల సమాఖ్య(కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ – సీఐఐ) అధ్యక్షుడిగా 2021-22 సంవత్సరానికిగాను టాటా స్టీల్ సీఈవో, ఎండీ టి.వి.నరేంద్రన్ నియమితులయ్యారు.
- రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ(డీఆర్‌డీవో)కి చెందిన విశాఖపట్నం లోని నావెల్ సైన్స్ అండ్ టెక్నాలజీ లాబొరేటరీ (ఎన్ఎస్‌టీఎల్) డైరెక్టర్‌గా వై శ్రీనివాసరావు జూన్ 1న బాధ్యతలు స్వీకరించారు.
- కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు (సీబీడీటీ) సభ్యుడిగా ఉన్న జగన్నాథ్ బిద్యాధర్ మహాపాత్రకు మూడు నెలల పాటు సంస్థ ఛైర్మన్‌గా అదనపు బాధ్యతలు అప్పగించినట్లు ఆర్థిక శాఖ తెలిపింది.
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(ఏపీఎస్ఆర్టీసీ) ఎండీగా సీహెచ్.ద్వారకా తిరుమలరావు జూన్ 1న విజయవాడలోని ఆర్టీసీ ప్రధాన కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు.
- విశాఖపట్నం నేవల్ డాక్‌యార్డ్ అడ్మిరల్ సూపరింటెండెంట్‌గా రియర్ అడ్మిరల్ ఐ.బి.ఉత్తయ మే 31న బాధ్యతలు స్వీకరించారు.
- రీసెర్చ్ అండ్ ఎనాలిసిస్ వింగ్ (రా) చీఫ్ సమంత్ కుమార్ గోయల్, ఇంటెలిజెన్స్ బ్యూరో (ఐబీ) డైరెక్టర్ అరవింద్ కుమార్ పదవీకాలాన్ని కేంద్ర ప్రభుత్వం సంవత్సరం పాటుపొడగించింది.
- ప్రముఖ బెంగాలీ దర్శకుడు, నిర్మాత, రచయిత బుద్ధదేవ్ దాస్ గుప్తా(77) కోల్‌కతాలో జూన్ 10న మరణించారు. 'బాగ్ బహదూర్', 'తహదర్ కథ', 'చరాచర్', 'ఉత్తర' 'లాల్ దర్జా', 'కాల్ పురుష్' తదితర చిత్రాలు ఆయనకు ఎంతో గుర్తింపు తెచ్చిపెట్టాయి.
- మారిషస్ మాజీ ప్రధాని అనిరుద్ జగన్నాథ్ (91) పోర్ట్ లూయిస్‌లో జూన్ 4న మరణించారు.



Scanned with CamScanner
Website ➔ https://ourstudycircle.in

https://t.me/upsc_iassquad Website ➜ https://ourstudycircle.in https://t.me/upsc_iassquad



# అవార్డులు

## ఇద్దరు భారత సంతతి జర్నలిస్టులకు ప్రతిష్ఠాత్మక 'పులిట్జర్' బహుమతి

అమెరికాలో వార్తాపత్రిక, పత్రికా ఆన్‌లైన్ జర్నలిజం, సాహిత్యం, సంగీత కూర్పులలో ప్రతిభ కనబరిచిన వారికి ఇచ్చే అత్యున్నత అవార్డులు 'పులిట్జర్' ప్రైజ్‌లను జూన్ 11న ప్రకటించారు. భారత సంతతికి చెందిన మేఘా రాజగోపాలన్, నీల్ బేడీలకు 2021వ సంవత్సరానికిగాను ప్రతిష్ఠాత్మక పులిట్జర్ పురస్కారం లభించింది.




**మేఘ రాజగోపాలన్ :** 2017లో చైనా జిన్జియాంగ్ ప్రాంతంలో రహస్యంగా వందలాది జైళ్లు, నిర్బంధ శిబిరాలు నిర్మించి.. వేలాది మంది ముస్లింలను అదుపులోకి తీసుకుని.. చిత్ర హింసలకు గురి చేస్తోన్న విషయాలను వెల్లడించినందుకు గాను మేఘ రాజగోపాలన్ ఈ బహుమతి గెలుచుకున్నారు. మేఘ రాజగోపాలన్ పరిశోధాత్మక కథనం, అంతర్జాతీయ రిపోర్టింగ్ విభాగంలో పులిట్జర్ పురస్కారాన్ని గెలుచుకున్నారు. అమెరికా బజ్‌ఫీడ్ న్యూస్ సంస్థలో పని చేస్తున్న మేఘ రాజగోపాలన్, అలిసన్ కిల్లింగ్, క్రిస్టో బస్చెక్ తమ పరిశోధనాత్మక కథనాలతో ప్రపంచ వ్యాప్తంగా ప్రకంపనలు సృష్టించారు.



**నీల్ బేడీ :** అమెరికాలో ఓ పోలీసు దుశ్చర్యను వెలుగులోకి తీసుకువచ్చిన భారతీయ–అమెరికన్ నీల్ బేడీ లోకల్ రిపోర్టింగ్ విభాగంలో పులిట్జర్ అవార్డు గెలుచుకొన్నారు. ఆయన 'తంపా బే టైమ్స్' అనే వార్తాసంస్థలో పనిచేస్తున్నారు. అమెరికాలోని ప్యాస్కోకౌంటీ అనే ప్రాంతంలో ఉన్న స్థానిక పోలీసు అధికారి.. ఒక కంప్యూటర్ మోడల్ సాయంతో 'భవిష్యత్తులో నేరాలు చేసే అవకాశం ఉన్న వారిని' గుర్తించి, వారిని అదుపులోకి తీసుకునేవారు. అనుమానిత వ్యక్తుల జాబితాలో చిన్నపిల్లలు కూడా ఉండేవాళ్లు. ఈ అన్యాయాన్ని నీల్ బేడీ తన సహచర జర్నలిస్టు కేథలీన్ మెక్ గ్రోరీ సాయంతో వరుస కథనాలు వెలువరించి ప్రపంచానికి తెలియజేశారు. నీల్‌తో పాటు కేథలీన్ కూడా పులిట్జర్‌కు ఎంపికయ్యారు.

- ప్రతిష్ఠాత్మక పులిట్జర్ బహుమతిని అమెరికా పత్రిక 'స్టార్ ట్రిబ్యూన్' గెలుచుకుంది. గతేడాది(2020) మేలో జరిగిన జార్జి ఫ్లాయిడ్ హత్య ఘటనను వివరిస్తూ ఇచ్చిన కథనాలకు గాను పురస్కారానికి ఎంపిక చేసినట్లు పులిట్జర్ బోర్డు ప్రకటించింది.
- అసోసియేటెడ్ ప్రెస్‌కు చెందిన ఇద్దరు ఫొటోగ్రాఫర్లు...ఎమిలో మొరెనాటి, జులియో కార్టెజ్ కూడా పులిట్జర్ బహుమతికి ఎంపికయ్యారు. ఫ్లాయిడ్ హత్యానంతర నిరసనల దృశ్యాలను, ప్రజల జీవితాల్లో కరోనా వైరస్ నింపిన విషాదాన్ని తమ కెమెరాల్లో బంధించినందుకు ఈ పురస్కారాలు దక్కాయి.
- అమెరికా వ్యాప్తంగా జాతివివక్ష వ్యతిరేక ఉద్యమాన్ని మరోమారు పురిగొల్పిన జార్జ్‌ఫ్లాయిడ్ హత్య ఉదంతాన్ని తన సెల్‌ఫోన్ కెమెరాతో రికార్డు చేసిన టీనేజర్ డార్నెల్లా ఫ్రేజియర్‌కు పులిట్జర్ బోర్డు ప్రత్యేక ప్రశంసాపత్రాన్ని ప్రకటించింది. గత ఏడాది(2020) మే 25న నల్ల జాతీయుడు జార్జ్‌ఫ్లాయిడ్‌ను మినియాపొలిస్‌లో ఓ శ్వేత జాత్యాంహకార పోలీసు అధికారి బహిరంగంగా, మెడ మీద తన మోకాలు మోపి హత్య చేశాడు. ఆ సమయంలో అక్కడే ఉన్న ఫ్రేజియర్ ఈ దారుణాన్ని సెల్ కెమెరాతో రికార్డు చేసింది. కేసు విచారణలో ఆ వీడియో కీలక ఆధారంగా నిలిచింది.
- కొవిడ్ మహమ్మారిపై లోతైన, సవివర కథనాలను అందించిన 'న్యూయార్క్ టైమ్స్' పత్రికకు ప్రజాసేవ విభాగంలో అవార్డు దక్కింది.
- పులిట్జర్ ప్రైజ్‌ను మీడియాతో పాటు మొత్తం 21 రంగాల్లో కృషి చేసిన వ్యక్తులకు ఏటా ఇస్తారు. 20 రంగాల విజేతలకు దీని కింద 15 వేల డాలర్లు, ఒక సర్టిఫికేట్ ఇస్తారు. ప్రజాసేవ విభాగంలో పురస్కారం లభించిన వ్యక్తికి మాత్రం బంగారు పతకం ఇస్తారు.

## డాక్టర్ నాగేశ్వరరెడ్డికి ఏఎస్‌జీఈ ప్రతిష్ఠాత్మక పురస్కారం



ప్రముఖ జీర్ణకోశ వ్యాధుల వైద్య నిపుణులు(గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్), ఏషియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రో ఎంటరాలజీ (ఏఐజీ) ఆసుపత్రుల ఛైర్మన్ డాక్టర్ డి.నాగేశ్వరరెడ్డికి ప్రతిష్ఠాత్మక 'అమెరికన్ సొసైటీ ఫర్ గ్యాస్ట్రోఇన్‌టెస్టినల్ ఎండోస్కోపీ (ఏఎస్‌జీఈ)' సంస్థ 2021 సంవత్సరానికి అత్యున్నత క్రిస్టల్ పురస్కారాన్ని అందజేసింది. గ్యాస్ట్రో స్కోపీ పితామహుడిగా పేరుపొందిన రుడాల్ఫ్ వి.షిండ్లర్ అవార్డును క్రిస్టల్ అవార్డ్సులో అత్యున్నత కేటగిరీగా పరిగణిస్తారు. జీర్ణకోశ వ్యాధుల చికిత్సల్లో విశిష్ట సేవలందించిన వైద్యనిపుణులకు ఈ పురస్కారాన్ని అందజేస్తారు. ఈ పురస్కారానికి ఎంపికైన తొలి భారతీయ వైద్యుడు ఆయనే.

- ఎండోస్కోపీలో అందించిన విశేష సేవలకుగాను ఏఐజీకే చెందిన సీనియర్ జీర్ణకోశ వ్యాధుల వైద్యనిపుణులు డాక్టర్ మనూ టాండన్‌కు 'అంతర్జాతీయ సేవా' పురస్కారాన్ని, మరో గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ పార్థపాల్‌కు 'ఎండోస్కోపిక్ శిక్షణ' పురస్కారాన్ని ఏఎస్‌జీఈ ప్రకటించింది.

## మారియా రెసాకు యునెస్కో ప్రెస్ ఫ్రీడం అవార్డు



మే 3న అంతర్జాతీయ పత్రికా స్వేచ్ఛ రోజు సందర్భంగా యునెస్కో ప్రెస్ ఫ్రీడం అవార్డును మారియా రెసాకు అందించారు. ఫిలిప్పీన్స్‌కు చెందిన ఆమె 30 ఏండ్లుగా జర్నలిస్టుగా పనిచేస్తుంది. ఈ బహుమతిని కొలంబియన్ జర్నలిస్ట్ గిలెర్మో కానో ఇసాజా పేరు మీద పాత్రికేయ రంగంలో విశేషకృషి చేసిన వారికి ప్రదానం చేస్తున్నారు.



Scanned with CamScanner
Website ➜ https://ourstudycircle.in

## సీఎన్ఆర్ రావుకు ఇంటర్నేషనల్ ఎనీ అవార్డు



భారతరత్న ప్రొఫెసర్ సీఎన్ఆర్ రావుకు అంతర్జాతీయ అవార్డు దక్కింది. పునరుత్పాదక ఇంధన వనరులపై పరిశోధనలకు గాను ఆయన ఇంటర్నేషనల్ ఎనీ అవార్డు-2020కు ఎంపికయ్యారు. ఈ పురస్కారాన్ని అక్టోబరు 14న రోమ్‌లో నిర్వహించే కార్యక్రమంలో అందించనున్నారు. పురస్కారంలో భాగంగా నగదుతోపాటు బంగారు పతకం ఇవ్వనున్నారు. ఎనర్జీ పరిశోధనలకు గాను ఇచ్చే ఈ పురస్కారాన్ని నోబెల్ బహుమతిగా పరిగణిస్తారు.

## శంకర్ బాలసుబ్రమణియన్‌కు మిలీనియన్ టెక్నాలజీ ప్రైజ్-2020




శాస్త్ర, సాంకేతికత రంగంలో ప్రతిష్ఠాత్మక అవార్డు అయిన '2020 మిలీనియన్ టెక్నాలజీ ప్రైజ్'ను భారతీయ మూలాలున్న బ్రిటన్ శాస్త్రవేత్త శంకర్ బాలసుబ్రమణియన్ గెలుచుకున్నారు. లండన్‌లోని కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయానికి చెందిన మరో శాస్త్రవేత్త డేవిడ్ క్లెనెర్మన్‌తో కలిసి సంయుక్తంగా ఆయన ఈ అవార్డును అందుకున్నారు. మే 18న వర్చువల్ విధానంలో అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమం జరిగింది. డీఎన్ఏకు సంబంధించిన పరిశోధనలో వీరికి ఈ అవార్డు దక్కింది. టెక్నాలజీ అకాడమీ ఫిన్లాండ్(టీఏఎఫ్) ఈ అవార్డు ప్రదానం చేసింది. ప్రొఫెసర్ బాలసుబ్రమణియన్, బ్రిటీష్ బయోఫిజికల్ కెమిస్ట్ క్లెనెర్మన్.. సోలెక్సా అనే సంస్థను స్థాపించారు. నెక్స్ట్ జనరేషన్ డీఎన్ఏ సీక్వెన్సింగ్ టెక్నాలజీని అభివృద్ధి చేశారు. ఈ నేపథ్యంలోనే వారికి టెక్నాలజీ ప్రైజ్ లభించింది.

## ఎస్ఎస్ ఇన్నోవేషన్స్‌కు ఆత్మనిర్భర్ భారత్ అవార్డు

విశాఖపట్నంలోని ఆంధ్రప్రదేశ్ మెడ్‌టెక్ జోన్ (ఏఎంటీజెడ్)లో ఇంక్యుబేట్ అయిన సర్జికల్ రోబోటిక్స్ టెక్నాలజీ కంపెనీ ఎస్ఎస్ ఇన్నోవేషన్స్ (ఎస్ఎస్ఐ)కి ఆత్మనిర్భర్ భారత్ అవార్డు లభించింది. దక్షిణ ఆసియాలోనే తొలి సర్జికల్ రోబోటిక్ సిస్టమ్స్‌ను ఈ కంపెనీ అభివృద్ధి చేసింది. తక్కువ ఖర్చుతో ఆధునిక శస్త్ర చికిత్సలను అందించే 'ఎస్ఎస్ఐ మంత్ర' అని పిలిచే రోబోటిక్స్‌ను అభివృద్ధి చేసింది. దీన్ని ఇటీవలే ఢిల్లీలోని రాజీవ్‌గాంధీ కేన్సర్ ఇన్‌స్టిట్యూట్ అండ్ రీసెర్చ్ సెంటర్‌లో వినియోగించారు. నెల రోజుల్లోనే 18 సంక్లిష్ట యూరాలజీ, గైనకాలజీ, జనరల్ సర్జరీలను విజయవంతంగా పూర్తి చేశారు.

## జీఎంఆర్ హైదరాబాద్ విమానాశ్రయానికి గ్రీన్ ఎయిర్‌పోర్టు గోల్డెన్ అవార్డు



పర్యావరణ హితమైన కార్యకలాపాలతో ఇప్పటికే మూడుసార్లు గ్రీన్ ఎయిర్‌పోర్టు విభాగంలో అవార్డు దక్కించుకున్న జీఎంఆర్ హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం (గెయిల్).. మరోసారి ఘనత సాధించింది. ఆసియా పసిఫిక్ విభాగంలో ఏటా 25 మిలియన్ల ప్రయాణికుల సామర్థ్యం కలిగిన విమానాశ్రయాల కేటగిరీలో జీఎంఆర్ హైదరాబాద్ విమానాశ్రయాని(గెయిల్)కి గ్రీన్ ఎయిర్‌పోర్టు గోల్డెన్ అవార్డును అంతర్జాతీయ విమానాశ్రయ మండలి అందజేసిందని ఎయిర్‌పోర్టు వర్గాలు జూన్ 3న వెల్లడించాయి. గెయిల్ ఈ అవార్డును అందుకోవడం ఇది వరుసగా నాలుగోసారి. ఏసీఐ గ్రీన్ ఎయిర్‌పోర్ట్స్ రికగ్నైజేషన్ కార్యక్రమం పర్యావరణంపై విమానయాన పరిశ్రమ ప్రభావాన్ని తగ్గించడానికి అదేవిధంగా అత్యుత్తమ పర్యావరణ కార్యక్రమాలు, పర్యావరణ ఉత్తమ పద్ధతులను ప్రోత్సహిస్తుంది.

## తెలంగాణ అటవీ కళాశాలకు వన్ డిస్ట్రిక్ట్-వన్ గ్రీన్ అవార్డు

సిద్దిపేట జిల్లా నుంచి ములుగులో ఉన్న తెలంగాణ అటవీ కళాశాల, పరిశోధన సంస్థ (ఎఫ్‌సీఆర్ఐ)కి మరో గుర్తింపు లభించింది. జాతీయ స్థాయిలో స్వచ్ఛత, పచ్చదనం పోటీలో ఫారెస్ట్ కాలేజీ గ్రీన్ ఛాంపియన్‌గా నిలిచింది. మహాత్మా గాంధీ నేషనల్ కౌన్సిల్ ఆఫ్ రూరల్ ఎడ్యుకేషన్ నిర్వహించిన ఒక జిల్లా-ఒక పచ్చని విజేత (వన్ డిస్ట్రిక్ట్-వన్ గ్రీన్) అవార్డును సాధించింది. పరిశుభ్రత, పచ్చదనం పెంపుదలకు సంబంధించి జాతీయ స్థాయిలో నిర్వహించిన ఈ పోటీలో ఒక్కో జిల్లా నుంచి ఒక సంస్థను పరిగణనలోకి తీసుకున్నారు.

## అమిక జార్జ్‌కు ఎంబీఈ పురస్కారం




భారతీయ సంతతికి చెందిన బ్రిటన్ యువతి అమిక జార్జ్‌కు అరుదైన గౌరవం దక్కింది. బ్రిటన్ మహారాణి ఎలిజబెత్ పుట్టినరోజు సందర్భంగా ప్రదానం చేసే 'మెంబర్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ది బ్రిటీష్ అంపైర్ (ఎంబీఈ)'కు అమికా ఎంపికైంది. శానిటరీ ప్యాడ్లను కొనుక్కోలేక పాఠశాలలకు వెళ్లలేకపోతున్న పేద విద్యార్థినుల కోసం అమికా జార్జ్ 'ఫ్రీపీరియడ్స్' సంస్థను లండన్‌లో స్థాపించి బ్రిటన్‌లోని స్కూళ్లు, కాలేజీల్లో స్థానిక ప్రభుత్వ సహకారంతో పీరియడ్స్ ప్రోడక్ట్స్ అందజేస్తున్నది.

## చినవీరభద్రుడికి ఎన్టీఆర్ సాహిత్య పురస్కారం



దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ సాహిత్య పురస్కారాన్ని 2021 సంవత్సరానికిగాను ప్రముఖ రచయిత, సాహితీవేత్త, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పాఠశాల విద్యా శాఖ సంచాలకుడు వాడ్రేవు చినవీరభద్రుడికి ప్రదానం చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టీ రామారావు పేరిట ఈ సాహిత్య పురస్కారాన్ని ఏర్పాటు చేశారు.

## థియోడోర్ భాస్కరన్‌కు శాంక్చుయరీ లైఫ్ టైమ్ సర్వీస్ అవార్డు 2020



రచయిత, చరిత్రకారుడు, న్యాచులిస్ట్ ఎస్ థియోడోర్ భాస్కరన్ శాంక్చుయరీ లైఫ్ టైమ్ సర్వీస్ అవార్డు 2020ని గెలుచుకున్నారు. ఈ అవార్డును ఏటా శాంక్చుయరీ నేచర్ ఫౌండేషన్ ఇస్తోంది. వన్యప్రాణుల సంరక్షణకు అంకితభావంతో పని చేసినందుకు గాను భాస్కరన్‌ను ఈ అవార్డుకు ఎంపిక చేశారు. ఇంగ్లీష్, తమిళ భాషల్లో తన రచనలతో పర్యావరణ, వన్యప్రాణి పరిరక్షణ ఎందుకు చేయాలో తెలియజెప్పారు. యువ ప్రకృతి శాస్త్రవేత్తలకు స్ఫూర్తినిచ్చే రచనలు చేశారు. ఏ పరిరక్షణ ఉద్యమం గురించి అయినా స్థానిక భాషలో ప్రజలకు చెప్పగలిగితే ప్రజల మద్దతు ఎక్కువగా ఉంటుంది. తమిళంలో ఎన్నో రచనలు చేసినందుకు ఆయనకు లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు వచ్చింది. 2014లో కెనడా లిటరరీ గార్డెన్ భాస్కరన్‌ను ఈ అవార్డుకు ఎంపిక చేసింది. ఆంగ్ల భాషలో ఆయన రాసిన కొన్ని పుస్తకాలు ఇవే. డాన్స్ ఆఫ్ ది సరుస్: ఎస్సేస్ ఆఫ్ ఎ వాండరింగ్ నేచురలిస్ట్, బుక్ ఆఫ్ ఇండియన్ డాగ్స్ అండ్ ఎ డే విత్ ది షామా: ఎస్సేస్ ఆన్ నేచర్.



Scanned with CamScanner

https://t.me/upsc_iassquad Website ➜ https://ourstudycircle.in https://t.me/upsc_iassquad



# క్రీడాంశాలు

## ఫ్రెంచ్ ఓపెన్ -2021 విజేతలుగా బార్బోరా క్రెజికోవా, జొకోవిచ

ఫ్రెంచ్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టెన్నిస్ టోర్నమెంట్ -2021 మహిళల సింగిల్స్ టైటిల్‌ను చెక్ రిపబ్లిక్ క్రీడాకారిణి బార్బోరా క్రెజికోవా, పురుషుల సింగిల్స్ టైటిల్‌ను సెర్బియా ఆటగాడు నోవాక్ జొకోవిచ్ గెలుచు కున్నారు.



- ఫ్రాన్స్ రాజధాని పారిస్‌లో జూన్ 12న జరిగిన మహిళల సింగిల్స్ ఫైనల్లో క్రెజికోవా రష్యా క్రీడాకారిణి అనస్తేసియా పవ్లిచెంకోవాను ఓడించి కెరీర్‌లో తొలి గ్రాండ్‌స్లామ్ టైటిల్‌ను కైవసం చేసుకుంది. మహిళల సింగిల్స్ విభాగంలో ఆమె తొలిసారి ఛాంపియన్‌గా నిలిచింది. విజేత క్రెజికోవాకు 14 లక్షల యూరోలు (రూ. 12 కోట్ల 41 లక్షలు).. రన్నరప్ పవ్లిచెంకోవాకు 7 లక్షల 50 వేల యూరోలు (రూ. 6 కోట్ల 65 లక్షలు) ప్రైజ్‌మనీగా లభించాయి. అన్‌సీడెడ్ హోదాలో ఫ్రెంచ్ ఓపెన్ గెలిచిన మూడో క్రీడాకారిణి క్రెజికోవా. తన దేశానికే చెందిన సినియకోవాతో కలిసి క్రెజికోవా 2018లో ఫ్రెంచ్ ఓపెన్‌లో, 2018 వింబుల్డన్ ఓపెన్‌లో 2021 ఫ్రెంచ్ ఓపెన్‌లో మహిళల డబుల్స్ టైటిల్‌ను సాధించింది. మిక్స్‌డ్ డబుల్స్‌లో 3 టైటిళ్లను కైవసం చేసుకుంది.
- జూన్ 13న పారిస్‌లో జరిగిన ఫ్రెంచ్ ఓపెన్ పురుషుల సింగిల్స్ ఫైనల్లో సెర్బియా ఆటగాడు నొవాక్ జొకోవిచ్ గ్రీస్ ఆటగాడు స్టెఫానోస్ సిట్సిపాస్‌ను ఓడించాడు. విజేత జొకోవిచ్‌కు 14 లక్షల యూరోలు (రూ. 12 కోట్ల 41 లక్షలు).. రన్నరప్ సిట్సిపాస్‌కు 7 లక్షల 50 వేల యూరోలు (రూ. 6 కోట్ల 65 లక్షలు) ప్రైజ్‌మనీగా లభించాయి. తన కెరీర్‌లో రెండోసారి ఫ్రెంచ్ ఓపెన్ ఛాంపియన్‌గా నిలువడంతోపాటు 19వ గ్రాండ్‌స్లామ్ సింగిల్స్ టైటిల్‌ను జొకోవిచ్ కైవసం చేసుకున్నాడు. అత్యధిక సింగిల్స్ ట్రోఫీల జాబితాలో జకోది రెండోస్థానం. ఫెదరర్, నాదల్ (20 టైటిళ్లు) ముందున్నారు. పురుషుల టెన్నిస్‌లో 'కెరీర్ గ్రాండ్‌స్లామ్' (నాలుగు వేర్వేరు గ్రాండ్‌స్లామ్ టైటిల్స్ గెలవడం) ఘనతను రెండుసార్లు చొప్పున నమోదు చేసిన మూడో ప్లేయర్ జొకోవిచ్.
- జూన్ 13న జరిగిన మహిళల డబుల్స్ ఫైనల్లో క్రెజికోవా-సినియాకోవా జంట ఇగాస్విటెక్ (పోలెండ్)-బెథానీ మాటెక్ సాండ్స్ (అమెరికా) జోడీని ఓడించింది. విజేతగా నిలిచిన క్రెజికోవా జంటకు 2,44,925 యూరోలు (రూ. 2 కోట్ల 17 లక్షలు) ప్రైజ్‌మనీగా లభించాయి.
- పురుషుల డబుల్స్ ఫైనల్‌లో ఎన్.మహుత్ (ఫ్రాన్స్), పీహెచ్ హెర్బర్ట్ (ఫ్రాన్స్) విజేతలుగా నిలిచారు. వీళ్లు ఎ.గోలుబేవ్ (కజకిస్తాన్), ఎ.బుబ్లిక్ (కజకిస్తాన్) జోడీని ఓడించింది. మిక్స్‌డ్ డబుల్స్ ఫైనల్‌లో డెసిరో క్రావ్‌జిక్ (అమెరికా), జో సాలిస్బరీ (గ్రేట్ బ్రిటన్) జోడి ఎలేనా వెస్‌నినా (రష్యా), అస్లన్‌కరత్‌సేవ్ (రష్యా) ద్వయంపై నెగ్గి టైటిల్ గెలుచుకున్నారు.

## 10 వేల మీటర్ల పరుగులో సిఫాన్ హసన్ ప్రపంచ రికార్డు



నెదర్లాండ్స్ మహిళా అథ్లెట్ సిఫాన్ హసన్... 10 వేల మీటర్ల విభాగంలో కొత్త ప్రపంచ రికార్డు సృష్టించింది. నెదర్లాండ్స్‌లో జూన్ 6న జరిగిన కాంటినెంటల్ టూర్ గోల్డ్ మీట్‌లో ఆమె 10 వేల మీటర్ల లక్ష్యాన్ని 29 నిమిషాల 6.82 సెకన్లలో పూర్తి చేసింది. 29ని:17.45 సెకన్లతో 2016 రియో ఒలింపిక్స్‌లో అల్మాజ్ అయానా (ఇథియోపియా) నెలకొల్పిన ప్రపంచ రికార్డును సిఫాన్ అధిగమించింది.

## పోలాండ్ ఓపెన్ టోర్నీలో వినేశ్ ఫొగాట్‌కు స్వర్ణం

పోలాండ్ ఓపెన్ వరల్డ్ ర్యాంకింగ్ సిరీస్ రెజ్లింగ్ టోర్నీలో భారత మహిళా స్టార్ రెజ్లర్ వినేశ్ ఫొగాట్ 53 కేజీల విభాగంలో స్వర్ణ పతకం గెలుచుకుంది. పోలాండ్ రాజధాని వార్సాలో జూన్ 11న జరిగిన ఫైనల్లో వినేశ్ 8-0తో క్రిస్టినా బెరెజా (ఉక్రెయిన్)పై విజయం సాధించింది.

## ప్రపంచ క్యాండిడేట్స్ చెస్ టోర్నీకి కోనేరు హంపి అర్హత



మహిళల ప్రపంచ చెస్ ఛాంపియన్‌షిప్-2022 మ్యాచ్‌కు అర్హత టోర్నీ అయిన ప్రపంచ క్యాండిడేట్స్ చెస్ టోర్నమెంట్‌కు భారత క్రీడాకారిణి, ఆంధ్రప్రదేశ్ గ్రాండ్‌మాస్టర్ కోనేరు హంపి అర్హత సాధించింది. 2019-2021 మహిళల గ్రాండ్‌ప్రి సిరీస్‌లో ప్రపంచ మూడో ర్యాంకర్ హంపి 293 పాయింట్లతో ఓవరాల్‌గా రెండో స్థానంలో నిలువడంతో ఆమెకు క్యాండిడేట్స్ టోర్నీ బెర్త్ ఖరారైంది. గ్రాండ్‌ప్రి సిరీస్‌లోని నాలుగు టోర్నీలలో చివరిదైన జిబ్రాల్టర్ టోర్నీ జూన్ 2న ముగిసింది. ఈ టోర్నీలో హంపి ఆడకపోయినా గతంలో ఆమె ఆడిన రెండు గ్రాండ్‌ప్రి టోర్నీలలో అద్భుత ప్రదర్శన చేసింది. 2022 ఏడాది తొలి అర్ధ భాగంలో జరిగే క్యాండిడేట్స్ టోర్నీలో మొత్తం ఎనిమిది మంది పాల్గొంటారు. ఈ టోర్నీ విజేత 2022 ప్రపంచ చెస్ ఛాంపియన్‌షిప్ మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ జూ వెన్‌జున్ (చైనా)తో తలపడుతుంది.



Scanned with CamScanner
Website ➜ https://ourstudycircle.in


https://t.me/upsc_iassquad Website ➜ https://ourstudycircle.in https://t.me/upsc_iassquad

### బిగ్-12 అవుట్‌డోర్ ఛాంపియన్‌షిప్‌లో తేజస్విన్ శంకర్‌కు స్వర్ణం



బిగ్-12 అవుట్‌డోర్ ట్రాక్ అండ్ ఫీల్డ్ ఛాంపియన్‌షిప్‌లో భారత అథ్లెట్ తేజస్విన్ శంకర్ పురుషుల హైజంప్ ఈవెంట్‌లో స్వర్ణ పతకం సాధించాడు. అమెరికాలోని మన్‌హాటన్‌లో జరిగిన ఈ ఈవెంట్‌లో తేజస్విన్... కేన్సస్ స్టేట్ యూనివర్సిటీకి ప్రాతినిధ్యం వహిస్తూ 2.28 మీటర్ల ఎత్తుకు ఎగిరి అగ్రస్థానాన్ని సంపాదించాడు. ఈ టోర్నీలో తేజస్విన్‌కిది రెండో స్వర్ణం. 2019లోనూ అతను స్వర్ణం పతకం నెగ్గగా... 2020లో కరోనా కారణంగా టోర్నీ జరగలేదు. తమిళనాడుకు చెందిన తేజస్విన్ 2017లో అమెరికాకు వెళ్లి కేన్సస్ స్టేట్ యూనివర్సిటీలో బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ కోర్సు అభ్యసిస్తూ అథ్లెటిక్స్ కెరీర్‌ను కొనసాగిస్తున్నాడు.

### పారాలింపిక్స్ బెర్తు దక్కించుకున్న తొలి భారత షట్లర్లుగా పలక్, పారుల్



భారత పారా బ్యాడ్మింటన్ మహిళల జోడీ.. పలక్ కోహ్లి-పారుల్ పర్మార్ టోక్యో పారాలింపిక్స్‌కు అర్హత సాధించింది. పారాలింపిక్స్ బెర్తు దక్కించుకున్న తొలి భారత షట్లర్లుగా వాళ్లు నిలిచారు. పలక్-పారుల్ ఈ ఏడాదే పారాలింపిక్స్‌లో ప్రవేశపెట్టనున్న మహిళల డబుల్స్‌లో ఎస్ఎల్3-ఎస్‌యూ5 విభాగంలో పోటీపడనున్నారు. ప్రస్తుతం ఈ జోడీ ప్రపంచ ర్యాంకింగ్స్‌లో ఆరో స్థానంలో ఉంది. తొలి ఆరు స్థానాల్లో ఉన్న జంటలు పారాలింపిక్స్‌కు అర్హత సాధించాయి.

### ముష్ఫికర్ రహీమ్‌కు ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డు




ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) మే నెలకు గాను ప్లేయర్స్ ఆఫ్ ద మంత్ అవార్డులను జూన్ 14న ప్రకటించింది. మే నెలకు గాను ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డును బంగ్లాదేశ్ ఆటగాడు ముష్ఫికర్ రహీమ్ దక్కించుకున్నాడు. దీంతో ఈ ప్రతిష్ఠాత్మక అవార్డు గెలిచిన తొలి బంగ్లాదేశ్ ఆటగాడిగా ముష్ఫికర్ రహీమ్ రికార్డు నెలకొల్పాడు. మరోవైపు మహిళల క్రికెట్‌లో ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డును స్కాట్లాండ్ ఆల్‌రౌండర్ కాథరిన్ బ్రైస్ దక్కించుకుంది.

### రోమ్ ఓపెన్ విజేతలుగా ఇగా స్వియాటెక్, నాదల్



రోమ్ ఓపెన్-1000 మహిళల టెన్నిస్ సంఘం (డబ్ల్యూటీఏ) టోర్నమెంట్ మహిళల సింగిల్స్ టైటిల్‌ను పోలాండ్ టెన్నిస్ క్రీడాకారిణి ఇగా స్వియాటెక్, రోమ్ ఓపెన్ మాస్టర్స్ సిరీస్-1000 టోర్నమెంట్ పురుషుల సింగిల్స్ టైటిల్‌ను స్పెయిన్ ఆటగాడు రాఫెల్ నాదల్ గెలుచుకున్నారు. ఇటలీ రాజధాని రోమ్ నగరంలో మే 16న జరిగిన మహిళల సింగిల్స్ ఫైనల్లో స్వియాటెక్ చెక్ రిపబ్లిక్ క్రీడాకారిణి కరోలినా ప్లిస్కోవాపై విజయం సాధించింది. స్వియాటెక్ ఒక్క గేమ్ కూడా కోల్పోకుండా 6-0, 6-0తో వరుసగా రెండు సెట్‌లు గెలిచి టైటిల్‌ను దక్కించుకుంది. టెన్నిస్ పరిభాషలో ఒక్క గేమ్ కోల్పోకుండా సెట్ గెలిస్తే దానిని 'బేగల్' అని అంటారు. స్వియాటెక్ రెండు సెట్‌లను కూడా 6-0తోనే నెగ్గి 'డబుల్ బేగల్' సాధించింది. 1930 నుంచి జరుగుతున్న రోమ్ ఓపెన్‌లో ఓ ప్లేయర్ 6-0, 6-0తో గెలిచి టైటిల్ నెగ్గడం ఇదే ప్రథమం. రోమ్ ఓపెన్ పురుషుల సింగిల్స్ ఫైనల్లో నాదల్ సెర్బియా ఆటగాడు నొవాక్ జొకోవిచ్‌పై గెలుపొందాడు. నాదల్‌కిది కెరీర్‌లో 88వ సింగిల్స్ టైటిల్. నాదల్ రోమ్ ఓపెన్ టైటిల్‌ను నెగ్గడం ఇది పదోసారి కావడం విశేషం. ఈ విజయంతో అత్యధిక మాస్టర్స్ సిరీస్ టైటిల్స్ నెగ్గిన ప్లేయర్‌గా జొకోవిచ్ (36 టైటిల్స్) పేరిట ఉన్న రికార్డును నాదల్ (36 టైటిల్స్) సమం చేశాడు.

### టోక్యో ఒలింపిక్స్ టెన్నిస్ మహిళల డబుల్స్ విభాగంలో సానియా మీర్జా, అంకితా రైనా



టోక్యో ఒలింపిక్స్ టెన్నిస్ మహిళల డబుల్స్ విభాగంలో భారత్ తరఫున సీనియర్ క్రీడాకారిణి సానియా మీర్జా, అంకితా రైనా కలిసి భాగస్వాములుగా బరిలోకి దిగనున్నారు. ఈ విషయాన్ని జూన్ 9న స్వయంగా అంకిత వెల్లడించింది. సానియా ప్రస్తుతం ప్రపంచ ర్యాంకింగ్స్‌లో 157వ స్థానంలో ఉన్నా... డబ్ల్యూటీఏ 'స్పెషల్ ర్యాంకింగ్

### ఆసియా సీనియర్ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత్‌కు రెండు స్వర్ణాలు



2021 మే 30న దుబాయిలో జరిగిన ఆసియా సీనియర్ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ రికార్డు స్థాయిలో రెండు స్వర్ణాలు సహా 15 పతకాలు గెలుచుకుంది. 2019లో సాధించిన 13 పతకాల రికార్డును అధిగమించింది. ఈ ఛాంపియన్‌షిప్‌లో మహిళల విభాగంలో భారత్‌కు ఒక స్వర్ణం, మూడు రజతాలు, ఆరు కాంస్యాలు లభించాయి. పురుషుల విభాగంలో ఒక స్వర్ణ పతకం, రెండు రజత పతకాలు దక్కాయి. మొత్తంగా ఈ టోర్నీలో భారత్‌కు రెండు స్వర్ణాలు, ఐదు రజతాలు, ఎనిమిది కాంస్య పతకాలు దక్కాయి. ఆసియా సీనియర్ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో మహిళల విభాగంలో నాలుగు ఫైనల్స్‌లో పోటీపడ్డ భారత బాక్సర్లలో పూజా రాణి (75 కేజీలు) స్వర్ణం కైవసం చేసుకోగా...మేరీకోమ్ (51 కేజీలు), లాల్‌బుత్సాహి (64 కేజీలు), అనుపమ (ప్లస్ 81 కేజీలు) రజత పతకాలు గెలిచారు. ఆసియా బాక్సింగ్ ఛాంపియన్‌షిప్ 91 కిలోల పురుషుల విభాగం ఫైనల్‌లో భారత బాక్సర్ సంజీత్ స్వర్ణ పతకం గెలుచుకున్నాడు. అమిత్ పంఘాల్, శివథాపా మాత్రం రజత పతకాలతో సరిపెట్టుకున్నారు. ఆసియా బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో స్వర్ణం గెలవడం పూజారాణికి ఇది రెండోసారి. 2019లోనూ ఆమె స్వర్ణం గెలిచింది. మొత్తం మీద ఈ టోర్నీలో మేరీకోమ్‌కు ఇది ఏడో పతకం. 2003లో తొలిసారిగా పతకం (స్వర్ణం) గెలిచిన మేరీ.. ఆ తర్వాత మరో నాలుగు స్వర్ణాలు, రజతం ఖాతాలో వేసుకుంది.



Scanned with CamScanner
Website ➜ https://ourstudycircle.in

https://t.me/upsc_iassquad Website ➔ https://ourstudycircle.in https://t.me/upsc_iassquad

## ఐసీసీ 'హాల్ ఆఫ్ ఫేమ్'లో వినూ మన్కడ్

తొలి ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) ఫైనల్‌ను పురస్కరించుకొని అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) పది మంది దిగ్గజ క్రికెటర్లకు 'హాల్ ఆఫ్ ఫేమ్'లో చోటు కల్పించింది. వీరి చేరికతో హాల్ ఆఫ్ ఫేమ్‌లో ఆటగాళ్ల సంఖ్య 103కు చేరింది అని ఐసీసీ ఓ ప్రకటనలో తెలిపింది. తరానికి ఇద్దరికి చొప్పున అయిదు తరాల క్రికెటర్లను అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) ఎంపిక చేసింది. ఇందులో భారత్ నుంచి దివంగత క్రికెటర్ వినూ మన్కడ్‌కు స్థానం దక్కింది. 1978లో మృతి చెందిన



వినూ మన్కడ్ భారత్ తరఫున 1947 నుంచి 1959 మధ్య కాలంలో 44 టెస్టులు ఆడి 2,109 పరుగులు చేయడంతో పాటు 162 వికెట్లు తీశారు. తాజాగా హాల్ ఆఫ్ ఫేమ్‌లో చోటు దక్కిన వారిలో వినూ మన్కడ్‌తో పాటు కుమార సంగక్కర (శ్రీలంక), ఫాల్క్‌నర్ (దక్షిణాఫ్రికా), మాంటీ నోబుల్ (ఆస్ట్రేలియా), కాన్‌స్టంటైన్ (వెస్టిండీస్), స్టాన్ మెక్‌కేబ్ (ఆస్ట్రేలియా), టెడ్ డెక్స్టర్ (ఇంగ్లాండ్), డెస్మండ్ హేన్స్ (వెస్టిండీస్), బాబ్ విలిస్ (ఇంగ్లాండ్), ఆండీ ఫ్లవర్ (జింబాబ్వే) ఉన్నారు.

సిస్టం' ద్వారా ఆమెకు ఒలింపిక్ అర్హత లభించింది. సానియాకు ఇవి వరుసగా నాలుగో ఒలింపిక్ క్రీడలు కాగా... ప్రతిసారీ ఆమె వేర్వేరు భాగస్వాములతో (గతంలో సునీతా రావు, రష్మి చక్రవర్తి, ప్రార్థనాతోంబరే) కలిసి బరిలోకి దిగింది. ప్రస్తుతం 183వ స్థానంలో ఉన్న అంకితా రైనా ఒలింపిక్స్‌లో మొదటిసారి పాల్గొనబోతోంది.

### ఐసీసీ అధికారిక స్పాన్సర్‌గా భారత్‌పే

ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) అధికారిక స్పాన్సర్‌గా డిజిటల్ పేమెంట్స్ స్టార్టప్ అయిన భారత్‌పే మూడేళ్ల కాలానికి ఒప్పందం కుదుర్చుకుంది. 2023 వరకూ ఈ భాగస్వామ్యం కొనసాగనుంది. ఒప్పందంలో భాగంగా బ్రాడ్‌కాస్ట్, డిజిటల్ ప్లాట్‌ఫామ్స్‌పై ఈ అసోసియేషన్‌ను భారత్‌పే ప్రమోట్ చేయాల్సి ఉంటుంది.

### టోక్యో ఒలింపిక్స్‌కు 29 మందితో శరణార్థుల జట్టు

ఆటల్లో సత్తా ఉన్నా... సొంత దేశం, జెండా లేని క్రీడాకారులు కూడా ఒలింపిక్స్‌లో పాల్గొనేందుకు వీలుగా అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ (ఐఓసీ) అవకాశం కల్పిస్తోన్న శరణార్థుల జట్టు తరఫున... టోక్యో ఒలింపిక్స్-2021లో 29 మంది అథ్లెట్లు బరిలోకి దిగనున్నారు. రెఫ్యూజీ ఒలింపిక్ టీమ్ (ఈఓఆర్) పేరుతో ఇలాంటి జట్టును ఐఓసీ అనుమతించడం ఇది వరుసగా రెండోసారి. రియో (2016) ఒలింపిక్స్‌తో పోలిస్తే (10 మంది) ఇప్పుడు ఈ సంఖ్య సుమారు మూడు రెట్లు పెరగడం విశేషం. స్వదేశంలో యుద్ధోన్మాదం, వివక్ష తదితర కారణాలతో పరాయి దేశానికి వెళ్లి వీరంతా అక్కడ శిక్షణ పొందారు. ఇలా వచ్చిన 55 మందిలోంచి ప్రదర్శన ఆధారంగా 29 మందిని ఐఓసీ ఎంపిక చేసింది. 12 రకాల క్రీడాంశాల్లో పోటీ పడనున్న ఈ శరణార్థులు అఫ్గానిస్తాన్, కామెరూన్, కాంగో, రిపబ్లిక్ ఆఫ్ కాంగో, ఎరిట్రియా, ఇరాన్, ఇరాక్, సౌత్ సుడాన్, సుడాన్, సిరియా, వెనిజులా (మొత్తం 11) దేశాలకు చెందిన వారు.

TOKYO 2021

### 2023లో ఆసియాకప్

కరోనా వైరస్ విజృంభణ కారణంగా వాయిదా పడ్డ ఈ ఏడాది ఆసియాకప్‌ను 2023లో నిర్వహించాలని ఆసియా క్రికెట్ మండలి (ఏసీసీ) నిర్ణయించింది. షెడ్యూల్ ప్రకారం గతేడాది(2020) పాకిస్థాన్ వేదికగా ఆసియాకప్ జరుగాల్సి ఉన్నా.. అక్కడ ఆడేందుకు టీమిండియా నిరాకరించడంతో టోర్నీని శ్రీలంకకు తరలించారు. అయితే తాజాగా మహమ్మారి ప్రభావం ఎక్కువ కావడంతో ఆసియాకప్‌ను వాయిదా వేశారు.

### మహిళల జట్టు బ్యాటింగ్ కోచ్‌గా శివ్ సుందర్ దాస్



భారత మహిళల క్రికెట్ జట్టు బ్యాటింగ్ కోచ్‌గా మాజీ ఆటగాడు శివ్ సుందర్ దాస్ ఎంపికయ్యాడు. 2020లో పట్నాలో జరిగిన నాలుగు దేశాల టోర్నీలో భారత మహిళల 'ఎ' జట్టుకు పని చేసిన అనుభవం దాస్‌కు ఉంది. సీనియర్ టీమ్‌తో జత కట్టడం మాత్రం ఇదే తొలిసారి. 2000-2002 మధ్య కాలంలో భారత్ తరఫున ఓపెనర్‌గా 23 టెస్టులు ఆడిన శివ్ సుందర్ దాస్ 34.89 సగటుతో 2 సెంచరీలు సహా 1326 పరుగులు చేశాడు. మరో 4 వన్డేల్లో కూడా అతను జాతీయ జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు.

### రష్యా స్విమ్మర్ కొలెస్నికోవ్ రెండు కొత్త ప్రపంచ రికార్డులు



రష్యా స్విమ్మర్ క్లిమెంట్ కొలెస్నికోవ్ రెండు రోజుల వ్యవధిలో రెండు కొత్త ప్రపంచ రికార్డులు నెలకొల్పాడు. బుడాపెస్ట్‌లో జరుగుతున్న యూరోపియన్ స్విమ్మింగ్ ఛాంపియన్‌షిప్‌లో కొలెస్నికోవ్ మే 19న జరిగిన 50 మీటర్ల బ్యాక్‌స్ట్రోక్ ఈవెంట్‌లో స్వర్ణం గెలిచాడు. ఫైనల్ రేసును కొలెస్నికోవ్ 23.80 సెకన్లలో పూర్తి చేశాడు. ఈ క్రమంలో మే 18న సెమీఫైనల్ సందర్భంగా 23.93 సెకన్లతో తానే నెలకొల్పిన ప్రపంచ రికార్డును కొలెస్నికోవ్ అధిగమించాడు.

### 'సిరీ ఏ'లో అత్యధిక గోల్స్ చేసిన ఆటగాడిగా రొనాల్డో



ఇటలీ ఫుట్‌బాల్ లీగ్ ఛాంపియన్‌షిప్ అయిన 'సిరీ ఏ'లో ఈ సీజన్ (2020-21)లో అత్యధిక గోల్స్ చేసిన ఆటగాడిగా క్రిస్టియానో రొనాల్డో నిలిచాడు. దీంతో ఈ లీగ్‌తో పాటు ప్రీమియర్ లీగ్, లా లిగా లీగ్‌ల్లోనూ ఓ సీజన్‌లో టాప్‌స్కోరర్‌గా నిలిచిన ఏకైక ఆటగాడిగా చరిత్ర సృష్టించాడు. 'సిరీ ఏ' లీగ్ తాజా సీజన్‌లో రొనాల్డో 29 గోల్స్ చేశాడు. 2019, 2020లో అతను ఈ లీగ్ అత్యుత్తమ ఫుట్‌బాల్ ఆటగాడిగా అవార్డులు గెలుచుకున్నాడు.

### ప్రపంచ జూనియర్ వెయిట్‌లిఫ్టింగ్ పోటీల్లో జెరెమీకి రజతం

ప్రపంచ జూనియర్ వెయిట్‌లిఫ్టింగ్ పోటీల్లో భారత క్రీడాకారుడు జెరెమీ లాల్‌రినుంగాస్నాచ్ వ్యక్తిగత విభాగంలో రజత పతకం సాధించాడు. తాష్కెంట్‌లో జరిగిన ఈ మెగా ఈవెంట్‌లో మిజోరం లిఫ్టర్ జెరెమీ 67 కేజీల విభాగంలో ఓవరాల్‌గా 300 కేజీలు (స్నాచ్‌లో135+క్లీన్ అండ్ జెర్క్‌లో165) బరువెత్తి నాలుగో స్థానంలో నిలిచాడు. ఓవరాల్‌గా ఉజ్బెక్



Scanned with CamScanner
Website ➔ https://ourstudycircle.in

https://t.me/upsc_iassquad Website ➜ https://ourstudycircle.in https://t.me/upsc_iassquad

(టర్కీ-317 కేజీలు), అక్మోల్దా (కజకిస్తాన్-308 కేజీలు), యూసుఫ్ (టర్కీ-308 కేజీలు) స్వర్ణ, రజత, కాంస్య పతకాలు నెగ్గారు.

### పీజీఏ గోల్ఫ్ టైటిల్‌ను గెలిచిన పెద్ద వయస్కుడిగా ఫిల్ మికెల్సన్ రికార్డు



గోల్ఫ్ ఆటగాడు ఫిల్ మికెల్సన్ చరిత్ర సృష్టించాడు. 50 ఏళ్ల వయసులో అమెరికా పీజీఏ గోల్ఫ్ ఛాంపియన్‌షిప్‌ను గెలుచుకున్నాడు. పీజీఏ టైటిల్‌ను 50 ఏళ్ల వయసులో గెలుచుకున్న పెద్ద వయస్కుడిగా రికార్డు సృష్టించాడు. ఈ క్రమంలో జూలియస్ బోరోస్ పేరిట సుదీర్ఘ కాలంగా ఉన్న రికార్డును అధిగమించాడు. 1968లో జూలియస్ 48 ఏళ్ల వయసులో పీజీఏ ఛాంపియన్‌షిప్‌లో నెగ్గి ఈ ఘనత సాధించాడు. మికెల్సన్ కెరీర్‌లో అతనికి ఇది ఆరవ మేజర్ టైటిల్ కావడం విశేషం.

### మొహాలీ స్టేడియానికి బల్బీర్‌సింగ్ పేరు



పంజాబ్ రాష్ట్రంలోని మొహాలీ అంతర్జాతీయ హాకీ స్టేడియానికి దిగ్గజ ఆటగాడు బల్బీర్‌సింగ్ సీనియర్ పేరు పెట్టారు. మే 25న బల్బీర్ తొలి వర్ధంతి సందర్భంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. మూడుసార్లు ఒలింపిక్స్ స్వర్ణ పతక విజేత అయిన బల్బీర్ 96వ ఏట గతేడాది(2020) మే 25న మరణించాడు. 2012 లండన్ ఒలింపిక్స్ సందర్భంగా అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ ఎంపిక చేసిన 16 మంది దిగ్గజ క్రీడాకారుల జాబితాలో భారత్ నుంచి బల్బీర్‌కు మాత్రమే చోటు దక్కింది. మూడుసార్లు స్వర్ణం గెలిచిన భారత జట్టులో సభ్యుడిగా ఉన్న బల్బీర్.. 1975లో ప్రపంచకప్ నెగ్గిన భారత బృందానికి చీఫ్ కోచ్‌గా కూడా వ్యవహరించాడు.

### యూఏఈలో ఐపీఎల్ 14వ సీజన్ మిగిలిన మ్యాచ్‌లు

కరోనా కారణంగా భారత్‌లో అర్ధంతరంగా నిలిచిపోయిన ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)14వ సీజన్‌లోని మిగతా మ్యాచ్‌లను యూఏఈలో నిర్వహించాలని భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) నిర్ణయించింది. మే 29న జరిగిన ప్రత్యేక సర్వసభ్య సమావేశం (ఎస్‌జీఎం)లో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ టోర్నీలో మరో 31 మ్యాచ్‌లు ఆడాల్సి వుంది. ఆరుగురు ఆటగాళ్లు, ఇద్దరు సహాయ సిబ్బంది కరోనా బారిన పడడంతో 2021 మే 4న ఐపీఎల్ నిరవధిక వాయిదాపడ్డ సంగతి తెలిసిందే. అప్పుడు 29 మ్యాచ్‌లు మాత్రమే ఆడారు. ఇండియన్ ప్రీమియర్ లీగ్(ఐపీఎల్)14వ సీజన్ టోర్నీలో మిగిలిన 31 మ్యాచ్‌లను 2021 సెప్టెంబర్ - అక్టోబర్ మధ్య యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్(యూఏఈ)లో జరుపాలని భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) తీర్మానించింది.

### ఛాంపియన్స్ ట్రోఫీ పునఃప్రారంభం

అగ్రశ్రేణి వన్డే జట్ల మధ్య నిర్వహించే ఛాంపియన్స్ ట్రోఫీని పునఃప్రారంభించాలని అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) నిర్ణయించింది. అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ 2024-2031 మధ్య ఎనిమిదేళ్ల కాలానికి సంబంధించిన ఫ్యూచర్స్ టూర్స్ అండ్ ప్రోగ్రామ్‌ను జూన్ 1న ప్రకటించింది. ఈ సందర్భంగా కీలక నిర్ణయాలు తీసుకుంది. ఇకపై టీ-20 వరల్డ్ కప్‌లో ప్రస్తుతం నిర్వహిస్తున్న తరహాలోనే రెండేళ్లకోసారి నిర్వహించాలని నిర్ణయించగా.. ఇందులో 20 జట్లను తీసుకురానుంది. అలాగే 50 ఓవర్ల వన్డే ప్రపంచకప్ టోర్నీని 14 జట్లతో ఆడించాలని. ప్రస్తుతం రెండు ఎడిషన్లుగా జరుగుతున్న ఛాంపియన్స్ ట్రోఫీల స్థానంలో నాలుగు ఎడిషన్లలో జరపాలని నిశ్చయించింది. వన్డే క్రికెట్ వరల్డ్ కప్ 14 జట్లతో 2027, 2031లో ప్రపంచకప్ జరుగనుండగా.. వీటిల్లో మొత్తం మ్యాచుల సంఖ్య 54కి పెరగనుంది.

### అంతర్జాతీయ క్రికెట్‌కు బాయ్డ్ రాన్‌కిన్ రిటైర్మెంట్



మూడు ఫార్మాట్‌లలో (టెస్టు, వన్డే, టీ20) రెండు వేర్వేరు దేశాలకు ప్రాతినిధ్యం వహించిన ఏకైక క్రికెటర్ బాయ్డ్ రాన్‌కిన్ అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు. రాన్‌కిన్ 2007 నుంచి 2020 వరకు అంతర్జాతీయ క్రికెట్ ఆడాడు. 2013 నుంచి 2015 మధ్య కాలంలో రాన్‌కిన్ ఇంగ్లండ్ తరఫున ఒక టెస్టు, ఏడు వన్డేలు, రెండు టీ20 మ్యాచ్‌లు ఆడాడు. 2007లో ఐర్లాండ్ తరఫున అరంగేట్రం చేసిన రాన్‌కిన్ 68 వన్డేలు, రెండు టెస్టులు, 48 టీ20 మ్యాచ్‌ల్లో బరిలోకి దిగాడు. ఓవరాల్‌గా రాన్‌కిన్ ఐర్లాండ్-ఇంగ్లండ్ తరఫున కలిపి మూడు టెస్టులు (43 పరుగులు, 8 వికెట్లు), 75 వన్డేలు (100 పరుగులు, 106 వికెట్లు), 50 టీ20 మ్యాచ్‌ల్లో (64 పరుగులు, 55 వికెట్లు) పాల్గొన్నాడు.

### సంక్షిప్త సమాచారం

- ప్రతిష్ఠాత్మక యూరోపియన్ ఛాంపియన్స్ లీగ్ ఫుట్‌బాల్ టోర్నమెంట్‌లో చెల్సీ క్లబ్ (ఇంగ్లండ్) జట్టు విజేతగా నిలిచింది. మే 30న పోర్టో (పోర్చుగల్)లో జరిగిన ఫైనల్లో ఎస్టాడియో డో డ్రాగావ్‌లో చెల్సీ క్లబ్ జట్టు 1-0తో మాంచెస్టర్ సిటీ (ఇంగ్లండ్) జట్టుపై గెలిచింది.
- బెల్‌గ్రేడ్ ఓపెన్ ఏటీపీ -250 టోర్నీలో నోవాక్ జొకోవిచ్ (సెర్బియా) విజేతగా నిలిచాడు. సెర్బియా రాజధాని బెల్‌గ్రేడ్‌లో మే 29న జరిగిన ఫైనల్లో జొకోవిచ్ స్లొవేకియా ఆటగాడు అలెక్స్ మోల్చిన్‌పై గెలిచాడు.
- స్నూకర్‌లో మార్క్ సెల్బీ నాలుగోసారి ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచాడు. మే 4న షెఫీల్డ్‌లోని క్రూసిబుల్ థియేటర్‌లో జరిగిన ఛాంపియన్‌షిప్‌లో షాన్ మర్ఫీని ఓడించాడు.
- భారత మాజీ క్రికెటర్ వీరేంద్ర సెహ్వాగ్ 'క్రికురు' పేరుతో సొంత క్రికెట్ వెబ్‌సైట్‌ను ప్రారంభించాడు. దీని ద్వారా యువ ఆటగాళ్లకు ఆన్‌లైన్‌లో క్రికెట్ శిక్షణ ఇస్తానని అతను ప్రకటించాడు.
- మ్యాక్స్ వెర్‌స్టాపెన్ (రెడ్‌బుల్) మొనాకో గ్రాండ్‌ప్రి టైటిల్ దక్కించుకొన్నాడు. మే 23న మొనాకోలో జరిగిన మొనాకో రేసులో మ్యాక్స్ రెండో స్థానంలో నిలిచిన కార్లోస్ సెంజ్ (ఫెరారీ) కన్నా ఎనిమిది సెకన్లు ముందు గమ్యాన్ని చేరాడు.
- అజర్‌బైజాన్ గ్రాండ్ ప్రి రేసులో రెడ్‌బుల్ జట్టు డ్రైవర్ సెర్గియో పెరెజ్ విజేతగా నిలిచాడు. అజర్‌బైజాన్ రాజధాని బాకులో జూన్ 6న జరిగిన 51 ల్యాప్‌ల రేసులో పెరెజ్ 2 గంటల 13 నిమిషాల 36.410 సెకన్లలో లక్ష్యానికి చేరి విజేతగా నిలిచాడు.
- లిథువేనియా ఓపెన్ అంతర్జాతీయ టోర్నమెంట్‌లో భారత బ్యాడ్మింటన్ క్రీడాకారిణి మాళవిక బన్సోడ్ విజేతగా నిలిచింది. లిథువేనియాలోని కౌనాస్‌లో జూన్ 13న జరిగిన మహిళల సింగిల్స్ ఫైనల్లో మాళవిక ఐర్లాండ్ క్రీడాకారిణి రేచల్ దారాగ్‌పై విజయం సాధించింది.



Scanned with CamScanner
Website ➜ https://ourstudycircle.in

https://t.me/upsc_iassquad Website ➜ https://ourstudycircle.in https://t.me/upsc_iassquad



# వార్తల్లో ప్రదేశాలు

## ప్రపంచంలోనే అత్యంత నివాసయోగ్యమైన నగరంగా ఆక్లాండ్

ది ఎకానమిస్ట్ వార్షిక సర్వే-2021 సంవత్సరంలో ప్రపంచంలో అత్యంత నివాసయోగ్య నగరాల జాబితాను ప్రకటించింది. ఇందులో న్యూజిలాండ్‌లోని ఆక్లాండ్ నగరం ప్రపంచంలోనే అత్యంత నివాసయోగ్యమైన నగరంగా నిలిచింది. ఆక్లాండ్ తర్వాతి స్థానాల్లో వరుసగా ఒసాకా, అడిలైడ్, వెల్లింగ్టన్, టోక్యో, పెర్త్, జ్యూరిక్, జెనీవా, మెల్‌బోర్న్, బ్రిస్బేన్ నిలిచాయి. 2018-20 మధ్య ప్రపంచంలోనే అత్యంత నివాసయోగ్యమైన నగరంగా ఉన్న ఆస్ట్రియా




రాజధాని వియన్నా ఈసారి ఏకంగా 12వ స్థానానికి పడిపోయింది. ఇక నివసించడానికి ఏమాత్రం అనువు కాని నగరాల్లో సిరియాలోని డమాస్కస్ తొలి స్థానంలో నిలిచింది. స్థిరత్వం (25 శాతం), ఆరోగ్య సంరక్షణ (20 శాతం), సంస్కృతి, పర్యావరణం (25 శాతం), విద్య (10 శాతం), మౌలిక సదుపాయాలు (20 శాతం). ఈ ఐదింటినీ ప్రధానంగా పరిగణనలోకి తీసుకొని నగరాలకు ర్యాంకులు కేటాయించారు.

## నీట మునిగిన ఇరాన్ అతిపెద్ద యుద్ధనౌక 'ఖర్గ్'

గల్ఫ్ ఆఫ్ ఒమన్‌లో విధి నిర్వహణలో ఉన్న ఇరాన్ నావికా దళానికి చెందిన అతిపెద్ద యుద్ధ నౌక 'ఖర్గ్'లో మే 2న అగ్నిప్రమాదం జరిగి నీట మునిగింది. ఇరాన్ రాజధాని టెహ్రాన్‌కు ఆగ్నేయంగా 1,270 కిలోమీటర్ల దూరంలో హార్ముజ్ జలసంధికి సమీపంలో జాస్క్ పోర్టు వద్ద ఖర్గ్ నీటిలో మునిగి పోయింది. సముద్రంలో ఇతర నౌకలకు అవసరమైన సామగ్రిని సరఫరా చేయడానికి, శిక్షణ కోసం ఈ నౌకను ఉపయోగిస్తున్నారు. అగ్నిప్రమాదం జరిగినప్పుడు నౌకపై ఉన్న 400 మంది సిబ్బంది ఏటువంటి హానిలేకుండా ప్రాణాలతో బయటపడ్డారు. ఖర్గ్‌కు ఆ పేరును ఒక ఖండాంతర ద్వీపం పేరు మీదుగా పెట్టారు. దీనిని యూకేలో స్వాన్ హంటర్ నిర్మించింది. ఇది అధికారికంగా 1977లో ప్రారంభించబడింది. టన్నుల బరువు పరంగా ఖర్గ్ ఇరాన్ యొక్క అతిపెద్ద నావికాదళ నౌక. దీన్ని ఇస్లామిక్ రిపబ్లిక్ ఇరాన్ నేవీ ఓల్-క్లాస్ నౌకగా మార్చుకుంది.

## కాంగోలో బద్దలైన మౌంట్ నియిరాగోంగో అగ్ని పర్వతం



మధ్య ఆఫ్రికా దేశం కాంగోలోని మౌంట్ నియిరాగోంగో అగ్నిపర్వతం మే 22న బద్దలవడంతో గోమా నగరం శివారులోకి లావా ప్రవేశించింది. ఈ ఘటనలో 32 మంది మరణించారు. దాదాపు 500 ఇళ్లకు నష్టం జరిగింది. అగ్నిపర్వతం చివరిసారిగా 2002లో విస్ఫోటనం చెందగా.. వందలాది మంది మృతి చెందారు. లక్ష మందికిపైగా ప్రజలు నిరాశ్రయులయ్యారు.

## మిజోరంలో 'ఆఫ్రికన్ స్వైన్ ఫీవర్'

మిజోరంలో పందులకు ఆఫ్రికన్ స్వైన్ ఫీవర్ (ఏఎస్ఎఫ్) ప్రబలి రెండు నెలల వ్యవధిలో 4,800 పందులు చనిపోయినట్లు అధికారులు తెలిపారు. మార్చి 21న లంగ్‌లై జిల్లా లంగ్‌సేన్ గ్రామంలో ఈ వ్యాధి బయటపడగా అనంతరం 9 జిల్లాలకు వ్యాపించింది. వీటి పరిధిలోని 91 గ్రామాలను స్వైన్ ఫీవర్ ప్రభావిత ప్రాంతాలుగా ప్రకటించారు. మిజోరంలో ఇలాంటి వ్యాధి ప్రబలడం ఇదే తొలిసారి కాగా పందులను పొరుగు రాష్ట్రాలు, దేశాల నుంచి దిగుమతి చేసుకోవడమే ఇందుకు కారణంగా అధికారులు భావిస్తున్నారు. ఈ వ్యాధితో మనుషులకు ఎలాంటి ముప్పు ఉండదని, పందుల నుంచి ఇది మనుషులకు సోకే అవకాశం లేదని నిపుణులు చెబుతున్నారు.

## ప్రపంచంలోనే తొలి 'హెచ్10ఎన్3 రకం బర్డ్ ఫ్లూ' వైరస్ కేసు చైనాలో నమోదు

ప్రపంచంలో తొలిసారిగా బర్డ్ ఫ్లూ వైరస్‌లో కొత్త స్ట్రెయిన్ మనుషులకి సోకింది. చైనాలో తొలిసారిగా ఓ వ్యక్తికి 'హెచ్10ఎన్3 రకం బర్డ్ ఫ్లూ' సోకిన కేసు బయటపడింది. తూర్పు జియాంగ్‌సూ ప్రావిన్స్‌లోని 41 ఏళ్ల వ్యక్తికి మే 28న బర్డ్ ఫ్లూ వైరస్‌లోని 'హెచ్10ఎన్3 రకం' సోకినట్టుగా చైనా జాతీయ ఆరోగ్య కమిషన్ జూన్ 1న తెలిపింది. చైనాలో ఏవియన్ ఇన్ఫ్లుయాంజాకు సంబంధించి వివిధ రకాలున్నాయి. వాటిలో కొన్ని అత్యంత అరుదుగా మనుషులకు సోకుతుంటాయి.

## బుర్కినా ఫాసోలో 114 మంది కాల్చివేత



బుర్కినా ఫాసో ఉత్తర ప్రాంతంలోని ఓ గ్రామంలో ఇస్లామిక్ జిహాదీలు విచక్షణ రహితంగా కాల్పులు జరపడంతో కనీసం 114 మంది పౌరులు మరణించారని ప్రభుత్వం జూన్ 4న ప్రకటించింది. సహేల్ ప్రాంతం యాఘా ప్రావిన్స్‌లోని సోల్హాన్ గ్రామంలో దాడి ఘటన చోటు చేసుకుంది. గత అయిదేళ్లలో బుర్కినా ఫాసోలో ఇంత భారీస్థాయిలో ప్రాణ నష్టం జరగడం ఇదే తొలిసారి.

## ఉచిత వైఫై సదుపాయం పొందిన 6,000వ స్టేషనుగా హజారీబాగ్

జార్ఖండ్ రాష్ట్రంలోని హజారీబాగ్ రైల్వేస్టేషనులో మే 16న ఉచిత వైఫై సదుపాయం కల్పించారు. గత నాలుగేళ్లుగా రైల్వేశాఖ చేపట్టిన ఈ ప్రక్రియలో ఉచిత వైఫై సదుపాయం పొందిన 6,000వ స్టేషనుగా హజారీబాగ్ నమోదైంది. 2016లో ముంబయి స్టేషనుతో మొదలుపెట్టి పశ్చిమబెంగాల్‌లోని మేదినీపుర్ స్టేషనుతో 5,000 మార్కు చేరుకున్నారు. మే 15న ఒడిశాలోని అంగుల్ జిల్లా జరపద స్టేషనుకు కూడా ఈ సదుపాయం కల్పించారు. 'డిజిటల్ ఇండియా' కార్యక్రమంలో భాగంగా పట్టణ, గ్రామీణ ప్రాంతాల నడుమ ఓ వారధి ఏర్పడేలా ఉచిత వైఫైని విస్తరిస్తున్నామని రైల్వేశాఖ తెలిపింది.



Scanned with CamScanner
Website ➜ https://ourstudycircle.in

https://t.me/upsc_iassquad Website ➜ https://ourstudycircle.in https://t.me/upsc_iassquad

# సదస్సులు – సమావేశాలు

## ఐక్యరాజ్య సమితి సమావేశంలో ప్రధాని నరేంద్ర మోడీ ప్రసంగం



ఎడారీకరణపై ఐక్యరాజ్యసమితి (ఐరాస) నిర్వహించిన పార్టీల సమాఖ్య (యూఎన్‌సీసీడీ సీఓపీ) 14వ సెషన్‌కు భారత ప్రధాని నరేంద్ర మోడీ అధ్యక్షత వహించారు. ఎడారీకరణ, భూముల సార క్షీణత, కరవుల నివారణ అంశంపై జూన్ 14న ఐక్యరాజ్యసమితి (ఐరాస) నిర్వహించిన ఉన్నత స్థాయి చర్చా కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోడీ వర్చువల్ విధానంలో ప్రసంగించారు. ప్రపంచంలో నిస్సారమైన భూములు పెరిగిపోవడం వల్ల ఆహార, ఆరోగ్య భద్రత, జీవన ప్రమాణాలు, సామాజిక, ఆర్థిక వ్యవస్థలపై తీవ్ర ప్రభావం చూపుతోందని ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. భూములు, భూ వనరులపై పెరుగుతున్న ఒత్తిడిని తగ్గించాల్సిన ఆవశ్యకత ఉందని వెల్లడించారు. ఈ లక్ష్య సాధనలో భాగంగా భారతదేశం 2030 నాటికి 6.42 కోట్ల ఎకరాల బంజరు భూములను సారవంతమైనవిగా, సాగు యోగ్యమైనవిగా మార్చేందుకు కృషి చేస్తోందని పేర్కొన్నారు. భూ పునరుద్ధరణ వ్యూహాల అమలులో తోటి అభివృద్ధి చెందుతున్న దేశాలకూ సహాయపడుతోందన్నారు. 'గత పదేళ్లలో భారత దేశం 74.13 లక్షల ఎకరాల విస్తీర్ణంలో అడవులను అభివృద్ధి చేసింది. దీంతో దేశ మొత్తం భూభాగంలో అటవీ ప్రాంతం 1/4వంతు వరకు చేరుకుంది. నిస్సారమైన భూముల్ని పునరుద్ధించుకోవాలన్న జాతీయ లక్ష్యాన్ని సాధించుకునే దిశగా పురోగమిస్తున్నాం అని నరేంద్ర మోడీ తెలిపారు. ఈ ఉన్నత స్థాయి సమావేశంలో డిప్యూటీ యూఎన్ సెక్రటరీ జనరల్ అమినా మొహ్మద్, ఎడారీకరణపై ఐరాస ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ ఇబ్రహీం తైవా, ఏఎఫ్‌పీఏటీ కోఆర్డినేటర్ హిందౌ ఔమరౌ ఇబ్రహీంలు కూడా మట్లాడారు. వ్యవసాయ పారిశ్రామిక వేత్తలు, అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులు కూడా ఈ సమావేశంలో ప్రసంగించారు. ఎడారీకరణపై ఐరాస పార్టీల కాన్ఫరెన్స్ 14వ సెషన్‌ను ప్రధాని నరేంద్ర మోడీ 2019 సెప్టెంబర్‌లో ఢిల్లీలో ప్రారంభించారు.

### బ్రిక్స్ విదేశాంగ మంత్రుల సమావేశం

బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా, దక్షిణాఫ్రికాలతో కూడిన బ్రిక్స్ విదేశీ వ్యవహారాల మంత్రుల సమావేశం జూన్ 1న వర్చువల్ విధానంలో జరిగింది. ఈ సమావేశానికి సభ్య దేశాల మంత్రులు హాజరయ్యారు. ఆతిథ్య దేశ హెూదాలో కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రి ఎస్.జైశంకర్ సమావేశానికి అధ్యక్షత వహించారు. అంతర్జాతీయ చట్టాల ప్రకారం అన్ని దేశాలకు సమాన హక్కులు, ప్రాతినిధ్యం లభించాలని కోరుకుంటున్నట్లు ప్రారంభ ఉపన్యాసంలో జైశంకర్ పేర్కొన్నారు. ఈ కష్టకాలంలో భారత్‌కు అండగా నిలుస్తామని చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యి వెల్లడించారు. దక్షిణాఫ్రికా విదేశాంగ మంత్రి గ్రేస్ నలేది పండోర్ కరోనా వైరస్ వ్యాక్సిన్ విషయాన్ని లేవనెత్తారు. టీకా విషయంలో సాంకేతిక బదిలీ, ఉత్పత్తిపై సహకారం, ఒప్పందం అవసరమని పేర్కొన్నారు. ఈ సమావేశం ప్రధాన ఎజెండాగా కొవిడ్-19 నుంచి ఉత్పన్నమయ్యే సమస్యలు, ఈ కష్టకాలంలో పరస్పర సహకారం అనే దానిపై ఐదు దేశాల విదేశాంగ మంత్రులు చర్చించారు. కరోనా వైరస్‌పై సమష్టి పోరుకు టీకాలపై మేధో హక్కులను తాత్కాలికంగా రద్దు చేయాలన్న భారత్, దక్షిణాఫ్రికాల ప్రతిపాదనకు అయిదు దేశాలతో కూడిన బ్రిక్స్ మద్దతిచ్చింది. ప్రపంచ దేశాలన్నిటికీ టీకాలను సమంగా అందుబాటులోకి తీసుకురావాలని, వ్యాక్సిన్ల పంపిణీ, ధరల విధానంలోనూ పారదర్శకత ఉండాలని ఆ ప్రతిపాదన పేర్కొంది. ప్రపంచ ప్రజల ఆరోగ్య పరిరక్షణ, ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న, పేద దేశాల ప్రజల ప్రాణాల రక్షణకు టీకాల కార్యక్రమాన్ని విస్తృతం చేయాల్సిన అవసరం ఉందని సమావేశం అభిప్రాయపడింది. టీకాలపై మేధో హక్కుల్ని తాత్కాలికంగా రద్దు చేయాలని సంయుక్త ప్రకటన డిమాండ్ చేసింది. సాంకేతికత బదిలీ, స్థానికంగా టీకాల ఉత్పత్తిని ప్రోత్సహించడం, సరఫరా వ్యవస్థలను మెరుగుపరచడం, వైద్య పరికరాల సరఫరా, ధరల విధానంలో పారదర్శకతకు బ్రిక్స్ సమావేశం పిలుపునిచ్చింది. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా తుదముట్టించాల్సిందేనని సమావేశం అనంతరం విడుదల చేసిన ఉమ్మడి ప్రకటనలో బ్రిక్స్ విదేశీ వ్యవహారాల మంత్రులు పేర్కొన్నారు. సీమాంతర ఉగ్రవాదాన్ని నిర్మూలించేందుకు సహకారం అందించుకోవాలని నిర్ణయించారు. దీని కోసం ఫలితాల ఆధారిత కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలనుకున్నారు. అఫ్ఘానిస్థాన్‌లో శాంతి స్థాపనకు ఐక్యరాజ్య సమితి కీలక పాత్ర వహించాలని ప్రకటన పేర్కొంది. ఐక్యరాజ్యసమితి ప్రధాన విభాగాలైన భద్రతా సమితి, సర్వప్రతినిధి సభ, ఐఎంఎఫ్, ప్రపంచ బ్యాంక్, ప్రపంచ ఆరోగ్య సంస్థల్లో సమూల సంస్కరణలను డిమాండ్ చేస్తూ బ్రిక్స్ సమావేశం తీర్మానం చేయడం మరో కీలకమైన పరిణామం. ఏకాభిప్రాయంతో విడిగా సంయుక్త ప్రకటన వెలువరించడం ఇదే మొదటిసారి అని చెబుతున్నారు.

### జీ-7 ఆర్థిక మంత్రులు,సెంట్రల్ బ్యాంక్ గవర్నర్ల సమావేశం

జీ-7 దేశాల ఆర్థిక మంత్రులు,సెంట్రల్ బ్యాంక్ గవర్నర్ల సమావేశం జూన్ 4-5 తేదీల్లో బ్రిటన్ రాజధాని లండన్‌లో జరిగింది. జీ-7 కూటమిలో అమెరికా, బ్రిటన్, జర్మనీ, ఫ్రాన్స్, కెనడా, ఇటలీ, జపాన్ ఉన్నాయి. ప్రపంచంలోని దిగ్గజ టెక్నాలజీ కంపెనీలపై 15 శాతం గ్లోబల్ కార్పొరేట్ ప్రాఫిట్ ట్యాక్స్‌ను విధించేందుకు జీ-7 కూటమి దేశాలు ఈ సమావేశంలో అంగీకరించాయి. బహుళ జాతి కంపెనీలు కార్యకలాపాలు నిర్వహించే ప్రతి దేశంలో గ్లోబల్ ట్యాక్స్ రేట్ 15 శాతంగా ఉండాలని తీర్మానించాయి. ఈ మేరకు ఆయా దేశాలు ఒప్పందం మీద సంతకాలు చేశాయని బ్రిటన్ ఆర్థిక మంత్రి రిషి సునక్ తెలిపారు. భౌతికంగా ఉనికి లేకపోయినా సరే వ్యాపారం చేసే ఇంటర్నెట్ ఆధారిత సంస్థలకు (ఆన్‌లైన్ కంపెనీలు) కూడా పన్ను విధానాల సమస్యలను పరిష్కరించేందుకు జీ-7 దేశాలు ప్రయత్నిస్తున్నాయి. చాలా వరకు ఆన్‌లైన్ కంపెనీలు తక్కువ లేదా నో ట్యాక్స్‌లతో కార్యకలాపాలు సాగిస్తుంటాయి.



Scanned with CamScanner
Website ➜ https://ourstudycircle.in

https://t.me/upsc_iassquad Website ➔ https://ourstudycircle.in https://t.me/upsc_iassquad

# దినోత్సవాలు

### ప్రపంచ జీవ వైవిధ్య దినోత్సవం (మే 22)



ప్రపంచ జీవవైవిధ్య దినోత్సవాన్ని మే 22న నిర్వహించారు. ఈ ఏడాది దినోత్సవం యొక్క థీమ్ – We're part of the solution. జీవ వైవిధ్య సంరక్షణ మరియు సుస్థిర వినియోగం గురించి అవగాహన కల్పించేందుకు ప్రపంచ వ్యాప్తంగా ఈ దినోత్సవాన్ని నిర్వహించడం జరుగుతున్నది. ఐక్యరాజ్యసమితి సాధారణ సమావేశం (యుఎన్‌జిఎ) మే 22ను అంతర్జాతీయ జీవ వైవిధ్య సంరక్షణ దినంగా 2000 సంవత్సరంలో ప్రకటించింది. నైరోబీలో 1992 మే 22న జీవ వైవిధ్యతకు సంబంధించిన సమావేశం జరిగింది. అందులో కుదుర్చుకున్న సంరక్షణా ఒప్పందం జ్ఞాపకార్థం ఆ రోజును జీవవైవిధ్య దినంగా ఆచరిస్తున్నారు.

### ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం (మే 31)





ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని మే 31న నిర్వహించారు. ఈ ఏడాది దినోత్సవం యొక్క థీమ్ Commit to Quit. ప్రాణాంతకమైన పొగాకును నియంత్రించాలని 1987లో ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్వహించిన సమావేశంలో 1988 ఏప్రిల్ 7ను ధూమపాన రహిత దినోత్సవంగా పిలుపునిచ్చింది. ప్రపంచవ్యాప్తంగా పొగాకు వినియోగదారులను ఏప్రిల్ 7వ తేదీన 24 గంటలపాటు పొగాకు ఉత్పత్తులను వాడకుండా ఉండమని కోరింది. దానిని అనుసరించి విజృంభిస్తున్న పొగాకు మహమ్మారి నుండి ప్రజలను చైతన్య పరచడం కోసం 1988లో జరిగిన సమావేశంలో ప్రతి సంవత్సరం మే 31న ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం జరుపుకోవాలని ప్రకటించింది.

### ప్రపంచ పర్యావరణ దినోత్సవం (జూన్ 5)

ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని జూన్ 5న నిర్వహించారు. ఈ ఏడాది దినోత్సవం యొక్క థీమ్ – Ecosystem Restoration. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ప్రతి ఏడాది జూన్ 5న జరుపుకుంటున్నారు. ప్రపంచ వ్యాప్తంగా పర్యావరణంపై అవగాహన పెంచేందుకు 1974 నుంచి ప్రతి ఏటా జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవం నిర్వహించాలని ఐక్యరాజ్యసమితి నిర్ణయించింది.

### ప్రపంచ మహాసముద్ర దినోత్సవం (జూన్ 8)



ప్రపంచ మహాసముద్రాల దినోత్సవం'ను జూన్ 8న నిర్వహించారు. The Ocean: Life and Livelihoods అనేది ఈ ఏడాది అంతర్జాతీయ మహాసముద్ర దినోత్సవం థీమ్‌గా ఎంపిక చేశారు. భూమిపై 29 శాతం నేల ఉంటే మిగిలిన 71 శాతం సముద్ర నీరే ఉంది. ఈ భూమిపై నివసించే ప్రాణులన్నీ ప్రత్యక్షంగా, పరోక్షంగా సముద్రంపై ఆధారపడి జీవిస్తున్నాయి. ప్రపంచ జనాభాలో సగం మంది సముద్రంపై ఆధారపడి జీవిస్తున్నారు. సముద్రం, తీరంలో దొరికే వనరులే వారికి జీవనాధారం. సముద్రాలకు ఉన్న ప్రాముఖ్యతను గుర్తించే ప్రతీ ఏడు జూన్ 8న ప్రపంచ మహాసముద్ర దినోత్సవం నిర్వహిస్తున్నారు.

**ముఖ్యమైన దినోత్సవాలు - జూన్**

| | | |
|---|---|---|
| జూన్ 1 | – | ప్రపంచ పాల దినోత్సవం |
| జూన్ 2 | – | తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం |
| జూన్ 4 | – | అణచివేతకు గురైన బాలల దినోత్సవం |
| జూన్ 17 | – | ప్రపంచ ఎడారీకరణ వ్యతిరేక దినోత్సవం |
| జూన్ 20 | – | ప్రపంచ శరణార్థుల దినోత్సవం |
| జూన్ 21 | – | ప్రపంచ సంగీత దినోత్సవం<br>అంతర్జాతీయ యోగా దినోత్సవం |
| జూన్ 23 | – | ఐక్యరాజ్యసమితి ప్రజాసేవ దినోత్సవం |
| జూన్ 26 | – | అంతర్జాతీయ మాదకద్రవ్యాల దినోత్సవం,<br>అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం |
| జూన్ 28 | – | పేదల దినోత్సవం |
| జూన్ 29 | – | జాతీయ గణాంక దినోత్సవం |
| జూన్ 30 | – | ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం |
| మూడో ఆదివారం | – | ఫాదర్స్-డే |

### ప్రపంచ బాలకార్మిక వ్యతిరేక దినోత్సవం (జూన్ 12)

ప్రపంచ బాలకార్మిక వ్యతిరేక దినోత్సవాన్ని జూన్ 12న నిర్వహించారు. ఈ ఏడాది దినోత్సవం యొక్క థీమ్ – Act Now: End Child Labour. బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం ఐక్యరాజ్యసమితి ప్రత్యేక విభాగమైన అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్ఓ) 2002లో ప్రపంచ బాలకార్మిక వ్యతిరేక దినోత్సవంను ప్రారంభించింది.

### ప్రపంచ రక్తదాతల దినోత్సవం (జూన్ 14)



ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని జూన్ 14న నిర్వహించారు. రక్తదానం చేయండి. ప్రపంచంలోని అందరి గుండెలు ఆగకుండా పరిగెత్తేలా చేయండి (Give blood and keep the world beating)' అనే ఇతివృత్తం(థీమ్)తో ఈ ఏడాది ప్రపంచ రక్తదాతల దినోత్సవం నిర్వహించారు. 2005 మేలోనే అంతర్జాతీయ రక్తదాతల దినోత్సవం జరపాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్ణయించింది. రక్తాన్ని ఏ, బీ, ఓ గ్రూపులుగా కార్ల్ లాండ్ స్టీనర్ వర్గీకరించారు. ఆయన జన్మదినం జూన్ 14న ఉండడంతో అదే రోజున ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని నిర్వహించాలని నిర్ణయించారు.



Scanned with CamScanner
Website ➔ https://ourstudycircle.in

https://t.me/upsc_iassquad Website ➜ https://ourstudycircle.in https://t.me/upsc_iassquad



# కరెంట్ అఫైర్స్ బిట్‌బ్యాంక్

1. నీతి ఆయోగ్ ప్రకటించిన సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సూచీలో 75 మార్కులతో ఏ రాష్ట్రం మొదటి స్థానంలో నిలిచింది?
   1. హిమాచల్ ప్రదేశ్ 2. కేరళ
   3. గోవా 4. కర్ణాటక

2. 2021-22 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వార్షిక బడ్జెట్‌ను ఎన్ని కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ఆర్థిక మంత్రి బుగ్గనా రాజేంద్రనాథ్ అసెంబ్లీలో ప్రవేశపెట్టారు?
   1. రూ. 2,30,779.27 కోట్లు
   2. రూ. 2,28,779.27 కోట్లు
   3. రూ. 2,29,779.27 కోట్లు
   4. రూ. 2,27,779.27 కోట్లు

3. కింది వాటిని జతపరచండి?

| లిస్ట్-1 | లిస్ట్-2 |
|---|---|
| 1. వైయస్ఆర్ రైతు భరోసా | ఎ.రూ.13,237.78 కోట్లు |
| 2. జలవనరుల శాఖకు | బి. రూ.3,845.30 కోట్లు |
| 3. పిల్లల బడ్జెట్‌కు | సి. రూ.28, 237.65 కోట్లు |
| 4. బీసీల సంక్షేమానికి | డి. రూ.17,403.14 కోట్లు |
| 5. ఎస్సీ సబ్‌ప్లాన్‌కు | ఇ. రూ.16, 748.47 కోట్లు |

   సరియైన జవాబును గుర్తించండి?
   1. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి, 5-ఇ
   2. 1-ఎ, 2-ఇ, 3-సి, 4-డి, 5-బి
   3. 1-బి, 2-సి, 3-ఎ, 4-ఇ, 5-డి
   4. 1-బి, 2-ఎ, 3-ఇ, 4-సి, 5-డి

4. క్రింది వానిలో సరికానిది ఏది ?
   1. 2020 మిస్ యూనివర్స్ కిరీటాన్ని ఆండ్రియా మెజా (మెక్సికో) గెలుచుకున్నారు.
   2. 2019 విశ్వసుందరి జోజిబినీ టున్జీ (దక్షిణాఫ్రికా) మెజాకు కిరీటాన్ని అలంకరించారు.
   3. కరోనా కారణంగా 2020 మిస్ యూనివర్స్ పోటీలు రద్దు అయ్యాయి.
   4. మిస్ యూనివర్స్ కిరీటంతో ప్రైజ్‌మనీగా 8000 బిలియన్ డాలర్లు బహుమతిగా అందజేస్తారు.

5. జాతీయ మానవ హక్కుల సంఘం (ఎన్‌హెచ్‌ఆర్‌సీ) చైర్మన్‌గా జూన్ 2న పదవీ బాధ్యతలు స్వీకరించిన వ్యక్తి ఎవరు ?
   1. అరుణ్ మిశ్ర 2. ప్రపుల్ల చంద్ర పంత్
   3. హెచ్.ఎల్..దత్తు 4. మానవేంద్ర దాస్

6. జాతీయ కేంద్ర ఎన్నికల సంఘంలో ప్రధాన కమీషనర్‌తో కలిపి ముగ్గురు సభ్యులుండాలి. ఇందులో భాగం కాని 4వ వ్యక్తిని గుర్తించండి ?
   1. రాజీవ్ కుమార్ 2. రాజేంద్ర మాథూర్
   3. అనూప్ చంద్ర 4. సుశీల్ చంద్ర

7. తెలంగాణ రాష్ట్ర శాసనమండలి ప్రొటెం (తాత్కాలిక) చైర్మన్‌గా జూన్ 3న బాధ్యతలు చేపట్టిన ఎమ్మెల్సీ ఎవరు ?
   1. సురభి వాణీదేవి 2. ఎం.ఎస్.ప్రభాకర్‌రావు
   3. వెన్నవరం భూపాల్‌రెడ్డి 4. కుచుకుల్ల దామోదర్ రెడ్డి

8. భారతదేశ తొలి మహిళా ఫ్లయిట్ టెస్ట్ ఇంజనీర్‌గా ఎంపికైన ఆశ్రిత వి. ఓలేటి ఏ రాష్ట్రానికి చెందిన వనిత ?
   1. కేరళ 2. ఆంధ్రప్రదేశ్
   3. తమిళనాడు 4. కర్ణాటక

9. క్రింది వాటిని జతపరుచుము ?

| జాబితా-1 | జాబితా-2 |
|---|---|
| 1. నేషనల్ లీగ్ సర్వీసెస్ అథారిటీ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ | ఎ. జగన్నాథ్ బిద్యాదర్ మహాపాత్ర |
| 2. రీసెర్చ్ అండ్ అనాలసిస్ వింగ్(రా) డైరెక్టర్ | బి. డీఎం రాయ్‌పురే |
| 3. ఇంటెలిజెన్స్ బ్యూరో డైరెక్టర్ | సి. యు.యు.లలిత్ |
| 4. కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు చైర్మన్(సీబీడీటీ) | డి. అరవింద్ కుమార్ |
| 5. తుంగభద్ర నది యాజమాన్య బోర్డు చైర్మన్ | ఇ. సమంత్ కుమార్ గోయల్ |

   సరియైన జవాబులను గుర్తించండి?
   1. 1-ఇ, 2-డి, 3-సి, 4-బి, 5-ఎ
   2. 1-సి, 2-ఇ, 3-డి, 4-ఎ, 5-బి
   3. 1-ఎ, 2-సి, 3-బి, 4-ఇ, 5-డి
   4. 1-బి, 2-ఎ, 3-సి, 4-సి, 5-డి

10. ప్రపంచ మహాసముద్రాల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఐక్యరాజ్య సమితి జూన్ 8న నిర్వహించిన సమావేశంలో ఏ.పిలోని తూర్పు గోదావరి జిల్లా అంతర్వేదికి చెందిన ఏ గ్రీన్‌వార్ఫు సభ్యురాలు మాట్లాడారు ?
    1. దొంతుల వనజ 2. రాపాక రోజా
    3. తాడి దీపిక 4. గంజం జమున

11. హైదరాబాద్‌లో గల కేంద్ర పరిశోధన సంస్థ సెంటర్ ఫర్ సెల్యులార్ మాలిక్యులర్ బయాలజీ (సీసీఎంబీ) నూతన డైరెక్టర్‌గా జూన్ 1న బాధ్యతలు స్వీకరించిన వ్యక్తి ?
    1. వినయ్‌కుమార్ నందికూరి 2. రాకేష్ మిశ్రా
    3. కె.భార్గవ్ దాస్ 4. మోహన్ క్రిష్ణరావవ్

12. మే 25న విడుదల చేసిన ఫోర్బ్స్ రియల్ టైమ్ బిలియనీర్స్ జాబితాలో జెఫ్ బెజోస్‌ను వెనక్కి నెట్టి మొదటి స్థానాన్ని దక్కించుకున్న లగ్జరీ గూడ్స్ కంపెనీ ఫ్యామిలీ అధినేత ఎవరు ?
    1. వారెన్ బఫెట్ 2. బెర్నార్డ్ ఆర్నాల్డ్
    3. వాశీ ఎల్లిసన్ 4. సెర్జీ బ్రెయిన్



www.ourstudycircle.in/upscpdf/
Scanned with CamScanner
Website ➜ https://ourstudycircle.in

https://t.me/upsc_iassquad Website → https://ourstudycircle.in https://t.me/upsc_iassquad

13. యూనివర్సిటీలు - నూతన వీసీలను జతపరుచుము ?

| జాబితా-1 | జాబితా-2 |
|---|---|
| 1. ఉస్మానియా విశ్వవిద్యాలయం | ఎ. ఎస్. మల్లేషం |
| 2. కాకతీయ విశ్వవిద్యాలయం | బి. ఎల్‌బీ లక్ష్మీకాంత్ రాథోడ్ |
| 3. శాతవాహన విశ్వవిద్యాలయం | సి. డీ రవీందర్ యాదవ్ |
| 4. తెలంగాణ విశ్వవిద్యాలయం | డి. తాటికొండ రమేష్ |
| 5. పాలమూరు విశ్వవిద్యాలయం | ఇ. డీ రవీందర్ గుప్తా |

సరియైన జవాబులను గుర్తించండి?

1. 1-ఇ, 2-డి, 3-సి, 4-బి, 5-ఎ
2. 1-బి, 2-ఎ, 3-డి, 4-సి, 5-ఇ
3. 1-సి, 2-డి, 3-ఎ, 4-ఇ, 5-బి
4. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి, 5-సి

14. సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్‌వెస్టిగేషన్ (సీబీఐ) లో రెండేళ్ల పాటు విధులు నిర్వర్తించడానికి 31వ నూతన డైరెక్టర్‌గా నియమితులైన సీనియర్ ఐపీఎస్ అధికారి ఎవరు ?

1. రిషి కె. శుక్లా 2. సుబోధ్‌కుమార్ జైశ్వాల్
3. ప్రవీణ్ సిన్హా 4. ఎం.నాగేశ్వర్ రావు

15. 8848.86 మీ॥ ఎవరెస్ట్ పర్వతాన్ని కేవలం 25 గంటల 50 నిమిషాల్లో అధిరోహించి మహిళల్లోనే తక్కువ టైం వ్యవధి రికార్డును నెలకొల్పిన హాంకాంగ్ పర్వతారోహకురాలు ఎవరు ?

1. సాంగ్ ఇన్-హుంగ్ 2. లోరీ చైహు
3. కెటీ కుంగ్ సో 4. ఎల్లన్నె కొంగ్

16. క్రింది వాటిని జతపరుచుము ?

| జాబితా-1 | జాబితా-2 |
|---|---|
| 1. జాతీయ లా కంపెనీ ట్రైబ్యునల్ తాత్కాలిక అధ్యక్షుడు | ఎ.ఎం.పి.సింగ్ |
| 2. బిల్ మెలిండా గేట్స్ ఫౌండేషన్ డైరెక్టర్ | బి. సీ.హెచ్ ద్వారకా తిరుమలరావు |
| 3. కృష్ణానదీ యాజమాన్య బోర్డు చైర్మన్ | సి. బి.వి. నరేంద్రన్ |
| 4. ఏపీఎస్‌ఆర్టీసీ ఎండీ | డి. భాస్కర్ పంతుల మోహన్ |
| 5. భారత పరిశ్రమల సమాఖ్య అధ్యక్షుడు | ఇ. డీ.కల్పన కొచ్చర్ |

సరియైన జవాబులను గుర్తించండి?

1. 1-ఇ, 2-బి, 3-సి, 4-బి, 5-ఎ
2. 1-ఎ, 2-సి, 3-బి, 4-డి, 5-ఇ
3. 1-సి, 2-ఎ, 3-ఇ, 4-బి, 5-డి
4. 1-డి, 2-ఇ, 3-ఎ, 4-బి, 5-సి

17. ప్రైవేట్ అంతరిక్ష పరిశోధన సంస్థ స్పేస్‌ఎక్స్, నాసాతో కలిసి 2021 అక్టోబర్ 23న "స్పేస్ ఎక్స్ క్రూ 3" మిషన్‌ను ప్రయోగించనున్నది. అయితే ఈ మిషన్‌కు నేతృత్వం వహిస్తున్న భారత మూలాలున్న వ్యక్తి ఎవరు ?

1. అజయ్ ఛేడియా 2. భార్గవ రామనాథన్
3. రాజా జాన్ వుర్పుటూర్ 4. రాకేష్ సోము

18. అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) ఇటీవల పది మంది దిగ్గజ క్రికెటర్లకు 'హాల్ ఆఫ్ ఫేమ్' లో చోటు కల్పించింది. అందులో భారత్ నుండి ఎన్నికైన క్రికెటర్ ఎవరు ?

1. ఎల్. శివరామక్రిష్ణన్ 2. సంజయ్ మంజ్రేకర్
3. జవగళ్ శ్రీనాథ్ 4. వినూ మన్కడ్

19. ఫ్రెంచ్ ఓపెన్-2021 గ్రాండ్‌స్లామ్ టెన్నిస్ టోర్నమెంట్ పురుషుల సింగిల్స్ టైటిల్‌ను నొవాక్ జొకోవిచ్ (సెర్బియా) గెలుచుకోగా మహిళల సింగిల్స్ టైటిల్‌ను గెలుచుకున్నదెవరు ?

1. నవోమి ఒసాకా (జపాన్)
2. సిమోనా హలెప్ (రొమేనియా)
3. బార్బోరా క్రెజికోవా (చెక్ రిపబ్లిక్)
4. గార్బైన్ ముగురుజా (స్పెయిన్)

20. పారాలింపిక్స్ బెర్తు దక్కించుకున్న తొలి భారత షట్లర్లుగా నిలిచిన పారా బ్యాడ్మింటన్ మహిళల జోడీ ఎవరు ?

1. పావనీదాస్-మేఘనపూడి
2. పారుల్ పర్మార్-పలక్‌కోహ్లి
3. తులసీరఘవన్-వి.వి.లక్ష్మి
4. పారుణ్యసావంత్-అపూర్వబాలన్

21. అమెరికా పీజీఏ గోల్ఫ్ టైటిల్‌ను 50 ఏళ్ల వయసులో గెలుచుకున్న పెద్ద వయస్కుడిగా రికార్డు సృష్టించిందెవరు ?

1. ఫిల్ మికెల్సన్ 2. పాల్ అజింగర్
3. టామ్ కైట్ 4. జానీ మిల్లర్

22. పంజాబ్ రాష్ట్రంలోని మొహాలీ అంతర్జాతీయ హాకీ స్టేడియానికి ఏ దిగ్గజ హాకీ ఆటగాడి పేరు పెట్టారు ?

1. బల్బీర్ సింగ్ 2. మన్‌ప్రీత్ సింగ్
3. గుర్జరిత్ సింగ్ 4. రవీంద్రపాల్ సింగ్

23. "క్రికురు" అనే పేరుతో క్రికెట్ వెబ్‌సైట్‌ను ప్రారంభించి దాని ద్వారా యువ ఆటగాళ్లకు ఆన్‌లైన్‌లో క్రికెట్ శిక్షణ ఇస్తామని ప్రకటించిన ఇండియన్ క్రికెటర్ ఎవరు ?

1. యువరాజ్ సింగ్ 2. వీరేందర్ సెహ్వాగ్
3. అనిల్ కుంబ్లే 4. వీవీఎస్ లక్ష్మణ్

24. లిథువేనియా ఓపెన్ అంతర్జాతీయ టోర్నమెంట్‌లో ఐర్లాండ్ క్రీడాకారిణి రేచల్ దారగ్‌పై విజయం సాధించిన భారత బ్యాడ్మింటన్ క్రీడాకారిణి ఎవరు ?

1. అశ్విని పొన్నప్ప 2. సిక్కిరెడ్డి
3. మాళవిక బన్సోద్ 4. గాయత్రి గోపీచంద్

25. స్నూకర్ గేమ్‌లో నాలుగోసారి ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచిన ఆటగాడు ఎవరు ?

1. షాన్ మర్ఫీ 2. మార్క్ సెల్బీ
3. జాన్ హిగ్గిన్స్ 4. మార్క్ విలియమ్స్

26. కరోనా వైరస్ కారణంగా 2020 శ్రీలంక వేదికగా జరగాల్సిన ఆసియా కప్ రద్దవడంతో దాన్ని రానున్న ఏ సం॥రంలో నిర్వహించాలని ఆసియా క్రికెట్ మండలి (ఏసీసీ) నిర్ణయించింది ?

1. 2023 2. 2021 డిసెంబర్
3. 2022 మార్చి 4. 2024

www.ourstudycircle.in/upsc-pdf/



Scanned with CamScanner
Website → https://ourstudycircle.in

**27.** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) మే నెలకు గాను ప్లేయర్స్ ఆఫ్ ద మంత్ అవార్డులను (పురుషుల, మహిళల) ఎవరికి ప్రకటించింది ?
1. ముష్ఫికర్ రహీమ్(బంగ్లాదేశ్), కాథరిన్ బ్రైస్ (స్కాట్లాండ్)
2. రిషబ్ పంత్ (భారత్), షెఫాలీవర్మ (ఇండియా)
3. రషీద్ ఖాన్ (ఆఫ్ఘనిస్తాన్), హీతర్‌నైట్ (ఇంగ్లాండ్)
4. షకిబుల్ హసన్ (బంగ్లాదేశ్), జవేరియా ఖాన్ (పాకిస్తాన్)

**28.** రోమ్ ఓపెన్-1000 టోర్నమెంట్‌లో మహిళల సింగిల్స్ టైటిల్‌ను ఇగా స్వియాటెక్ (పోలాండ్) గెలుచుకోగా, పురుషుల సింగిల్స్ టైటిల్‌ను గెలుచుకున్న క్రీడాకారుడు ఎవరు ?
1. రఫెల్ నాదల్ (స్పెయిన్)
2. రోజర్ ఫెదరర్ (స్విట్జర్లాండ్)
3. ఆండీ ముర్రె (బ్రిటన్)
4. నొవాక్ జొకోవిచ్ (సెర్బియా)

**29.** క్రింది వాటిని జతపరుచుము ?

| యూనివర్సిటీలు | ఉపకులపతులు |
|---|---|
| 1. అంబేద్కర్ ఓపెన్ వర్సిటీ | ఎ. కట్టా నర్సింహా రెడ్డి |
| 2. మహాత్మాగాంధీ యూనివర్సిటీ | బి. కవిత దర్యాని |
| 3. జేఎన్‌టీయూ | సి. సీ.హెచ్.గోపాల్ రెడ్డి |
| 4. తెలుగు యూనివర్సిటీ | డి. కె.సీతారామారావు |
| 5. జేఎన్ఏఎఫ్‌యూ | ఇ. కిషన్ రావు |

సరియైన జవాబులను గుర్తించండి?
1. 1-బి, 2-సి, 3-ఎ, 4-ఇ, 5-బి
2. 1-ఎ, 2-బి, 3-డి, 4-ఇ, 5-సి
3. 1-ఇ, 2-డి, 3-సి, 4-బి, 5-ఎ
4. 1-డి, 2-బి, 3-ఎ, 4-ఇ, 5-సి

**30.** అంగారక గ్రహం మీద పరిశోధనల కోసం నాసా పంపిన పర్సెవరెన్స్ రోవర్ దిగిన స్థలానికి నాసా పెట్టిన పేరు ఏది ?
1. రేబ్రాడ్‌బరీ
2. ఆక్టేవియా ఇ బట్లర్
3. జేకే రౌలింగ్
4. గిల్బర్ట్ జె వార్డర్

**31.** ఈ క్రింది వానిలో సరికానిది ఏది?
1. తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తుల సంఖ్యను 24 నుంచి 42కు పెంచుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీరమణ కీలక నిర్ణయం తీసుకున్నారు.
2. తెలంగాణలోని వెనుకబడిన తరగతుల (బీసీ)కు విద్యా ఉద్యోగ నియామకాల్లో రిజర్వేషన్లను పదేళ్లపాటు పొడిగిస్తూ తెలంగాణ ప్రభుత్వం మే 28న ఉత్తర్వులు జారీ చేసింది.
3. పెండింగ్ కేసుల్లో తెలంగాణ హైకోర్టు దేశంలో తొమ్మిదో స్థానంలో ఉంది.
4. భారతదేశంలో ఉత్తమ వైద్య సేవలందించే ఎయిమ్స్ స్థాయిలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని ఖమ్మం సెంట్రల్ జైలు స్థలంలో నిర్మించాలని తెలంగాణ కేబినేట్ నిర్ణయించింది.

**32.** భారత నౌకాదళానికి చెందిన మొట్టమొదటి ఏ డిస్ట్రాయర్ యుద్ధనౌక నిష్క్రమణ (డీ కమిషన్) కార్యక్రమాన్ని మే 21న విశాఖపట్నంలోని నేవల్ డాక్‌యార్డులో నిర్వహించారు ?
1. ఐఎన్ఎస్ కజురహో
2. ఐఎన్ఎస్ రాజ్‌పుత్
3. ఐఎన్ఎస్ విక్రమాదిత్య
4. ఐఎన్ఎస్ కల్వరి

**33.** జీవం మనుగడకు గల పరిస్థితులను అన్వేషించేందుకు చైనా ప్రయోగించిన ఝురాంగ్ రోవర్ మే 22న అరుణగ్రహంపై దిగిన ప్రదేశానికి గల పేరు ?
1. ఉటోపియా ప్లానిషియా
2. పరికులస్ ఒలవరినా
3. దిహాంగో దేశియా
4. మూమంగో ప్లాటెనియా

**34.** ఈ క్రింది వానిలో సరికానిది ఏది?
1. 2021 జూన్ 13న ఇజ్రాయెల్ నూతన ప్రధానమంత్రిగా యామినా పార్టీ అధ్యక్షుడు నఫ్తాలీ బెన్నెట్‌ను ఇజ్రాయెల్ పార్లమెంట్ నెసెట్ ఎన్నుకొంది.
2. ఐక్యరాజ్య సమితిలో శక్తివంతమైన భద్రతా మండలికి జూన్ 12న బ్రెజిల్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, అల్బేనియా, ఘనా, గబాన్ దేశాలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యాయి.
3. అమెరికా, రష్యాల మధ్య 2003లో కుదిరిన ఓపెన్ స్కైస్ ఒప్పందం నుంచి రష్యా వైదొలగింది.
4. ప్రపంచంలోనే తొలిసారిగా క్రిప్టో కరెన్సీ బిట్‌కాయిన్‌కు చట్టబద్ధత కల్పించిన తొలిదేశంగా ఎల్ సాల్వడార్ నిలిచింది.

**35.** 3వ విడత సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సూచిక 2020-21 గురించి సరికానిది ?
1. సూచీలో 75 స్కోరు సాధించి కేరళ మొదటి స్థానంలో నిలవగా, 74 స్కోరుతో హిమాచల్‌ప్రదేశ్, తమిళనాడు సంయుక్తంగా 2వ స్థానంలో ఉన్నాయి.
2. 72 స్కోరు సాధించి ఆంధ్రప్రదేశ్, గోవా, కర్ణాటక, ఉత్తరాఖండ్‌లు 3వ స్థానాన్ని పంచుకున్నాయి.
3. 52 స్కోరుతో బీహార్ చిట్టచివరి స్థానంలో నిలిచింది.
4. కేంద్రపాలిత ప్రాంతాల్లో దామన్‌దయ్యూ 80 స్కోరుతో అగ్రస్థానంలో నిలిచింది.

**36.** నీతి ఆయోగ్ ప్రకటించిన సుస్థిరాభివృద్ధి సూచిక 2020-21లో తెలంగాణ 40వ ర్యాంకుతో ఎన్నవ స్థానంలో నిలిచింది ?
1. 8వ 2. 7వ 3. 11వ 4. 14వ

**37.** అమెరికా వ్యాప్తంగా జాతి వివక్ష వ్యతిరేక ఉద్యమాన్ని మారోమారు పురిగొల్పిన జార్జ్‌ఫ్లాయిడ్ హత్య ఉదంతాన్ని తన సెల్‌ఫోన్ కెమెరాతో రికార్డు చేసిన ఏ టీనేజర్‌కి పులిట్జర్ బోర్డు ప్రత్యేక ప్రశంసా పత్రాన్ని ప్రకటించింది ?
1. జులియో కార్టెజ్
2. ఎమిలో మోరెనాటి
3. డార్నెల్లా ఫ్రేజిమర్
4. ఆలిసన్ కల్లింగ్

**38.** 2021 సంవత్సరానికిగాను ప్రముఖ రచయిత, సాహితీ వేత్త, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ సంచాలకుడు, వాడ్రేవు చినవీరభద్రుడు ఈ క్రింది ఏ పురస్కారానికి ఎంపికయ్యారు ?
1. సినారె సాహిత్య పురస్కారం
2. ఎన్టీఆర్ సాహిత్య పురస్కారం
3. ఎయన్ఆర్ సాహిత్య పురస్కారం
4. కాళోజి సాహిత్య పురస్కారం

**39.** బ్రిటన్ మహారాణి ఎలిజబెత్ పుట్టినరోజు సందర్భంగా ప్రదానం చేసే "మెంబర్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ది బ్రిటీష్ ఎంపైర్ (ఎంబీఈ) పురస్కారంకు ఎవరు ఎంపికయ్యారు ?
1. ప్రణీత జార్జ్
2. మరియా రెసా
3. మేఘ రాజగోపాలన్
4. అమిక జార్జ్



Scanned with CamScanner

40. అమెరికన్ సొసైటీ ఫర్ గ్యాస్ట్రో ఇంటెస్టైనల్ ఎండోస్కోపీ (ఏఎస్‌జీఈ) సంస్థ 2021 సంవత్సరానికి అత్యున్నత క్రిస్టల్ పురస్కారానికి ఈ క్రింది వారిలో ఎవరిని ఎంపిక చేసింది?
1. డాక్టర్ డి. నాగేశ్వరరెడ్డి 2. డాక్టర్ కె. నాగేశ్వరరావు
3. డాక్టర్ హర్షషా 4. డాక్టర్ అనురాగ్ టాండన్

41. 2021 మే 3న అంతర్జాతీయ పత్రికా స్వేచ్ఛ దినోత్సవం సందర్భంగా యునెస్కో ప్రెస్ ఫ్రీడం అవార్డును మారియా రెసాకు అందించారు. అయితే ఈమె ఏ దేశానికి చెందిన వ్యక్తి ?
1. నార్వే 2. న్యూజిలాండ్
3. డెన్మార్క్ 4. ఫిలిప్పీన్స్

42. ఈ క్రింది వానిలో సరికానిది ఏది ?
1. భారత సంతతికి చెందిన మేఘా రాజగోపాలన్, నీల్ బేడీలకు 2021 సంవత్సరానికిగాను ప్రతిష్ఠాత్మక పులిట్జర్ పురస్కారం లభించింది.
2. మేఘ రాజగోపాలన్ 2017లో చైనా జిన్జియాంగ్ ప్రాంతంలో రహస్యంగా వందలాది జైళ్ళు, నిర్బంధ శిబిరాలు నిర్మించి వేలాది మంది ముస్లింలను అదుపులోకి తీసుకుని చిత్రహింసలకు గురిచేస్తోన్న విషయాలను వెల్లడించినందుకు పులిట్జర్ బహుమతి గెలుచుకున్నారు.
3. నీల్‌బేడీ అమెరికాలో ఓ పోలీసు దుశ్చర్యను వెలుగులోకి తీసుకు వచ్చినందుకు లోకల్ రిపోర్టింగ్ విభాగంలో పులిట్జర్ అవార్డు గెలుచుకున్నారు.
4. కోవిడ్ మహమ్మారిపై లోతైన, సవివర కథనాలను అందించిన 'టైమ్స్ ఆఫ్ ఇండియా' పత్రికకు ప్రజాసేవ విభాగంలో పులిట్జర్ అవార్డు దక్కింది.

43. పునరుత్పాదక ఇంధన వనరులపై పరిశోధనలకు చేసినందుకుగాను ఇచ్చే ఇంటర్నేషనల్ ఎనీ అవార్డు 2020వ సంవత్సరానికి ఎవరికిచ్చారు?
1. శంకర్ బాలసుబ్రమణియన్ 2. సీఎన్ ఆర్ రావు
3. డాక్టర్ సతీష్ రెడ్డి 4. కైలాసవాదివూ శివన్

44. విశాఖపట్నంలోని ఆంధ్రప్రదేశ్ మెడ్‌టెక్ జోన్‌లో ఇంక్యుబేట్ అయిన సర్జికల్ రోబోటిక్స్ టెక్నాలజి కంపెనీ ఎస్ఎస్ ఇన్నోవేషన్స్‌కి ఏ అవార్డు లభించింది ?
1. మిలినియన్ టెక్నాలజి ప్రైజ్
2. నేషనల్ స్టార్టప్ అవార్డు
3. ఆత్మనిర్భర్ భారత్ అవార్డు
4. ఆత్మనిర్భర్ భారత్ అభియాన్ అవార్డు

45. శాస్త్ర, సాంకేతిక రంగంలో ప్రతిష్ఠాత్మక అవార్డు అయిన '2020 మిలినియన్ టెక్నాలజీ ప్రైజ్‌ను' ఈ క్రింది వారిలో ఎవరు గెలుచుకున్నారు ?
1. కైలాస వాదివూ శివన్ 2. శంకర్ బాలసుబ్రమణియన్
3. సందీప్ చక్రవర్తి 4. హరీష్ చంద్ర

46. 2020-21 ఆర్థిక సంవత్సరంలో భారతదేశంలో అత్యధికంగా విదేశీ ప్రత్యక్ష పెట్టుబడు(ఎఫ్‌డీఐ)లు పెట్టిన మొదటి మూడు దేశాలను వరుస క్రమంలో అమర్చండి ?
1. సింగపూర్, అమెరికా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్
2. సింగపూర్, మారిషస్, అమెరికా
3. సింగపూర్, అమెరికా, మారిషస్
4. సింగపూర్, అమెరికా, నెదర్లాండ్స్

47. 2020-21 ఆర్థిక సంవత్సరంలో దేశంలోకి అత్యధిక ఎఫ్‌డీఐలను ఆకర్షించిన రాష్ట్రాలను జతపరచండి ?

| జాబితా-1 | జాబితా-2 |
|---|---|
| 1. తెలంగాణ | ఎ. రెండవ స్థానం |
| 2. గుజరాత్ | బి. మూడవ స్థానం |
| 3. మహారాష్ట్ర | ఇ. అయిదవ స్థానం |
| 4. తమిళనాడు | సి. ఎనిమిదవ స్థానం |
| 5. కర్ణాటక | డి. మొదటి స్థానం |

సరియైన జవాబును గుర్తించండి?
1. 1-డి, 2-ఇ, 3-సి, 4-ఎ, 5-బి
2. 1-డి, 2-ఇ, 3-ఎ, 4-సి, 5-బి
3. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి, 5-ఇ
4. 1-డి, 2-ఇ, 3-బి, 4-సి, 5-ఎ

48. భారతదేశం విదేశీ మారక ద్రవ్య నిల్వలు జూన్ 4వ తేదీతో ముగిసిన వారంలో ఎన్ని బిలియన్ డాలర్లను దాటాయి ?
1. 700 బిలియన్ డాలర్లు 2. 800 బిలియన్ డాలర్లు
3. 500 బిలియన్ డాలర్లు 4. 600 బిలియన్ డాలర్లు

49. 2021-22 ఆర్థిక సంవత్సరంలో ఎన్ని కోట్ల రూపాయల మిగులు ద్రవ్యాన్ని ఆర్‌బీఐ కేంద్ర ప్రభుత్వానికి డివిడెంట్ రూపంలో చెల్లించనుంది ?
1. రూ.99,122 కోట్లు 2. రూ.98,122 కోట్లు
3. రూ.88,122 కోట్లు 4. రూ.66,122 కోట్లు

50. ఈ క్రింది వానిలో సరికానిది ఏది ?
1. 2021-22 ఆర్థిక సంవత్సరం రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) రెండవ ద్వైమాసిక ద్రవ్య పరపతి విధాన సమీక్ష నిర్ణయాలను ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంతదాస్ జూన్ 4న వెల్లడించారు.
2. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి (2021-22) జీడీపీ వృద్ధి అంచనాలు 1 శాతం తగ్గించి 9.5 శాతానికి ఆర్‌బీఐ సవరించింది.
3. రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) రెండవ ద్వైమాసిక ద్రవ్య పరపతి విధాన సమీక్షలో రెపోరేటును 4 శాతంగా, రివర్స్ రెపో రేటును 3.35 శాతంగా యథాతథంగా కొనసాగించాలని నిర్ణయం తీసుకుంది.
4. 2021-22 ఆర్థిక సంవత్సరంలో రిటైల్ ద్రవ్యోల్బణ అంచనాలను 0.20% పెంచి 6.1 శాతానికి చేర్చింది.

51. ఇటీవల కేంద్రప్రభుత్వం డీపీపీ ఎరువుపై ప్రస్తుతం బస్తాకు ఇస్తున్న రూ.500 రాయితీని ఎన్ని వందల రూపాయలకు పెంచింది ?
1. రూ. 1100 2. రూ. 1300
3. రూ. 1200 4. రూ. 1000

52. సుప్రీం కోర్టులో కేసు స్థితిగతులు, ఇతరత్రా పలు అంశాలు తెలుసుకోవడానికి "ఈ-కోర్టుల సేవల మొబైల్ యాప్" మాన్యువల్‌ని ఎన్ని భాషల్లో సుప్రీంకోర్టు ఈ-కమిటీ విడుదల చేసింది ?
1. 10 (భాషలు) 2. 15 (భాషలు)
3. 12 (భాషలు) 4. 14 (భాషలు)

www.ourstudycircle.in/upscpdf/



Scanned with CamScanner
Website ➜ https://ourstudycircle.in

https://t.me/upsc_iassquad Website ➜ https://ourstudycircle.in https://t.me/upsc_iassquad

53. 2021 జూన్ 9న ప్రధానమంత్రి నరేంద్రమోడీ అధ్యక్షతన జరిగిన ఆర్థిక వ్యవహారాల మంత్రివర్గ సంఘం సమావేశంలో 2021-22 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ఎన్ని పంటలకు కనీస మద్దతు ధరను పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు ?

1. 14 2. 15 3. 16 4. 18

54. కరోనా బాధితుల చికిత్స కోసం భారత రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీవో) అభివృద్ధి చేసిన 2-డీజీ (2-డియాక్సీ-డి-గ్లూకోజ్) ఔషధం ఒక్కో సాచెట్ ధరను ఎంతకు డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్ నిర్ణయించినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది ?

1. రూ. 790 2. రూ. 990
3. రూ. 890 4. రూ. 1090

55. ఈ క్రింది వాటిని జతపరచండి ?

| జాబితా-1 | జాబితా-2 |
|---|---|
| 1. ప్రపంచ జీవవైవిధ్య దినోత్సవం | ఎ. We're part of the solution |
| 2. ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం | బి. Commit to Quit |
| 3. ప్రపంచ పర్యావరణ దినోత్సవం | బి. Ecosystem Restoration |
| 4. ప్రపంచ సాగర దినోత్సవం | సి. The Ocean : Life and Livelihoods |
| 5. ప్రపంచ బాలకార్మిక వ్యతిరేక దినోత్సవం | డి. Act Now : End Child Labour |

సరియైన జవాబును గుర్తించండి?

1. 1-ఇ, 2-డి, 3-సి, 4-బి, 5-ఎ
2. 1-ఎ, 2-డి, 3-సి, 4-బి, 5-ఇ
3. 1-ఇ, 2-డి, 3-ఎ, 4-సి, 5-బి
4. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి, 5-ఇ

56. ఈ క్రింది వాటిని జతపరచండి ?

| జాబితా-1 | జాబితా-2 |
|---|---|
| 1. ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం | ఎ. జూన్ 30 |
| 2. ప్రపంచ రక్తదాతల దినోత్సవం | బి. జూన్ 14 |
| 3. జాతీయ గణాంక దినోత్సవం | సి. జూన్ 20 |
| 4. ప్రపంచ శరణార్థుల దినోత్సవం | డి. జూన్ 29 |
| 5. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం | ఇ. జూన్ 2 |

సరియైన జవాబును గుర్తించండి?

1. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి, 5-ఇ
2. 1-ఎ, 2-బి, 3-డి, 4-సి, 5-ఇ
3. 1-డి, 2-సి, 3-బి, 4-ఎ, 5-ఇ
4. 1-సి, 2-డి, 3-బి, 4-ఎ, 5-ఇ

57. 57వ ఈవై పునరుత్పాదక ఇంధన దేశాల ఆకర్షణీయత సూచీ-2021లో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన దేశాలు కింది వానిలో ఏవి ?

1. సింగపూర్, డెన్మార్క్, భారత్ 2. ఫిన్‌లాండ్, రష్యా, అమెరికా
3. జపాన్, సింగపూర్, డెన్మార్క్ 4. అమెరికా, చైనా, భారత్

58. ఈ క్రింది వాటిని జతపరుచుము ?

| సూచీలు | భారత్ స్థానం |
|---|---|
| 1. పర్యావరణ ప్రదర్శన సూచీ | ఎ. 87వ స్థానం |
| 2. సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సూచీ | బి. 3వ స్థానం |
| 3. పర్యావరణ ఆరోగ్య విభాగ సూచీ | సి. 172వ స్థానం |
| 4. ఈవై పునరుత్పాదక ఇంధన దేశాల ఆకర్షణీయ సూచీ | డి. 117వ స్థానం |
| 5. డబ్ల్యూఈఎఫ్ ఇంధన సూచీ | ఇ. 168వ స్థానం |

సరియైన జవాబును గుర్తించండి?

1. 1-ఇ, 2-డి, 3-సి, 4-బి, 5-ఎ
2. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి, 5-ఇ
3. 1-ఇ, 2-సి, 3-డి, 4-బి, 5-ఎ
4. 1-ఎ, 2-సి, 3-డి, 4-బి, 5-ఇ

59. "క్యూఎస్ వరల్డ్ యూనివర్సిటీ ర్యాంకింగ్స్-2022" కి సంబంధించి క్రింది వాటిలో సరికానిది ఏది ?

1. అధ్యాపకుల పరిశోధన పత్రాల సమర్పణ విభాగంలో బెంగళూరు లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ 100/100 మార్కులు సాధించి ప్రపంచంలోనే అత్యుత్తమ పరిశోధనా విశ్వవిద్యాలయంగా ఈ ర్యాంకింగ్స్‌లో చోటు సంపాదించింది.
2. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ బాంబే 177వ ర్యాంకుతో దేశంలోనే అత్యుత్తమ వర్సిటీగా నిలిచింది.
3. బ్రిటన్‌కు చెందిన క్వాక్వారెల్లి సైమండ్స్ సంస్థ ప్రతి ఏటా క్యూఎస్ వరల్డ్ యూనివర్సిటీ ర్యాంకులను ప్రకటిస్తుంది.
4. ప్రతిష్ఠాత్మక క్యూఎస్ ప్రపంచ ర్యాంకింగ్స్‌లో వరుసగా పదోసారీ ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ అగ్రస్థానంలో నిలిచింది.

60. క్యూఎస్ వరల్డ్ యూనివర్సిటీ ర్యాంకింగ్స్‌లో తెలంగాణ రాష్ట్రం నుంచి చోటు దక్కిన విశ్వవిద్యాలయం కింది వాటిలో ఏది ?

1. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ - హైదరాబాద్
2. యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్
3. కాకతీయ యూనివర్సిటీ
4. ఉస్మానియా యూనివర్సిటీ

61. క్రింది వాటిలో సరియైన వాటిని గుర్తించండి?

1) ఉన్నత విద్యపై ఆల్ ఇండియా సర్వే ఆన్ హయ్యర్ ఎడ్యుకేషన్ నివేదిక ప్రకారం విదేశీ విద్యార్థులను ఆకర్షిస్తున్న రాష్ట్రాల్లో కర్ణాటక మొదటి స్థానంలో ఉండగా తెలంగాణ (7), ఏపి (9) వ స్థానంలో నిలిచాయి.

2) ఆల్ ఇండియా స్థాయి సర్వే ప్రకారం గడిచిన ఐదేళ్ల కాలంలో (2015-16 నుంచి 2019-20) విద్యార్థినుల నమోదులో 22.4 శాతం వృద్ధి కనబరిచినట్లు కేంద్ర విద్యాశాఖ ప్రకటించింది.

1. 1 మాత్రమే సరియైనది 2. 2 మాత్రమే సరియైనది
3. 1 మరియు 2 సరైయైనవే 4. పై రెండు సరియైనవి కావు

62. కేంద్ర విద్యాశాఖ విడుదల చేసిన "పెర్ఫార్మెన్స్ గ్రేడింగ్ ఇండెక్స్ 2019-20" ప్రకారం లెవెల్ 2లో గ్రేడ్ I++ జాబితాలో ప్రథమ స్థానంలో వున్న రాష్ట్రాలు కింది వాటిలో ఏవి ?

1) కేరళ 2) తమిళనాడు
3) పంజాబ్ 4) కర్ణాటక

www.ourstudycircle.in/upsc.pdf



Scanned with CamScanner
Website ➜ https://ourstudycircle.in

1. 1, 2 మాత్రమే సరియైనవి
2. 1, 3, 4 మాత్రమే సరియైనవి
3. 1, 2, 3 మాత్రమే సరియైనవి
4. 3, 4 మాత్రమే సరియైనవి

63. ఇటీవల బద్దలైన మౌంట్ నియిరాగోంగో అగ్ని పర్వతం ఏ దేశంలో ఉంది ?
1. ఇండోనేషియా 2. కాంగో
3. ఫిలిప్పీన్స్ 4. ఇథియోపియా

64. ప్రపంచంలో తొలిసారిగా బర్డ్‌ఫ్లూ వైరస్‌లో కొత్త స్ట్రెయిన్ "హెచ్10ఎన్3" రకం మనుషులకి సోకిందని ఏ దేశ జాతీయ ఆరోగ్య కమీషన్ ఇటీవల ప్రకటించింది ?
1. భారత్ 2. చైనా 3. బ్రెజిల్ 4. రష్యా

65. క్రింది వాటిలో సరియైన వాటిని గుర్తించండి ?
1) 'ది ఎకానమిస్ట్' వార్షిక సర్వే 2021 ప్రకారం ప్రపంచంలోనే అత్యంత నివాసయోగ్యమైన నగరంగా ఆక్లాండ్ నిలిచింది.
2) నివసించడానికి ఏమాత్రం అనువు కాని నగరాల్లో సిరియాలోని డమాస్కస్ తొలిస్థానంలో నిలిచింది.
1. 1 మాత్రమే సరియైనది 2. పై రెండు సరియైనవే
3. పై రెండు సరియైనవి కావు 4. 2 మాత్రమే సరియైనది

66. భారతదేశంలో ఇటీవల "ఆఫ్రికన్ స్వైన్ ఫీవర్" ఏ రాష్ట్రంలో వెలుగు చూసింది ?
1. మిజోరాం 2. అరుణాచల్ ప్రదేశ్
3. సిక్కిం 4. అస్సాం

67. సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ పార్క్ ఆఫ్ ఇండియా ఏర్పాటుచేసి 30 ఏళ్ల పూర్తయిన సందర్భంగా కొత్త టెక్నాలజీని అభివృద్ధి చేసేందుకు 12 సీవోఈల ఏర్పాటులో భాగంగా దేశంలోనే తొలి "ఇండస్ట్రియల్-4 సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ (సీవోఈ) ని ఏ రాష్ట్రంలో ఏర్పాటు చేయనున్నారు ?
1. తమిళనాడు 2. ఆంధ్రప్రదేశ్
3. తెలంగాణ 4. కర్ణాటక

68. క్రింది వాటిలో సరికానిది ఏది ?
1. చిరు వ్యాపారులు, సాంప్రదాయ వృత్తి కళాకారులకు జగనన్నతోడు పథకంలో రెండో విడత కింద 370 కోట్లను కేటాయించారు.
2. జీవనోపాధి కోల్పోయే మత్స్యకార కుటుంబాలకు ఆర్థికంగా చేయూత నిచ్చే "వైఎస్సార్ మత్స్యకార భరోసా" పథకంలో మూడో విడత కింద 119.88 కోట్లను కేటాయించారు.
3. వైఎస్సార్ వాహనమిత్ర పథకం "మూడో విడతలో 248.47 కోట్ల ఆర్థిక సాయాన్ని ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి విడుదల చేశారు.
4. జగనన్న స్వచ్ఛ సంకల్పం కార్యక్రమానికి 15వ ఆర్థిక సంఘం 1012.40 కోట్ల నిధులను కేటాయించింది.

69. నిమ్మ, బత్తాయి సాగు ఎగుమతులను ప్రోత్సహించే సంకల్పంతో 2021-22 సంవత్సరాన్ని 'చీని, నిమ్మ సంవత్సరంగా' ఏ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది ?
1. తెలంగాణ 2. ఆంధ్రప్రదేశ్
3. తమిళనాడు 4. మహారాష్ట్ర

70. కింది వాటిలో సరియైన ఏవి ?
1) 'నవరత్నాలు - పేదలందరికీ ఇళ్లు' కార్యక్రమంలో భాగంగా 2023 జూన్ నాటికి ప్రభుత్వం రెండు దశల్లో 28,30,227 పక్కా గృహాలను 50,994 కోట్లతో ఏపి ప్రభుత్వం నిర్మించనుంది.
2) వైఎస్సార్ - జగనన్న కాలనీల్లో మొదటి దశలో 11.26 లక్షల ఇళ్ల నిర్మాణాలకు జూన్ 3న ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి శంకుస్థాపన చేశారు.
1. 1 మాత్రమే సరియైనది 2. పై రెండు సరియైనవి కావు
3. పై రెండు సరియైనవే 4. 2 మాత్రమే సరియైనది

71. అంతర్జాతీయ కార్మిక సంస్థ అంచనాల ప్రకారం 2022 సంవత్సరంలో ప్రపంచ నిరుద్యోగం రేటు ఎంత ?
1. 20.5 కోట్ల మంది 2. 19.5 కోట్ల మంది
3. 21.5 కోట్ల మంది 4. 18.5 కోట్ల మంది

72. కింది వాటిలో సరియైనవి ఏవి ?
1) ఎన్విరాన్‌మెంట్ రిస్క్ ఔట్‌లుక్-2021 నివేదిక ప్రకారం ఎక్కువ పర్యావరణ నష్టాలను ఎదుర్కొంటున్న 100 నగరాల్లో 43 భారతదేశంలోనే ఉన్నాయి.
2) కాలుష్యపరంగా పర్యావరణ రిస్క్ అధికంగా ఉన్న జాబితాలో జకార్తా నగరం మొదటిస్థానంలో ఉండగా ఢిల్లీ, చెన్నై వరుసగా రెండవ, మూడవ స్థానాల్లో ఉన్నాయి.
1. 1 మాత్రమే సరియైనది 2. పై రెండు సరియైనవి కావు
3. 2 మాత్రమే సరియైనవి 4. పై రెండు సరియైనవి

73. భారతదేశంలో అత్యధిక జాతీయ పార్కులు వున్న మొదటి మూడు రాష్ట్రాలు కింది వాటిలో ఏవి ?
1. మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్
2. ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్, అస్సాం
3. మహారాష్ట్ర, అస్సాం, అండమాన్ & నికోబార్ దీవులు
4. మధ్యప్రదేశ్, అండమాన్ & నికోబార్ దీవులు, అస్సాం

74. కింది అంశాల్లో సరైనవి ఏవి ?
1) ఆంధ్రప్రదేశ్ సామాజిక ఆర్థిక సర్వే 2020-21ను ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి 2021, మే 19న విడుదల చేశారు.
2) కొవిడ్ సమయంలోనూ 2020-21 రాష్ట్ర స్థూల ఉత్పత్తి (జీఎస్‌డీపీ) లో 1.58% వృద్ధి నమోదైంది. అదే సమయంలో జాతీయ సగటు వృద్ధి -3.8 శాతంగా ఉంది.
1. 1 మాత్రమే సరియైనది 2. పై రెండు సరియైనవే
3. పై రెండు సరియైనవి కావు 4. 2 మాత్రమే సరియైనది

75. కింది వాటిలో సరికానిది ఏది ?
1. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ ద్వారా రూ.1,902.35 కోట్ల వ్యయంతో 5,33,670 మందికి ఉచితంగా వైద్య చికిత్సలు అందించినట్లు ఆంధ్రప్రదేశ్ 2020-21 సామాజిక ఆర్థిక సర్వే పేర్కొంది.
2. జగనన్న అమ్మఒడి కింద 44.5 లక్షల పేద కుటుంబాల్లోని అమ్మలకు రూ.15,000 చొప్పున ఏడాదికి రూ.6,673 కోట్ల సాయం చేయడం జరిగింది.
3. వైఎస్సార్ చేయూత కింద ఏడాదికి 24.55 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసి, మైనారిటీ మహిళలకు రూ.4,604.13 కోట్ల పంపిణీ జరిగింది.
4. అక్షరాస్యతలో జాతీయ సగటు రేటు 67.35 శాతం ఉండగా ఆంధ్రప్రదేశ్‌లో అక్షరాస్యత రేటు 72.98 శాతంగా నమోదైందని సామాజిక ఆర్థిక సర్వే పేర్కొంది.



Scanned with CamScanner
Website ➔ https://ourstudycircle.in

https://t.me/upsc_iassquad Website ➔ https://ourstudycircle.in https://t.me/upsc_iassquad

76. అలాజెయా నదిలో పరిశోధనల నిమిత్తం సుమారు 24 వేల ఏండ్ల క్రితం గడ్డకట్టుకుపోయిన బహుకణ సూక్ష్మజీవి అయిన "డెల్లాయిడ్ రోటిఫర్" ను ఇటీవలే ఏ దేశంలో శాస్త్రవేత్తలు గుర్తించారు ?

1. రష్యా
2. ఇండోనేషియా
3. చైనా
4. జపాన్

77. ఆఫ్రికన్ వైలెట్ యొక్క కొత్త జాతులు ఇటీవల ఏ రాష్ట్రంలో కనుగొన బడ్డాయి ?

1. మణిపూర్
2. అస్సాం
3. మిజోరం
4. అరుణాచల్ ప్రదేశ్

78. కింది వాటిలో 2020-21 సామాజిక ఆర్థిక సర్వేకు సంబంధించి సరియైనవి ఏవి ?

1) స్థిర ధరల వద్ద 2020-21 రాష్ట్రంలో తలసరి ఆదాయం రూ. 1,70,215 గా ఉంది. 2019-20 లోని రూ. 1,68,480తో పోల్చితే రూ. 1,735 పెరుగుదల ఉంది. జాతీయ తలసరి ఆదాయం కన్నా ఇది ఎక్కువే.

2) ఐక్యరాజ్యసమితి 2030 నాటికి 17 సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను నిర్దేశించింది. వీటి సాధనలో దేశంలో రాష్ట్రం తన ర్యాంకును నాలుగో స్థానం నుంచి మూడో స్థానానికి మెరుగుపరుచుకుంది.

1. పై రెండు సరియైనవే
2. 1 మాత్రమే సరియైనది
3. 2 మాత్రమే సరియైనది
4. పై రెండు సరియైనవి కావు

79. 2020-21 ఆంధ్రప్రదేశ్ సామాజిక ఆర్థిక సర్వే ప్రకారం ఆంధ్రప్రదేశ్ ఉద్యానవన పంటల సాగులో దేశంలో ఎన్నవ స్థానంలో ఉంది.

1. 2వ స్థానంలో
2. 3వ స్థానంలో
3. 1వ స్థానంలో
4. 4వ స్థానంలో

80. మొక్కలు తిని బతికే సౌరపోడ్ జాతికి చెందిన అతిపెద్ద డైనోసార్ జాతిని ఇటీవల ఏ దేశంలో గుర్తించారు ?

1. చైనా
2. అమెరికా
3. రష్యా
4. ఆస్ట్రేలియా

81. కొవిడ్‌పై పోరులో ఏ దేశ సైన్యానికి భారత్ రూ.18 కోట్ల విలువైన వైద్య సామాగ్రిని తాజాగా అందించింది ?

1. భూటాన్
2. మయన్మార్
3. నేపాల్
4. శ్రీలంక

82. ప్రపంచ ఆరోగ్య సంస్థ వివిధ దేశాల్లో వెలుగు చూసిన కరోనా రకానికి గ్రీకు వర్ణమాలలో వివిధ పేర్లను ఖరారు చేసింది. వాటికి సంబంధించిన సరియైన జత కింది వానిలో ఏది ?

| దేశం | కరోనా రకం |
|---|---|
| 1. బ్రిటన్ | ఎ. డెల్టా |
| 2. దక్షిణాఫ్రికా | బి. గామా |
| 3. బ్రెజిల్ | బి. బీటా |
| 4. భారత్ | సి. ఆల్ఫా |

సరియైన జవాబును గుర్తించండి?

1. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
2. 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
3. 1-డి, 2-బి, 3-స్తి, 4-ఎ
4. 1-ఎ, 2-సి, 3-బి, 4-డి

83. కింది వాటిలో సరియైన వాటిని గుర్తించండి ?

1) పట్టణాభివృద్ధిలో భాగంగా పట్టణ ప్రణాళిక, ఆకర్షణీయ నగరాలు, మురుగునీటి వ్యవస్థ వంటి తదితర అంశాల్లో జపాన్‌తో కుదిరిన సహకార ఒప్పందాని (ఎంఓసీ) కి కేంద్రమంత్రి వర్గం జూన్ 2న ఆమోదం తెలిపింది.

2) పట్టణాభివృద్ధి విషయంలో మాల్దీవులతో ఫిబ్రవరిలో కుదిరిన ఒప్పందానికి కేంద్రం తాజాగా ఆమోదం తెలిపింది.

1. 2 మాత్రమే సరియైనది
2. పై రెండు సరియైనవి కావు
3. 1 మాత్రమే సరియైనది
4. పై రెండు సరియైనవే

84. రైమోనా రిజర్వ్ ఫారెస్ట్‌ను ఆరవ జాతీయ ఉద్యానవనంగా ప్రకటించిన రాష్ట్రం ఏది ?

1. అసోం
2. నాగాలాండ్
3. మిజోరం
4. అరుణాచల్ ప్రదేశ్

85. ఖనిజ వనరుల రంగంలో సహకారానికి, సంస్థాగత యంత్రాంగాన్ని ఏర్పాటు చేసేందుకు గాను కేంద్రమంత్రి వర్గం ఏ దేశంతో ఎంఓయూని కుదుర్చుకుంది ?

1. రష్యా
2. జపాన్
3. మాల్దీవులు
4. అర్జెంటీనా

## KEY

| | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1) 2 | 2) 3 | 3) 4 | 4) 4 | 5) 1 | 6) 2 | 7) 3 | 8) 4 | 9) 2 | 10) 3 | 11) 1 | 12) 2 | 13) 3 |
| 14) 2 | 15) 1 | 16) 4 | 17) 3 | 18) 4 | 19) 3 | 20) 2 | 21) 1 | 22) 1 | 23) 2 | 24) 3 | 25) 2 | 26) 1 |
| 27) 1 | 28) 1 | 29) 1 | 30) 2 | 31) 4 | 32) 2 | 33) 1 | 34) 3 | 35) 4 | 36) 3 | 37) 3 | 38) 2 | 39) 4 |
| 40) 1 | 41) 4 | 42) 4 | 43) 2 | 44) 3 | 45) 2 | 46) 3 | 47) 2 | 48) 4 | 49) 1 | 50) 4 | 51) 3 | 52) 4 |
| 53) 1 | 54) 2 | 55) 4 | 56) 2 | 57) 4 | 58) 1 | 59) 4 | 60) 3 | 61) 1 | 62) 3 | 63) 2 | 64) 2 | 65) 2 |
| 66) 1 | 67) 2 | 68) 4 | 69) 2 | 70) 3 | 71) 1 | 72) 4 | 73) 4 | 74) 2 | 75) 4 | 76) 1 | 77) 3 | 78) 1 |
| 79) 3 | 80) 4 | 81) 3 | 82) 2 | 83) 4 | 84) 1 | 85) 4 | | | | | | |

Printed, Published by SAYYAD RAJA on behalf of SAEED PUBLICATIONS, Owned by SAEED PUBLICATIONS, Printed at Sri Charan Offset Printers, # 1-178/A, Chikkadpally, Near RTC 'X' Roads, Hyderabad-20, Telangana. Published from : SAEED PUBLICATIONS, Flat No.101, D.M Estate, Street No.8, Himayathnagar, Hyderabad-500029. Editor : SAYYAD RAJA, RNI No. TELTEL/2014/57442.



Scanned with CamScanner
Website ➔ https://ourstudycircle.in








Scanned with CamScanner

https://t.me/upsc_iassquad Website ➜ https://ourstudycircle.in https://t.me/upsc_iassquad

SHINE INDIA Telugu Monthly RNI TEL TEL / 2014 / 57442 Postal Regd.HD/1209/2021-23
(Date of Publication: 1st of every month, Date of Posting: 3rd & 4th of every month)


Rising Star Award

Presented to

**Shine India Academy**

We Congratulate for an outstanding performance and lasting dedication

SOURAV GANGULY
MENTOR DADA

Keep up the fantastic work!



పోటీ పరీక్షల ప్రపంచంలో తెలుగు రాష్ట్రాలలో అత్యున్నత సంస్థగా వెలుగొందుతున్న 'షైన్ ఇండియా అకాడమీ' మరో ఘనత సాధించింది. జాతీయస్థాయిలో విద్యారంగంలో అత్యున్నత సేవ అందించినందుకుగాను దాదా సౌరభ్ గంగూలీ నుంచి **'Rising Star Award'**ను అందుకుంది. పలు ప్రభుత్వ ఉద్యోగాల కోసం నిర్వహించే పోటీపరీక్షలకు సంబంధించి కోచింగ్‌ను అత్యున్నత ప్రమాణాలతో, అంకితభావంతో అందిస్తున్నందుకు ఈ అవార్డ్ లభించింది.

SAEED'S

# SHINE INDIA ACADEMY




APPSC
Telugu & English Medium
GR-II
TSPSC
Telugu Medium

నూతన బ్యాచ్‌లు
జులై 5న
ప్రారంభం

Admin Office : Near Sub Registrar Office, Ashok Nagar, Hyderabad.

for Offline Admissions 9573193746 / for Online Course Admissions 9652503914


www.ourstudycircle.in/upscpdf/

Scanned with CamScanner
Website ➜ https://ourstudycircle.in